ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 194, పేజీలు : 10+6 వెల : 8.00

మణిపూర్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించండి: హైకోర్టు
పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్ ఉల్ హక్ కాకర్
5లో

# అవినీతిపై ఉక్కుపాదం



## డిజిటల్ సాంకేతికతతో శక్తిమంతమైన వ్యవస్థ

### జి-20 దేశాల ఉమ్మడి కార్యాచరణ

### మంత్రుల స్థాయి సమావేశంలో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** అవినీతిని ఉక్కుపాదంతో అణిచివేసేందుకు భారత ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోను దేశంలో ఉపేక్షించేదిలేదని ప్రధానిమోడీ పేర్కొన్నారు. జి20 అవినీతి వ్యతిరేక మంత్రుల సమావేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. కోల్‌కత్తాలోజరిగిన ఈసమావేశంలో భారత్ అవినీతిని అణిచివేసేందుకు శక్తివంతమైన విధానాలు అవలంభిస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఇగవర్నెన్స్ వంటి వాటి అమలుద్వారా పారదర్శకమైన బాధ్యతాయుతవమైన వాతావరణాన్ని కల్పించామని అన్నారు. ఈసందర్భంగా ఠాగూర్ ప్రవచనాలను ఆయన ప్రస్తావించారు. దురాశపట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజాలు రాట్టుకోవాలని భావిస్తే ముందు దురాశ అడ్డుకట్టవేస్తుందనిఅన్నారు. భారత్‌లోని వేదాల్లో ప్రస్తావించిన ఉనిషత్‌లను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. అవినీతి పెచ్చుమీరడం వల్ల నిరుపేదలే ఎక్కువ భారం మోస్తున్నారని, నిరుపేద సామాన్య మధ్య తరగతి వర్గాలకే ఈ అవినీతి బెడద ఎక్కువ ఉందన్నారు. వనరుల వినియోగం, మార్కెట్లలో ప్రమేయం వంటివాటిలో పేరుకున్న అవినీతి సేవల్లోను పునాదులు వేసుకుందని, అందువల్ల ప్రజల జీవనశైలిని కూడా దెబ్బతీస్తోందని అన్నారు. అర్థశాస్త్రంలో కౌటిల్యులడు చెప్పిన అంవాలను మోడీ ప్రస్తావించారు. ఏదేశంలో అయినా తన ప్రభుత్వ వనరులను ప్రజల సంక్షేమంకోసమే ఎక్కువ వినియోగించాల్సి ఉంటుందని, ≫2

# వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్

## • ప్రభుత్వం నుంచి తగిన గిట్టుబాటు ధర • ప్రతి జిల్లాలో ఆహారశుద్ధి కేంద్రాలు • ఉద్యాన పంటల పరిరక్షణకు విస్తృతంగా చర్యలు: సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే వనరుగా వ్యవసాయం ఉందని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ రంగం మరింత శక్తివంతంగా, పటిష్టంగా తీర్చిదిద్దుతామన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు ప్రభుత్వం అందించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను కల్పిస్తామన్నారు. అవసరతను బట్టి వ్యవసాయ ఉత్పత్తుల ప్రభుత్వమే సేకరిస్తోందన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు ధానాన్ని కొనుగోలు చేసి, రైతులకు నిర్దిష్ట వ్యవధిలో చెల్లింపులు చేసిందన్నారు. ప్రస్తుత తరుణంలో 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్టంలో ఉద్యాన పంటలకు సంబంధించి ఇప్పటికే ఆహారశుద్ధి కేంద్రాలు ప్రారంభమయ్యాయన్నారు. కొన్ని నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాయ(చిరు) ధాన్యాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. ఇప్పటికే ధాన్యం ఏ స్థితిలో ఉన్నా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు, ఉద్యాన పంటలను కొనుగొలును చేపట్టింది. మిల్లెట్స్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అండగా నిల్వనున్నది. రైతులు తమ ఉత్పత్తులు మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా లభించిన బట్టి సిఎం జగన్ వ్యవసాయరంగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి., ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.

ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు. కష్టమోస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెటడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు. రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. రైతులకష్టాలనుతీర్చడానికి వ్యవస్థీకృతంగా ≫2



## 'ఢిల్లీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** అత్యంత వివాదాస్పదమైన 'ఢిల్లీ సర్వీసుల బిల్లు' (జాతీయ రాజధాని ప్రాంత సవరణ బిల్లు- 2023) ఇక చట్టంగా మారింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లుపై ఇప్పుడు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా ఆమోదముద్ర వేశారు. దీంతో ఇక ఢిల్లీ సర్వీసుల చట్టంగా అమల్లోకి వచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో ఐఎఎస్‌ఐ సహా ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని ఈ యేడాది మే నెలలో సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయంవిదితమే. అయితే ఈ తీర్పు ≫2



## వచ్చే నెల రాహుల్ ఐరోపా దేశాల పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఐరోపా దేశాల్లో పర్యటించనున్నారు. వచ్చేనెల ఏడునుంచి 11వ తేదీ వరకూ రాహుల్ యూరోపియన్ పర్యటన ఉంది. ఐరోపా దేశాల కూటమి పార్లమెంటు సభ్యులతో ఆయన బ్రస్సెల్స్‌లో సమావేశం అవుతారు. అదేవిధంగా ఆయన నార్వేకూడా సందర్శిస్తారు. ఈ ఏడాదిలో ఆయన బ్రిటన్, అమెరికాలలో పర్యటించారు. మార్చిలో బ్రిటన్‌లోను, జూన్‌లో అమెరికాలోనూ ఆయన పర్యటించారు. బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ వర్సిటీలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం దాడికి ఒత్తిళ్లకు గురవుతోందని ఆరోపించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు కబ్జాకు గురయ్యాయని, మీడియా న్యాయవ్యవస్థలను నియంత్రిస్తున్నారని కేంద్ర దర్యాప్తుసంస్థలు బెదిరిస్తున్నాయని, దళితులు గిరిజనులు అల్పసంఖ్యాకులపై దాడులు జరుగుతున్నట్లు ఆరోపించారు. అసమ్మతిని అణిచివేస్తున్నారని ఆరోపించడంతో ఆయనపై బిజెపి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. విదేశీ గడ్డపైనుంచి భారత్‌ను కించపరిచారని ఆరోపణలు చేసింది.

# ఉన్నత ప్రమాణాలతో విద్య

## కార్పొరేట్ కాలేజీలకు దీటుగా బిసి రెసిడెన్షియల్ కళాశాలలు

### గడపగడపకు కార్యక్రమం ద్వారా అందరికీ సంక్షేమ పథకాలు: మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణ



శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణ. చిత్రంలో తమ్మినేని తదితరులు

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇతోధికంగా ప్రాధాన్యతిస్తుందని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. కృషి విజ్ఞానకేంద్రం ప్రాంగణంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణతో కలిసి సభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యారంగానికి మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. పలు యాజమాన్యాల పరిధిలో కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలు గత నాలుగేళ్లగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నాయన్నారు. కార్పోరేట్ జూనియర్ కళాశాలలకు ధీటుగా బిసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలని కోరారు. మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇండ్ల తలుపులు తడుతున్నాయన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులను నేరుగా పిలిపించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం అయ్యే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు.

బిసి సంక్షేమ మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణ మాట్లాడుతూ చైతన్యవంతులైన విద్యార్థులే భవిష్యత్తు భారత ప్రతీకలుగా నిలుస్తారన్నారు. బిసిలుగా పుట్టి, బిసిలుగా పెరిగి, బిసిలుగా సామాజిక ప్రగతిలో ముఖ్య భూమిక పోషించేలా విద్యార్థులు ఎదగాలన్నారు. బిసికులాల అభ్యున్నతికి నేటి ప్రభుత్వాలు చేస్తున్న ప్రతి ఆలోచనలోనూ జ్యోతిరావు పూలే ఆశయం దాగి ఉందన్నారు. బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలు, పాఠశాలలు ఏర్పాటు ద్వారా బిసి విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. బిసిరెసిడెన్షియల్ జూని ≫2



## దేవుని దర్శనానికి వస్తే... చిరుతకు చిన్నారి బలి

### తిరుమల కాలినడకమార్గంలో విషాదం

### పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహం తరలింపు

### రూ.10లక్షలు పరిహారం : టిటిడి

**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** మూడునెలల వ్యవధిలో చిరుత దాడి ఘటనలో తాజాగా ఆరేళ్ల లక్షిత బలైంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాళెంకు చెందిన ఆరేళ్ల లక్షిత తల్లిదండ్రులు దినేశ్, శశికళ తో కలసి అలిపిరి మెట్లమార్గంలో వేగంగా నడచుకుని రావడం....శుక్రవారం రాత్రి చీకటిపడటంతో 7.30-8గంటల ప్రాంతంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుతపులి దాడిచేసి లాక్కెళ్లి చంపి తినేయడం విషాదం కలిగించింది. పిల్లలతో కలసి నడకమార్గంలో రావాల్సిన తల్లిదండ్రులు చిన్నారిని ఒక్కదాన్నే ముందుకు నడిపించడం ఇప్పుడు పాప ప్రాణాలు బలితీసుకునేలా మారింది. రాత్రి 8గంటల సమయంలో పాప కనిపించలేదని దాదాపు రెండు గంటలపాటు మళ్లీ మెట్లమార్గంలో క్రిందకు వెళ్లడం, ≫2



వాలంటీర్ చేతిలో హత్యకు గురైన కోటగిరి వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పవన్ కల్యాణ్

# వలంటీర్లు కాదు.. దండుపాళ్యం బ్యాచ్

## వారి చేతిలో హతమైన వరలక్ష్మి కుటుంబానికి ఓదార్పు

### పూర్తి స్థాయి సాయం అందిస్తా: జనసేన అధినేత పవన్

**విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మీ వాలంటీర్లు తప్పులుచేస్తే అధికార పార్టీ నాయకులు పరామర్శకు కూడా రారా. తప్పు ఎవరు చేసినా తప్పే.., బాధ్యతగా వచ్చి పరామర్శించి భరోసా ఇవ్వకపోతే ఎలా? అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. పోలీసు వెరిఫికేషన్ లేదు సర్టిఫికేట్లు తీసుకున్నారో లేదో తెలియదు, వాలంటీర్లు పేరిట సమాంతర వ్యవస్థ తీసుకువచ్చి ఈ ప్రభుత్వం నేరుగా ఇళ్లలోకి పంపివేసిందన్నారు. ఇంట్లో ఏ సమయంలో ఎవరెవరు ఉంటారు? ఎవరు ఎక్కడ ఉద్యోగం చేస్తారు? అన్న సమాచారం మొత్తం వారికి తెలిసిపోవడమే ఇలాంటి సంఘటనలకు కారణం అన్నారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ దండుపాళ్యం బ్యాచ్‌కి వీళ్లకి తేడా ఏముందని ప్రశ్నించారు. శనివారం ఇటీవల విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలు కోటగిరి వరలక్ష్మి భర్త గోపాలకృష్ణ, కుమారుడులతో పాటు కుమార్తెను పరామర్శించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ వాలంటీర్ల ≫2

# 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

## ఎస్సీ సామాజిక వర్గం ప్రతినిధులతో లోకేష్

### జగన్ పాలనలో ఎక్కువ నష్టం దళితులకే



శనివారం పెదకూరపాడులో ఎస్సీ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్

**అమరావతి, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడుజిల్లా పెదకూరపాడు నియోజవర్గంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రను చేపట్టారు. శనివారం మధ్యాహ్నం పెదకూరపాడులో ఎస్సీ సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, జగన్ పాలనలో ఎక్కువగా నష్టపోయింది దళితులే అని అన్నారు. దళిత ద్రోహి జగన్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరును తొలగించారని అన్నారు. దళితులకు కనీస గౌరవం ఇచ్చే మనసు జగన్‌కు లేదన్నారు. దళితులకు చెందిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేశారన్నారు. అంతేకాకుండా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న విదేశీ విద్య వంటి పథకాలను రద్దుచేశారని దుయ్యబట్టారు. టిడిపి పాలనలో రూ.40 వేల కోట్లను ఎస్సీ సబ్‌ప్లాన్ కోసం ఖర్చుచేయటం జరిగిందన్నారు. దళితవాడల్లో సిసిరోడ్లు నిర్మించామని అన్నారు. తాను పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్నపుడు సిసిరోడ్లు, డ్రైనేజీ, ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు దళిత కాలనీల నుంచే ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నానని అన్నారు. అంబేద్కర్ పేరుతో విదేశీవిద్య పథకాన్ని తీసుకొచ్చి దళిత యువత ఉన్నత విద్య. చదువుకు సాయం అందించామని అన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించినట్టు తెలిపారు. 2.70 లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించామని అన్నారు. ఇన్నోవాలు, జేసీబిలు, వ్యాపారాలు చేసుకోవటానికి రుణాలు అందించినట్టు తెలిపారు. అమరావతి దళిత రైతుల తరపున పోరాటం చేసినందుకు మొదటిసారి పోలీసుస్టేషన్‌కు వెళ్లానని అన్నారు. దళిత యువతి రమ్యను హత్యచేసినపుడు నేను పోరాడినందుకు నేను రెండోసారి పోలీసు స్టేషన్‌కు వెళ్లానని అన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ≫2

## డిజిటల్ సంతకాల దుర్వినియోగం కేసు

# ఐదుగురు కీలక నిందితుల అరెస్ట్

2లో



మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో శనివారం సంత్ రవిదాస్‌జీ మెమోరియల్‌కు శంకుస్థాపన సందర్భంగా విగ్రహానికి అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

# ఉన్నత ప్రమాణాలతో విద్య

≫ యర్ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రఖ్యాత జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇప్పటి నుండే కష్టపడి చదవాలన్నారు. తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగంలో రాష్ట్రం ఉన్నతస్థాయిలో పరుగులు పెడుతుందని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం నాలుగు కళ్లుగా భావించి పాలనలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఆముదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి బాట పట్టిస్తున్న సీనియర్ నాయకులు సభాపతి తమ్మినేని సీతారాం నాయకత్వంను బలపర్చాలన్నారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ అందవలపు సూరిబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో గతనాలుగేళ్లలో అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా ఆముదాలవలస నియోజకవర్గం గుర్తింపు పొందిందన్నారు. బిసి కులాలకు సాధికారిత కల్పించి తమ లాంటి వారికి కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్న ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారన్నారు. పేదల ముఖ్యమంత్రిగా, పేదల అభివృద్ధికి నిరంతరం చొరవ చూపే నేతగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పాత పట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సాధికారిత కల్పించే విధంగా బిసిలకు పెద్దపీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలదొక్కుకునేలా కష్టపడి చదవాలని కోరారు. మాజీ కేంద్రమంత్రి కృపారాణి మాట్లాడుతూ సంక్షేమ యుగపురుషునిగా భారత దేశంలో కీర్తి గాంచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసునిగా జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ రాజ్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని అత్యంత సీనియర్ నేతగా గుర్తింపు పొందిన తమ్మినేని సీతారాం నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని సూచించారు. బిసి వెల్ఫేర్ సెక్రటరీ కృష్ణమోహన్ మాట్లాడుతూ మహనీయుడు, చరిత్రలో గుర్తుండిపోయే వ్యక్తి జ్యోతిరావు పూలే పేరుతో ఆముదాలవలసలో బాలికల జూనియర్ కళాశాల ప్రారంభించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్ కళాశాలలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరంనుండి సైన్స్ గ్రూపులతో పాటు వృత్తివిద్య కోర్సులను ఇక్కడ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శాంతి, బిసి వెల్ఫేర్ అధికారిణి అనురాధ, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీలు కె.నాగేశ్వరరావు, కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండలపార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, బేవర మల్లేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన మార్కెటింగ్

≫ సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాకు ఒక్కటి తప్పనిసరిగా కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యూ ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలను అమ్ముడు పోవడం లేదని రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిలో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగాకూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. టామాటాకు ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పుడు మంచి ధర పలికిందన్నారు. ఇప్పుడు ఉత్పత్తి పెరుగుతుండటంతో రేటు తగ్గుతుందన్నారు. అయితే రైతుకు పంటలపై అనుకూల, ప్రతికూల పరిస్థితుల్లో ఆదాయం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.

కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్, సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు. ఈ సమాచారం అందుకోగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకో వాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికా రులకు ఆదేశాలిచ్చారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేం దుకు రూ.4వేల కోట్లు వ్యయంచేస్తున్నామన్నారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అంది వ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాల న్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు. ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు. వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు.

# అవినీతిపై ఉక్కుపాదం

≫ ఈ సందర్భంగా లక్ష్యాలసాధనకు ముందు అవినీతిని అరికట్టాలని సూచించారు. తనప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వాల గురుతర బాధ్యత అవినీతిని అరికట్టడమేనని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టుల్లో ఉన్న లీకేజీలను అరికట్టామని, మిలియన్లకొద్దీ లబ్ధిదారులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ అవుతుండటంతో లబ్ధిపొందుతున్నారన్నారు. 360 బిలియన్ డాలర్లు ఇప్పటివరకూ పంపిణీచేసామని, 33 బిలియన్ డాలర్లను ఆదాచేసామని చెప్పారు. మా ప్రభుత్వంలోని ఈమార్కెట్‌ప్లేస్, జిఇఎం పోర్టల్ వంటివి ప్రభుత్వ కొనుగోళ్లలో పారదర్శకతను పెంచాయన్నారు. 2018లో ఆర్థికనేరగాళ్లకోసం ప్రత్యేక చట్టంతెచ్చామని, ఈదిశగా ప్రభుత్వం ఈ నిందితులనుంచి ఇప్పటివరకూ 1.8 బిలియన్ డాలర్లు రికవరీచేసిందని అన్నారు. నేరస్తుల ఆస్తులను అటాచ్‌చేసేందుకు అవినీతిని నిరోధకశాఖ, ఈడిశాఖలు, మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగిస్తుండటంతో ఎంతో మేలుజరుగుతోందన్నారు. 2014నుంచి ఇప్పటివరకూ 12 బిలియన్ డాలర్లమేర ఆస్తులు జప్తుచేయగలిగామని మోడీ పేర్కొన్నారు.



శనివారం గురుగ్రామ్‌లో బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తిరంగా యాత్ర నిర్వహించిన దృశ్యం

# చిరుతకు చిన్నారి బలి

≫ మోకాళ్లపర్వతం వరకు వెదికారు. అయినా తోటిభక్తులతో పాటు కూడా ఆరేళ్ల లక్షిత కనిపించకపోవడంతో వెదుకులాట మొదలుపెట్టారు. రాత్రి 11గంటల వరకు కూడా పాప ఆచూకీ లేకపోవడంతో మోకాళ్లపర్వతం నుండే పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే తిరుమల 2టౌన్ సిఐ చంద్రశేఖర్, పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది 70మంది వరకు సిసికెమెరా ఫుటేజీల ఆధారంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో గాలించారు. కనీసం ఆచూకీ లేకపోయింది. శనివారం తెల్లవారేలోపు పాప చిరుతపులికి బలై తలను తెగేసిన మృతదేహం కనిపించడంతో ఆ తల్లిదండ్రుల కన్నీరుమున్నీరుతో విషాదం అలుముకుంది. దేవుని దర్శనం కోసం వచ్చి ఇలా విషాదంఘటన జరగడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. గతంలోనూ ఏడాది క్రిందట ఇదే రీతిలో కాలినడక తిరుమలకు వచ్చామని, పాప వేగంగా మెట్లపై నడిచిందని తల్లి బోరున విలపించింది. ఇప్పుడు విధి ఇలా మాకు ఎదురైందని కన్నీటిపర్యంతమైంది. శనివారం ఉదయం తిరుపతి రుయా ఆస్పత్రి మార్చురీలో పాప మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించిన వైద్యులు అనంతరం తల్లిదండ్రులకు అప్పగించి పోతిరెడ్డిపాళెంకు తరలించారు. ఇదిలా ఉండగా తిరుమల ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాలు అటవీప్రాంతంలో ఉండటం, తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు, ఏనుగుల సంచారం ఉన్నా కనీసం తగిన రక్షణచర్యలు తీసుకోకపోవడం విచారకరమని భక్తులు వాపోతున్నారు. భక్తుల భద్రతపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రూ.10లక్షల నష్టపరిహారం:** అలిపిరి కాలినడక మార్గంలో తిరుమల దేవుని దర్శనానికి వస్తూ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద చిరుతదాడికి గురై మృతిచెందిన బాలిక లక్షిత కుటుంబానికి 10లక్షలరూపాయలు నష్టపరిహారం అందిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రకటించారు. మృతురాలి కుటుంబసభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు. టిటిడి తరపున 5లక్షలు, అటవీశాఖ నుంచి 5లక్షలు రూపాయలు బాలిక కుటుంబానికి అందజేస్తామన్నారు.

**నడకదారుల్లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి:** తిరుమలకు కాలినడకన వచ్చే తల్లిదండ్రులు, భక్తులు తమ వెంట తీసుకువచ్చే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారిని తమవెంట పెట్టుకుని రావాలని టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలిపిరి శ్రీవారిమెట్టు మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరింత పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. నడకమార్గంలో చిన్నారి లక్షితపై చిరుత దాడిచేయడం, చంపి తినడం చాలా బాధాకరమన్నారు. 500 సిసికెమెరాలు ఏర్పాటుచేస్తామని, నడకమార్గానికి రెండువైపులా కంచె ఏర్పాటుకు సమగ్రనివేదిక తయారుచేయాలని డిఎఫ్‌ఒను ఆదేశించారు. నడకదారిలో ఇప్పటికే 30 మంది టిటిడి భద్రతసిబ్బంది, 10మంది అటవీశాఖ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. 100మంది భక్తులను గుంపుగా నడకమార్గంలో అనుమతించనున్నామన్నారు. నడకమార్గాల్లో సాయంత్రం 6గంటల వరకే భక్తులను అనుమతించేలా కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:12/08/23

| DAY - SINGAM SERIES Dr No:199 | DAY - KUIL SERIES Dr No:199 |
|---|---|
| 1st Prize Rs.100000/- 745725 | 1st Prize Rs.100000/- 228351 |
| 2nd Prize Rs.7000/- 48781 | 2nd Prize Rs.7000/- 53186 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05891 17794 18885 41135 61256 | 20190 22062 22767 32728 50601 |
| 81384 85285 88439 90116 91337 | 51770 53121 71585 74747 80472 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0754 1018 2024 2432 2957 3663 4483 | 1629 1994 2276 3814 3897 4638 5653 |
| 9085 9138 9969 | 5787 5923 8294 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1489 1498 1902 3607 4039 4492 4888 | 0559 2569 3830 4326 5052 5090 5553 |
| 5898 7349 9954 | 7780 8091 9030 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0249 2102 3294 4825 5831 6926 8956 | 0011 1268 2803 4484 5660 7233 9150 |
| 0497 2222 3295 4883 5866 6955 9024 | 0106 1358 2912 4529 5809 7313 9217 |
| 0499 2260 3322 4961 6006 7196 9072 | 0234 1383 3220 4704 5895 7761 9302 |
| 0833 2341 3459 5125 6026 7418 9204 | 0252 1565 3300 4707 5908 7810 9482 |
| 0899 2466 3692 5179 6115 7426 9336 | 0303 1601 3338 4812 5980 7911 9515 |
| 0906 2498 3803 5354 6192 7458 9523 | 0399 1638 3455 4901 6183 8168 9625 |
| 1027 2532 3896 5418 6395 7505 9635 | 0486 1700 3701 4923 6434 8210 9801 |
| 1040 2628 4192 5468 6544 7633 9667 | 0505 1708 3822 5204 6481 8268 9889 |
| 1287 2697 4199 5588 6572 7677 9934 | 0633 2038 3851 5226 6521 8506 9891 |
| 1390 2885 4283 5607 6581 7970 9980 | 0683 2093 4091 5317 6576 8563 9941 |
| 1568 2905 4311 5616 6648 7981 | 0702 2140 4100 5325 6601 8640 |
| 1801 2993 4361 5662 6660 8026 | 0728 2326 4103 5363 6651 8767 |
| 1840 3098 4434 5666 6731 8144 | 0952 2367 4250 5492 7028 8813 |
| 2030 3111 4532 5728 6853 8162 | 0976 2603 4356 5583 7045 8848 |
| 2092 3257 4780 5822 6873 8749 | 1173 2627 4445 5634 7166 8902 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:12/08/23

| DAY - ROSA SERIES Dr No:199 | DAY - DEAR SERIES Dr No:199 |
|---|---|
| 1st Prize Rs.100000/- 312418 | 1st Prize Rs.100000/- 116894 |
| 2nd Prize Rs.7000/- 08066 | 2nd Prize Rs.7000/- 52813 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01792 23376 32479 55038 77369 | 01310 07515 08088 31371 38608 |
| 78619 78961 92945 97046 97826 | 43470 47287 48500 58356 72349 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0174 0418 0975 1757 2375 3653 5548 | 1115 1408 3165 3215 5047 5228 5424 |
| 6901 7193 8709 | 6156 8601 8724 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0199 0502 0746 0913 1382 2360 4916 | 1812 3237 3501 4556 4642 5095 5968 |
| 5205 6295 8626 | 6312 7686 7927 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1368 3209 4280 5960 7352 8791 | 0035 1316 2624 4319 5894 7655 8773 |
| 0087 1420 3233 4484 5968 7437 8831 | 0038 1527 2757 4483 5906 7733 8807 |
| 0134 1438 3243 4527 6030 7666 8835 | 0041 1542 2962 4735 5919 7914 9056 |
| 0149 1445 3272 4760 6119 7697 9472 | 0058 1656 3089 4947 6101 7930 9062 |
| 0302 1452 3322 4789 6268 7746 9766 | 0332 1695 3205 4959 6225 7953 9085 |
| 0314 1573 3783 4827 6385 7758 9767 | 0481 1837 3437 4981 6373 7983 9146 |
| 0416 2006 3794 5045 6414 7828 9786 | 0539 1932 3510 5000 6518 7984 9277 |
| 0442 2199 3823 5080 6438 7948 9803 | 0854 2057 3512 5098 6587 8025 9725 |
| 0550 2348 3855 5136 6589 8309 9840 | 0862 2280 3694 5292 6720 8147 9735 |
| 0708 2397 3990 5320 6613 8346 9975 | 1063 2285 3831 5477 6766 8157 9934 |
| 0786 2539 4013 5465 6773 8678 | 1101 2310 3865 5619 6827 8276 |
| 0918 2591 4093 5471 6844 8692 | 1261 2321 3889 5759 6923 8295 |
| 1022 2669 4145 5510 7017 8713 | 1266 2447 3939 5780 7110 8542 |
| 1062 2745 4149 5597 7104 8762 | 1295 2531 4077 5835 7354 8614 |
| 1320 2861 4246 5686 7226 8773 | 1312 2565 4227 5852 7628 8650 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:12/08/23

| DAY - THANGAM SERIES Dr No:199 | DAY - VAIRAM SERIES Dr No:58 |
|---|---|
| 1st Prize Rs.100000/- 475187 | 1st Prize Rs.50000/- 725253 |
| 2nd Prize Rs.7000/- 93562 | 2nd Prize Rs.7000/- 59669 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05696 11358 15372 17181 31965 | 04038 06977 11001 35056 47828 |
| 38813 50357 68860 69840 77135 | 64490 75262 83737 86980 95848 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0489 1190 1716 1933 3084 8002 8072 | 0106 0568 0966 1085 1738 2229 7458 |
| 8993 9122 9945 | 8341 8587 9251 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0902 4053 4810 5093 5144 5364 5781 | 1261 1442 1926 1930 3897 3955 4503 |
| 6869 8043 8366 | 5120 5274 5728 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 0668 1974 3629 5036 7045 9355 | 0033 0940 2763 4667 6160 8328 9083 |
| 0084 0822 2011 3632 5087 7061 9372 | 0101 1106 3146 4685 6406 8373 9123 |
| 0122 0830 2259 3637 5447 7170 9418 | 0129 1125 3168 4789 6497 8374 9222 |
| 0191 0888 2613 3820 5513 7172 9494 | 0190 1217 3439 4983 6617 8422 9396 |
| 0236 0992 2829 3841 5573 7219 9500 | 0271 1279 3442 5125 6679 8426 9427 |
| 0241 1209 3069 4042 5724 7888 9636 | 0334 1429 3514 5434 6833 8449 9680 |
| 0350 1291 3093 4128 5727 8146 9795 | 0380 1443 3522 5474 7333 8622 9719 |
| 0431 1337 3136 4294 5732 8250 9796 | 0427 1624 3563 5496 7576 8676 9837 |
| 0473 1460 3220 4427 5740 8294 9859 | 0456 1682 3642 5594 7631 8699 9923 |
| 0502 1636 3253 4484 6019 8392 9904 | 0571 2127 3677 5628 7701 8809 9993 |
| 0521 1731 3349 4527 6196 8518 | 0676 2329 3772 5729 7743 8817 |
| 0548 1859 3440 4557 6607 8690 | 0678 2435 3797 5781 8073 8868 |
| 0607 1900 3457 4701 6611 9007 | 0861 2614 3903 6078 8103 8936 |
| 0610 1918 3570 4757 6957 9026 | 0870 2670 4164 6133 8237 8987 |
| 0663 1949 3613 4762 6994 9218 | 0894 2733 4401 6157 8240 9039 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:12/08/23

| DAY - NALLANERAM SERIES Dr No:199 | DAY - MANI SERIES Dr No:58 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514620 | 1st Prize Rs.50000/- 625746 |
| 2nd Prize Rs.7000/- 45907 | 2nd Prize Rs.7000/- 77900 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00319 11528 28141 53281 53980 | 18953 31755 36270 43767 46364 |
| 60980 63381 74201 77123 81371 | 48187 53407 59648 72729 97445 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1030 2018 2027 2374 2804 3323 5742 | 1096 1706 2334 2986 4144 5650 6183 |
| 5838 6250 8259 | 6609 7980 8158 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0368 0528 1250 1965 3316 3478 5404 | 0020 1836 3272 3329 3371 4102 7529 |
| 5659 8320 9420 | 8476 9259 9586 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1715 2930 4418 6091 7196 9302 | 0028 1800 2887 4167 5663 7145 8538 |
| 0058 1788 3051 4614 6117 7203 9410 | 0066 1820 3097 4390 5894 7341 8542 |
| 0096 1862 3127 4818 6148 7254 9462 | 0111 1929 3146 4490 6099 7342 8547 |
| 0461 1936 3160 4897 6231 7262 9634 | 0114 1973 3302 4523 6130 7468 8689 |
| 0600 2049 3195 5142 6268 7489 9693 | 0176 2032 3335 4663 6231 7602 9104 |
| 0606 2075 3328 5445 6304 7548 9709 | 0296 2115 3377 4682 6289 7739 9160 |
| 0640 2136 3550 5571 6407 8040 9819 | 0444 2152 3384 4687 6370 7871 9200 |
| 0717 2306 3645 5657 6446 8403 9907 | 0498 2173 3404 4843 6440 7924 9479 |
| 0813 2480 3668 5702 6474 8511 9925 | 0738 2370 3508 4907 6441 7944 9502 |
| 0877 2606 3725 5800 6618 8534 9928 | 0949 2408 3548 5211 6548 8232 9984 |
| 1038 2713 3955 5817 6651 9000 | 0994 2599 3575 5350 6621 8257 |
| 1041 2744 4133 5823 6681 9035 | 1168 2677 3654 5536 6802 8325 |
| 1245 2781 4202 5869 6742 9166 | 1175 2719 3694 5541 7037 8381 |
| 1302 2800 4217 6042 6894 9178 | 1367 2721 3935 5566 7058 8454 |
| 1693 2814 4360 6076 7152 9237 | 1540 2878 4106 5654 7064 8496 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:12/08/23

| DAY - KUMARAN SERIES Dr No:199 | DAY - VISHNU SERIES Dr No:199 |
|---|---|
| 1st Prize Rs.50000/- 927278 | 1st Prize Rs.50000/- 442415 |
| 2nd Prize Rs.7000/- 45430 | 2nd Prize Rs.7000/- 64118 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04891 22226 36980 40899 40910 | 08524 08613 21460 59178 60732 |
| 68731 69923 85265 86117 94370 | 67867 81691 90755 96007 96158 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0346 2201 4255 6459 6830 7281 7307 | 0343 1030 3454 5197 6730 6977 7907 |
| 7875 9461 9679 | 8272 8627 9374 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 2616 2894 8156 8315 8873 9168 | 1355 1762 3324 3729 4942 5718 8417 |
| 9192 9210 9859 | 8795 8803 9220 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1515 2846 4572 5663 7409 8712 | 0006 1096 2785 4031 6148 7220 8765 |
| 0073 1649 2991 4671 5841 7498 8972 | 0122 1179 2949 4122 6246 7227 8819 |
| 0241 1693 3073 4692 5905 7549 9125 | 0164 1243 3001 4435 6329 7552 9093 |
| 0258 1756 3265 4725 6015 7760 9368 | 0246 1405 3010 4579 6459 7576 9480 |
| 0269 1863 3556 4770 6369 7935 9448 | 0275 1461 3013 4802 6483 7700 9558 |
| 0424 1964 3585 4811 6372 8106 9661 | 0293 1586 3282 4882 6511 7749 9642 |
| 0522 2112 3596 4836 6550 8123 9672 | 0302 1639 3314 4888 6558 7755 9678 |
| 0562 2203 3653 4874 6802 8239 9881 | 0414 1751 3350 5436 6752 7919 9741 |
| 0633 2263 3702 4972 6896 8382 9944 | 0470 2055 3552 5548 6794 7940 9812 |
| 0729 2278 3889 4979 7011 8414 9972 | 0581 2333 3782 5641 6881 7985 9892 |
| 0773 2474 3897 5076 7013 8435 | 0816 2370 3783 5707 6997 8242 |
| 1080 2641 4308 5169 7077 8547 | 0933 2470 3839 5890 7009 8253 |
| 1334 2669 4325 5283 7104 8641 | 0972 2473 3861 6022 7098 8466 |
| 1365 2687 4343 5602 7262 8648 | 1016 2521 3885 6057 7175 8563 |
| 1506 2709 4517 5634 7319 8691 | 1052 2684 4011 6092 7199 8643 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:12/08/23

| SWARNALAXMI SERIES Dr No:199 | DAY - LION SERIES Dr No:58 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859213 | 1st Prize Rs.50000/- 469196 |
| 2nd Prize Rs.7000/- 61310 | 2nd Prize Rs.7000/- 82819 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15264 15596 26346 37432 48129 | 14129 25923 36557 47200 47898 |
| 59623 61748 72831 83911 94730 | 58527 69456 71229 82206 93809 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1018 2047 4700 5075 5985 6046 7596 | 3362 3658 4550 5490 5715 8819 8820 |
| 8926 9127 9128 | 9042 9208 9839 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0465 1770 2906 3948 4108 4563 5969 | 0878 0976 1891 2815 2841 3676 4476 |
| 8161 9041 9866 | 5298 9161 9371 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1823 3853 4956 7191 8194 9018 | 0002 1768 2940 4433 6203 7443 8914 |
| 0219 1830 3922 5173 7380 8356 9049 | 0288 1841 3015 4467 6316 7635 9019 |
| 0226 1832 4030 5283 7400 8396 9063 | 0329 1932 3084 4494 6320 7789 9084 |
| 0259 2014 4041 5515 7406 8432 9277 | 0548 2065 3137 4512 6404 7943 9101 |
| 0338 2036 4104 5580 7424 8483 9621 | 0552 2133 3275 4602 6588 7960 9326 |
| 0600 2200 4246 5701 7509 8654 9643 | 0631 2176 3279 4706 6640 8056 9414 |
| 0757 2565 4297 5974 7593 8662 9671 | 0658 2316 3312 4717 6764 8175 9485 |
| 0866 2935 4342 6115 7731 8675 9758 | 0812 2332 3436 4838 6855 8182 9560 |
| 0918 3075 4372 6147 7796 8712 9793 | 1001 2360 3928 5333 6983 8260 9942 |
| 1150 3089 4432 6309 7853 8834 9854 | 1157 2371 4076 5337 7021 8378 9988 |
| 1265 3300 4495 6774 7861 8839 | 1168 2521 4087 5400 7061 8398 |
| 1347 3372 4564 6848 7866 8842 | 1226 2614 4091 5619 7130 8410 |
| 1449 3495 4792 6898 8066 8921 | 1513 2697 4093 5737 7179 8631 |
| 1496 3535 4872 7062 8125 8976 | 1575 2771 4307 5876 7288 8704 |
| 1510 3810 4922 7177 8189 8993 | 1693 2786 4409 6061 7427 8794 |

## దండుపాళ్యం బ్యాచ్

≫వద్ద ప్రతి ఇంటి సమాచారం ఉంటుంది ప్రతి ఒక్కరి వివరాలు వారికి తెలుస్తున్నాయన్నారు. వాలంటీర్లకు ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఇచ్చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి సర్టిఫికేట్లు కావాలి వాలంటీర్ వ్యవస్థకు ఎలాంటి క్వాలిఫికేషన్ ఉందో తెలియదు చిన్న పరీక్ష రాయించి ఉద్యోగాలు ఇచ్చేశారు చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగం ఇవ్వాలన్నా అన్ని వివరాలు తెలుసుకుని గాని ఇవ్వంకానీ వాలంటీర్లునేరుగా ఇళ్లలోకి పంపించేశారు. కనీసం ఎంక్వయరీ లేకుండా ఉద్యోగాలు ఇచ్చేస్తారా? అని అన్నారు. చట్టం బలంగా పని చేస్తుందన్నారు. భయం ఉంటే ఇలాంటి తప్పులు జరగవు అని అన్నారు. వరలక్ష్మి కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండగా నిలుస్తాం ఘటన గురించి తెలుసుకుని చాలా బాధ కలిగింది. నా వ్యయపరంగా పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తాను ఇలాంటి దుస్థితి ఎవరికి రాకూడదని అన్నారు.

## ఉద్యోగాలు కల్పిస్తాం

≫ హత్యచేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకి వైకాపా నేతలు సన్మానాలు చేస్తున్నారని అన్నారు. దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపేశారని అన్నారు. సిఐ ఆనందరావును వేధించి వైకాపా నేతలు చంపేశారని ఆరోపించారు. పుంగనూరులో పాపాల పెద్దిరెడ్డి దళితుడు ఓం ప్రకాష్‌ను హతమార్చారని, దళితులను చంపిస్తుంటే సంఘాలు భయపడి మాట్లాడటం లేదన్నారు. దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని, దళిత రైతులకి సంకెళ్లు వేసి తీసుకెళ్లారని దుయ్యబట్టారు.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు.. ప్రతి గ్రామంలో కళాయి ద్వారా సురక్షిత మంచినీరు అందిస్తామన్నారు.. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య అమలుచేస్తామన్నారు.. వసతి దీవెన, విద్యా దీవెన అనే రెండు పనికిమాలిన కార్యక్రమాలు జగన్ తీసుకొచ్చారని, తరతరాలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దుచేసి కొత్త విధానం తెచ్చారన్నారు. ఈ కొత్త పథకం వల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారని చెప్పారు. జగన్ ఫీజులు ఇవ్వపోవటం వల్ల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక వెంటనే పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్నిఅమలు చేస్తామన్నారు.

# ‘ఢిల్లీ’ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

≫ వచ్చిన మరుసటి రోజే ఢిల్లీలో అధికారుల బదిలీలపై కేంద్రం ఓ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. గ్రూప్ ఏ అధికారులు బదిలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలపై నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ రాజధాని సివిల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి ఢిల్లీ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారను. ఇందులో సిఎం మినహా మిగిలిన ఇద్దరు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటారు. మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఉద్యోగుల బదిలీలు, నియామకాలు జరుగుతాయని ఆర్డినెన్స్ స్పష్టం చేసింది. ఒకవేళ వీరి మధ్య ఏకాభిప్రాయ కుదరకపోతే ఎల్జీదే తుది నిర్ణయమని పేర్కొంది. అంటే అధికారమంతా కేంద్రం చేతుల్లోనేఉంటుంది. దీంతో ఆ ఆర్డినెన్స్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఆర్డినెన్స్ స్థానంలో చట్టం తీసుకొచ్చేలా ఇటీవల జరిగిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ‘ఢిల్లీ సర్వీసుల బిల్లు’ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును విపక్ష కూటమి ఇండియా తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రతిపక్షాల నిరసనల మధ్య తొలుత లోక్‌సభ, ఆ తర్వాత రాజ్యసభ ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి. తాజాగా రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారింది. ఢిల్లీ సర్వీసుల బిల్లుతో పాటు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన, మరణాల నమోదు బిల్లు, జన్ విశ్వాస్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

దీంతో ఇవి కూడా చట్టంగా మారాయి. దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయ డంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పనడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు డేటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చారు. దీని ప్రకారం, ఇకపై డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా, సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్ఠంగా రూ.50 కోట్ల నుంచి గరిష్ఠంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించాలని నిబంధనలను తీసుకొచ్చారు.

# డిజిటల్ సంతకాల దుర్వినియోగం కేసు

# ఐదుగురు కీలక నిందితుల అరెస్ట్

## ఎపి సైబర్ క్రైమ్ సిఐడి ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**విజయవాడ,ఆగస్టు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)తో డిజిటల్ సంతకాలు దుర్వినియోగంపై కేసులో అయిదుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏపీ సైబర్ క్రైమ్ సిఐడి ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. నిందితులు కొందరు ఉద్యోగులు సిఎంవోలోని కార్యదర్శుల డిజిటల్ సంతకాలను దుర్వినియోగం చేసి సిఎం పిటిషన్‌లు జారీ చేసినట్లు తెలిపారు. సిఎంవోలోని రేవు ముత్యాలరాజు, ధనుంజయ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పేషీల్లో పనిచేస్తున్న ఈ ఉద్యోగులు తమ అధికారుల సంతకాలను దుర్వినియోగం చేసారన్నారు. ఒక్కో ఫైల్‌కు రూ.30వేల నుంచి రూ.50వేల వరకు వసూలు చేసారన్నారు. ఏప్రిల్ నుంచి 3నెలల్లో 66 సిఎంపిలు నిందితులు జారీ చేసారన్నారు. మొత్తం రూ.15లక్షలు వసూలు చేసినట్లు గుర్తించామన్నారు. అయితే ఏ ఫైల్‌కు తుది ఆమోదం రాలేదన్నారు.

డాక్టర్, టీచర్ల బదిలీకి సంబంధించిన దస్త్రాలను సిఎంపిలు జారీ చేసారు. సిఎం పేషీలోని కార్యదర్శి భరత్ గుప్తా మొదట ఈ డిజిటల్ సంతకాలు టాంపరింగ్ చేసినట్లు గుర్తించి ఫిర్యాదు చేసారు. సిఎంవోముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, డిజిటల్ సంతకం దొంగిలించి సీఎంపీలు జారీ చేసారు. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

13-8-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
ద్వాదశి ఉ.08-30; ఆరుద్ర ఉ.09-43
వర్జ్యం రా.10-41 ల 2-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లోని వారికి లాభాలుంటాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** ప్రత్యర్థుల వల్ల స్వల్ప నష్ట సూచనలు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** వ్యాపారులకు సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**ధనుస్సు:** వివాదాలకు దూరంగా వుండండి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. సామాన్య ధన లాభం.

**కుంభం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రక్తం మరిగిన 'చిరుత'!

## ● బంధించి 'జూ'కు తరలించకుంటే ప్రమాదమే! ● చిన్నారి లక్షిత మృతితో టిటిడిలో కదలిక

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సహజంగానే అడవుల్లో తిరుగాడే పెద్దపులి, చిరుతపులులు (క్రూర మృగాలు) ఇతర జంతవులను వేటాడి ఆహారంగా తీసుకుంటాయి. ఈ జంతువులు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చిన చిరుతలు ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్లీ దాడిచేయడానికి సిద్దంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఇదే విషయం నిజమైందనేది తాజాగా శుక్రవారంరాత్రి అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నెల్లూరుజిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాళెంకు చెందిన ఆరేళ్ల చిన్నారి లక్షిత సంఘటనలోనూ రుజువైందనేది తెలుస్తోంది. జూన్ 22వతేదీ సాయంత్రం కర్నూలు జిల్లాకు చెందిన నాలుగేళ్ల కౌశిక్ తల్లిదండ్రులతో కాలినడకన మెట్లపై వస్తుండగా ఏడవమైలు సమీపంలోని అటవీ ప్రాంతంనుంచి ఏకంగా చిరుతపులి దాడిచేసి బాలుడ్ని లాక్కెళ్లింది.ఆ రోజు అతని కుటుంబ సభ్యులు,స్థానికులు గమనించి అప్రమత్తంగా వెంటబడటంతో దాడిచేసి ఏడాదిన్నర వయస్సున్న చిరుత బాబును గాయాలతో వదలిపెట్టింది. దేవుని దయతో బాలుడు కోలుకుని క్షేమంగా ఇంటికెళ్లాడు. అయితే శుక్రవారం రాత్రి అందుకు భిన్నంగా లక్షిత తల్లిదండ్రులకు దాదాపు 20అడుగుల ముందు ఏకంగా చిన్నారి ఒంటిరిగా వేగంగా మెట్లపై నడుస్తున్న సమయంలో రాత్రి వేళ 7.30-8గంటల ప్రాంతంలో అటవీమార్గంలో చిరుతపులి దాడిచేసి లాక్కెళ్లి గొంతుకొరికి ఆపై ముఖం పూర్తిగా పీక్కుతిని దారుణంగా చంపితినడం విషాదకరంగా మారింది. చిరుతదాడిని ఎవరూ గమనించకపోవడంతో ఆరేళ్ల లక్షిత చిరుతకు ఆహారంగా మారింది.

తప్పిపోయిన పాప కోసం రాత్రంతా కుటుంబ సభ్యులు, పోలీసులు వెదికినా ఫలితం లేకపోయింది. చివరకు శనివారం తెల్లవారికల్లా చిన్నారి చిరుతదాడిలో దారుణంగా చనిపోయిందనేది గుర్తించారు. ఈ విషాదకర సంఘటన తిరుమలతిరుపతి దేవస్థానం చరిత్రలోనే మొట్టమొదటిగా నమోదైంది. జూన్ 22వతేదీ రాత్రి కాలినడక మార్గంలో నాలుగేళ్ల బాబుపై దాడిచేసిన చిరుతను 24గంటల్లోపే టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు బంధించినా దాన్ని కొన్నివందల కిలోమీటర్ల దూరంలోని దట్టమైన అడవిలో వదలిపెట్టాల్సి ఉంది. లేకుంటే తిరుపతిలోని ఎస్వీజూపార్కుకు తరలించి జూలోనే ఉంచాలి. అప్పుడే మనిషి రక్తం మరిగిన చిరుతలు మళ్లీ ఇలాంటి దాడులు చేయవనేది అటవీశాఖ వర్గాల అభిప్రాయం. ఇప్పుడు ఇలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా రెండునెలల క్రిందట కాలినడక మార్గంలో బంధించిన చిరుత ఇప్పుడు మళ్లీ ఆరేళ్ల పాపను బలితీసుకుందనేది చర్చనీయాంశమైంది. గతంలోనే కాలినడక మార్గాల్లో అదనంగా సిసికెమెరాలు ఏర్పాటు దిశగా టిటిడి కార్యాచరణ సిద్దంచేసింది. అయితే చిరుతను బంధించడంతో కొంత సడలింపుజరిగింది. ఇప్పుడు మళ్లీ చిన్నారిని బలితీసుకుని తినేయడంతో మళ్లీ టిటిడి అధికారుల్లో కదలికమొదలైంది. చిరుత కోసం బోన్లు ఏర్పాటుచేసిన అధికారులు బంధిస్తే జూకు తరలించడమే మంచిదని చెబుతున్నారు.

**విషాదంగా మారిన కాలినడకమార్గం:**

అభంశుభం తెలియని చిన్నారి ఆరేళ్ల లక్షిత తన తల్లిదండ్రులతో మరో ఇద్దరు చిన్నారులతో కలసి ఉత్సాహంగా వేగంగా మెట్లమార్గంలో నడచివెళుతుండగా రాత్రివేళ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుతదాడిచేసి చంపేయడం విషాదంగా మారింది. అప్పటివరకు భక్తులు ఎవరిదారిన వాళ్లు నడచుకుంటూ కొండెక్కుతున్నారు. శనివారం ఉదయం ఈ దారుణసంఘటన వెలుగుచూడటంతో టిటిడి వర్గాలు, అటవీశాఖ అధికారులు తీవ్రంగా కలతచెందారు. శనివారం పాపను చిరుత దాడిచేసి లాక్కెళ్లి చంపి తినిన ప్రాంతాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, విజిలెన్స్ అధికారులు పరిశీలించారు.

ఇకపై చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించేలా నిర్ణయించారు. యుద్దప్రాతిపదికన చిరుత సంచరించే మార్గాలుగా గుర్తించిన చోట్ల బోన్లు ఏర్పాటుచేశారు. ఈ సారి చిరుతను బంధిస్తే మరీ ఎలాంటి నిర్ణయంతీసుకుంటారనేది భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది.



# కాలినడక మార్గాల్లో 10మీటర్లకు ఒక సెక్యూరిటీ

## సాయంత్రం 6గంటల తరువాత నడకమార్గం మూసివేత!

**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి వస్తూ కాలినడక మార్గంలో చిరుతదాడికి చిన్నారి లక్షిత(06)బలైన సంఘటన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తుల భద్రతపై మరింత ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సంఘటన తరువాత శనివారం మధ్యాహ్నం ఆగమేఘాలపై తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ,అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ శ్రీనివాసులు, టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, డిఇ ఎలక్ట్రికల్స్ రవిశంకర్ రెడ్డి, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, ఆరోగ్యఅధికారి శ్రీదేవితో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. అలిపిరి మెట్లుమార్గంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా మరింత పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు ఇఒ తెలిపారు. నడకమార్గంలో 500 సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తామని, చిరుతను బంధించడం కోసం బోన్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. రెండు నడకమార్గాల్లో వందమంది భక్తులు గుంపుగా నడిచేలా ,వారికి వెనుక ముందు భద్రత సిబ్బంది బందోబస్తు ఏర్పాటుచేస్తామన్నారు. నడకమార్గంలో మధ్యాహ్నం 3గంటల వరకే భక్తులను అనుమతించేలా సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ,అటవీశాఖ అందించే నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఇఒ వివరించారు. ట్రాంక్విలైజర్స్, బోన్లు సహకారంతో నడకమార్గాల్లో సంచరించే వన్యమృగాలను బంధించనున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

## సుందరతిరుమల-శుద్ధతిరుమలలో పాల్గొనడం పూర్వజన్మసుకృతం

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 12ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో బాటు తిరుమల ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాలను మరింత శుభ్రంగా ఉంచేందుకు చేపట్టే "సుందర తిరుమల-శుద్ధ తిరుమల"కార్యక్రమంలో పాల్గోనడం పూర్వజన్మసుకృతంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అభివర్ణించారు. రెండవశనివారం పురస్కరించుకుని శనివారం ఉదయం టిటిడి ఆధ్వర్యంలోని కళాశాలలు, విద్యాసంస్థలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు, అధ్యాపకులతో కలసి తిరుమలను ప్లాస్టిక్ రహితక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛతిరుమల చేపట్టారు. ప్రతి మూడునెలలకోసారి నిర్వహించే ఈ కార్యక్రమంలో టిటిడిలోని అన్ని విభాగాలు పాల్గొని స్వచ్ఛందంగా శుద్ధ తిరుమలకు సహకరించడం అభినందనీయమన్నారు. అన్ని ప్రాంతాలను శుభ్రం చేస్తూ, పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్తను పోగుచేసి తరలించారు. అందరికీ సౌకర్యాలు కల్పించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎస్వీయూ విసి ఆచార్య రాజారెడ్డి, మహిళ వర్సిటీ విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ రజిని, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భక్తుల భద్రత విషయంలో రాజీలేదు

### సాంకేతికంగా ఎదుర్కొనేలా ఆలోచన

### టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి

**తిరుమల, ఆగస్టు 12ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న లక్షలాది మంది భక్తుల భద్రత విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం రాజీపడే ప్రసక్తేలేదని,ఇలాంటి సంఘటనలను సాంకేతికంగా ఎలా ఎదుర్కోవాలనే విషయంపై ఆలోచన చేస్తున్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. కాలినడక మార్గంలో తల్లిదండ్రులతో కలసి తిరుమలకు వచ్చిన నెల్లూరుజిల్లా కోవూరు పోతిరెడ్డిపాళెంకు చెందిన లక్షితపై చిరుతపులి దాడిచేసి దారుణంగా చంపి తినేసిన సంఘటనతో కలతచెందారు. సాయంత్రం ఆయన కాలినడక మార్గంలో చిరుత దాడి,లక్షిత మృతదేహం లభించిన సంఘటనా స్థలిని పరిశీలించారు. చిరుత బాలికను అడవిలోకి ఎలా తీసుకువచ్చిందనే విషయాన్ని స్వయంగా అటవీశాఖ నుంచి తెలుసుకున్నారు. జూన్ 22న జరిగిన ఘటన తరువాత ఇప్పటికే భక్తుల భద్రతపై చాలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అటవీ, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా భద్రతా పరమైన చర్యలు తీసుకుంటున్నా సమర్థవంతంగా అమలు చేస్తున్నా,ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. బాలిక కుటుంబాన్ని టిటిడి తరపున ఆదుకుంటామని, భద్రతకు అనుసరించాల్సిన వ్యూహంపై సాంకేతికంగా ఆలోచన చేస్తామన్నారు.

## దొంగ ఓట్ల గుర్తింపు, ఓటర్ల నమోదుపై క్షేత్రస్థాయి నుంచి దృష్టి పెట్టాలి: సజ్జల



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో దొంగ ఓట్లు గుర్తింపు, ఓటర్లు నమోదుపై క్షేత్ర స్థాయి నుంచి దృష్టి పెట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు, జెసిఎస్ సమన్వయకర్తలతో సజ్జల టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ మెజార్టీ సాధించే దిశగా పార్టీ శ్రేణులు పనిచేసి, మరో సారి ఆంధ్రప్రదేశ్ సిఎంగా జగన్‌ను అధికారంలోకి తీసుకుని రావాలన్నారు. ప్రతి ఓటరును పోలింగ్ బూత్‌లో ఓటు వేయించే విధంగా అందరు సమన్వయంతో పనిచేయాలన్నారు.రాష్ట్రంలో ఉన్న దొంగ ఓట్ల తొలిగింపు, అర్హులైన వారికి ఓటు హక్కు లభించేలా అందరు దృష్టి సారించాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, శాసనసభ్యులు, ఇన్‌చార్జీల సహకారం అందించాలన్నారు. సమన్వయంతో ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. జసిఎస్ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు,గృహసారథులు అందరికి పార్టీ అండగా ఉంటుందన్నారు.పనిచేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలన్నారు.

విపక్షనేత అనుచిత విధానాలపై విరుచుకుని పడ్డారు. 2019లో ఘోరంగా ఓటమి పాలై వెంటిలేటరు మీదకు తెలుగుదేశం పార్టీ చేరుకుందన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రతి ఎన్నికలోను తెలుగుదేశం పార్టీ ఘోరా పరాజ యాన్ని చవి చూసిందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. చంద్రబాబు తన కార్యకర్తలను బూటకపు మాటలతో నమ్మిస్తున్నాడన్నారు. వారిలో ఎక్కువ శాతంమంది తమ నాయకుని మాటలు విశ్వసించడం లేదన్నారు. సిఎం జగన్ నేతృత్వంలో రెండవ పర్యాయం వరుసగా ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు.

# కమనీయం కార్తీకేయుని కల్యాణం



కుమారస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## వధూవరుల దర్శనం మహాభాగ్యం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత శ్రీవల్లిదేవసేన సమేత కుమార స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా కళ్యాణం నిర్వహించిన పాలకులు స్వామి అమ్మవార్లను వదూవరులుగా పట్టణంలో ఊరేగింపు జరిపి దర్శన భాగ్యం కల్పించారు. కళ్యాణం తంతును ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాలతో కుమారస్వామి తిప్ప పరిసరాలు దద్దరిల్లాయి. బాబూ అగ్రహారం పరిసరాలు పెండ్లి సందడితో కళకళ లాడింది. విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా మార్చారు.

శ్రీకాళహస్తిలో ఉత్సవాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. ఈ నేపథ్యంలో కార్తీకేయుని కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవాలను ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఎసి మల్లికార్జున ప్రసాద్, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, నాగభూషణంలు జవాబుదారి తనంతో వ్యవహరించారు.

**సంప్రదాయాలకు అద్దం పట్టిన కళ్యాణోత్సవం**

శుక్రవారం రాత్రి కార్తికేయుని కళ్యాణోత్సవానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవం ప్రాంగణాన్ని చక్కగా తీర్చి దిద్దారు. అంతేకాక పెండ్లి మండపం నుంచి కుమారస్వామి తిప్ప వరకు రోడ్డుకు ఇరువైపు మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరించి కళ్యాణ శోభను తీర్చి దిద్దారు. ఆలయంలోని అలంకార మండపం వద్ద వల్లిదేవసేన సమేత కుమారస్వామిని చక్కగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి ఉత్సవానికి సాగనంపారు. స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా వల్లిదేవ సమేత సుబ్రమణ్య స్వామిని వాహనాల మండపం వద్దకు తెచ్చి అంబారి వాహనంపై ప్రతిష్టించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, సూపరిం టెండెంట్ నాగభూషణం యాదవ్ ఆలయ సిబ్బంది, వెంట రాగా గ్రామోత్సవం సాగింది.

**కుమారస్వామి కొండ వద్ద కళ్యాణ వేదికగా..**

బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకొని స్థానిక భక్తులు హారతులిస్తుండగా వధూవరులుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ఊరేగింపుగా తీసుకొచ్చి విజ్ఞానగిరి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పందిరిలో ప్రతిష్టించారు. సర్వాలంకార భూషితుడైన సుబ్రమణ్యంస్వామిని వరుడుగా, సర్వాంగ సుందరంగా అలంకరించారు. వధువుగా శ్రీవల్లీదేవసేనను అత్యంత సుందరంగా అలంకరించి మండపంలోకి చేర్చారు. పంచ భూతాల సాక్షిగా సకల దేవతల సమక్షంలో వేదపండితులు వేదమంత్రాలు చదువుతుండగా స్వామి వారు అమ్మవార్లకు మాంగల్యలధారణ చేశారు. తరువాత నవవధువులపై తలంబ్రాలు కురిపించారు. ఈవైభవాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## లా అండ్ ఆర్డర్ దెబ్బ తీస్తే కఠిన చర్యలే

### రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



డిఎస్‌పి కార్యలయం ప్రారంభిస్తున్నా డిఐజి

**నరసాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేలేదని డిజీపి రాజేంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో డిజీపి పర్యటించారు. నరసాపురంలో డిఎస్‌పి కార్యలయంను ప్రారంభించారు,కోటి రూపాయలతో ఖర్చుతో నిర్మించారు. ఈ నిర్మాణనికి 13 మంది దాతలు సహకరించారు. అనంతరం మీడియాతో మాట్లడుతూ పుంగనూరులో పోలీసులపై అల్లరిమూకలు చేసిన దాడులను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికి సుమారు 80మందిని అదుపులోకి తీసుకోన్నామని అన్నారు. ఎవరైనా సరే పోలీసులపై దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. పుంగనూర్‌లో దాడికి పాల్పడింది స్థానికులా లేకా బయట నుండి వచ్చిన వ్యక్తుల అన్నదానిపై లోతైన విచారణ చేస్తున్నామని అన్నారు. పోలీసు వ్యవస్థ అందరి కోసం పని చేస్తుందని రాజకీయ పార్టీలు గుర్తించుకొని తమకు సహకరించాలని అన్నారు.

పోలిస్ వ్యవస్థలో కోత్త ఒరవడి సృష్టించామని, 1.40లక్షల మంది మహిళలు దిశాయాప్‌లో రిజిస్టర్ అయ్యారని అన్నారు. ఇప్పటి వరకు 27వేల మంది మహిళలు ఈ యాప్ ద్వారా పోలిసులకు కంప్లైంట్ చేశారు. గత ఏడాదితో పోల్చితే రాష్ట్రంలో 20శాతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద రాజు,జిల్లా ఎస్‌పి రవిప్రకాష్,డిఎస్‌పి వీరాచార్యులు పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధనలపై శాస్త్రవేత్తల ప్రసంగాలు



విక్రమ్ సారాభాయ్ జయంతి సందర్భంగా ఉపన్యాసమిస్తున్న షార్ శాస్త్రవేత్త

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 12 ప్రభాతవార్త:** విక్రమ్ సారాభాయ్ జయంతి సందర్భంగా శనివారం షార్ శాస్త్రవేత్తలు పలుచోట్ల అంతరిక్ష విజ్ఞానంపై ప్రసంగాలు చేశారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఐదు కళాశాలలు, పాఠశాలల్లో శాస్త్రవేత్తలు ప్రసంగించారు. చంద్రయాన్-3 గురించి పలుచోట్ల పిల్లలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. చెన్నైలోని రాజ్యలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో షార్ శాస్త్రవేత్తలు ఆనంద రాజ్, శంకరన్‌లు ప్రసంగించారు. తమిళనాడులోని పొన్నేరి వద్దఉన్న ఆర్ఎంకె ఇంజనీరింగ్ కళాశాలలో సుభాన్ ప్రసంగించారు. తిరుపతిలో జరిగిన మరో కార్యక్రమంలో ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీ కృష్ణ మాట్లాడారు. సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మహిళా శాస్త్రవేత్త ప్రీత అంతరిక్ష పరిశోధన గురించి వివరించారు. చిల్లకూరు మండలం చింతవరం జిల్లా పరిషత్ హైస్కూలులో టి.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. పలుచోట్ల ఈసారి సారాభాయ్ జయంతి కార్యక్రమాలలో షార్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సందర్భంగా కూడా శ్రీహరికోటను అంతరిక్ష ప్రయోగ కేంద్రంగా గుర్తించిన విక్రమ్ సారాభాయ్ సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు.

# డాక్టర్ హత్య కేసులో భర్తే హంతకుడు



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణంలో ఇటీవల హత్యకు గురైన మహిళా డాక్టర్ రాధ హత్యకేసులో రహస్యం బట్టబయిలైంది. ఆమెను భర్తే ఒక పథకం ప్రకారం కారు డ్రైవరు సహకారంతో అతి దారుణంగా హత్యచేసి, దోపిడి దొంగలు చేసిన పనిగా చిత్రీకరించే పనిచేసాడనే వాస్తవాన్ని పోలీసులు అన్ని ఆధారాలతో నిర్ధారించారు.నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన పిల్లలవైద్యనిపుణులైన రాధ హత్యకేసులో ఆర్థిక లావాదేవిలే హత్యకు గల కారాణాలుగా జిల్లా ఎస్పీ పి.జాషువా వెల్లడించారు. మచిలీపట్టణంలో డాక్టర్ లోక్‌నాద్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ రాధా భార్యభర్తలు తల్లిపిల్లల ఆస్పత్రిని సుదీర్ఘకాలం నుంచి నిర్వహిస్తున్నారు.కొంతకాలం నుంచి భార్యభర్తల మధ్య వ్యక్తిగత సంబంధాలు దెబ్బతిన్నాయి.తరచు కీచులాటలు చోటు చేసుకుంటున్నారు.వారి మధ్య గొడవలకు ఆర్థిక అంశాలు కీలకంగా మారాయి.ఈ పరిస్థితుల నడుమ వారి వద్ద 15ఏళ్లుగా నమ్మకంగా పనిచేస్తున్న కారు డ్రైవరు మధుతో బాధ చెప్పుకున్నాడు. రాధను చంపేయడానికి ఎవ్వరినైనా కిరాయికి కుదర్చమన్నాడు. తరువాత ఆలోచన మార్చుకుని తానే చంపుతాను సాయం చేయమన్నాడు. అందుకు మధు అంగీకరించారు.రాధా ,ఉమామహేశ్వరరావు కుమార్తె వివాహమై అత్తింట ఉంటుంది. కొడుకు వివాహం ఈమధ్యనే కావడంతో లాంఛనంగా అత్తింటికి వెళ్ళారు.గత నెల 25వ తేదిన ఇంట్లో పై అంతస్తులో ఒంటరిగా ఉన్న డాక్టర్ రాధాను ఉమామహేశ్వరరావు,డ్రైవరు మధుతో కలిసి ఒక్కసారి దాడి చేసారు.ఆక్సిజన్ సిలెండరులు బిగించేందుకు వినియోగించే రెంచీ సహాయంతో ఆమె తలపై కొట్టి చంపారు.ఆమె శరీరంపై ఉన్న నగలు తీసి సిలింగ్‌లో దాచారు. తరువాత ఎవ్వరికి అనుమానం రాకుండా ఆమె శవం ఉన్న చోట కారం చల్లారు.ఇలా చేయడం వలన దోపిడి దొంగల పని అని నమ్మించవచ్చునని భావించారు.రాధను చంపిన తరువాత ఇంటి వెనుక వైపు దారి నుంచి క్లినిక్‌లో వచ్చారు.డాక్టర్ ఉమామహేశ్వరరావు కొన్ని గంటలు తరువాత తన భార్యను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి,నగలు దోచుకుని పోయారంటూ ఫోన్ చేసాడు. దాంతో మచిలీపట్టణం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసారు.డీఎస్పీ మాధవరెడ్డి,సీఐ ఉమామహేశ్వరరావులు కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు.హత్య సమయంలో ఇంట్లో సీసీ కెమేరాలు పనిచేయక పోవడం అనే అంశం నుంచి దర్యాప్తును ప్రారంభించారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు ఫిర్యాదు అంశాలను నమ్ముతున్నట్లేనటిస్తూ. ఆయనపై నిఘా ఉంచారు. క్రైం పోలీసులు అనుమానం రాకుండా కారు డ్రైవరు మధుపై నిఘా పెట్టారు.ఈ క్రమంలో సీలింగ్ కింద బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. తెలివిగా వాటిని స్వాధీనం చేసుకున్నారు.తరువాత డాక్టర్ ఉమామహేశ్వరరావు,మధులను విడివిడిగా విచారించారు. ఈ నేపథ్యంలో డ్రైవరు మధు నిజం బయటపెట్టాడు.దాంతో హత్య కేసు చిక్కుముడి వీడింది.నేరం తానే చేసినట్లు డాక్టర్ ఉమామహేశ్వరరావు తెలిపాడు.మధు తన భార్యను గట్టిగా పట్టుకోగా.తాను రెంచీతో కొట్టి చంపానని అంగీకరించాడు.ఈ కేసులో ఏఎస్పీ హరిబాబు, మరో సిఐ రవికుమార్‌లు ఎంతో సహకరించారని ఎస్పీ జాషువా న్నారు.కేసులో నిజాలను రాబట్టి,నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించి పోలీసు అధికారులందరికి రివార్డుల కోసం డిజిపికి సిఫారు చేసామని తెలిపారు.

## పార్లమెంటులో ప్రధాని మోడీ డాన్‌లా ప్రవర్తిసున్నారు

### సిపిఐ జాతీయ కార్యదర్శి బినోయ్ విశ్వం



**విజయవాడ.ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటులో ప్రధాని మోడీ డాన్‌లా ప్రవర్తిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి బినోయ్ విశ్వం ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలకు భిన్నంగా పెత్తందారి తరహాలో వ్యవహరిస్తుందన్నారు. ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి తిరుపతికి వరకు సిపిఐ చేపట్టనున్న బస్సుయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు17 నుంచి సెప్టెంబర్8వ తేది వరకు బస్సు యాత్ర నిర్వహించబోతున్నామన్నారు. దేశంలోని కార్మికులకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అన్నారు. ఉద్యోగులు,కార్మికులు మరణించిప్పుడు చిన్నపాటి సహాయం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వాలు మరణించిన ఉద్యోగులు, కార్మికుల కుటుంబాలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలన్నారు. బిజెపి ప్రభుత్వంవల్ల పార్లమెంటు సమావేశాలకు పూర్తిగా విలువలేకుండా పోయిందన్నారు. బిజెపి పార్లమెంట్‌ను ఒక నానెన్స్‌గా మార్చేసిందన్నారు. మణిపూర్ అంశంపై చర్చించాలని పట్టుబట్టామన్నారు.అయితే బిజెపి ప్రభుత్వం ఈ అంశం చర్చకు తీసుకుని రాలేదన్నారు.ప్రభుత్వంప అవిశ్వాస తీర్మానం పెట్టామన్నారు.అందరితో కలిసి పెట్టామన్నారు. అవిశ్వాస తీర్మానం కారణంగా మోడీ పార్లమెంట్‌కు వచ్చారని తెలిపారు.మణిపూర్ అంశంలో కేంద్ర,రేపిస్టుల తరపున నిలబడుతోందని ఆరోపించారు. ప్రధాని, కేంద్ర ప్రభుత్వం మార్చాల్చిందే అని పిలుపును ఇచ్చారన్నారు. కేరళ మినహా మిగతా రాష్ట్రాల్లో లెఫ్ట్‌పార్టీలు బలహీనంగా ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.పార్లమెంట్‌లో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రసంగం ప్రహసనరగా ఉందనాన్నరు.

రాహుల్ గాంధీ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చాడు. అది ఫ్లయింగ్ కిస్ మాత్రమే,దానిని రాద్ధాంతం చేయడం ఏంటీ? అంటూ ఏద్దేవా చేసారు. బహిరంగంగా మణిపూర్‌లో మహిళల సిగ్గు పరిస్తే పార్లమెంట్‌లో కనీసం చర్చకు రాని స్మృతి ఇరానీకి రాహుల్‌గాంధీ విషయం స్త్రీ జాతిని అవమాన పరిచే విషయంగా కన్పించిందా? అన్నారు.ఎన్‌డిఎ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు.

13-8Pg4 :Layout 1 1/1/02 6:34 AM Page 1



# సముద్రం పాలవుతున్న నీటిని నియంత్రించలేమా?

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

'నూటికి డెబ్బైశాతం జనులు భూమినమ్ముకొని బ్రతుకుతున్న దున్నేవాడికి భూమిలేదురా కూలీ జనులకూ కూడు లేదురా' అంటూ వ్యవసాయ రంగంపై భారత పాలకుల హ్రస్వదృష్టిని గద్దర్ దశాబ్దాలుగా 'సకల సందులగల్ల దేశంలో దరిద్రమెట్లొందో' నాయనా అని ప్రశ్నించాడు. భారత దేశంలో ప్రతి ఎకరా భూమికి నీరందించడానికి తగినంత నీటి లభ్యత ఉన్నప్పటికి రాష్ట్రాల మధ్య నీటి యుద్ధాలు ప్రోత్సహిస్తూ సాగునీటి రంగాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూనే వున్నారు. భారత దేశం సాలుసరి సగటు వర్షాపాతం 120 సెం.మీ దేశంలో పురోగమన ఋతుపవనాలు (నైరుతి)75శాతం, ఈశాన్య ఋతుపవనాలు ఏర్పాటుకు ముందు కలిగే వాతావరణ మార్పులతో 10శాతం, తిరోగమన ఋతుపవనాల (ఈశాన్య)13శాతం, తుఫాను తదితర వాతావరణ ఒడిదుడుకులతో 2శాతం వర్షాలు పడుతాయి. ఈ వర్షాల వల్ల ఒకలక్షా 40వేల టిఎంసిల నీటి లభ్యత కలుగుతుంది. భూగర్భజాలలు రీచార్జీ అవడం, సూర్యతాపానికి ఆవిరవుతుంది. మిగితాది నిఖరంగా 83వేల టిఎంసిల స్వచ్ఛమైన నీరు నదుల్లోకి వచ్చి చేరుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా నేటికి 21వేల టిఎంసిల నీటిని నిలుపుకొనే సామర్థ్యం వున్న ప్రాజెక్టులు కట్టుకున్నాము. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో వర్షాభావం పరిస్థితి తలెత్తి గరిష్ట సామర్థ్యం కంటే తక్కువ నీటిని మాత్రమే వాడుకుంటున్నాము. 50వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నదని కేంద్రప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు తెలుపుతున్నాయి. మనదేశంలో ఏ ఇతర దేశాలకు లేనంతగా సాగుభూమి ఉంది. దేశం మొత్తం 83 కోట్ల ఎకరాల భౌగోళిక విస్తీర్ణంలో వుండగా అందులో 41కోట్ల ఎకరాల భూమి సాగుయోగ్యమైనది. మొత్తం భూమిలో 50శాతం సాగుకు అనుకూలమైన సారవంతమైన భూమి మనకు ఉన్నది. అమెరికా మనకంటే రెండున్నర రెట్లు భౌగోళికంగా పెద్దది కానీ మనతో పోల్చుకుంటే వారి సాగు భూమి 29శాతం మాత్రమే, చైనా మనకంటే ఒకటిన్నరశాతం విస్తీర్ణంలో పెద్దది కానీ వారి సాగుభూమి 16శాతం మాత్రమే. చైనా ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టడానికి త్రీగోర్జెస్ డ్యామ్ నిర్మించారు. తలాపునా గోదావరి పారుతున్నా మంచిర్యాల, చెన్నూరులో తాగడానికి మొన్నటి వరకు కటకటకనే ఇక సాగునీరు దేవడెరుగు. మేడిగడ్డ బ్యాక్ వాటర్ గోదావరి ధార సజీవంగా మారింది. మనదేశంలో చాలా చోట్ల తాగునీరు కోసం మైళ్ళు నడవాల్సిన పరిస్థితి వుంది. గొంతు తడుపుకోవడానికి ప్రమాదమని తెలిసికూడా మహిళలు లోతైన బావుల్లోకి బరువైన బిందెలతో దిగడం వంటి దృష్యాలు మనకుసామాజిక మాధ్యమాల పుణ్యమా అని నిత్యం ఎక్కడో ఒకచోట కనపడుతూనే వుంటాయి. దక్షిణభారత దేశలో నీటి కోసం రాష్ట్రాల



మధ్య యుద్ధాలు జరగడం సర్వసాధారణంగా మారింది. రాజోలిబండ వద్ద రాయలసీమ, తెలంగాణ ప్రజలు రాళ్ళు రువ్వుకోవడం బాంబులేసుకోవడం జరిగేది. నాగార్జునసాగర్ వద్ద ఏపి తెలంగాణ పోలీసులు పంతానికిపోయి పోట్లాడుకోవడం జరిగిన అంశం మన కళ్ళముందే జరిగింది. కర్ణాటక-తమిళనాడు కావేరి జలాల కోసం పోట్లాడుకుంటాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బాబ్లీని బూచిగా చూపి మహారాష్ట్ర కయ్యానికి కాలు దువ్వింది. ఇపుడు కొత్తగా 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడటంతో ఏపికి తెలంగాణకు నీటి పంచాయతీ మొదలైంది. గోదావరి, కృష్ణావంటి నదులు వాటి ఉపనదులు ఇక్కడ నుంచి ప్రవహిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మొదటి, రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో కట్టిన నీటి ప్రాజెక్టులు మినహా 2004 వరకు సాగు నీటి రంగాన్ని పూర్తిగా విస్మరించారు. 1969 తెలంగాణ ఉద్యమం ఫలితంగా గోదావరిపై అదనంగా శ్రీరామసాగర్ ప్రాజెక్టును 60 ఏళ్ల క్రితం కట్టారు. కానీ ఆయకట్టు చివరివరకు నీటిని తీసుకెళ్ళడానికి కనీసం కాలువలు కూడా తవ్వలేదు. దీనికితోడుఎన్‌టిపిసిలో విద్యుత్ ఉత్పాదన పెంచిన ప్రతిసారీ శ్రీరామసాగర్ ఆయకట్టును కుదించినారు. పాలకుల వైఫల్యం కనపడకుండా బాబ్లీ ప్రాజెక్టు కారణంగా ఎస్సారెస్పీలోకి నీరు రావడంలేదని పొరుగువాడిపై ద్వేషం పెంచుతూ వచ్చారు. దక్షిణభారత దేశంలోని జంట నదులనుంచి నీరు దండిగా సముద్రగర్భంలోకి చేరుతోన్నది. గోదావరినది పరిధిలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంవల్ల గత నెల రోజుల్లోనే 1083 టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. భారతదేశం మొత్తంభౌగోళిక విస్తీర్ణంలో 10శాతం గోదావరి నది ప్రవహిస్తుంది, ఏడు రాష్ట్రాలలో దీని బేసిన్ విస్తరించి ఉంది. ఈ నది దేశంలోనే గంగానది తరువాత అత్యంత పొడవైన రెండవనది. 1465 కిమీపొడవు ప్రవహిస్తుంది. బంగాళాఖాతంకు 80 కిమీ దూరంలో రాజమండ్రి వద్ద నది రెండుపాయలుగా విడిపోతుంది. సారవంతమైన డెల్టా ఏర్పడింది. కృష్ణానదిలో సహజంగానే నీటిలభ్యత గోదావరితో పోల్చితే తక్కువగా వుంటుంది. అయినప్పటికి ఈ సంవత్సరం గేట్లు ఎత్తకపోయినా ఇప్పటి వరకు 9.09 టిఎంసిల నీరు సముద్రుడిని ఆలింగనం చేసుకొంది. గంగా, గోదావరి, బ్రహ్మపుత్ర నదితరువాత నాల్గవ పెద్దనది కృష్ణానది. 1337 మీటర్ల ఎత్తులో మాహారాష్ట్ర సతారా జిల్లాలోని జోర్ గ్రామం సమీపంలోని పశ్చిమ కనుమల్లో పుట్టి 1400 కిమీ ప్రయాణం చేసి బంగాళాఖాతంలో కలిసిపోతుంది. కృష్ణాబేసిన్ 2,58974 చదరపు కి.మీ విస్తరించి వుంది. నైరుతి రుతుపవనాల ద్వారా 85శాతం నీరు పొందుతుంది. దక్షిణ భారత దేశంలోని ఈ రెండు నదులపై వివాదాలు అధికంగా వున్నాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నీటి కోసంపోట్లాడటంతో రెండు పిల్లులు కొట్లాడుతుంటే కోతిలా కేంద్రం మధ్యలో దూరి ఈ రెండు బేసిన్‌ల పెత్తనం తీసుకొంది. గత సంవత్సరం వర్షాల వల్ల వరదలు రావడంతో నీరు నిలుపుకొనే ప్రాజెక్టులు లేకపోవడంతో గోదావరి నదినుంచి ఇరిగేషన్ అధికారులు గేట్లు ఎత్తి 2022-23లో 6250 టిఎంసిలు సముద్రంలో వదిలినారు. 2013-14 నీటి సంవత్సరంలో 5827.50టిఎంసిల నీరు రికార్డుస్థాయిలో సముద్రంలోకి వదిలినారు . తదనంతరం 2019 -20 నీటి సంవత్సరంలో 3797టిఎంసిల నీటిని సముద్రంపాలు చేశారు. గోదావరి నదికి మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా ఏడు రాష్ట్రానుంచి వాగులు, ఉపనదులు వంటి నీటి వనరులు వున్నాయి. గోదావరి నదిపై 350 వరకు డ్యాములు, బ్యారేలు ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో వాగులు, ఉపనదులపైకూడా 926వరకు ప్రాజెక్టులలో వందల టిఎంసి నీటిని నిలిపివుంచే ప్రాజెక్టులు ఉన్నప్పటికి గోదావరి నుంచి కనిష్టంగా వెయ్యి టిఎంసిలనీరు సముద్రంలో కలవని సంవత్సరం లేదు. సగటున 2000వేల టిఎంసిలనీరు ప్రతి యేడు గోదావరి నుంచి సముద్రంలో కలుస్తుంటాయి. 2017-18 నీటి సంవత్సరంలో అత్యల్పంగా 1025.66 టి.ఎం.సిల నీరు సముద్రంలో కలిసింది. 2015-16లో 1614.49 టిఎంసిలు గోదావరి నుంచి సముద్రంలో కలిసింది. పోలవరం 2025 వరకు పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెబుతోన్నది. పోలవరంలో ప్రస్తుతం నీటిని నిలివుంచలేని పరిస్థితి వుంది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాల పునరావాసం నత్తనడకన వుండటంతో నీటిని నిలిపివేయకుండా గోదావరిలో వదులుతున్నారు. పోలవరం వద్ద స్పిల్ వే 48 గేట్లు పూర్తిగా ఎత్తి వరదను దిగువకు వదిలివేస్తున్నారు. భద్రాచలం వద్దమొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినపుడు గతంలో పోలవరం నిర్మాణం చేయక ముందు విలీన మండలాల్లో ముంపుకు గురయ్యే గ్రామాలు నేటికి ముంపుకు గురవుతున్నాయి. ముఖ్యంగా 45.72 మీటర్ల కాంటూర్‌ల వరకూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి 2013-14 లెక్కల ప్రకారం 7,279 కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని అధికారులు నిర్ణయించారు. కానీ కొత్తభూసేకరణ చట్టం ప్రకారం 23,875 కోట్ల రూపాయలు పునరావాసం కింద ఖర్చు చేయాల్సి వుంటుంది. కేంద్రం ఇచ్చే ఏడు కోట్ల నిధులు పునరావాసం అసాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తేల్చి చెప్పారు. 2017-18 ధరల ప్రకారం రూ.55,656.87 కోట్లు ఇన్వెస్ట్ క్లియరెన్స్‌ను సిడబ్ల్యుసి టిఏసి ఖరారుచేసి సవరించినది. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంను ప్రస్తావించగా దీనిపై సానుకూలంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సానుకూలంగా స్పందించినా పోలవరం ఇంకా నత్తనడకనే నడుస్తున్నది. ●

వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్‌ను సరిదిద్దడం, ఈసిఆర్ఎఫ్ డ్యామ్‌నిర్మాణం ప్రాంతాన్ని యథాస్థితికితెచ్చే పనులతోపాటు తొలిదశ 41.15 మీటర్ల కాంటూర్ పూర్తికి 12,911.15 కోట్లరూపాయలు అదనంగాఇచ్చేందుకు కేంద్ర ఆర్థికశాఖ జూన్5న అంగీకరించింది. 41.15 కాంటూర్ పరధిలోకి అదనంగా 32 గ్రామాలు ఇటీవలే చేర్చినారు. ఆయా గ్రామాలకు పునరావాసం కల్పించడానికి 5,217 కోట్లు మంజూరు చేయాలనే ప్రతిపాదనలపై కేంద్రం సానుకూలంగా స్పందించింది, 2019వరకు కాంటూర్ లెవల్స్‌తో నిమిత్తంలేకుండా పునరావసం విషయంలో అనుసరించిన లోపభూయిష్టమైన విధానం ఇపుడు పోలవరం ప్రాజెక్టుకు, దాని మూలంగా సర్వం కోల్పోతున్నవారికి శాపంగా మారింది. ఏదీ ఏమైనా గోదావరి జలాల వినియోగం అభిలాషణీయంగా చేసుకోకపోతే వరదలు నియంత్రించలేం. అదే విధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పంటల దిగుబడి కూడా చేయలేని పరిస్థితి వస్తుంది. ఇక కృష్ణనదిలో ఈ యేడు వర్షాభావం వల్ల ఆల్మట్టిలో ఇంకా నీరుచేరుకోలేదు. 2015-16 సంవత్సరంలో అత్యల్పంగా కృష్ణానది నుంచి 9.25టిఎంసి నీరు సముద్రంలో కలిసింది. 2022-23 జలసంవత్సరంలో అత్యధికంగా 1331.55టిఎంసి నీరుకృష్ణానదినుంచి సముద్రంలో కలిసింది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి 100 కిలోమీటర్లప్రయాణం చేసేదేశంలోనే అతినాల్గవ పొడవైన నదిలో నీటిలభ్యత తక్కువ. అయితే ప్రాజెక్టులు భారీగానీటిని నిలుపుకునే సామర్థ్యం వుండటంతో2018- 19వరకుపదులసంఖ్యల్లోనే టిఎంసి నీరుసముద్రంలో కలిసేది. 2017-18 లో కృష్ణానది నుంచి నీటి చుక్క సముద్రంలో కలువలేదు. 2019-20 జలసంవత్సరం నుంచి నీటి లభ్యతలో మార్పు కలిగింది, దీనితో కృష్ణ నది నుంచి సముద్రంలో సగటున వెయ్యి టిఎంసిలు కలుసున్నాయి. పాలమూరు రంగారెడ్డి వివాలు ముగియడంతో ఇపుడు ఆ ప్రాజెక్టు నిర్మాణంకు వేగంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయాల్సిన అవసరం వుంది.

---

గుజరాత్

# ఇంటిలోని పోరు..

**ఎ.వి.వి ప్రసాద్**

ఏ పార్టీలోనైనా ఇంటిపోరు పెరిగితే, ఆ పార్టీ కృశించిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నో జాతీయపార్టీలు సైతం ఇందుకు అతీతం కాదనే చెప్పాలి. బిజెపి గుజరాత్ యూనిట్‌లో కూడా ఇప్పుడు అదేపరిస్థితి కనిపిస్తోంది. బిజెపికి గుజరాత్ విభాగం పెద్దకంచుకోట వంటిదే అయినా, అంతటి కోట సైతం బీటలు వారే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ప్రదీప్‌సింగ్ వఘేలా గతవారం రాజీనామా చేసిన తరువాత నుంచి పార్టీలో అనూహ్యమైన పరిణామాలు చాలా సంభవిస్తున్నాయి. ప్రధానమంత్రి, కేంద్రహోంమంత్రి, మరికొందరు జాతీయస్థాయి సీనియర్ నేతలు గుజరాత్‌కు చెందిన వారే అయినా, ఇక్కడ పార్టీ బలహీనపడడమే అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. ముఖ్యంగా దక్షిణ గుజరాత్‌లో పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లుగా చెబుతున్నారు. 182 మంది సభ్యులుగల అసెంబ్లీలో 156 మంది సభ్యుల బలం బిజెపికి ఉంది. దాదాపు మూడు దశాబ్దాలుగా అధికారంలో కొనసాగుతోంది. అయినా అసమ్మతిని ఎదుర్కొంటోంది. సూరత్‌జిల్లా విభాగం గతవారంలో ముగ్గురు కార్యవర్గసభ్యులను సస్పెండ్ చేసినప్పటి నుంచి అసమ్మతి చాపకింద నీరులా ఎలా పరుచుకొంటున్నదో వెలుగులోకి వచ్చింది. పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడుగా ఉన్న సిఆర్ పాటిల్‌కు వ్యతిరేకంగా కొందరు ఎమ్మెల్యేలు ఒకగ్రూపుగా ఏర్పడ్డారనే వార్తలు ఆ మధ్య గుప్పుమన్నాయి. ఆ తర్వాత వరుసగా అనేక అసమ్మతి కథనాలు వెలుగుచూశాయి. పాటిల్‌ను రాష్ట్ర నాయకత్వం నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా అధికమైంది. ఈ దశలో కొందరు నాయకులు పాటిల్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు ముద్రించడం, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో వారిలో కొందరిని గుర్తించి సస్పెండ్ చేశారు. తర్వాత కొద్ది రోజులకే వఘేలా కూడా రాజీనామా చేశారు. మరికొన్ని జిల్లా విభాగాల్లో కూడా ఇదే విధమైన పరిస్థితి నెలకొని ఉంది. పాటిల్‌కు వ్యతిరేకంగా మరికొన్ని రాజీనామాలు కూడా జరగవచ్చని తెలుస్తోంది. రాజీనామాలు ఇలా కొనసాగితే పార్టీ పెను సంక్షోభంలోకి జారిపోవచ్చు. అసెంబ్లీలో అధిక సంఖ్యాబలం ఉన్నా, పార్టీ అంతర్గతంగా సంక్షోభంలో చిక్కుకోవడం పార్టీ అధినాయకత్వాన్ని కలవరపెడుతోంది. ఏడుసంవత్సరాల క్రితం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన వఘేలా అమిత్ షాకు అత్యంత విధేయుడుగా చెబుతారు. పాటిల్‌కు వ్యతిరేకంగా దక్షిణ గుజరాత్‌లో చాలా మంది నాయకులు అసమ్మతి స్వరం వినిపించినప్పుడు దానివెనుక వఘేలా ఉన్నట్లుగా ప్రచారమైంది.



ప్రదీప్ సింగ్ వఘేలా

పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆశిస్తున్న వఘేలా అమిత్‌షా అండ చూసుకొని అసమ్మతి గ్రూపును పెంచుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే పాటిల్ కూడా అమిత్‌షాకు దగ్గరివాడే కావడంతో తన పాచిక పారడం లేదనే అభిప్రాయంతో వఘేలా ఉన్నట్లు చెబుతున్నారు. పార్టీ నిధుల లెక్కలలో పాటిల్ అవకతవకలకు పాల్పడినట్లుగా అహ్మదాబాద్‌కు చెందిన మరోనేత జినేంద్ర షా భారీ ఆరోపణలు చేయడమేగాక, పాటిల్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించడంతో అతడిని గతవారం పోలీసులు అరెస్టు చేశారు. తరువాత మరి కొందరు నేతలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఇదంతా పార్టీ అధిష్టానానికి పెద్దతలనొప్పిగా మారింది. అమిత్‌షా రెండుసార్లు స్వయంగా రాష్ట్రానికి వచ్చి పరిస్థితిని మెరుగుపరిచే ప్రయత్నం చేశారుగాని వఘేలా రాజీనామా చేయడంతో పార్టీమరింత సంక్షోభంలోకి జారిపోయింది. వఘేలా రాజీనామా ప్రారంభం మాత్రమేననీ, రాబోయే రోజుల్లో మరికొందరు ముఖ్యనాయకులు రాజీనామాలు చేసే అవకాశం లేకపోలేదనీ పరిశీలకులు భావిస్తున్నారు. పటేల్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు పంచిన కార్యక్రమం వెనుక వఘేలా హస్తం ఉన్నదని అధిష్టానానికి ఇచ్చిన నివేదికలో ఉన్నదనీ, అందువల్లనే ఆయన చేత రాజీనామా చేయించాలని పార్టీ అధిష్టాన వర్గం రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించిందని కూడా చెబుతున్నారు. గతనాలుగు నెలల్లో మరోనలుగురు ప్రధాన కార్యదర్శులపై కూడా ఇటువంటి ఆరోపణలే వచ్చాయి. వారిలో భార్గవ్ భట్ ఒకరు. వఘేలా కంటె ముందు ఆయన అసమ్మతి రాగమే ఎక్కువగా వినిపించింది. పాటిల్ రాజీనామా చేయాలంటూ కరపత్రాలు పంపిణీ చేశాడనీ, పాటిల్ అవినీతి బాగోతం భట్‌కు బాగా తెలుసుననీ అంటున్నారు. రాకేష్ సింగ్ సోలంకి, దేవేంద్ర సింహ్ చౌహాన్, హరదీప్ సింహ్ అతోదరియా అనే మరో ముగ్గురు నేతలు పాటిల్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేయడం పార్టీ ఢిల్లీ పెద్దలను చాలా కలవరపరచిందనీ, దానితో పాటిల్ అవినీతిని పరిశీలించేందుకు సీనియర్ నేతల బృందాన్ని గుజరాత్ పంపాలని అధిష్ఠానం నిర్ణయించిందనీ తెలుస్తోంది. ఏది ఏమైనా అసమ్మతివాదుల వల్ల పార్టీ పరువు బజారున పడుతోంది. అరడజను మంది నాయకులను ఇప్పటికే సస్పెండ్ చేసిన అధిష్టానం మరికొందరిపై కూడా చర్యలు తీసుకోనున్నదనే తెలుస్తోంది. అయితే ఈ చర్యలు ప్రతిచర్యల ప్రభావం పార్టీని ఎటు నడిపిస్తుందో అనే ఆందోళన కూడా పలువురి నుండి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సౌరాష్ట్ర బిజెపిలోనే అసమ్మతి గళం ఎక్కువగా వినిపిస్తున్నా పాటిల్‌కు వ్యతిరేకంగా మరికొందరు ముందుకు వచ్చే సూచనలున్నాయి. అసమ్మతి వాదులను అరెస్టు చేయడం గాక, అసమ్మతికి గల కారణాలను తొలగించే పని అధిష్టానం చేపడితేనే పార్టీలో పరిస్థితి మెరుగుపడుతుంది. లేకుంటే దీనిని ఉపయోగించుకొని కాంగ్రెస్ ముందడుగు వేయడం జరుగుతుంది. మరికొందరు వఘేలాలు తయారవ్వకుండా బిజెపి జాగ్రత్తపడవలసి ఉంది. ●

---

ఈక్వెడార్

# డ్రగ్స్‌మాఫియా గుప్పెట్లో ..

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా ఉన్న ఈక్వెడార్‌లో ఇపుడు రాజకీయ సంక్షోభం ముదిరిపోయింది. పదవీచ్యుతి ముప్పును ముందుగానే ఊహించిన ప్రస్తుత అధ్యక్షుడుగ్యులెర్మో లాస్సో చట్టసభలను రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు రావడంతో రాజకీయఅస్థిరత మరింతగాపెరిగింది. మొత్తం ఎనిమిది మంది అధ్యక్షఎన్నికల బరిలో ఉన్నప్పటికీ ఈ వారంలో అధ్యక్షబరిలో ఉన్న ఫెర్నాండో విల్లావిసెన్సియోను గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితి మరింత ముదిరిపోయింది. అప్పటికప్పుడుగా రెండునెలలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. అంతేకాకుండా ఎఫ్‌బిఐని దర్యాప్తులో సహకరించాలనికోరింది. ఒక జర్నలిస్టుగా మారి అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడిగా పేరుపొందిన ఫెర్నాండో తాను ఎన్నికల్లోగెలిస్తే అవినీతి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతానని చెప్పినప్పటి నుంచి అతనికి ప్రాణహాని హెచ్చరికలు అందుతూనే ఉన్నాయి. 59ఏళ్ల ఈ జర్నలిస్టు రాజధాని క్విటోలో ప్రచారర్యాలీలో ఉండగానే దుండగులు కాల్పులు జరిపి హతమార్చారు. ఇది బరిలో ఉన్న ప్రత్యర్థుల పనా లేక కొలంబియా దేశస్తులపనా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. హత్యకు సంబంధించి ఆరుగురు కొలంబియా జాతీయులను పోలీసులు అదుపులోకి తీసుకోగా మరొకరు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దుండగులు వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే గ్రూపులకు చెందినవారేనని ప్రభుత్వం గుర్తించింది. గడచిన రెండేళ్లుగా హింసతో అట్టుడికిపోతున్న ఈ దక్షిణ అమెరికా దేశం ముందస్తుఎన్నికలతో అయినా దారినపడుతుందన్న భావన ఇపుడు పూర్తిగా ప్రజల్లోపోయింది. దేశంలో ఏమూలనైనా సరే ప్రశాంతంగా వెళ్లలేమని, ఎవ్వరికీ భద్రత లేదని, రక్షణ కొరవడిందని ప్రజలు వాపోతున్నారు. ఇపుడు సాక్షాత్తూ అధ్యక్ష అభ్యర్థే హత్యకు గురికావడంతో అధ్యక్షుడు గ్యులెర్మోలాస్సో రెండునెలల అత్యవసరపరిస్థితిని ప్రకటించడంతోపాటు అమెరికా ఎఫ్‌బిఐ దర్యాప్తుసంస్థను ఈహత్యపై దర్యాప్తుచేయాలనికోరారు. దేశంలో అత్యంత శక్తివంతమైన డ్రగ "మాఫియా గ్యాంగ్ లాస్ చోనెరాస్‌గ్రూప్‌నుంచి తరచూ హెచ్చరికలు అందుకుంటున్నాడు. బుల్లెట్‌ప్రూఫ్‌జాకెట్ వేసుకోమని లేదంటేకాల్చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారని, అయినా తాను ఖాతరుచేయనని చెపుతూ వచ్చిన విల్లావిసెన్సియోతలలోకి మూడు బుల్లెట్లు దూసుకుపోవడంతో ఎన్నికల ప్రచారంలోనేచనిపోయాడు. మరో రెండువారాల్లోనే దేశంలో ఎన్నికలుజరగాల్సి ఉంది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపైపదవీచ్యుతి ముప్పు ఉందన్న భావనతోనే ప్రస్తుత అధ్యక్షుడు లాసో మొత్తం పార్లమెంటునే రద్దుచేసేసాడు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించాలనే ఇలాంటి విద్రోహకచర్యలకు పాల్పడుతున్నారని లాసోఆరోపించారు.



విల్లావిసెన్సియో

జర్నలిస్టుగావిల్లావిసెన్సియో వెలికితీసిన పరిశోధనాత్మక కథనాలు డ్రగ్‌మాఫియాకు రుచించలేదని, అందువల్లనే ఆయన్ను దారుణంగా హతమార్చారని చెప్పుకుంటూ వచ్చారు. డ్రగ్‌మాఫియాకు జడిసి కొంత, అవినీతి ఆరోపణలపై కొంత మరో మాజీ అధ్యక్షుడు రాఫెల్ కొర్రీ బెల్జియంలో ఆశ్రయం పొందుతున్నాడు. కాగా ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థిహత్య అత్యంత హేయకరమైన చర్య అని ఐక్యరాజ్యసమితినుంచి సభ్యదేశాలన్నీ ఖండించాయి. ఈక్వెడార్ ప్రపంచదేశాల్లోనే డ్రగ్స్ కుహబ్‌గా నిలుస్తోంది. ఇక్కడ మత్తుకలిగించే పంటలసాగు ఎక్కువగా ఉంటుంది. అలాగే ప్రయోగశాలలు కూడా ఎక్కువే. కొలంబియా, పెరూల్లో కొకైన్‌ను అధికంగా సాగు చేసే మాఫియాతోను ఈక్వెడార్‌కు లింకులున్నాయి. వాస్తవానికి ఈక్వెడార్‌లోని డ్రగ్‌మాఫియాలు తమ జోలికి వచ్చిన ఎవ్వరినీవదిలిపెట్టరు. వందలాదిమందిని హతమార్చారు. కొందరిని గుర్తుపట్టకుండా కాల్చివేసారు. గ్యాంగ్‌వార్‌లో ఎంతోమంది హతులయ్యారు. ఎక్కువగా ఈగ్యాంగ్‌వార్‌లు జైళ్లలోనే జరిగాయి. అవి కూడా ఎక్కువగా గుయాక్విల్‌లోనే జరిగాయి. డచ్‌అథారిటీకూడా ఇటీవలే ఎనిమిది టన్నులకొకైన్‌ను ఒక కంటైనర్‌నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అరటిపళ్ల లోడుతో ఈక్వెడార్‌నుంచి బయలుదేరిన ఈ భారీవాహనాన్ని ఫ్రెంచ్ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో ఈక్వెడార్‌లోని డ్రగ్‌మాఫియా ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. 2022లో ఈక్వెడార్‌లో సగటు హత్యలరేటు రెట్టింపుఅయింది. అంతకుముందు ఏడాది లక్షజనాభాలో 25 మంది హతులవుతుంటే గతఏడాది ఈసంఖ్య 50ని దాటేసింది. ఇపుడు ఈ డ్రగ్స్ మాఫియా రాజ్యంలోజరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు ఇపుడు అశాంతిని రేకెత్తించాయి. అత్యయికస్థితి లో ఎన్నికలు నిర్వహించడంకూడా సందిగ్ధమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పెచ్చుమీరిపోయిన డ్రగ్ మాఫియా కన్నుసన్నల్లో లేకపోతే ఎవ్వరికైనా ఇదేగతిపడుతుందన్నట్లుగా ఇపుడు అధ్యక్షరేసులో ఉన్న జర్నలిస్టు అభ్యర్థి హత్య స్పష్టంచేస్తోంది. జర్నలిస్టు విల్లావిసెన్సియో మాజీ అధ్యక్షుడు కోర్రి పాలనతీరును తూర్పారబట్టి అనేక కేసుల్లో చిక్కుకున్న ఈజర్నలిస్టు కొంతకాలం పెరూలోతలదాచుకున్నాడు. ఆ తర్వాత 2017 నుంచి 137సీట్లు ఉన్ననేషనల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రస్తుతంరేసులో ఉన్న ఎనిమిది మందిలో విల్లావిసెన్సియో టాప్‌రేసులోకి వచ్చారు. అంతేకాకుండా డ్రగ్స్, అవినీతిపై నిరంతరపోరాటం చేస్తామని ముందునుంచీ చెపుతూ వస్తున్నందునే ఆయన్ను డ్రగ్ మాఫియా ప్రత్యేకించి పొరుగుననే ఉన్న కొలంబియా, పెరూదేశాల మాఫియాశక్తులుహతమార్చినట్లు ఇతర అభ్యర్థులుప్రకటించారు. ఈక్వెడార్‌లో హత్యలు కొత్తేమీ కాదు. గతనెలలోనే మాంటా నగర మేయర్ హత్య జరిగింది. గత ఫిబ్రవరిలోనే ప్యూర్టో నగరంలో మేయర్ అభ్యర్థిని కాల్చివేసారు. ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద జాబితాయే ఉంది. కానీ మరో రెండువారాల్లో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో హటాత్తుగా ఒక జర్నలిస్టు అధ్యక్ష అభ్యర్థిని కాల్చివేయడం చూస్తుంటే డ్రగ్‌మాఫియా ప్రత్యక్ష హస్తం ఉందనే స్పష్టం అవుతోంది. ●

---

# ఆహార భద్రతకు సుస్థిర సేద్యం



పతకమూరు దామోదర్ ప్రసాద్

సంపన్న పారిశ్రామిక దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలతో ఏర్పడిన గ్రూప్ -20 దేశాధినేతలు, ప్రభుత్వాధిపతుల అగ్రనాయక సమావేశం వచ్చే సెప్టెంబర్ 9-10 తేదీలో మనదేశ రాజధాని కొత్త ఢిల్లీలో జరగనున్నది. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, ఆస్ట్రేలియా వంటి అభివృద్ధి చెందిన సంపన్న పారిశ్రామిక దేశాలతోపాటు భారత్, అర్జెంటీనా, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, కొరియా, సౌదీ అరేబియా, టర్కీ, బ్రెజిల్, మెక్సికో వంటి 19 వర్ధమాన దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఇయు) జి-20 బృందంలో సభ్యదేశాలుగా ఉన్నాయి. ఇన్నేళ్లుగా వేర్వేరు సభ్యదేశాలు యేటేటా జి-20 అధినేతల సమావేశానికి అధ్యక్షత వహించగా ఈ యేడాది భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించనున్నది. మహా ఉపనిషత్‌లోని 'వసుధైక కుటుంబం' అనే మహావాక్యం స్ఫూర్తితో ప్రపంచ దేశాల మధ్య శాంతి, సుహృద్భావాలను, పరస్పర సహకారాన్ని, సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించే ఉదాత్త లక్ష్యంతో యేడాదిపాటు జి-20 కార్యక్రమాలను నిర్వహించాలని భారత్ సంకల్పించింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్ లక్ష్యంగా సభ్యదేశాలు ముందుకు సాగాలని, అధ్యక్ష స్థానం నుండి భారత్ పిలుపు ఇవ్వనుంది. అంతర్జాతీయ ఆర్థిక సమస్యలు, వాతావరణ మార్పుల వల్ల ఉత్పన్నమైన సమస్యల పరిష్కారం, సుస్థిర సాధన అనే జి-20 గ్రూప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకుపోనుంది. జి-20 సభ్యదేశాలు ప్రపంచమొత్తం ఉత్పత్తిలో 80 శాతం వాణిజ్యంలో 75 శాతం వాటా కలిగి, 60శాతం భూవిస్తీర్ణంతో ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతులు కలిగి ఉంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో అత్యంత ప్రాముఖ్యం వహిస్తున్నాయి. సుస్థిరసేద్యం ద్వారా ప్రపంచ దేశాలకు ఆహారభద్రత సమకూర్చే లక్ష్యంతో వ్యవసాయ కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలని 2011లో ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరిగిన జి-20 అగ్రనాయక సభలో నిర్ణయించారు. ఇటీవలి సంవత్సరాలలో కరోనా మహమ్మారి ప్రబలిన కారణంగా లాక్‌డౌన్‌లు, ప్రయాణ, సరకుల రవాణాపై ఆంక్షలు, ఆరోగ్యసమస్యల కారణంగా వాతావరణంలో సంభవిస్తున్న ఒడిదుడుకుల వల్ల పంట దిగుబడులలో వస్తున్న మార్పుల వల్ల అంతర్జాతీయసరఫరా గొలుసు తెగిపోయి ఆహార ధరల్లో తీవ్ర మార్పులు రావడం తెలిసిందే. అందువల్ల ఈసేద్యపు రంగంలో పంటల ఉత్పత్తిలో సంభవించే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టాలని జి-20 దేశాల బృందం భావిస్తోంది. ధరిత్రిపై మానవ, జంతు, వృక్ష జీవజాలం, సూక్ష్మజీవాళి పరస్పర ఆధారిత మనుగడను, విశాల విశ్వంలో వాటా ప్రాధాన్యాన్ని జి-20 మరింత నొక్కి వక్కాణించనుంది. జి-20 దేశాల అధికారులు, మంత్రులు, వర్కింగ్ గ్రూపులు యేడాదిపాటు వివిధ స్థాయిల్లో విపులంగా చర్చించి ఆమోదించిన అంశాల ఆధారంగా రూపొందించిన ప్రకటనను కొత్త ఢిల్లీలో జరిగే అగ్రనాయక సభ ముగింపు సమావేశంలో ఆమోదించి ప్రకటన విడుదల చేస్తారు. భారత్ 2022 డిసెంబర్1వ తేదీన స్వీకరించిన జి-20 అధ్యక్ష బాధ్యతలు 2023 నవంబర్ 30న ముగుస్తాయి. భారత వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2023 ఫిబ్రవరి 13 నుండి 15 వరకు ఇండోర్‌లో జరిగిన సమావేశంలో మార్చి 20-31 మధ్య ఛండీఘర్‌లో జరిగిన సమావేశంలో, ఏప్రిల్ 17-19 తేదీలలో వారణాసిలో జరిగిన జి-20 వ్యవసాయ ప్రతినిధుల సమావేశం, జూన్ 15-17 వరకు జరిగిన




మార్చి2వ తేదీన జి-20 విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారం భించారు. రెండోప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ పాలన విఫల మైందని నిర్దేశించుకున్న లక్ష్యాల అమలులో వైఫల్యాలవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావం పడిందని, సంఘర్షశక్తుల మధ్య సమతుల్యత సాధన ద్వారా యుద్ధాలు సంఘాలను నివారించడం, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం అనేద్విముఖలక్ష్యాల సాధనలో వైఫల్యముందని ప్రధాని మోడీ అన్నారు. ధరిత్రిపై వాతావరణ వైవిధ్యం, మానవ, జంతు, వృక్ష, సూక్ష్మజీవజాల వైవిధ్య పరిరక్షణ ప్రధానాంశాలుగా జి-20 అగ్రనాయక సభ జరగనుంది.

వ్యవసాయ ముఖ్య శాస్త్రవేత్తలు, జూన్ 15-17 వరకు జరిగిన జి-20వ్యవసాయ మంత్రుల సమావేశాలలో ఆహార భద్రత, ప్రపంచ విలువ గొలుసులో అంతరాలు వాతావరణ మార్పుల వల్ల పంటల ఉత్పాదకత పడిపోవడం, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల గురించి, ఆర్థిక స్థిరత్వం, సుస్థిరాభివృద్ధికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల సరఫరాకు అంతరాయం కలగడం వల్ల ఉత్పన్నమైన ఆహార భద్రతా సమస్యలు, పరిష్కారం గురించి ఆహార నష్టాలను, వృధాను అరికట్టడానికి, నేలలు, నీటి సంక్షోభం గురించి జీవవైవిధ్యాన్ని కాపాడటం, సేద్యపు రంగంలో అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక ప్రక్రియలను ప్రవేశపెట్టడం ద్వారా సత్ఫలితాలను సాధించాలని ఈ సమావేశాలలో అభిప్రాయపడ్డారు. జి-20 అధ్యక్షస్థానం వహిస్తూ 'వసుధైక కుటుంబం' అనే విశాల భావనను భారత్ పెంపొందిస్తుంది. అంటే ప్రపంచ మానవాళి అంతా ఒకే కుటుంబం వంటిదని సమిష్టి శ్రేయస్సు, సౌభ్రాతృత్వ భావన పెంపొంది, సమస్యల పరిష్కారం జరగాలని భారత్ కోరుకుంటోంది. పచ్చదనాన్ని పెంపొందించడం, మొక్కల పెంపకం, అడవుల అభివృద్ధి, వాతావరణ మార్పుల వల్ల కలిగే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి ఆర్థిక కార్యాచరణ, సత్వర సమ్మిళిత సుస్థిరాభి వృద్ధి సాధన జి-20 ప్రాధాన్య లక్ష్యాలుగా ఉన్నాయి. జి-20 సందేశాన్ని 75 ప్రముఖ విద్యాసంస్థలు, 100 చారిత్రక ప్రాచీన కట్టడాల వద్ద లోగోలు అమర్చడం, జనభాగస్వామ్య కార్యకలాపాలు, నాగాలాండ్ హోంబిల్‌ఉత్సవాలలో భారత్ జి-20 అధ్యక్షత ఆరంభమైంది. ప్రముఖ సైకతశిల్పి శ్రీ సుదర్శన్ పట్నాయక్ పురి బీచ్‌లో జి-20 లోగోను ఎప్పటికప్పుడు వివిధ కార్యక్రమాలను ప్రతిబింబించే ఆకర్షణీయ సైకత శిల్పాలను నిర్మించి జి-20 ప్రాముఖ్యతను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ఆసియా ఆర్థిక సంక్షోభం దరిమిలా 1999లో జి-20 దేశాల బృందం ఏర్పడింది. యేడాదికోసారి అగ్రనాయక సమావేశాలు జరుగుతాయి. ప్రపంచంలో యూరోపియన్ యూనియన్ ఆరుశాతం జనాభా 18.5 శాతం జిడిపి కలిగి ఉండగా, అమెరికా ఒక్కటే ప్రపంచ జిడిపిలో 24 శాతం కలిగి ఉంది. జి-20 సమావేశాల సందర్భంగా వివిధ నగరాలలో సాంస్కృతిక ప్రదర్శనలు, యువత కార్యక్రమాలను నిర్వహించారు. జి-20 ప్రతినిధులు వివిధ కేంద్రాలను సందర్శించారు. మార్చి2వ తేదీన జి-20 విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. రెండోప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ పాలన విఫలమైందని నిర్దేశించుకున్న లక్ష్యాల అమలులో వైఫల్యాలవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావం పడిందని, సంఘర్షశక్తుల మధ్య సమతుల్యత సాధన ద్వారా యుద్ధాలు సంఘాలను నివారించడం, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం అనేద్విముఖలక్ష్యాల సాధనలో వైఫల్యముందని ప్రధాని మోడీ అన్నారు. ధరిత్రిపై వాతావరణ వైవిధ్యం, మానవ, జంతు, వృక్ష, సూక్ష్మజీవజాల వైవిధ్య పరిరక్షణ ప్రధానాంశాలుగా జి-20 అగ్రనాయక సభ జరగనుంది. జాతీయ అభివృద్ధి స్థాయిలో వ్యక్తిగత జీవన స్థాయిలలో సుస్థిరాభివృద్ధి సాధన, స్వచ్ఛమైన పచ్చదనం పరిరక్షణ, సముద్ర సంపద, జీవజాలం పరిరక్షణ గురించి వివిధ నగరాలలో జరిగిన జి-20 అధికారులు శాస్త్రవేత్తలు, మంత్రుల సమావేశాలలో చర్చించారు. అవినీతి నిర్మూలన, సేద్యం, సంస్కృతి పరిరక్షణ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నెలకొల్పడం, అభివృద్ధి, విద్య, విపత్తుల నివారణ, ఉద్యోగ ఉపాధికల్పన, పర్యావరణం- వాతావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనం, అభివృద్ధి, ఆరోగ్యం, వాణిజ్యం పెట్టుబడులు, పర్యాటకాభివృద్ధి ప్రధానాంశాలుగా జరుగుతున్న చర్యలపై జి-20 అగ్రనాయక సమావేశం స్పష్టమైన తీర్మానాలు, ప్రకటనలతో దిశానిర్దేశనం చేయనున్నది. ●

# పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్ ఉల్ హాక్ కాకర్



**ఇస్లామాబాద్, ఆగస్టు12:** పాకిస్తాన్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ సెనేటర్ అన్వర్ ఉల్ హక్ కాకర్ ఎన్నికలకు ముందు తాత్కాలిక ప్రధానిగా ఎంపికయ్యారు. పాకిస్తాన్ తాత్కాలిక ప్రధానమంత్రిగా బలూచిస్తాన్ అవామీ పార్టీ సెనేటర్ అన్వర్ ఉల్ హక్ కాకర్ ఎంపికైనట్లు ప్రధానమంత్రి కార్యాలయం శనివారం వెల్లడించింది. పదవీ విరమణ చేసిన ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, నేషనల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు రాజా రియాజ్ ఈ రోజు జరిగిన సమావేశంలో తాత్కాలిక ప్రధాని పదవికి కాకర్ పేరుపై ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. ప్రధాని నివాసం వెలుపల జరిగిన పరిణామాన్ని రియాజ్ మీడియాకు తెలియజేశారు. ఆగస్ట్ 13న తాత్కాలిక ప్రధానిగా కాకర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా రెండు రోజుల క్రితం పాకిస్తాన్ పార్లమెంట్ అయిన నేషనల్ అసెంబ్లీ రద్దు అయిన విషయం తెలిసిందే. సాధారణ గడువుకు మూడు రోజుల ముందే జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ప్రకటించారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సిఫారసు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాంతో, పాకిస్తాన్‌లో జనరల్ ఎలక్షన్స్‌కు రంగం సిద్ధమైంది. ఒకవేళ గడువు ముగిసిన తరువాత పార్లమెంట్ రద్దు అయితే, రద్దు అయిన 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, గడువు ముగియడానికి ముందే జాతీయ అసెంబ్లీని రద్దు చేసినందువల్ల, నిబంధన ప్రకారం ఎన్నికల నిర్వహణకు మరో నెల అదనంగా సమయం లభిస్తుంది. అంటే సభ రద్దు అయిన నాటి నుంచి 90 రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో నవంబర్‌లో పాక్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. మరోవైపు ఇటీవల పాక్‌లో జనగణన పూర్తయిన నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయిస్తే ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశముంది. ఇక, ఆర్థికంగా కూడా పాకిస్తాన్ అత్యంత కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. మరోవైపు, విపక్ష నేత, పిటిఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ అవినీతి కేసులోదోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

# సస్పెన్షన్‌పై అధిర్‌రంజన్ కోర్టుకు..



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** లోక్‌సభనుంచి తనను సస్పెండ్‌చేయడంపై కాంగ్రెస్ సభా పక్షనేత అధిర్‌రంజన్‌చౌదరి సుప్రీంకోర్టుకు వెళ్లనున్నారు. ఇందుకు సంబంధించిన న్యాయనిపుణులతో చర్చలుజరుపుతున్నారు. ముందురోజే అంటే పార్లమెంటు సమావేశాలు చివరిరోజు అధికారపక్షం ఆయన సస్పెన్షన్ నోటీసు ఇచ్చింది. దీనితో స్పీకర్ వెంటనే సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించారు. ప్రధానిమోదీని కించ పరిచారని, నీరవ్‌మోదీగా పేర్కొన్నారంటూ అధికారపక్షం మండిపడింది. తనను కుట్రపూరితంగా మాత్రమే సస్పెండ్ చేసారని, మోదీపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఎక్కడా కించ పరిచేదేదీ స్పష్టంచేసినా అధికారపక్షం తనను సస్పెండ్ చేసిందంటూ విమర్శలతో ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఆ విషయమై తనకు న్యాయంకోసం ఇపుడు ఆయన సుప్రీం తలుపులు తట్టనున్నారు. అధికారపక్షం వ్యవహరించిన తీరుచూస్తుంటే ముందు నన్ను ఉరితీసి ఆ తర్వాత విచారణచేస్తున్నట్లుగా ఉందన్నారు. ప్రతిపక్ష వాణిని తొక్కిపెట్టేందుకు అధికారపక్షం ఇపుడు కొత్తఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. అయితే స్పీకర్‌పట్ల గౌరవం ఉందని, ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించబోనన్నారు. ఇలాంటిపరిస్థితిపై కోర్టుకువెళ్ళాల్సివస్తే తాను వెళ్లేందుకు సైతం వెనుకాడబోనని అన్నారు. అధిర్‌రంజన్‌చౌదరి బెంగాల్‌లోని బర్హంపూర్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే సుప్రీంకు వెళ్లాలా లేక ఎక్కడికి వెళ్లాలన్నది న్యాయనిపుణులతో చర్చలుజరుపుతున్నామని త్వరలోనే కోర్టుకువెళతానని చెప్పారు. మణిపూర్‌మినహాయిస్తే దేశంలోని అన్ని అంశాలపైనా మాట్లాడతారని, మణిపూర్‌పై మాత్రం ఆయన నీరవ్‌గా కూర్చుంటారని వ్యాఖ్యానించారు. నీరవ్ అంటే మౌనం అని ఆయనకు సైతం తెలిసినదేననీ, తాను మోదీని కించపరిచినట్లుఎలా అవుతుందని ఆయన వాదించారు. పార్లమెంటరీ భాషను అతిక్రమించినట్లయితే స్పీకర్ ఆ పదాలను రికార్డులనుంచి తొలగిస్తారని అన్నారు. ఒకటి రెండు పదాలే అభ్యంతరమనుకుంటే, అన్‌పార్లమెంటరీ పదాలని భావించి తనను సస్పెండ్ చేసేవారన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇపుడు వారే కించపరిచారన్నారు.

# మంత్రి సెంథిల్ బాలాజీకి 25వరకూ జ్యుడిషియల్ కస్టడీ

**చెన్నై,ఆగస్టు 12:** ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తమిళనాడు మంత్రి సెంథిల్‌బాలాజీపై శనివారం ఛార్జిషీటును దాఖలుచేసింది. మూడువేల పేజీలకుపైబడి ఉన్న ఛార్జిషీటులో సెంథిల్ బాలాజీ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనేందుకు ఆధారాలున్నాయని వాదించింది. 2021లో మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో మంత్రి బాలాజీపై ఈడీ కేసులునమోదుచేసింది. చెన్నై



నగర పోలీసులు మూడు కేసులు అప్పటికే నమోదుచేసారు. వాటి ఆధారంగానే ఈడీ దర్యాప్తునుప్రారంభించింది. ఎఐఎడిఎంకెప్రభుత్వంలో 2014లో రవాణా మంత్రిగా ఉన్న కాలంలో ఆతనితోపాటు మరికొందరు ఉద్యోగార్థులనుంచి నియామకాలకోసం లంచాలు వసూలుచేసారన్న ఆరోపణలున్నాయి. రవాణా కార్పొరేషన్ ఉద్యోగాల్లో నియామకాలకు లంచాలు భారీగా వసూలుచేసినట్లు ఆయనపై ఆరోపణలు రావడంతో చెన్నై క్రైమ్‌బ్రాంచ్ కేసులునమోదుచేసింది. ఈ కేసుపై సుప్రీంకోర్టు ఈడీని దర్యాప్తుచేయాలని ముందుకు సాగవచ్చని ఆదేశించడంతో కేసు పలుమలుపులు తిరిగింది. బాలాజీ ఇంటి ఆవరణలు, సన్నిహితుల ఇళ్లలోను ఈడీ సోదాలునిర్వహించింది. ఆయన అధికారిక బంగ్లాలోనే గతజూన్ 14వ తేదీన అరెస్టుచేసింది. అయితే అరెస్టుకు ముందు ఇంటరాగేషన్‌కు సుదీర్ఘ న్యాయపోరాటంచేసిన బాలాజీకి సుప్రీంసైతం ఝలక్ ఇచ్చింది. ఆతర్వాతనే బాలాజీని కస్టడీ ఇంటరాగేషన్‌చేసారు. ఇడి అధికారులు సెంట్రల్‌జైలునుంచి బాలాజీని తమ అధీనంలోకి తీసుకుని శాస్త్రిభవన్‌లోని ఈడి కార్యాలయంలో ఇంటరాగేషన్‌చేసారు. ఆ తర్వాత శనివారం మధ్యాహ్నం ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి ఎస్.అల్లి ముందు హాజరుపరిచారు. ఇడి అధికారులు తనపట్ల వ్యవహరించిన తీరుపై జడ్జి ప్రశ్నలువేసారు. ఈడీపై ఏదయినా ఫిర్యాదులుచేయదలిచారా అని ప్రశ్నించారు. ఇడి అధికారులు తనను గౌరవంగానే చూసారని వారిపై ఫిర్యాదులు లేవని బాలాజీ స్పష్టంచేసారు. ఆ తర్వాత ఆయన జ్యుడిషియల్‌కస్టడీని ఈనెల 25వ తేదీవరకూ పొడిగించారు. అయితే ఈకేసులో ఈడీ అధికారులు ఒక ట్రంకుపెట్టెలో ఛార్జిషీటుతోపాటు ఇతర అన్ని ఆధారాలతో ఉన్న పత్రాలను కోర్టుకు తీసుకువచ్చారు. ఆ తర్వాత మళ్లీ సెంట్రల్‌జైలుకు తరలించారు.

# మణిపూర్‌లో ఇంటర్నెట్ పునరుద్ధరించాలని హైకోర్టు సూచన

**ఇంఫాల్, ఆగస్టు 12:** మణిపూర్‌లో నిషేధించిన ఇంటర్నెట్‌ను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మొబైల్ ఇంటర్నెట్‌ను ప్రారంభించేందుకు కేసులవారీగా గత సంఘటనలను సమీక్షించి చర్యలు తీసుకోవాలని మణిపూర్ హైకోర్టు సూచించింది. మణిపూర్ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులమేరకు డేటా లీకేజి అనేది లేదని, ఇతర నంబర్లకు వెళ్లిన సంఘటనలు లేవని స్పష్టంచేఇసంది. దీనితో మణిపూర్ హైకోర్టు ప్రభుత్వం తాము గతంలో జారీచేసిన మార్గడదర్శకాలు పాటించిందని, అందువల్ల ఇంటర్నెట్ లీజ్ లైన్‌ను పునరుద్ధరించడం, ఫైబర్ టు హోం కనెక్షన్లపు కూడా కేసుల వారీగా విశ్లేషించి అనుమతించాలని, అయితే ఆంక్షలతోకూడిన అనుమతులు జారీచేయాలని సూచించింది. అంతేకాకుండా ప్రభుత్వం క్రమేపీ మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలనిసూచించింది. గతనెలలో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్ని డివైస్‌లకు సోషల్ మీడియా అప్లికేషన్‌లను బంద్ చేసింది. అంతేకాకుండా లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లనుప్రతిరోజూ మార్చేయాలని ఇంటర్నెట్ సేవలందిచే సంస్థలకు ఆదేశాలిచ్చింది. అలాగే వర్చువల్‌ప్రైవేట్ నెట్‌వర్క్‌సేవలను కూడా మొబైళ్లపై లేకుండాచేసింది. ఇక కేబుల్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లను మణిపూర్‌ప్రభుత్వం అనుమతించింది. అందులోనూ ఈ సేవలు స్టాటిక్ ఐపి అడ్రస్‌లకు మాత్రమేనని పరిమితం చేయడంతో విమర్శలు వచ్చాయి. దీనితో ఇపుడు తాజా హైకోర్టు సూచనలతో కేసులవారీగా సమీక్షించి మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది.

# పాక్, చైనాకు కౌంటర్ సరిహద్దులకు మిగ్ 29



**శ్రీనగర్, ఆగస్టు 12:** పాకిస్థాన్, చైనా నుంచి ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సరిహద్దులను మరింత పటిష్టం చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లోని వ్యూహాత్మక శ్రీనగర్ ఎయిర్‌బేస్ వద్ద అధునాతన మిగ్ 29 యుద్ధ విమానాలను మోహరించింది. ఇప్పటివరకు ఈ ఎయిర్‌బేస్‌లో మిగ్ 21 స్క్వాడ్రన్ విధులు నిర్వహించగా ఇప్పుడు వాటి స్థానంలో మిగ్ 29 యుద్ధ విమానాలను దింపింది. డిఫెండర్ ఆఫ్ ది నార్త్‌గా పిలిచే మిగ్ 29 స్క్వాడ్రన్ చైనా, పాక్ నుంచి వచ్చే ముప్పును సమర్థంగా అడ్డుకోగలదని వాయుసేన దళాలు చెబుతున్నాయి. కశ్మీర్ లోయ మధ్యలో శ్రీనగర్ ఉంటుంది. మైదానాల కంటే ఎత్తులో ఉంటుంది. సరిహద్దులకు సమీపంలో ఉండే ఎయిర్‌బేస్‌ల్లో వేగంగా స్పందించే విమానాలను మోహరించడం ఉత్తమం. అవి దీర్ఘశ్రేణి క్షిపణులను మోసుకెళ్లేవయితే మరింత వ్యూహాత్మకంగా ఉంటుంది. మిగ్ 29కు ఈ సామర్థ్యాలన్నీ ఉన్నాయి. రెండువైపులా ముప్పులను ఇది ఎదుర్కోగలదు అని భారత వాయుసేన పైలట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ వెల్లడించారు. సాధారణంగా సరిహద్దుల్లో శత్రువుల నుంచి ముప్పు ఎదురైనప్పుడు యుద్ధ క్షేత్రాల్లో ఫస్ట్ రెస్పాండర్స్‌గా మిగ్‌లను వినియోగిస్తారు. ఇందుకోసం కశ్మీర్‌లోయలో గత కొన్నేళ్లుగా మిగ్ 21లు విధులు నిర్వర్తిస్తున్నాయి. 2019లో బాలాకోట్‌లోని పాక్ ఉగ్రవాద శిబిరాలపై భారత్ వైమానిక దాడులు చేపట్టిన తర్వాత పాక్ మనపైకి ఎఫ్16తో దూసుకొచ్చింది. అప్పుడు మిగ్ 21 వేగంగా వెళ్లి దాన్ని కూల్చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం మిగ్21లను దశలవారీగా ఉపసంహరించుకుంటున్న నేపథ్యంలో శ్రీనగర్ ఎయిర్‌బేస్‌లో మిగ్ 29ను మోహరించారు. మిగ్ 21తో పోలిస్తే మిగ్ 29లో అత్యాధునిక ఫీచర్లున్నాయి. ఇవి దీర్ఘ శ్రేణి ఎయిర్‌టు ఎయిర్ క్షిపణులు, ఎయిర్ టు గ్రౌండ్ ఆయుధాలను మోసుకెళ్లగలవు. అంతేగాక వీటిల్లో ఉండే నైట్ విజన్ గాగుల్స్ ఫీచర్‌తో చిమ్మచీకట్లోను వీటిని ఉపయోగించే వీలుంటుంది. ఇక గాల్లోనే ఇంధనం నింపే సామర్థ్యం ఉండటంతో సుదీర్ఘ దూరానికి వీటిని పంపించవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరిలోనే వీటిని శ్రీనగర్ ఎయిర్‌బేస్‌కు తరలించగా తాజాగా విధుల్లోకి మోహరించారు.

# కాలిబూడిదయిన స్వర్గధామం హవాయి



**హవాయి, ఆగస్టు12:** శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ పర్యాటక నగరం ఇప్పుడు బూడిద దిబ్బగా మారింది. ఇల్లు,వాకిలి, చెట్టుచేమా, గొడ్డుగోదా సర్వం మాడిమసైపోయాయి. ఎటు చూసినా కాలిన మృతదేహాలు, దగ్ధమైపోయిన భవనాలతో హృదయవిదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. అమెరికాలో హవాయి దీవులకు స్వర్గధామంగా పిలిచే లహైనా రిసార్టు నగరంలో కార్చిచ్చు మిలిగిన పెను విషాదమిది. ఈ ప్రకృతి విపత్తు ఇప్పటివరకు 67 మందిని బలి తీసుకుంది. హవాయి దీవుల సమూహంలో ఒకటైన మౌయి దీవిలో గల లహైనా పట్టణంలో ఈ కార్చిచ్చు భీభత్సం సుదూరంలో ఏర్పడిన హరికేన్ ప్రభావంతో బలమైన ఈదురుగాలులు తోడై క్షణాల్లోనే పట్టణమంతా విస్తరించింది. చూస్తుండగానే మంటలు చుట్టముట్టాయి. దీంతో స్థానిక ప్రజలు ప్రాణభయంతో పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన సహాయక సిబ్బంది మంటలను అదుపుచేసేందుకు శ్రమించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కార్చిచ్చు ధాటికి వేల సంఖ్యలో నివాసాలు, ఇతర భవనాలు కాలిబూడిదయ్యాయి. రోడ్డు మీద నలిపి ఉంచిన వాహనాలు నామరూపాల్లేకుండా దగ్ధమయ్యాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. వందల సంఖ్యలో పక్షులు, ఇతర జంతువులు మంటల్లో కాలిపోయాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 67 మంది ప్రాణాలు కోల్పోగా శిథిలాల కింద మరింత మంది చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కార్చిచ్చు కారణంగా వేల మంది నిరాశ్రయులయ్యారు. సర్వం కోల్పోయి తమ భవిష్యత్తు ఏంటో తెలియక అంధకారంలో కూరుకు పోయారు. కార్చిచ్చు గురించి ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. మంటలు నివాసాల సమీపానికి చేరేముందు హవాయి ఎమర్జెన్సీ మేనేజ్ మెంట్ ఎలాంటి వా ర్నింగ్ సైరన్లు మోగించ లేదని రికార్డుల్లో తెలిసింది. అందుకు బదులుగా మొబైల్ ఫోన్లు, టీవిలు, రేడియో స్టేషన్ల ద్వారా అలర్ట్ సందేశాలు పంపించారట. అయితే అప్పటికే కార్చిచ్చు కారణంగా చాలా చోట్ల విద్యుత్, మొబైల్ సిగ్నల్లు లేకపోవడంతో ప్రజలకు ఈ సందేశాలు చేరలేదని తెలుస్తోంది. దీని వల్లే అధిక ప్రాణ నష్టం వాటిల్లిందని భావిస్తున్నారు.

ఆస్థిపరంగా హవాయి చరిత్రలోనే రెండో అతిపెద్ద విపత్తని అధికారులు పేర్కొన్నారు. మౌయి దీవిలో ఉండే ఈ పట్టణానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఒకప్పుడు హవాయిన్ రాజ కుటుంబం ఇక్కడ నివసించింది. ప్రస్తుతం ఇక్కడే 12 వేల మంది నివాసముంటున్నారు. పర్యాటకంగా ఈ నగరం ప్రత్యేకమైంది.

# పుల్వామాలో జవాన్ ఆత్మహత్య

**శ్రీనగర్, ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో ఓ జవాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విధి నిర్వహణలో శుక్రవారం అర్ధరాత్రి తనను తాను కాల్చుకున్నారు. ప్రాథమిక విచారణలో డిప్రెషన్ వల్లే జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తేలిందని సిఆర్‌పిఎఫ్ అధికారులు తెలిపారు. సిఆర్‌పిఎఫ్ జవాన్ అజయ్ కుమార్ దక్షిణ కశ్మీర్ జిల్లా అవంతిపొరలోని సెయిల్ ఏరియాలోని చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా అజయ్ డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎప్పటిలాగే శుక్రవారం విధులు నిర్వహిస్తున్న అజయ్, అర్ధరాత్రి తర్వాత సుమారు 1:55 గంటల ప్రాంతంలో తుపాకీతో తనను తాను కాల్చుకున్నాడు. కాల్పుల శబ్దం విని అక్కడికి చేరుకున్న మిగతా జవాలన్లకు రక్తపుమడుగులో పడి ఉన్న అజయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. అజయ్ మృతిపై విచారణ జరిపిస్తామని సిఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు తెలిపారు.


# కొత్తబిల్లుల పేర్లను ఇంగ్లీషులోకి మార్చండి

## తమిళనాడు సిఎం స్టాలిన్, ఎంపిల డిమాండ్



**చెన్నై, ఆగస్టు 12:** పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొత్త బిల్లులకు హిందీలో పేర్లు పెట్టడంపై తమిళనాడు అధికార డిఎంకె తీవ్ర అభ్యంతరం తెలిపింది. బ్రిటిష్ కాలం నాటి బిల్లుల స్థానంలో కొత్త బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం వాటికి హిందీపేర్లు పెట్టడంపై డిఎంకె ఎంపి విల్సన్ మాట్లాడుతూ కేంద్రం హిందీని దేశవ్యాప్తంగా నిర్బంధంగా అమలు చేయాలని చూస్తోందని, ఇందుకు నిదర్శనం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులేనని తెలిపింది. ఈ మూడు బిల్లులపేర్లను వెంటనే ఇంగ్లీషులోకి మార్చాలని నిర్బంధ హిందీ అమలు నిలిపివేయాలని ఆయనడిమాండ్‌చేసారు. బలవంతంగా అమలుచేయడం అనేది రాజ్యాంగ విరుద్ధమని విల్సన్ అన్నారు. చెన్నై ఎయిర్‌పోర్టులోనే మీడియాతో మాట్లాడుతూ ఇంగ్లీష్ సార్వజనీనభాషగా కొనసాగుతోందని, అయితేభారత్‌లో విభిన్న సంస్కృతులు విభిన్న భాషలున్నాయని ఈ మూడు బిల్లులు ఇపుడు హిందీలో ఉన్నాయని, ప్రజలకు అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. వాటని ఉచ్చరించడం కూడా కష్టంగానే ఉందని, దీన్నిబట్టిచూస్తే హిందీని బలవంతంగా రుద్దాలనిచూస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా ఈచర్యలు రాజ్యాంగ విరుద్ధమన్నరు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌కూడా కేంద్ర చర్యలను వ్యతిరేకించారు. విభిన్నభాషలున్న భారత్‌లో భాషా సామ్యవాదాన్ని అనుసరిస్తోందని మండిపడ్డారు. మళ్లీ సామ్రాజ్యవాదానే అనుసరిస్తోందని విమర్శించారు. ఇలా బలవంతంగా హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఆయన అన్నారు.

# ప్రముఖ టివి ఛానల్ ఎడిటర్ అరెస్టు



**ఛండీగఢ్, ఆగస్టు 12:** నూహ్ అల్లర్లలో అసత్యాలను ప్రచారం చేశారనే ఆరోపణలపై హిందీ ఛానల్ సుదర్శన్ టివి ఎడిటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లను మరింత పెంచేంతగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పోలీసులు ఆరోపించారు. సుదర్శన్ టివి ఛానల్ ఎడిటర్ ముఖేష్ కుమార్‌ను గురుగావ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అయితే కొంత మంది గుండాలు అతన్ని అరెస్టు చేసినట్లు సుదర్శన్ ఛానల్ పేర్కొంది. దీనిపై వివరణ ఇచ్చిన పోలీసులు, సైబర్ క్రైం విభాగం అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆల్ జజిరా ఛానల్ ఒత్తిడి మేరకు గురుగావ్ పోలీసులు హిందు కార్యకర్తల మీద చర్యలు తీసుకుంటున్నారని ట్విట్టర్‌లో ముఖేష్ కుమార్ పోస్టు చేశారు. గురుగావ్ పోలీసులు విదేశీ మీడియా కాల్ చేసిందని ఈ మేరకు హిందువులపై చర్యలు తీసుకుంటున్నారని ఎడిటర్ ఆరోపణలు చేస్తూ పోస్టులు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు, కుమార్ పోస్టులు నిరాధారమైనవని కొట్టి పడేశారు. తప్పుదోవ పట్టించే విగా ఉన్నాయని అన్నారు. ఐటి చట్టం కింద అతనిపై చర్యలకు ఉపక్రమించినట్లు చెప్పారు. అయితే విధుల్లో భాగంగా కుమార్ మేవాత్ ప్రాంతానికి వెళ్లినట్లు సుదర్శన్ టివి తెలిపింది. కొందరు దుండగులు ఆయన్ను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. పోలీసుల చర్యలను తప్పు బడుతూ సుదర్శన్ టివి ఛానల్ చీఫ్ ఎడిటర్ సురేష్ వాం ఖడే ట్వీట్ చేశారు. అయితే కొన్ని గంటల తర్వాత ముఖేష్ కుమార్‌ను విడుదల చేసినట్లు తెలిసింది. హర్యానాలోని నూహ్‌లో జులై 31న అల్లర్లు చెలరేగాయి.


# యాంటీ నీట్ బిల్లును ఎప్పటికీ ఆమోదించలేను

## తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి

**చెన్నై, ఆగస్టు 12:** తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానించి పంపించిన యాంటి నీట్ బిల్లును ఎప్పటికీ ఆమోదించేది లేదని తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి స్పష్టంచేసారు. జాతీయస్థాయిలో ప్రవేశ, అర్హత పరీక్ష భవిష్యత్తుకు ఎంతో మంచిదని గవర్నర్ రవి చెప్పారు. బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చేందుకు తానే చివరి వ్యక్తిని అని ఎప్పటికీ క్లియర్‌చేయనని ఆయన అన్నారు. మేధోసంపత్తిపరంగా మన పిల్లలు వెనుకబడినవారన్న మచ్చ రావడం తనకు ఇష్టంలేదన్నారు. పోటీల్లో మన పిల్లలే బెస్ట్ అనిపించేందుకు నీట్ వంటి పరీక్షలు అవసరమన్నారు. ఇప్పటికే మన విద్యార్థులు రుజువుచేసుకున్నారన్నారు. నీట్‌పరీక్షల్లో ఉన్నతస్థాయిలో ఉత్తీర్ణఉలయినవారితో రాజ్‌భవన్‌లో ముచ్చటించారు. వారిలో ఒక విద్యార్థితండ్రి నీట్ నిషేదించాలనన బిల్లకు క్లియరెన్స్‌ను ప్రస్తావించారు. దీనిపై గవర్నర్ స్పందిస్తూ ఈ బిల్లుకుఎప్పటికీ క్లితయరెన్స్ ఇవ్వబోనన్నారు. అయినాకానీ ఆ బిల్లు రాష్ట్రపతికి వెళ్లిందని, కేవలం రాష్ట్రపతి మాత్రమే ఈ బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చే అధికారాలున్నాయని రవి చెప్పారు. సిబిఎస్‌సి సిలబస్‌తోనే నీట్‌లో ఉత్తీర్ణులవుతున్నారని మన విద్యార్థులు ప్రతిభా వంతులేనన్నారు.

# బిజెపి సనాఖాన్ హత్య

## భర్త అమిత్‌సాహుయే నిందితుడు



**ముంబయి, ఆగస్టు 12:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ బిజెపి నాయకురాలు సనాఖాన్ పదిరోజులుగా ఆచూకీ గల్లంతయిన కేసులో ఆమె భర్త అమిత్‌సాహును పోలీసులు అరెస్టుచేసారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఆమెను హత్యచేసినట్లు పోలీసులు నిర్ధారించారు. విచారణలో అమిత్‌సాహు నేరాన్ని అంగీకరించాడని, మరో వ్యక్తిని కూడా సాహుతోపాటే జబల్‌పూర్‌లోనిఘోరా బజార్‌ప్రాంతంనుంచి అరెసుచేసినట్లు నాగ్‌పూర్ పోలీసులు వివరించారు. సాహు మరో వ్యక్తికలిసి సనాఖాన్ మృతదేహాన్ని నదిలోకి విసిరేసారని, దానివల్ల మృతురాలి శరీరాన్ని ఇప్పటికీ రికవరీ చేయలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. నాగ్‌పూర్ బిజెపి మైనార్టీసెల్ సభ్యురాలయిన సనాఖాన్ నాగ్‌పూర్‌నివాసి ఆమె జబల్‌పూర్ వెళ్లినతర్వాత పదిరోజులుగా ఆచూకీ లేదని ఆమె కుటుంబసభ్యులు ఫిర్యాదుచేసారు. ఈనెల ఒకటవ తేదీనే సనాఖాన్ జబల్‌పూర్‌లో కనిపించిందని, అక్కడే ఆమె సాహును కలిసేందుకువెళ్లిందని తేలింది. ఖాన్ నాగ్‌పూర్‌కు ఒకప్రైవేటు బస్సులో వెళ్లిందని, తనతల్లికి ఫోన్‌చేసి ఆమె నగరానికి వచ్చినట్లు తెలిపిందని తేలింది. ఆ తర్వాత వెనువెంటనే ఆమె ఆచూకీ గడల్లంతయింది. నాగ్‌పూర్‌పోలీస్ బృందం ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు.

# కొండచరియల కింద నలిగిన కారు..ఐదుగురు మృతి

**డెహ్రాడూన్, ఆగస్టు 12:** ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దాంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. కేదార్‌నాథ్ మార్గంలో ప్రయాణిస్తోన్న కారుపై కొండచరియలు విరిగిపడడంతో ఐదుగురు యాత్రికులు దుర్మరణం చెందారు. రుద్రప్రయాగ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో ముగ్గురు గుజరాత్ వాసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు వెల్లడించిన వివరాల



ప్రకారం, తర్సాలి ప్రాంతంలోని గుప్తకశి-గౌరీకుండ్ జాతీయ రహదారి సమీపంలో కొండచరియలు విరిగిపడడంతో 60 మీటర్ల మేర రోడ్డు కొట్టుకుపోయింది. ఆ సమయంలో కేదార్‌నాథ్ వెళ్తున్న యాత్రికుల కారుపై అవి విరిగిపడ్డాయి. దీనిపై సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది సహాయ చర్యలు చేట్టారు. తీవ్రంగా ధ్వంసమైన కారు నుంచి ఐదు మృతదేహాలను వెలికితీశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. భారత వాతావరణ సంస్థ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రానున్న మూడు రోజులకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఇక ఈ వర్షాకాలం ప్రారంభమైన దగ్గరి నుంచి వేర్వేరు ఘటనల్లో 58మంది ప్రాణాలు కోల్పోయారని, 37 మంది గాయపడ్డారని, 19 మంది అదృశ్యమయ్యారని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అలాగే ఆదివారం వరకు హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ఈఫిల్ టవర్‌కు బాంబు బెదిరింపు

**పారిస్, ఆగస్టు 12:** ప్రఖ్యాత పర్యాటక ప్రదేశంగా ఉన్న ఫ్రాన్స్ ఈఫిల్ టవర్‌కు బాంబు బెదిరింపు రావడంతో ముందస్తు జాగ్రత్తలుగా అధికారులు మొదటి మూడు అంతస్తులనుంచి పర్యాట కులను ఖాళీచేయించారు. ఫ్రాన్స్ లో అత్యంతప్రముఖ పర్యాటక కేంద్రం అయిన పారిస్ ఈఫిల్ టవర్‌కు గత ఏడాది 6.2 మిలియన్ల పర్యాటకులు వచ్చారని సమాచారం. బాంబు ఉందన్న హెచ్చరి కలతో బాంబు డిస్పోజల్ సిబ్బంది వెనువెంటనే ఆప్రాంతాన్ని చుట్టుముట్టి తనఃఈలుచేసారు. సమీపంలోనే ఉన్న రెస్టారెంట్‌లోకూడా తనిఖీలుచేసారు. ఈఫిల్ టవర్ కింది భాగం, మొదటి మూడు అంత స్తుల నుంచి సందర్శకులను తరలిం చామని అధికారులు చెప్పారు. ఈ టవర్‌పై నిర్మాణ పనులు 1887 జనవరిలో ప్రారంభించారు. 1889 మార్చి 31వ తేదీకల్లా పూర్తిచేసారు. 18890లో నిర్వ మించిన ప్రపంచ జాతాలో



సుమా20 లక్షలమంది సందర్శకులు ఈఫిల్ టవర్ చూసేందుకు వచ్చినట్లు సమాచారం.

# ఎన్‌సిఇఆర్‌టి కొత్త సిలబస్ కమిటీలో సుధామూర్తి



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** జాతీయ స్థాయిలో మూడో తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు, ప్రణాళికలను ఖరారు చేసేందుకు ది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ది నేషనల్ సిలబస్ అండ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ పేరుతో 19 మంది సభ్యులను నియమించింది. దీనికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఛాన్సరల్ మహేశ్ చంద్ర పంత్ నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దేబ్‌రాయ్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు సభ్యుడు సంజీవ్ సన్యాల్, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంత కర్త చాము కృష్ణశాస్త్రి, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తదితరులకు ఎన్‌సిఇఆర్‌టి స్థానం కల్పించింది. పాఠశాల సిలబస్‌ని రూపొందించడంతో పాటు, 3 నుంచి 12వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అభివృద్ధి చేసే అధికారం ఎన్‌ఎస్‌టిసికి ఉంటుంది. అంతేకాకుండా 1,2 తరగతుల ప్రస్తుత పాఠ్యపుస్తకాలను సవరించేందుకు కూడా తగిన సూచనలు సలహాలు ఇవ్వవచ్చు.

ఎన్‌ఎస్‌టిసి అభివృద్ధి చేసిన పాఠ్యపుస్తకాలు, పాఠ్యప్రణాళికలను ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించి పంపిణీ చేస్తుంది. జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా పాఠశాలల్లో పాఠ్యాంశాల సవరణకు సంబంధించిన వివరాలను ది నేషనల్ కర్కిలమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు జులై 28న పంపించింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌సిఇఆర్‌టి ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎన్‌ఎస్‌టిసిలో కమిటీలో సభ్యుడైన చాము కృష్ణశాస్త్రి భారతీయ భాషా సమితి అధిపతిగా కూడా సేవలందిస్తున్నారు. భారతీయ భాషలను ప్రమోట్ చేయడంలో ఈ సమితి కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్‌ఎస్‌టిసి కార్యనిర్వహణలో సాయం చేసేందుకు వీలుగా నేషనల్ ఓవర్‌సైట్ కమిటీ పేరుతో ఎన్‌సిఈఆర్‌టి మరో కమిటీని కూడా ఏర్పాటు చేసింది. దీనికి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్ ఛాన్సరల్ జగ్‌బిర్ సింగ్ నేతృత్వం వహిస్తారు.

# 28న ఎన్టీఆర్ చిత్రంతో రూ.100నాణెం ఆవిష్కరణ

**విజయవాడ,ఆగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రంతో రూపొందించిన రూ.100 నాణెంను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరిస్తారు.ఈ నాణెం ముద్రణకు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హైదారాబాద్‌లో మింట్‌కు ఆదేశాలు జారీ చేసారు.50శాతం వెండి.40శాతం రాగి.5శాతం నికెల్,5శాతం రాగితో ఈ నాణెం రూపొందింది.

అధికారికంగా ఈ నాణెంను రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్ము ఆవిష్కరిస్తారు.ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను రాష్ట్రపతి ఆహ్వానించినట్లు సమాచారం.మొత్తంగా 100మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఏపి బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి తెలిపారు.ఇది ఎన్టీఆర్‌కు లభించిన విశేషగౌరవం అన్నారు.తమ విజ్ఞప్తిని మన్నించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఎన్టీఆర్ కుమార్తెగా తన తండ్రికి దక్కిన అరుదైన గౌరవంగా తాను భావిస్తున్నట్లు తెలిపారు.

13-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:41 AM Page 1



# అష్టలక్ష్మి కలశం పళ్లాలు, గ్లాసులు విరాళం అమ్మవారికి భక్తుల సమర్పణ



చీరల కౌంటర్ తనిఖీ చేస్తున్న ఆలయ చైర్మన్

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు హైదరాబాద్ విష్ణుపురి కాలనీకి చెందిన వి.విశ్వేశ్వర వరప్రసాద్ కుటుంబ సభ్యులతో కలసి 1070 గ్రాములు బరువుగల 2-వెండి పళ్ళాలు, అష్టలక్ష్మి కలశాలు-2, గ్లాసులు-2, 2స్పూన్లను విరాళముగా ఆలయాధికారులకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. ఆ క్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు చీరల కౌంటర్‌ను తనిఖీ చేసి కౌంటర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆలయ చైర్మన్ తనిఖీ చేసి ఆలయ సిబ్బందికి తగు సూచనలు చేశా

# కడలి తరంగాల్లా కదలి వచ్చిన భక్త జనం: శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం రెండవ శనివారం కడలితరంగాల్లా కదలి వచ్చారు. ఆలయం శివనామస్మరణతో పునీతమైంది. అయితే దేవాలయాల్లో పాలకుల పెత్తనంతో కొందరు సిబ్బంది ఓవర్ యాక్షన్ చేసి భక్తుల ఆగ్రహానికి గురై దేహ శుద్ధి చేసుకుంటున్నారు.ఇదే శనివారం చోటు చేసుకుంది. అయితే శనివారం భక్త జన సందోహం అధికంగా ఉంటుందని తెలిసి కూడా పర్యవేక్షించాల్సిన అధికార గణం ఏమయ్యారో ముక్కంటీశునికే ఎరుక.దాంతో భక్తులు గేట్లు దాటాల్సిన దుస్థితి చోటు చేసుకుంది.ఇక్కడ విఐపి బ్రేక్ దర్శనంకు సంబంధించి ధర్మకర్తల మండలి ప్రకటనలే తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు.దాంతో విఐపిలు వచ్చినపుడు భక్తులను ఆపటం వారి ఆగ్రహానికి గురి కావటం సర్వసాధారణమైంది. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా



మారింది.ఇక్కడకు వస్తున్న భక్తులు నిత్యం దళారుల దోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కులేదు.దళారుల ధరలు వారి కాంటాక్టులు విచ్చల విడిగా రికార్డు అయితే అధికారులు అది ఆలయం బయట మాకేమి సంబంధం లేదని దాటవేయటం గమనించదగ్గ విషయం. రద్దీ రోజుల్లో ఆలయాధికారి అందుబాటులో లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.భక్తులు పార్కింగ్‌లో దిగినప్పటి నుంచి భక్తుల్ని నిలువుదోపిడికి పూనుకుంటున్నారు.రేట్స్ ఫిక్స్ చేసి వసూలు చేసుకుంటున్నారు.ఈ తతంగం ఇటు సెక్యూరిటికి కాని అటు హోంగార్డులకు తెలియనిది కాదు. నిజమైన భక్తులను అడ్డుకునే వీరు దళారులు తెచ్చే పార్టీలను నియంత్రించటంలో చొరవ చూపటం లేదు.దాంతో భక్తులు దోపిడికి గురౌతున్నారు.ఇక్కడ పరిపాలన అంతా ఒకే ఉద్యోగి చేతిలో కేంద్రీకృతమైందని ఆతనిని స్థానిక పాలకులు నియమించుకున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో పరిపాలన రోజు రోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది.ఈ ప్రమాదాన్ని పాలకులు గుర్తించాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది.

ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూ దర్శనాలు కల్పించారు.సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపుపూజలు చోటు చేసుకున్నాయి.ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు విశేష సంఖ్యలో జరుగుతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం,నాగభూషణం యాదవ్, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# కీలక కేసుల విచారణలో అత్యుత్తమ పనితీరు కనబరచిన 140 మంది పోలీసు అధికారులకు హోంశాఖ పతకాలు

## ● తెలుగు రాష్ట్రాల నుంచి పది మంది ఎంపిక

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** కీలక కేసుల విచారణలో అత్యుత్తమ పని తీరును కనబరచిన పోలీసు అధికారులకు యేటా ఆగస్టు 12న కేంద్ర హోంమంత్రి పేరిట హోంశాఖ ప్రకటించే పతకాలు ఈసారి దేశవ్యాప్తంగా 140 మంది అధికారుల దక్కాయి. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి పదిమంది వున్నారు. సంచలన కేసుల దర్యాప్తులో అనేక చిక్కుముళ్లు వుండి, విచారణ ముందుకు సాగకుండా వున్న తరుణంలో వాటిని ఓ కొలిక్కితెచ్చి నిందితుల అరెస్టుకు కృషి చేసిన పోలీసు అధికారులకు ప్రతియేటా కేంద్ర హోంశాఖ కేంద్ర హోంమంత్రి పేరిట ఈ పతకాలను ఇస్తుండడం తెలిసిందే. 2012 నుంచి ఈ పతకాలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ యేడాది ఈ పతకాలకు తెలంగాణ నుంచి ఉమ్మడి మెదక్‌కు చెందిన డిఎస్‌పి రాజుల సత్యనారాయణ రాజు, వరంగల్‌కు చెందిన ఎసిపి మూల జితేందర్‌రెడ్డి, ఉమ్మడి హైదరాబాద్ రేంజికి చెందిన డిఎస్‌పి మల్లికార్జున కిరణ్‌కుమార్, ఎసిపి భూపతి శ్రీనివాసరావు, ఎపిపి తిరుపతన్న వున్నారు. కాగా ఎపి నుంచి ఈ పతకాలకు ఎంపికైన వారిలో అదనపు ఎస్‌పిలు రవిచంద్ర, సుప్రజ, డిఎస్‌పి ధనుంజయుడు, సిఐలు మన్సూర్ అలీఖాన్, అశోక్‌కుమార్ వున్నారు. కాగా ఈ పతకాలకు ఎంపికైన వారిలో అత్య ధికంగా సిబిఐ నుంచి 15 మంది, ఎన్‌ఐఎ నుంచి 12, యుపి నుంచి 10 మంది, కేరళ, రాజస్తాన్‌ల నుంచి తొమ్మిది మంది, తమిళనాడు నుంచ ఏడుగురు, గుజరాత్ నుంచి ఆరుగురు వుండగా మిగతా పతకాలు ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు. కాగా ఈ పతకాలకు ఎంపికైన వారిలో 22 మంది మహిళా అధికారులు కూడా వున్నారు.



ఎసిపి మూల జితేందర్‌రెడ్డి (ఫైల్)

# డెంగ్యూతో ఇద్దరు, గుండెపోటుతో మరొకరు మృతి

## మండలంలో అలుముకున్న విషాదఛాయలు

**అశ్వాపురం,ఆగస్టు12,ప్రభాతవార్త** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని చింతిర్యాలకాలనీలో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నిమ్మల శ్రీను (45) బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వెన్న రంజిత్‌కుమార్(37)డెంగ్యూ జ్వరానికి మృతి చెందారు. అశ్వాపురానికి చెందిన గుర్రం రాజయ్య అనారోగ్యంతో,భారజల సీనియర్ ఉద్యోగి దుర్గారావు గుండెపోటుతో,గౌతమీనగర్ కాలనీగేటు ఎదురుగా నివసిస్తున్న ఇసంపల్లి కొండయ్య (42)గుండెపోటుతో మృతిచెందారు.

24గంటల వ్యవధిలోనే ఐదుగురు మృతిచెందడంతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయపార్టీల నాయకులు మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# శ్రీవారి సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయి



**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం మధ్యాహ్నం తిరుమలకు వచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయికి పద్మావతి విశ్రాంతి భవనం వద్ద టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించిన వీరు న్యాయమూర్తి జస్టిస్ గవాయితో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన పద్మావతి విశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకోనున్నారు.

# స్వామివారి ఆశీస్సులతో అంతా మంచిజరగాలి -తిరుమలలో హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్



**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని కోరినట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ తెలిపారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా శనివారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. కుటుంబసభ్యులతో కలసి వచ్చిన జస్టిస్ ధీరజ్‌సింగ్‌కు ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ ధీరజ్‌సింగ్ ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, డ్రైప్లవర్ టెక్నాలజీ శ్రీవారి చిత్రపటం అందజేశారు. అనంతరం ఆకాశగంగ ప్రాంతంలోని బాల ఆంజనేయస్వామిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు.

# ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల సృష్టికర్త వైఎస్సార్

## మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, ఆగస్టు 12 ప్రభాతవార్త** శ్రీకాకుళం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శనివారం మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు రాష్ట్రంలోని ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తి అవగాహన లోపించినట్లుంది. ఆయన ప్రతిపక్ష నేతగా ఎక్కడికైనా రావచ్చు. పర్యటించి పరిశీలనలు కూడా చేయవచ్చు. ఆయనకు ఈ ప్రాంతం పట్ల ప్రేమ ఉన్నట్లు, ఈ ప్రభుత్వానికి లేనట్లు చిలక పలుకులు పలికారని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో మొట్టమొదటిసారి సాగునీటి ప్రాజెక్టులు మొదలు పెట్టింది మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఆనాడు జలయజ్ఞం పేరిట తోటపల్లి, వంశధార, టెక్కలిలో మహేంద్రతనయ అఫ్‌షోర్ తదితర మేజర్ ప్రాజక్టులను ఆ మహానేత ప్రారంభించారు. చంద్రబాబు ఈ రోజు ఇక్కడకొచ్చి ప్రాజెక్టులు పూర్తి కాలేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలంటే 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునే తనకు తాను ప్రశ్నించుకున్నట్లు ఉంది. 14 ఏళ్లపాటు ఈ ప్రాంత వాసుల ప్రేమతో నువ్వు ముఖ్యమంత్రిగా అధికారాన్ని వెలగబెట్టావు మరి నువ్వు ఈ ప్రాంత వాసులపై చూపించిన ప్రేమేంటి? నీ నిర్లక్ష్యం, నీ అలసత్వాన్ని కప్పి పుచ్చుకుంటే ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి సిగ్గనిపించడంలేదా అని ప్రశ్నిస్తున్నాను. మీ 14 ఏళ్ల ఏలుబడి కాలంలో అనేక స్వార్థపూరిత ఆలోచనలకు కేటాయించిన సమయాన్ని ఈ ప్రాంతంలో కీలకమైన వంశధార ప్రాజెక్టుకు కేటాయించారా? ఒక్క శాతం కూడా చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై శ్రద్ధ చూపలేదు. ఎప్పుడో 1955లో శంకుస్థాపన జరిగిన వంశధార ప్రాజెక్టు ఒరిస్సా ప్రభుత్వంతో వివాదం ఉందని ప్రాజెక్టును నిలుపుదల చేస్తే నీ 14 ఏళ్ల కాలంలో అటువైపు ఒక్కసారైనా తొంగి చూసావా? మరి ఈ నాలుగేళ్ల ప్రభుత్వం ప్రాజెక్టులను నాశనం చేస్తుందని ఎలా అనగలుగుతున్నావు చంద్రబాబు? అని మేము ప్రశ్నిస్తున్నాం. రాష్ట్ర విభజన తర్వాత నష్టపోయిన ఆంధ్ర రాష్ట్రానికి 2014 నుంచి 2019 వరకు 23 పెద్ద సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఇస్తే 13 జిల్లాలుంటే శ్రీకాకుళంలో ఏ ఒక్క సంస్థను చంద్రబాబు పెట్టలేదు కదా? దీన్ని బట్టి ఉత్తరాంధ్ర వాసులు మీ పాలనను ఎలా అర్థం చేసుకోవాలి, ఇప్పుడొచ్చి ఈ ప్రాంతం పట్ల నాకు ప్రేముందని చంద్రబాబు ఎలా చెబుతారు? టెక్కలిలో మహేంద్రతనయ ఆఫ్‌షోర్ గురించి చంద్రబాబు మాట్లాడటంలో అర్థం లేదు. అసలు, ఆ ప్రాజెక్టుతో ఆయనకు సంబంధమే లేదు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టును మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

# నైగర్ ప్రవాసాంధ్రుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్

**విజయవాడ,ఆగస్టు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ ఆఫ్రికాలోని నైగర్‌లో అధ్యక్షుడు మహ్మద్ బజౌమ్‌కు వ్యతిరేకంగా సైన్యం తిరుగుబాటు చేసిన నేపథ్యంలో ఆ దేశంలోని ప్రవాసాంధ్రులు తక్షణమే తిరిగిరావాలంటూ ఏపీఎన్ఆర్టీఎస్ హెచ్చరికలు జారీ చేసింది. ప్రవాసాంధ్రుల కోసం రెండు హెల్ప్‌లైను నెంబర్లు ఏర్పాటు చేసినట్లు ఏపీఎన్ఆర్టీఎస్ సీఈవో తెలిపారు.నైగర్‌లోని ఆ దేశ అధ్యక్షుడిపై అక్కడి దేశ అధ్యక్షుడిపై అక్కడి సైన్యం తిరుగుబాటు చేసిన దశలో ఆ దేశం నైగనవిమాన రాకపోకలు నిలిపివేసినట్లు భారత విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.నైగర్‌లో ఎయిర్ స్పేస్ మూసివేయడంతో భూమార్గ సరిహద్దుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచనలు జారీ చేసింది.నైజర్‌లోని భారతీయులంతా నియామీలోని భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపింది.

భారతీయుల కోసం +227 9975 9975 అత్యవసర నెంబర్ ఏర్పాటు చేసినట్లు భారత విదేశాంగ తెలిపింది.ఇదే సందర్భంలో ప్రవాసంధ్రులు కోసం +918500027678,0862340678 హెల్ప్‌లైను నెంబర్లు అందుబాటులో ఉంచారు.

# టిడిపిది వికృత రాజకీయం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త** వైఎస్సార్ సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రకృతి, పర్యావరణం అంటూ తెలుగుదేశం పార్టీ వికృత రాజకీయం చేస్తుందని



రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సిపి జాతీయ ప్రధానకార్యదర్శి వి.విజయసాయిరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాపై స్పందించారు. 30 వేల ఎకరాల మూడు పంటలు పండే భూములు, వేల ఎకరాల అటవీ భూములను రాజధాని పేరుతో రియల్‌ఎస్టేట్ దందా చేసినప్పుడు టిడిపికి పర్యావరణం కనబడలేదా అని ప్రశ్నించారు. రుషికొండపై ప్రభుత్వ భూమిలో ఉన్న భవనాల స్థానంలో అన్ని అనుమతులతో మరికొంత వైఎస్సార్ సిపి ప్రభుత్వం అభివృద్ధి చేస్తే ఏదో పర్యావరణానికి నష్టం జరిగినట్టు టిడిపిఅసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.‘ మేము అధికారంలోకి వస్తే వారి అంతుచూస్తాము. అది చేయనివ్వను, ఇది చేయనివ్వను అంటూ టిడిపి విపక్ష నేతలు రోడ్లపై, మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు...ఇందుకోసమా ప్రజలు టిడిపికి వచ్చే ఎన్నికల్లో ఓట్లెయ్యాలి? అని ఆయన ప్రశ్నించారు. ఈనెల నుంచి ముంబై, అహ్మదాబాద్, కొచ్చి, లక్నో, జైపూర్, గౌహతి విమానాశ్రయాల్లో కూడా ‘డిజి యాత్ర’ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడాన్ని ఆయన స్వాగతించారు. దీంతో దేశంలో డిజి ట్రావెల్-ఎనేబుల్డ్ విమానాశ్రయాల సంఖ్య పదమూడుకి పెరుగుతుందని చెప్పారు. 2023 ఆగస్టు 10 వరకు, 3.46 మిలియన్ల మంది ప్రయాణికులు డిజి యాత్ర సౌకర్యాన్ని ఉపయోగించారన్న ఆయన రానున్న రోజుల్లో మరింత మంది ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# నీటి కేటాయింపుల కోసం ప్రాజెక్టుల ముందు నిరసన

## - రతనాల సీమను రాళ్లసీమగా మార్చిన పాలకులు

## - ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపకుడు కూరపాటి సురేష్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంగా నీటి కేటాయింపులు జరగనందున రాయలసీమ రైతులు పూర్తిగా నష్టపోతున్నారని,న్యాయంగా కేటాయింపులు జరగడానికి తాము రైతులను,విద్యార్థులను ఏకం చేస్తూ ప్రాజెక్టుల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ‘ప్రత్యేక రాయలసీమ సాధన సమితి’ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి సురేష్ తెలిపారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రతనాల సీమగా పేరుగాంచిన రాయలసీమ పాలకుల నిర్లక్ష్యంతో రాళ్లసీమగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.రాయలసీమలో 550 ఏళ్ల క్రితం రాజులు ఎంతో దూర



ప్రత్యేక రాయలసీమ సాధన సమితి’ వ్యవస్థాపకుడు కూరపాటి సురేష్

దృష్టితో ఏర్పాటు చేసిన చెరువులు కారణంగా రైతులు పంటలు పండిస్తున్నారు.రాష్ట్రంలోని నదుల నుండి నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించాలనే ప్రయత్నాలు పాలకులు చేయకపోవడంతో రానున్న రోజుల్లో రాయలసీమ కరువు ప్రాంతంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.పంటలకైనా,పరిశ్రమలకైనా ప్రధానం నీరు.అలాంటిది ఆ నీరే లేకుంటే ఇవన్నీ ఎలా సాగుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.శ్రీశైలంలో 885 అడుగుల నీటిమట్టం ఉన్నా,కెసి కెనాల్‌కు నీరు వదలడం లేదని దుయ్యబట్టారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మాకు 205 టిఎంసిల నీరు ఇవ్వాలని కృష్ణ రివర్ బోర్డు మేనేజ్‌మెంట్‌కు లేఖలు రాస్తోందన్నారు.గతంలో రాయలసీమ ప్రాంతానికే చెందిన నాయకులు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసినా,రాయలసీమకు మాత్రం నీటి కేటాయింపుల్లో న్యాయం జరగకపోవడం దుర్మార్గమన్నారు.అందుకే రాయలసీమకు న్యాయబద్ధంగా నీటి కేటాయింపులు జరిగేలా ‘ప్రత్యేక రాయలసీమ సాధన సమితి’ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకుని న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.నీటి కేటాయింపుల్లో రాయలసీమకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తరువాతే మిగిలిన ప్రాంతాలకు కేటాయింపులు జరిపేలా కృష్ణ రివర్ బోర్డుపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు.సమావేశంలో బిసి విభాగం నాయకుడు నరేష్,మైనారిటీ నాయకుడు అబ్దుల్ రఫీ,రాయలసీమ నాయకుడు నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి.. వై.ఎస్‌జగన్ వైఎస్సార్సీపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం

## రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్



కరపత్రలు అందజేస్తున్న మంత్రి సురేష్,వెంకాయమ్మ,

**యర్రగొండపాలెం ఆగష్టు12,ప్రభాతవార్త** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సురేష్‌కు జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముందుగా 40 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనం,వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ను వారు ప్రారంభించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు వెల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు,ఆయన తనయుడు లోకేష్ లతో పాటు జనసేననాని అని చెప్పు కుంటున్న బాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్నిపత్రికలు,మీడియా ప్రభుత్వంపై అబద్దపు రాతలు వ్రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు.రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలనువిస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు.. అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యంపిపి దొంత కిరణ్‌గౌడ్,జడ్పిటీసీ చేదూరి విజయభాస్కర్, మార్కెట్‌యార్డ్ మాజి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి,కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో సామాజిక న్యాయం ఎక్కడ?

## టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ సూటిప్రశ్న

**అమరావతి, ఆగస్టు 12, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం ఏ కోశానా లేదని, అది ఒక డొల్ల మాత్రమే అని తెదేపా అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల జగన్‌రెడ్డి ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన సభల్లో సామాజిక న్యాయం తానే చేస్తున్నట్టు, ఇంకెవరూ చేయనట్టు మాట్లాడతున్నారని అన్నారు.. దీని అర్థం సామాజిక న్యాయం ఎవరూ చేయనట్టా? అని ప్రశ్నించారు.. జగన్ తాను పేదల పక్షపాతి అని చెప్పుకుంటారని, పేదల పక్షపాతి కాదు పేదల పట్ల విరోధి అని అన్నారు. ప్రతి సభల్లో నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసిలు, నా మైనార్టీలు అని చెప్పే జగన్ పదవుల పంపకం వచ్చినపుడు వారిని పట్టించుకోరని విమర్శించారు.. అమలాపురం సభలో మంత్రి విశ్వరూప్‌కు తీవ్ర అవమానం జరిగిందన్నారు. ఆయన దళితుడు కాబట్టే జగన్ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. అదే తన కులస్థుడైవుంటే జగన్ మరో కుర్చీ తెప్పించి కూర్చోబెట్టేవారన్నారు.. ఒక దళిత మంత్రిని కింద కూర్చోబెట్టటమేనా సామాజిక న్యాయమంటే? అని రఫీ ప్రశ్నించారు. గతంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అనే బిసి మంత్రి బివి సుబ్బారెడ్డి కాళ్లకింద కూర్చున్నారని అన్నారు.. తిరుమలలో జరిగిన ఓ కార్యక్రమంలో అందరికీ కుర్చీలు వేశారని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిగతా వారంతా కుర్చీల్లో కూర్చొని ఉంటే... అక్కడ దళితుడైన డిప్యూటీసిఎం నారాయణస్వామి చేతులుకట్టుకుని వెనుక నిల్చొని ఉన్నారన్నారు. ఆయన కూర్చోటానికి సీటు కేటాయించలేదన్నారు. ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజీకీయ నాయకులందరూ కూర్చొని కలెక్టర్‌ను నుంచోబెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను మీ పక్కన కూర్చోటానికి చోటు ఇవ్వని మీరు సామాజిక న్యాం గురించి పెద్దగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించుకుని , నలుగురు రెడ్డకు వాటిని అప్పగించి వారిని సామంతరాజులుగా మార్చి జగన్ పరిపాలిస్తున్నారని అన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్‌ని వ్యక్తిగతంగా విమర్శించటం మానుకొని ప్రభుత్వం ఏం చేసిందో, ఎన్నికల్లో ఏ వాగ్దానాలిచ్చారో , ఏవి అమలు చేశారో.. సిఎం సమాధానం చెప్పాలని సయ్యద్ రఫీ డిమాండ్ చేశారు.


11లో

## కక్ష సాధింపు చర్యలు తీర్చుకోవడానికేనా అధికారం ఇవ్వాలి

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

## విమానాశ్రయం రన్‌వే మూసివేత సమయాన్ని మార్చాలి

నౌకాదళ అధికారులకు అభ్యర్థన


11లో



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు


# వార్త

ఆదివారం, 13 ఆగస్టు 2023



## టిడిపిది వికృత రాజకీయం

**టిడిపి 33 వేల ఎకరాలు రాజధాని పేరుతో రియల్ దందా చేస్తే అది పర్యావరణ హితమా? - టిడిపిని ప్రశ్నించిన ఎంపి విజయసాయిరెడ్డి**



జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

వైఎస్సార్ సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రకృతి, పర్యావరణం అంటూ తెలుగుదేశం పార్టీ వికృత రాజకీయం చేస్తుందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సిపి జాతీయ ప్రధానకార్యదర్శి వి.విజయసాయిరెడ్డి మండి పడ్డారు. శనివారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాపై స్పందించారు. 30 వేల ఎకరాల మూడు పంటలు పండే భూములు, వేల ఎకరాల అటవీ భూములను రాజధాని పేరుతో రియల్ఎస్టేట్ దందా చేసినప్పుడు టిడిపికి పర్యావరణం కనబడలేదా అని ప్రశ్నించారు. రుషికొండపై ప్రభుత్వ భూమిలో ఉన్న భవనాల స్థానంలో అన్ని మిగతా 11లో

## డిప్యూటీ సీఎం సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎఫ్‌టిఈ సిబ్బంది





విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం శనివారం శుభవార్త తెలపడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. వారి మూల వేతనానికి 23 శాతం పెంచుతూ పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయి. జీతాల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,569 మంది సిబ్బందికి లబ్ది చేకూరడం పట్ల తారువలోని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మిగతా 11లో

## ఆంధ్ర నుంచి ఐపీఎల్‌కు క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

**- ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధే లక్ష్యం - 16 నుంచి 27వ తేదీ వరకు వైజాగ్‌లో ఏపీఎల్-2 ఘనంగా నిర్వహిస్తాం - మన ఆంధ్ర మన ఏపీఎల్ పేరిట విజయవాడలో నిర్వహించిన 3 కే రన్ కు తరలివచ్చిన క్రికెట్ క్రీడాకారులు - స్టార్ టీవీలో ఏపీఎల్ ప్రత్యక్ష ప్రసారం - మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం పనులు పూర్తికి సీఎం ఆదేశాలు ఇచ్చారు : ఏపీ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్ రెడ్డి వెల్లడి**


11లో



## సుస్థిర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

**జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల జనాల్లో సంతృప్తి**

**: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి**


11లో

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు


12లో

## వాలంటీర్ చేతిలో హతమైన వరలక్ష్మి కుటుంబానికి ఓదార్పు

**- ప్రతి ఇంట్లో ఉన్న వారి పూర్తి సమాచారం వాలంటీర్ల వద్ద ఉంది - దండుపాళ్యం బ్యాచ్‌కు వీళ్లకు తేడా ఏముంది?**

**- పార్టీ తరపున పూర్తి స్థాయి న్యాయం సహాయం చేస్తాం : జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పరామర్శ**




11లో

## కేజీహెచ్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున




11లో

## ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్**


11లో

## ఎన్ఏడీ ఫ్లైవోవర్‌పై ద్విచక్ర వాహనంతో రోడ్డుపై స్కిడ్ అయ్యి స్వల్పగాయాలతో బయటపడ్డ వ్యక్తి



విశాఖపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త

అచ్యుతాపురం బ్రాండెక్స్ కంపెనీలో పని పూర్తి చేసుకుని కంచరపాలెం ఆయన నివాసానికి చేరుకునేటప్పుడు విశాఖ ఎన్ఏడి కొత్తరోడ్ ఫ్లైఓవర్‌పై ద్విచక్ర వాహనం అదుపు తప్పి స్కిడ్ అయ్యింది. సంఘటన చూసిన వెంటనే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించి 108కి ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు.

## అడవి పందిని కాల్చబోయి గురితప్పి తోటి వేటగాడికి తగిలిన తూటా

**అక్కడికక్కడే వేటగాడు దుర్మరణం**




11లో

## గడప గడపకు సంక్షేమ ఫలాలు..

**49వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కెకెరాజు**


12లో

వార్త, విశాఖపట్నం, ఆదివారం 13 ఆగస్టు 2023

# అరకులోయలో మణిపూర్ ఘటనపై క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ






అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో శనివారం క్రైస్తవ ఐక్య వేదిక, ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన అన్ని క్రైస్తవ సంఘాలు, సేవకులు, విశ్వాసులు, సంఘ పెద్దలు శాంతి ర్యాలి నిర్వహించి మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు బురిడి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి రావుపల్లి రవి, ఫౌండర్ సిహెచ్ దేవిడ్, గౌరవ అధ్యక్షులు ఒలేసి బాబురావు, సిమ్మో మాష్టారు బృందం, ఫాస్టర్స్ ఫెలోషిల్ అధ్యక్షులు రెవరెండ్ వి ప్రభుదాస్, కార్యదర్శి రెవరెండ్ కె ఎస్ బాబురావు, లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ సంజీవ్ కుమార్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ బిషప్ విజయ్ కుమార్ డానియన్ మేడి, యూసియమ్ చర్చి నిర్వాహకులు బురిడి ప్రకాష్ రావు, ఆర్‌సిఎం చర్చి ఫాధర్ ఎం జేసుదాసు, సెయింట్ జోషప్ ప్రిన్సిపాల్ కె రాజేశ్వరి తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి స్థానిక శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ తన మద్దతును తెలియజేసి ర్యాలి లో పాల్గొన్నారు. వైసిపి నుండి జెసిఎస్ మండల ఇంచార్జి పట్టాసి సంపత్ కుమార్, ముఖీ సాంబయ్య, కాంగ్రేసు పార్టీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పాచిపెంట శాంత కుమారి, టిడిపి నుండి పి అమ్మన్న, ఆదివాసీ పరిరక్షణ సమితి నుండి అధ్యక్షులు చట్టు మోహన్, డిఎల్ఓ నుండి మొర్డోన్ రమేష్ కుమార్, మానవ హక్కుల నేర నిరోదక సంఘం నుండి కె కృష్ణకుమారి, ధర్మ, బిహెచ్‌ఆర్‌సి నుండి అల్లూరి జిల్లా అధ్యక్షులు సొనాదర్ బెంజిమెన్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి సుజాత, సాల్మన్ తదితరులు శాంతి ర్యాలి లో పాల్గొన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ గార్డెన్ నుండి మొదలైన శాంతి ర్యాలి ప్రధాన రహదారి మీదుగా యండపల్లి వలస గ్రామం వరకు జరిగింది. ఈ సందర్భంగా శాంతి ర్యాలి లో పలువురు క్రైస్తవ సంఘాల పెద్దలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేసారు. అక్కడ జరుగుతున్న అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మారణహోమానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కాగా శాంతి ర్యాలి లో మణిపూర్ లో శాంతిని కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడుదాం, హక్కులు గౌరవిద్దాం, మాణిపూర్ మారణహోమాన్ని ఆపండి, భారతీయ క్రైస్తవ్యం వర్ధిల్లాలి, పడగొట్టిన మందిరాలను తిరిగి నిర్మించాలి, మణిపూర్ స్త్రీ లపై అఘాయిత్యాలను ఆపండి, దోషులను కఠినంగా శిక్షించండి, మణిపూర్ ప్రజలకు పునరావాసాలు కల్పించాలంటూ ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో కాతోలిక్ చర్చ్, లూథరన్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, క్రైస్ట్ చర్చ్, అగాపే చర్చ్, చర్చ్ ఆఫ్ హోలీ గాడ్ తదితర సంఘాల పాస్టర్లు, సంఘస్థులు, ఐక్య వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చినరెల్లంగిపాడు రామాలయంలో పూజలు



రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడు గ్రామ రామాలయంలో శనివారం పూజలు జరిగాయి. గ్రామస్తులు ఐక్యంగా రామాలయాన్ని నీటితో శుభ్రం చేసారు. గిరిజన అర్చకులు తూపూరి రాంబాబు దూప, దీప. నైవేద్యాలతో పూజలను చేసారు. భక్తులు అందరూ హారతులు ఇచ్చి పూజలను నిర్వహించారు. అదే సమయంలో గ్రామం వర్షం పడటం విశేషం. ఈకార్యక్రమంలో పాశెం శేషగిరి, నీలాద్రి సత్తిబాబు, వజ్రకాయల బాలమురళి నరసింహరాజు, వజ్రకాయల లక్ష్మి, వడుగుల మరిణియ్య, కినపర్తి అనసూయ, నీలాద్రి సుబ్బరాజు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కంటి వెలుగులో కళ్ళజోళ్ళు పంపిణీ



రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో శనివారం సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కంటి పరీక్షలను చేయించుకున్న 10 మందికి కళ్ళజోళ్ళను సర్పంచ్ చీడి శివ, సచివాలయ కన్వీనర్లు మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా సర్పంచ్ శివ మాట్లాడుతూ సర్వేంద్రియాల్లో కళ్ళు ప్రదానమైనవని అన్నారు. కంటి సమస్యతో బాధపడేవారికి వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం ఒక వరమన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరొక వైపు ప్రజారోగ్య పరిరక్షణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు అన్నారు. కళ్ళజోళ్ళను పొందినవారు సంతృప్తిని వ్యక్తం చేసారు.

# తాళ్ళపాలెం ఆశ్రమ పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మృతి



రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో కొనసాగుతున్న తాళ్ళపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెలిశెట్టి రాంబాబు (52)సం. అనారోగ్యంతో వైద్యసేవలు పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మరణించిన రాంబాబుకు భార్య సీతామహాలక్ష్మితో బాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల ఒక అమ్మాయికి వివాహం అయ్యింది. రాంబాబు స్వస్థలం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ రేవటిపాలెంలో అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. మండల గిరిజన సంక్షేమ సహాయాధికారిణి హాసిని ఆదేశాలతో ఆశ్రమపాఠశాల సిబ్బంది అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు నగదును కుటుంబీకులకు అందించినట్లు ఏజెన్సీ డిఇఒ వెలిశెట్టి మల్లేశ్వరరావు తెలిపారు.

# గొబ్బిలమడుగు కొండపై రహదారి పూర్తికి ఏర్పాట్లు



## మండలంలో ఆరు రహదారులకు రూ.10 కోట్లు : ఇఇ దేవిడ్‌రాజు

రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి..డి భీమవరం వరకూ రెండు మండలాలను కలిపే బిటి రహదారిని 2016సం. ఉపాధిహామీ రూ.6కోట్లు నిధులతో ఆర్అండ్‌బి శాఖ పర్యవేక్షణలో రోడ్డు వేసారు. కాని గొబ్బిలమడుగు కొండప్రాంతంలో ఏటవాలుగా ఉండటంతో రోడ్డును వదిలివేసారు. సుమారు 1,500 మీటర్లు ఏటవాలుగా ఉన్న రోడ్డుకు ఇరుప్రక్కల లోయలుగా ఏర్పడ్డాయి. రోడ్డు పరిస్థితిపై ప్రస్తుత గడుఒకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, జిల్లాకలెక్టర్, ఐటిడిఏ పిఓ, ముఖ్యమంత్రి స్పందనకు పిర్యాదు చేయడం జరిగింది. ఏటవాలు ప్రాంతంలో సిసి రహదారి, కల్వర్టులుతో నిర్మించడానికి రూ.1.50 కోట్లు ఎస్టిమేట్లు వేసి పంపించడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ రంపచోడవరం ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ దేవిడ్‌రాజు అన్నారు. ఉపాధిహామీ పథకంలో చేయడానికి కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అనుమతులను ఇవ్వగా టెక్నికల్ అనుమతులు చీఫ్ ఇంజనీర్ నుండి రావాల్సి ఉందని ఇఇ దేవిడ్‌రాజు అన్నారు. పంచాయతీ తీర్మానం కూడా ఇవ్వాలన్నారు. ఈరహదారి పూర్తి అయితే రెండు మండలాల మద్య రాకపోకల సులువుగా ఉంటుంది.

## ఆరు రహదారులకు రూ.10 కోట్లు : ఇఇ దేవిడ్‌రాజు

ఉపాధిహామీ పథకంలో రాజవొమ్మంగి మండలంలో ఆరు రహదారులకు రూ.10.50 కోట్లు పనులు చేపట్టనున్నట్లు ఇఇ దేవిడ్‌రాజు అన్నారు. రాజవొమ్మంగి. అప్పలరాజుపేట 2కి.మీ బిటి రహదారికి రూ.1కోటి, రాజవొమ్మంగి.వయ్యాడ..బొరుగుపల్లి గ్రామాలకు 6కి.మీ. రహదారికి రూ.2.50 కోట్లు, లోదొడ్డి..పాకవెల్తి 2.5 కి.మీ రహదారికి రూ.1కోటి, లబ్బర్తి జంక్షన్ నుండి కింద్ర కాలనీ వయా ముంజవరం మీదుగా 4కి.మీ. రూ.3.50 కోట్లు, ఆర్అండ్‌బి రోడ్డు నుండి డి.మల్లవరం గ్రామానికి 1.5 కి.మీ రహదారికి రూ.1కోటిలు ఎస్టిమేట్లు వేసామన్నారు. ఈఐదు బిటి రహదారులు అని ఇఇ అన్నారు. దోనెలపాలెం..గొబ్బిలమడుగు 1.5 కి.మీ సిసి రహదారి అని తెలిపారు. రహదారులకు జిల్లాకలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అనుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. పంచాయతీ తీర్మానాలతో బాటు శాంకేతిక అనుమతులు అమరావతి చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుండి రావాల్సి ఉందన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులను ప్రారంబిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిఇ గౌతమి, ఏఇ యాళ్ళ వీరభద్రరావు, సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు..

# నాభూమి... నాదేశం

పాయకరావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామంలో నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం అంటూ నాభూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛమైన గాలి నీరు సారవంతమైన నేలను భావితరాలకు అందిద్దామని పుడమితల్లిని కాపాడుకుందా మంటూ ఎండీఓ సాంభశివరావు, ఇఒఆర్‌డి సత్యనారాయణ గ్రామస్తులచే ప్రతిజ్ఞచేయించారు.

# శంకర్ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించనున్నాం




గాజువాక, ఆగష్టు12, ప్రభాతవార్త

కంటి వైద్య శిబిరాలు నిర్వహణ ద్వారా పేదలకు సేవలందిస్తున్న శంకర్ ఫౌండేషన్ తన సేవలను గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో మరింతగా విస్తరించనుందని గాజువాక బీసీ రోడ్డులోని శంకర్ ఫౌండేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మమతామయి పాణిగ్రహి, కంటి కన్సల్టెంట్ డాక్టర్ నటాషా, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగారురాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలను విస్తరించడంలో భాగంగా గాజువాకలో రెండు అల్ట్రా మోడ్రన్ ఆపరేషన్ థియేటర్లు, 20పడకల సౌకర్యం, అత్యాధునిక రోగ నిర్ధారణ విధానాలు, ల్యాబ్ ఆప్టికల్, ఫార్మసీ వంటి వాటిని వచ్చే అక్టోబర్ నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. అనేక పరిశ్రమల చుట్టూ ఉన్న పారిశ్రామిక ప్రాంత ప్రజలు కంటికి సంభందించి ఎటువంటి సమస్యలు ఉన్నా ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చని కోరారు.

# చోడవరం కోటవీధిలో దాహం కేకలు



## ఇంటింటి కొళాయిల పేరుతో రోడ్లు ధ్వంసం

చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఇంటింటికి కొళాయి, ఇంటికో కొళాయి అని గొప్పగా చెప్పుకొని అట్టహాసంగా ప్రారంభించిన ఫలితం లేకుండా పోయింది. ప్రజలు మంచి నీళ్లకు ఎక్కడికో వెళ్లవలసి వస్తుంది. చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని కొళాయిలు అయితే అస్సలు వేసినప్పటి నుంచి పడటం లేదు. గతంలో ఒకే చోట పది మంది పట్టుకున్నా ఇలాంటి ఇబ్బంది లేదు. కానీ ఇప్పుడు నీళ్లు కూడా లేని పరిస్థితి. ఇంటింటి కొళాయి పేరుతో వీధుల్లో వున్న రోడ్లన్నీ తవ్వేయడం వలన కనీసం నడవడానికి కూడా దారి లేకుండా అయిపోయింది. ప్రతి ఏడాది ఇంటి పన్ను నీటి పన్ను వసూలు చేస్తున్న పంచాయతీ కనీసం ప్రజలకు మంచినీళ్లు కూడా అందివ్వని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వాలు స్పందించి వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి గునూరు వరలక్ష్మి, డిమాండ్ చేస్తోంది.

# చోడవరం గ్రంథాలయంలో లైబ్రేరియన్స్ డే వేడుకలు



చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

చోడవరం గ్రంథాలయంలో అధికారిణి కుమారి అధ్యక్షతన ఎస్ఆర్ రంగనాథ్ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్ఆర్ రంగనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది మరియు చీడికాడ గ్రంథాలయ అధికారిణి ఎంఎస్ఎల్‌జోగీశ్వరి, మాడుగుల గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు, దేవరాపల్లి గ్రంథాలయ అధికారి ఓ.శ్రీనివాసరావు, రావికమతం గ్రంథాలయాధికారిణి మాలతి, బుచ్చయ్యపేట గ్రంథాలయాధికారి వి.కృష్ణ తోపాటు పాఠకులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేసిన మరుక్షణమే మెయిన్‌రోడ్ పనులు ప్రారంభం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, విఎంఆర్‌డి చైర్‌పర్సన్



పాయకరావుపేట, ఆగష్టు 12 ప్రభాతవార్త

రూకోటి90లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పాయకరావుపేట మెయిన్‌రోడ్ నిర్మాణపనులుశంఖుస్థాపన అయిన మరుక్షణంలోనే రికార్డుస్థాయిలో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు.గౌతమ్ జంక్షన్‌లో మెయిన్‌రోడ్ శిలాఫలకం శంఖుస్థాపన చేసిన వెంటనే కాంట్రాక్టర్‌మెయిన్‌రోడ్ పనులు ప్రారంభించడంతో ఆ పనులను ఎంపిసత్యవతి, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, విఎంఆర్‌డి చైర్‌పర్సన్ విజయనిర్మల పరిశీలించారు. శంఖుస్థాపన చేసిన మరుక్షణంపనులు ప్రారంభించడంపై పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# ఘనంగా జలుమూరి అప్పారావు తొమ్మిదో వర్ధంతి



## సాయిబాబా ఆలయంలో భారీ అన్నసంతర్పణ

కొయ్యూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఈ ప్రాంతప్రజలకు సుపరిచితులైన మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరం గ్రామానికి చెందిన పెద్దలు క్రీ.శే.జలుమూరి అప్పారావు తొమ్మిదో వర్ధంతిని అతని కుటుంబీకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శింగవరంలోని క్రీ.శే.జలుమూరి అప్పారావు స్మారక ఘాట్ వద్ద అతని చిత్రపటానికి పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అటుపై గ్రామంలోని షిరిడిసాయిబాబా ఆలయంలో కుటుంబీకులు జలుమూరి నాగేశ్వర్రావు, జలుమూరి గణబాబు, జెవిగిరిబాబు, జలుమూరి గోవిందరావు తదితరులు భారీఅన్నసంతర్పణ నిర్వహించారు. ఈ అన్నసంతర్పణలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని క్రీ.శే.జలుమూరి అప్పారావు జ్ఞాపకార్థ విందును స్వీకరించారు. మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, కొయ్యూరుగ్రామానికిచెందిన పెద్దలు మేడిబోయిన సత్యనారాయణ, మేడిబోయిన చక్రరావు తదితరులు విచ్చేసి క్రీ.శే.జలుమూరి అప్పారావుకు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా పలువురు పెద్దలు, అతిధులు క్రీ.శే.జలుమూరి అప్పారావుతో తమకుగల అత్మీయఅనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

# మన్యంలో వలిసెలు సాగుకు ప్రోత్సాహం అందిస్తాం

## గీతం యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ మంజుశ్రీ



అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో వలిసెలు సాగు చేసే రైతులకు తాము సంపూర్ణంగా ప్రోత్సాహన్ని అందిస్తామని గీతం యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ మంజుశ్రీ అన్నారు. శనివారం మండలంలోని చినలబుడు పంచాయతీ హట్టగుడ గ్రామంలో వలిసెల విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ లో వలిసెలు సాగుకు ప్రోత్సాహం లేక అంతరించిపోతుందన్నారు. దీనిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం డిపార్టుమెంట్ సైన్సు, టెక్నాలజీ (డీఎస్‌టీ) విభాగం ఆర్థిక సహాయంలో వలిసెలు సాగుకు ప్రోత్సాహించాలని నిర్ణయించామన్నారు. అందులో బాగంగా ఎంపిక చేసిన 5 వందల గిరిజన రైతు కుటుంబాలకు వలిసెలు సాగు, దానికి అనుబందంగా తేనే టీగల పెంపకానికి ప్రోత్సాహిస్తామని చెప్పారు. అలాగే హట్టగుడ, యండలపల్లివలసలో వలిసెలు నూనె, తేనే ప్రోసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న మూడేళ్లు అందుకు అవసరమైన విత్తనాలు, శిక్షణలు, యంత్ర పరికరాలను అందిస్తామని చెప్పారు. భవిష్యత్ లో 500 కుటుంబాలకు చెందిన గిరిజనులు వలిసెలు, తేనె లోఆర్ధికంగా బలపడాలనే లక్ష్యమంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అలాగే వలిసెలు సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సందీప్ రైతులకు వివరించారు. అనంతరం గిరిజన రైతులకు ఉచితంగా మేలైన వలిసెలు విత్తనాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గీతం ప్రొపెసర్ ఇమంది శరత్ బాబు, డీఎస్‌టీ ప్రొజెక్టు ప్రతి నిధులు కిరణ్, శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వరావు, నాగేంద్ర, చినలబుడు పంచాయతీ సర్పంచ్ ఉపేంద్ర, గ్రామ పెద్దలు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# ఆల్‌ఇండియా యోగా పోటీల్లో దవరశింగి రాంబాబుకు ప్రధమ స్థానం



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

ఈనెల 4,5,6 తేదీల్లో నిర్వహించిన ఆల్‌ఇండియా ఆన్లైన్ యోగా పోటీల్లో ఉపమాకగ్రామానికి చెందిన దవరశింగి రాంబాబు మొదటి స్థానం సంపాదించారు. కర్ణాటకకుచెందిన బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ నేషనల్ లెవెల్ ఓపెన్ యోగా ఛాంపియన్షిప్ పోటీలు 50-60 ఏళ్లవిభాగంగా రాంబాబు చేసిన యోగాసనాలకు ఈ పురస్కారం లభించింది. ఈమేరకు నేషనల్ యోగా నిర్వాహకులతో పాటు ఏపీస్టేట్ యోగాఆసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు పిసతీష్ శనివారం తెలిపారు. 2020లో ఫిట్‌ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయయోగా పోటీల్లో కూడా రాంబాబు రెండో స్థానం సాధించారు. నేషనల్ స్థాయిలో మొదటిస్థానం సాధించడం పట్ల వైసిపి, టీడిపి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు వీసంరామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, మేడేటిశంకర్, కోసూరిశ్రీను తదితరులు అభినందనలు తెలిపారు.

# ఉపమాక వెంకన్న క్షేత్రాన్ని దర్శించిన సిఐ అప్పన్న



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

నక్కపల్లిమండలం ఉపమాక వెంకన్న క్షేత్రాన్ని శనివారం ఉదయం నక్కపల్లి సిఐ అప్పన్న దంపతులు కుటుంభ సమేతంగా దర్శించుకున్నారు. సిఐ అప్పన్న దంపతుల పేర్లతో ఆలయ అర్చకులు శేషాచార్యులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనం అందచేసారు. ఆలయంలో జరుగుతున్న పూజాకార్యక్రమాలు సేవాకార్యక్రమాలు ఇతర అభివృద్ధిపనులపై ఆలయ ప్రధానఅర్చకులు ప్రసాదాచార్యులతో సిఐ అప్పన్న మాట్లాడారు.

# 15 రోజుల్లో పేట మెయిన్‌రోడ్ పూర్తి చేస్తాం

## మెయిన్‌రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపి సత్యవతి



పాయకరావుపేట, ఆగష్టు 12 ప్రభాతవార్త

పాయకరావుపేటలో రూ1కోటి90లక్షల విఎంఆర్‌డి నిదులతో నిర్మించనున్న మెయిన్‌రోడ్డుకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ విజయనిర్మల, ఎంపిసత్యవతి శనివారం మధ్యాహ్నం భూమిపూజచేసి శంఖుస్థాపన చేసారు. అనంతరం ఎంపిసత్యవతి విలేఖరులతో మాట్లాడుతూ పాయకరావుపేట ప్రజల చిరకాలవాంఛ మెయిన్‌రోడ్డు రూపంలో నెరవేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈమెయిన్‌రోడ్డు పాయకరావుపేట ప్రజలకు ప్రస్తుతం చాలా అవసరమని ఆఅవసరాన్ని గుర్తించి వైసిపి ప్రభుత్వం మెయిన్‌రోడ్ వేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రజల ఆకాంక్షమేరకు దశలవారీగా విఎంఆర్‌డిఎ, ఎంపి, సిఎస్ఆర్ నిదులతో మెయిన్‌రోడ్ విస్తరణ చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ మెయిన్‌రోడ్ పనులు 15నుంచి 20రోజుల్లో పూర్తవుతాయని ఈరోజునుంచే పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తిచేస్తామని అన్నారు. మెయిన్‌రోడ్డు ప్రారంభోత్సవం చేసిన తర్వాతే పాయకరావుపేటలో అడుగుపెట్టి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్థానన్నారు. గడపగడప కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. మెయిన్‌రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామంటే అనేకమంది లేనిపోని విమర్శలు చేస్తున్నారని వారందరిని విమర్శించదలుచుకోలేదని ఆవిమర్శలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం మాటలప్రభుత్వం కాదని చేతలప్రభుత్వం అనడానికి ఈరోడ్డు నిదర్శనమని అన్నారు. విఎంఆర్‌డి చైర్‌పర్సన్ విజయనిర్మల మాట్లాడుతూ పాయకరావుపేట మెయిన్‌రోడ్డు శంఖుస్థాపనకు తనను పిలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భవిష్యత్‌లో విఎంఆర్‌డిఎ ద్వారా పేట అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, జెడ్పీటిసి లంకసూరిబాబు, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, పేటమండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, వైసిపి నాయకులు గారాప్రసాద్, ఇసరపుతాతారావు, జగతాశ్రీను, రాజేష్‌ఖన్నా, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ దోమాడసుందరరావు,పేటనియోజకవర్గసోషల్‌మీడియా కన్వీనర్ కొంకిపూడిరామకృష్ణ, ధనిశెట్టితిరుమలేశ్వరరావు, ధనిశెట్టిబాబి, పిరాధివీరబాబు, కేశనకుర్తిసత్తిబాబు, దాడిసురేష్, శ్రీదేవి, పులిసీతారత్నం, ఉమామహేశ్వరి ఆర్అండ్‌బి స్థాయి అధికారులు,ఎంఆర్ఓ జయప్రకాష్, ఎండీఓ సాంభశివరావు, పేటపట్టణ ఈవో చంద్రశేఖర్,ఇఓపిఆర్‌డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

అధికశ్రావణ మాసం బహుళ ఏకాదశితో కూడిన శనివారం కావడంతో నక్కపల్లి మండలంలోని ఉపమాక ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు దాతల సహకారంతో ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నారు. దీంతోఆలయానికి సుధూర ప్రాంతాలనుంచి వచ్చే పిల్లలు,వృద్దులు అనేకమంది భక్తులు ఎంతో సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. శనివారం నాడు ఆలయ ప్రాంగణం వద్ద 1000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొండపై ఉన్న స్వామివారి నిజరూపానికి అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పంచామృతాభిషేకం చేసి పుష్పాలంకరణ చేసారు. కింద ఆలయంలో ఆలయప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటిశేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు పూజాకార్యక్రమాలు చేశారు.

# ఘనంగా పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వారోత్సవాలు



కశింకోట ఆగష్టు 12, ప్రభాతవార్త

మండల తెలుగు యువత ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వారోత్సవాలలో బాగంగా మొదటిరోజు కొక్కిరాపల్లి ప్రేమసమాజంలో అనాధ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాయల మురళీ, ఉగ్గిన రమణమూర్తి, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపి, కలగా సోమేశ్వరరావు, బుదిరెడ్డి గంగయ్య వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు సిదిరెడ్డి సూర్యనారాయణ, ఒమ్మి సత్యనారాయణ, బదిరెడ్డి రామారావ, మజ్జి నిరంజన్ కుమార్, నానిబాబు, జెర్రిపోతుల నూకినాయుడు, నైనంసిట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, ద్వారవురెడ్డి సత్తిబాబు, ఆనాల తాతీలు నాయుడు, పకూర్తి సంతోష్.పారిపిల్లి నూకరాజు. కోఠారి సంతోష్,మజ్జి ప్రసాద్,పిల్లి ఆనంద్,మనసాల నానాజీ,అప్పలనాయుడు, చేబ్రోలు సూరిబాబు,కర్రి దుర్గినాయుడు, వెంకటరావు, సంజీవ్,చినరమణ, సారిపల్లి నానిబీబు, పువ్వల రమేష్,ఎన్ శ్రీను,కరణం గోవింద మరియు పీలా అభిమానులు టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దూసరపాము గ్రామంలో నా భూమి.. నా దేశం



రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో నాభూమి..నాదేశం 11 తేదీన కార్యక్రమం జరిగింది. దూసరపాము పంచాయతీ సర్పంచ్ చీడి శివ మొక్కలను నాటారు. ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని అందరూ చేసారు. కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని సర్పంచ్ శివ వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం, వైసిపి నేతలు కనిగిరి పరంజ్యోతిరాజు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, వార్డుమెంబరు తోలాటి నాగేశ్వరరావు, ఉపాధిహామీ పీల్డ్‌అసిస్టెంట్ కె.వీరబాబు,సీనియర్ మేట్ టి.అర్జున్, విఒఏ కొల్లి నూకరత్నం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీకి గాయత్రి విద్యార్థి తేజస్విని ఎంపిక



కశింకోట ఆగష్టు 12,ప్రభాతవార్త

కశింకోట మండలం తాళ్ళపాలెం శ్రీ గాయత్రి ప్రైమరీ హైస్కూల్ విద్యార్థి కాలెపు తేజస్విని శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యింది అని పాఠశాల కరస్పాండెంట్ బి.కుమార్ శనివారం తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థిని పాఠశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు అయినాల అప్పారావు,ప్రిన్సిపాల్ నగేష్ సహో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెక్సీలు తొలగింపు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 12 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో శనివారం రోడ్డుప్రక్కల ఉన్న పెక్సీలను ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎండీఓ సాంభశివరావు ఇవోఆర్‌డి సత్యనారాయణ తొలగించారు.

# మెయిన్‌రోడ్డుపై వినతిపత్రం

పాయకరావుపేట, ఆగష్టు 12 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీకూడానిర్మించాలని వికాశతరంగిణి సభ్యులు చిక్కాలశ్రీనివాస్, జనసేన వీరమహిళ నారపురెడ్డిపద్మావతి వీరు ఎంపిసత్యవతి అలాగే విఎంఆర్‌డిఎ చైర్ పర్సన్ విజయనిర్మలకు వినతిపత్రం అందచేసారు. డ్రేనేజీలు లేకపోతే వర్షాకాలంలో మెయిన్‌రోడ్డు మీద నీరంతా తటస్థంగా ఉండిపోవడంతో రోడ్డు పాడైపోతుందనిఅందువల్ల డ్రైనేజీలు నిర్మించి మెయిన్‌రోడ్డు పాడవకుండా చూడాలని కోరారు. దీంతోఎమ్మెల్యే గొల్లబాబూరావు ఖచ్చితంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



మాడుగుల నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ నాయకులు, లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ దొరబాబుకు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అభినందిస్తున్న డిప్యూటీ సీఎం కుమార్తె జెడ్‌పిటిసి ఈర్ల అనురాధ



మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ నాయకులు, లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ దొరబాబుకు 25వ వార్షికోత్సవం సందర్భంగా అభినందిస్తున్న పవన్ గ్రూప్ ఆఫ్ హెచరీస్ పార్టనర్ దాసం శ్రీనివాస్, గోగుల రామారావు, నాయుడు బాబు తదితరులు



మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ నాయకులు, లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ దొరబాబుకు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అభినందిస్తున్న గ్రామవాలంటీర్లు తదితరులు

## గీతం వర్సిటీ ఫిజియోథెరఫీ డైరెక్టర్‌కు జాతీయ అవార్డు




విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపీ డైరెక్టర్ డాక్టర్ మాధురీ కాశీ ఇండియన అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ మహిళా విభాగం నుంచి జాతీయ స్థాయి లో స్ఫూర్తిదాయకురాలైన నాయకురాలిగా అవార్డు అందుకున్నారు న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఫిజియోథెరపీ ప్రథమ జాతీయ సమావేశాలలో వరల్డ్ ఫిజియోథెరపీ అధ్యక్షుడు డాక్టర్ మైక్ ల్యాండ్రీ చేతుల మీదుగా ఈ అవార్డు ను డాక్టర్ మాధురీ అందుకున్నారు. ఈ సమావేశంలో ఫిజియోథెరపీ భవిష్యత్తు నూతన పద్ధతులు, వృత్తి నైపుణ్యాలపై జరిగిన చర్చలలో సహితం పాల్గొన్నారు. బ్యాచులర్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రథమ సంవత్సరం విద్యార్థులతో కలిసి సమావేశాలకు హాజరవడంతోపాటు పలు శాస్త్రీయ చర్చలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

## కోవిడ్-19 తరువాత పెరిగిన న్యూట్రాస్యూటికల్ వినియోగం

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



మూలికలు, పోషకాలతో రూపొందించబడిన న్యూట్రాన్యూటికల్స్ రోగనిరోధక శక్తిని, సంపూర్ణ నివారణలకు ప్రసిద్ధి చెందాయని ముఖ్యంగా కోవిడ్-19 తరువాత వీటిపై ప్రజలలో అవగాహన వినియోగం పెరిగిందని బొటానిక్ హెల్త్ కేర్ సంస్థ వ్యవస్థాపకుడు గౌరవ్ సోనీ వెల్లడించారు తమ సంస్థ పరిశోధనా విభాగం డైరెక్టర డాక్టర్ హెచ్ ఎస్ శివప్రసాద్ తో కలిసి శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సందర్శించిన ఆయన స్కూల్ ఆఫ్ ఫార్మశీ లో విద్యార్థులను, పరిశోధకకులను, అధ్యాపకులను ఉద్దేశించి న్యూట్రాన్యూటికల్స్ లో భారతీయ ఔషధ మొక్కల ప్రాధాన్యతపై ప్రసంగించారు. భారత దేశ ఔషద విజ్ఞానం ఆధారంగా వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మందు మొక్కలు సుగంధ ద్రవ్యాల నుంచి శాస్త్రీయంగా ఔషధమూలకాలను వేరుచేసే విధానం అందుకు ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు వివరించారు. అశ్వగంధ పుసుపు బకోపా వంటి ఔషధ లక్షణాలు గల భారతీయ మొక్కలను వారు ఉదహరించారు. మానవాళి శ్రేయస్సు కోసం దేశీయ మందు మొక్కలపై విద్యాలాయాలలో పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ ఫార్మశీ అసోసియేట్ ప్రొఫెసర్ కె సునీత సంధానకర్తగా వ్యవహరించారు.

## ప్రభుత్వ కృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రంథ పాలకుల దినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

నేషనల్ లైబ్రేరియన్స్ దినోత్సవం సందర్భంగా డా.వి.యస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి అధ్యక్షులుగా డాక్టర్ వి విజయబాబు ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ విద్యాలయాలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గ్రంథాలయ అధికారి పాత్రను సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల అభ్యున్నతిలో గ్రంథాలయాల పాత్రను నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి జయ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె రవిబాబు, డాక్టర్ రాజుకుమార్, డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, డాక్టర్ సామ్యూల్ డేవిడ్ రాజు డాక్టర్ విజయప్రతాప్, డాక్టర్ జి శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ ఎం శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రాఖీ, వివాహ వేడుకలకు భారతీయ చేనేతలు

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



రాఖీ పర్వదినం, వివాహ వేడుకలు సందర్భాలలో ప్రజలు వివిధ రకాల వస్త్రధారణలతో గొప్ప ఆనందానుభూతులను పొందుతుంటారు ఈ వేడుక కాలాలను పురస్కరించుకుని నగరంలోనూ వస్త్రాల ప్రదర్శనలు, విక్రయాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. నేషనల్ సిల్క్ ఎక్స్ పో కూడా తమ వస్త్రాల ప్రదర్శన అమ్మకాలను నగరంలోని నోవాటెల్ హోటల్ బీచ్ రోడ్డు నందు ఆగస్టు 12నుంచి 16వరకు 5రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు ప్రవేశం ఉచితం వివిధ ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించు మగ్గముల, పైన నేయబడిన విభిన్న వస్త్రాలు అన్నింటిని ఒకేచోట అందిస్తున్నారు. డిజైన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజులు, కుర్తీలు, రకాలు చేనేత కార్మికులచే 50శాతం తగ్గింపుతో అందిస్తున్నారు. బెంగళూరు సిల్క్ సాఫ్ట్ సిల్క్ కోటా సిల్క్ కావచ్చును అలాగే మధ్యప్రదేశ్ నుంచి చందేరి, మహేశ్వరి సిల్క్ పశ్చిమ బెంగాల్ నుంచి బలుచారి జమదాని మస్లిన్ సిల్క్ చీరలు కాంతా వర్క్ చీరలు ప్రతి ఒక్కరి ఈసదవకాశం వినియోగించుకుని రాఖీలో వేడుకలను మరింత వైభవంగా జరుపుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ ప్రదర్శన ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 వరకు ఉంటుందని అన్ని రకాల కార్డులు ద్వారా చెల్లింపులు స్వీకరిస్తారు అని తెలిపారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో బీమా రంగ సమగ్ర అభివృద్ధి

### -అనలిటిక్స్ నిపుణులు విశాల్ షా

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో బీమా రంగంలో పలు మార్పులు చోటు చేసుకుంటూ ఆ పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కి దోహదపడుతుందని డిజిట్ ఇన్సూరెన్స్ అనలిటిక్స్ డేటా సైన్స్ హెడ్ విశాల్ షా వెల్లడించారు. బీమారంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏఐ ప్రపంచాన్ని తుఫాన్ లా ముంచెత్తిందని చాట్ జీటీటీ, బార్డ్ , ఫ్లెక్సిటీ, జాస్పర్ చాట్ మొదలైన లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్ ప్రతిరూప వివిధ కొత్త ఏఐ టెక్నాలు పుట్టుకొస్తున్నాయన్నారు. మనం అనివార్యమైన ఏఐ విప్లవం మధ్యలో ఉన్నామని స్పష్టంగా తెలుస్తుందని. ఇప్పటికే ఇన్సూరెన్స్ పరిశ్రమ వేల్యూచైన్ అంతటా వివిధ ప్రాసెస్ లను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారు. క్రమబద్దీకరించిన పూలిసీ జారీ, క్లెయిమ్ అసెస్‌మెంట్, పెరిగిన కస్టమర్ సంతృప్తి ఈరోజు ఇన్సూరర్లు పెద్ద డేటాసెట్‌లను విశ్లేషించడం ఊహ మధ్యలు గల అల్గారిథమ్‌లను ఉపయోగిస్తున్నాయని వివిధ నష్టాలను బాగా అంచనా వేయడానికి వీలు కల్పిస్తున్నాయన్నారు. ఏఐ అల్గారిథమ్‌లు డేటాలోని నమూనాలు అవకతవకలను గుర్తించడం ద్వారా మోసపూరిత క్లెయిమ్‌లను కూడా గుర్తించగలవు సాంకేతికత భౌగోళిక లక్ష్యిత ఆధారంగా తనిఖీ కోసం సర్వేయర్‌ల స్వీయ కేటాయింపులను కూడా అనుమతిస్తుందని ఈ వ్యవస్థలు కస్టమర్ కోసం డాక్యుమెంటేషన్ ప్రక్రియను సులభతరం చేస్తాయన్నారు. ఈ అధునాతన విశ్లేషణలు మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీలకు ట్రెండ్‌లను గుర్తించడంలో నష్టాలను అంచనా వేయడంలో కస్టమర్ అవసరాలకు అనుగుణంగా వినూత్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో ఏఐ ఇంటిగ్రేషన్ సామర్థ్యం ఖచ్చితత్వం కస్టమర్ కేంద్రీకృతం కొత్త శకంలోకి నాంది పలుకుతుందని క్రమబద్ధీకరించిన పూలిసీ జారీ నుంచి ఆటోమేటెడ్ క్లెయిమ్ మేనేజ్‌మెంట్ వరకు ఏఐ నేడు ప్రతి స్థాయిలో ఇన్సూరెన్స్ పరా వ్యవరణ వ్యవస్థ ను మారుస్తోందని వివరించారు.

## కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో పోతల ప్రసాద్ భేటీ



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఆలిండియా ఓబీసీ జ్యోతిరావు పూలే అసోసియేషన్ అధ్యక్షుడు పోతల ప్రసాద్‌నాయుడు భేటీ అయ్యారు. బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం చొరవ తీసికోవాలని ఆయనను పోతల ప్రసాద్ కోరారు. కుల ప్రాతిపదికన జన గణన చేపట్టాలని, కులాలవారీగా ఎవరు ఎక్కడ ఎంతమంది ఉన్నారో తెలిస్తేనే సంక్షేమ కార్యక్రమాలు సరిగా అందతాయని వివరించారు. ఎస్‌సి ఎస్‌ఎస్టీ ల్లాగ బీసీలకు రిజర్వుడ్ స్థానాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## 10వ సారి షాక్ తగులుతున్న విద్యుత్ బిల్లులు

### -బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి ప్రభుత్వం ముచ్చటగా 10వ సారి 1766 కోట్లు విద్యుత్ వినియోగదారులపై మరోసారి భారం వేసారని విశాఖ అనకాపల్లి జిల్లాకు విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్టుబాటు పేరుతో ప్రతి నెల వినియోగదారులు నుంచి 83కోట్లు దోచుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పెంచనని ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి ప్రజలను నమ్మించి అధికారంకు వచ్చిన తర్వాత ప్రజలపై బాదుడే బాదుడు చేస్తున్నాడని నమ్మకానికి విశ్వసనీయతకు మారుపేరని చెప్పుకునే జగన్‌రెడ్డి సాదారణ గృహం నుంచి కోటీశ్వరుల వరకు వివిధ రూపాల్లో ఫిక్సెడ్ చార్జీలు కస్టమర్ ఛార్జీలు సర్ చార్జీలు విద్యుత్ సుంకం సర్ధుబాటు చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీలు పేరట అధిక వసూళ్లకు పాల్పడుతున్నాడని ప్రజలకు అర్థం కాని రీతిలో దోపిడీకి తెర లేపుతున్నారని కరెంటు తీగలు పట్టుకోకుండానే బిల్లు చూస్తే షాక్ అయ్యే పరిస్థితి జగన్‌రెడ్డి ప్రభుత్వం లోనే చూస్తున్నామని జగన్‌రెడ్డి మోసాలు ప్రజలు గమనిస్తున్నారని నాగజగదీష్ అన్నారు. సౌర విద్యుత్తు విండ్ విద్యుత్తు మార్కెట్లో తక్కువ ధరకే దొరకుతున్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గంకు చెందిన విద్యుత్ ప్లాంట్ నుంచి అధిక రేట్లకు అప్పన్నంగా కొనగోలు చేసి వారిని మరింత ధనికులుగా చేస్తున్నారని పేదవాడిని దోచుకొని పెత్తందారులకు దోచుపెడుతున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొదటి త్రైమాసికంలో ఎఫ్‌పిపిసిఏ చార్జి కింద 2021లో వినియోగించిన విద్యుత్‌కు యూనిట్ పై 19 పైసలు చొప్పున అదనంగా వసూలు చేశారని నెలకు 12కోట్ల మేర మూడు నెలలకు 36 కోట్లు ముక్కు పిండి వినియోగదారుల నుంచి లాగేసారని తాజాగా ఎఫ్‌పిపిసిఏ స్లాబ్ ను అగస్టు నుంచి యూనిట్‌కి 61.94 పైసలు పెంచి వసూల్ చేస్తున్నారని మొదట త్రైమాసికంతో పోలిస్తే ఈ భారం మూడింతలు పెంచేసారని జగన్‌రెడ్డి చెప్పినట్టు పెంచుకుంటూ పోతామని చెప్పిన మాటలు మదార్థమని నాగజగదీష్ అన్నారు. తక్షణం సర్ధుబాటు విధానాన్ని రద్దు చేయాలని గృహ వినియోగదారందరికి వంద యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని విద్యుత్ కంపెనీ సంస్థలకు బకాయిలు చెల్లించకుండా వినియోగదారుల నుంచి వసూలు చేయడం దుర్మార్గమని అన్నారు. మాడుగులు ఇన్చార్జి పివిసి కుమార్ చోడవరం ఇంచార్జి బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హాయాంలో 5 సంవత్సరాలు కాలంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని నాణ్యమైన కరెంటును సరఫరా చేసామని కోతలు లేని విద్యుత్ అందించామని వైసీపీ ప్రభుత్వంలో అన్ని ప్రజలకు బారాలేనని ముసలాయన విజయసాయిరెడ్డి చెప్పినట్టు వచ్చే ఎన్నికల్లో 51శాతం కాదు కాదా 15శాతం ఓట్లు వస్తే గగనమేనని నాగజగదీష్ కుమారు తాతయ్య బాబు వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ అవార్డులు



అగనంపూడి, ఆగస్టు 12, ప్రభాతవార్త

జివిఎంసీ పరిధిలోని అగనంపూడి పునరావాస కొలనీ కొండయ్యవలస, పినమడక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి విద్యార్థినులకు వారి తల్లిదండ్రులతో కలిపి సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అగనంపూడి సిడబ్ల్యుసిలో ఘన సన్మానం చేశారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన అరుగురు విద్యార్థులు షేక్ సబ్బిర్ మొహిద్దీన్ దాసరి పూర్ణ పూజిత పెరుగు నాగమణి, అట్టా ఉమా మహేశ్వరి నీలం సునీత, ఆదిత్య సతీష్‌కుమార్‌లకు ప్రశంసా జ్ఞాపిక ప్రతిభా ఆవార్డు ధ్రువపత్రం పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి ఉత్తమ ప్రతిభకు కారణం విద్యార్థి మాత్రమే కాదు గురువులు తల్లిదండ్రులు కృషి ఉండాలని అలా తల్లిదండ్రులు తోడ్పాటు వుండడబట్టే ఈ పిల్లల ఫలితాలు ఉన్నతంగా ఉన్నాయిఅన్నారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పినమడక, కొండయ్యవలస ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎం కృష్ణారావు బీమా శంకరరావులు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి క్రమ శిక్షణ అలవాటు చేస్తే వారు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు ప్రాధాన్యత కాకుండా ఉత్తమ నడవడిక కలిగిన ఇద్దరు విద్యార్థులను కూడా అభినందించి వారికి జ్ఞాపికలు ఇవ్వడం ఇదే ప్రథమం అని ట్రస్ట్‌ని కొనియాడారు. ట్రస్ట్ ప్రధాన సలహాదారు పట్టా రామఅప్పారావు మాట్లాడుతూ విద్యతో పాటు ఉన్నత సంస్కారం మంచి నడవడిక సేవాగుణం వున్నవారికి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బంధం అప్పలరాజు, విందుల వరహాలు, ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ గుదే సుశీల గజేంద్రరావు, ట్రస్ట్ ప్రతినిధులు కిడిమి హనమంతరావు, లక్కరాజు రాము, పొన్నగంటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నియోజక వర్గమే నా ధ్యేయం

### -మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఆదర్శ నియోజకవర్గమె నాధ్యేయం అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గండి బాబ్జీ అన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం 32వ వార్డు లో భీమ్ నగర మహారాణీపేట తదితర ప్రాంతాలలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజక వర్గంలో అన్ని ప్రాంతాలు పర్యటించానని స్థానిక సమస్యలను పరిస్థితులను అవగాహన చేస్తున్నానని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించి తద్వారా దక్షిణ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గం అదర్శ నియోజకవర్గంగా చేస్తానని అన్నారు. వైసీపీ పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## ఘనంగా సకల కళాకారుల సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

### -అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు




జగదాంబ, ఆగస్టు12, ప్రభాతవార్త

విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారమహోత్సవం శనివరం ఉదయం విశాఖపౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా సినీ నిర్మాత కంచర్లఅచ్యుతరావు, అధ్యక్షురాలిగా సినీకవి జాలాది కుమార్తె జాలాది విజయ, ప్రధానకార్యదర్శిగా చెన్నాతిరుమలరావు, కార్యదర్శిగా కె.లోకేశ్వరరావు, కోశాధికారిగా మధుపాడ రమణి, ఉపాధ్యక్షుడిగా జెఎంఆర్‌నెహ్రూ, ఉపాధ్యక్షులుగా ఎం.త్రినాధరావు, దండు నాగేశ్వరరావు, అరుణ్‌సాయికుమార్, సహాయ కార్యదర్శులుగా మిమిక్రి శ్రీనివాస్, కందర్పరాధ, జి.జగదీష్, నిర్వాహక కార్యదర్శిగా కోరుకొండ రంగారావులతోపాటు మరో 13 మంది సలహాదారులు, ఇసి సభ్యులున్నారు. వీరితో మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ నగరంలోని కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ పదవికి తగిన న్యాయం చేయడానికి తప్పకుండానా వంతు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నృత్యాలు, ఏకపాత్రాభినయం, సినీ గీతాలు, మిమిక్రి, డోనాల్డ్ డక్ తదితర సాంస్కృతిక క్యాక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సకల కళాకారుల అధినేతలు నరవ ప్రకాశరావు, బొట్టా వేణు, దండునాగేశ్వరరావు, కొరిటాల ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఫ్యాప్టో డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

### 12 గం.ల ధర్నాలో ఫ్యాప్టో ప్రతినిధులు డిమాండ్ -తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి : జిఒ 117 రద్దు చేయాలి : జిఒ 3కు చట్ట బద్ధత కల్పించాలి



పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:

రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద 12 గంటల ధర్నా కార్యక్రమం ఫ్యాప్టో చైర్మన్ రావుల జగన్‌మోహన్‌రావు, జిల్లా ప్రధానకార్యదర్శి ముఖి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ రావుల జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, జిఒ నంబర్ 117 రద్దు చేయాలని, ఎపిఎస్‌ను అమలు చేయాలని, 3,4,5 తరగతుల విలీనంతో నష్టం జరుగుతుందని, జిఒ నంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని రావుల జగన్ మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ ధర్నాకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ , టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఉల్లిరామారావు, టిఎన్‌టియుసి పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు వనుగు దేముడు హాజరై దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అలాగే మణిపూర్ ఆదివాసీలపై కార్పోరేట్ శక్తుల మతోన్మాదదాడులు, ఆపాలని, మణిపూర్ ఆదివాసీల కోసం పోరాడాలని , నూతన అటవి హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస్స డిమాండ్ చేసారు. ఆదివాసీ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వల లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, జిల్లా నాయకులు నరేష్ ధర్నా లో కూర్చోని మద్దతు తెలిపారు. ఫ్యాప్టో న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. 12 గంటల ధర్నా దీక్షా శిబిరంలో ఫ్యాప్టో కో ఆప్షన్ సభ్యులు వై.విల్సన్‌బాబు, ఫ్యాప్టో కో కార్యదర్శి శేషగిరి, ఫ్యాప్టో వైస్ చైర్మన్ వల్ల వెంకటరమణ, గిడ్డి వరలక్ష్మి, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కంబిడినీలకంఠం, జిల్లా ప్రధానకార్యదర్శి మాసాడ శోభన్‌బాబు, గిరిజన ఉద్యోగుల సంఘం ఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం, ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్యామ్ సుందరం, ఆదివాసీ జెఎసి జిల్లా అధ్యక్షులు రామారావుదొర, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సొనాయి గంగరాజు, ఫ్యాప్టో సంఘ నాయకులు శాంతకుమారి, సుమారు 300 మందికి పైగా 12 గంటల ధర్నాలో కూర్చురు.

## జన్మదిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు



ఆరిలోవ ఆగస్టు 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 9వ వార్డు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి దాస్ జన్మదిన వేడుకలు శనివారం జోడిగుళ్లపాలెం లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ జిల్లా అధ్యక్షులు కోల గురువులు తూర్పు నియోజకవర్గం అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం వాళ్ల సమక్షంలో బర్త్డే కేక్ కట్ జరిపి అందరికీ పంచిపట్టారు. అనంతరం వార్డులో ఉన్న వృద్ధులకు మహిళలకు పేదలకు వాళ్ల చేతుల మీదుగా చీరలు పంచిపెట్టారు కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించారు.

## మణిపూర్‌లో మైతీలు, కుకీలు, నాగాల మధ్య సయోధ్య కుదర్చాలి

### మణిపూర్ సంఘటనకు నిరసనగా భారీ ర్యాలీ



జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు వ్యతిరేకంగా విశాఖపట్నంలోని ప్రీచర్స్ ఫెలోషిప్ విశాఖపట్నం ఆధ్వర్యంలో క్రైస్తవ సంఘాలు సంఘటితంగా శాంతి ర్యాలీని బిర్లా జంక్షన్ నుంచి కప్పరాడ కంచరపాలెం వరకు నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ ప్రారంభంలో అధ్యక్షతవహించిన ఎపి టూరిజం డైరెక్టర్ రేవతి దేవిడ్‌రాజు మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి భారతదేశంలోని మహిళలపై జరిగిన దాడి భారతదేశంలోని ప్రతి మహిళపై జరిగిన దాడిగా మనం గుర్తించి నిరసన తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడూ ఇప్పటికే మణిపూర్లో మూడు నెలలుగా జరుగుతున్న ఈ మారణహోమంలో 175 మంది ప్రాణాలు కోల్పోయారని, 60వేల మంది నిరాశ్రయులయ్యారని ఎన్నో గ్రామాలు ప్రజలు తమ ఊర్లు విడిచి వెళ్ళిపోయారన్నారు. ఇటువంటి పరిస్థితి మునుపెన్నడూ లేదని ఆవేదన వ్యక్తం చేసారు. మారణ హోమాన్ని ఆపేదిశగా కేంద్రప్రభుత్వం, మణిపూర్ రాష్ట్రప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. క్రైస్తవుల స్కూళ్ళు, ఆస్తులపైనా, చర్చిలపైనా జరుగుతున్న ఉద్దేశపూరిత దాడులను అరికట్టాలన్నారు. భారతదేశంలో ఇటువంటి దాడులు జరగడంవల్ల ఇతర దేశాల్లో చులకనగా చూసే అవకాశం ఉందన్నారు. కుకీలు నాగాలు వారి జీవన పోరాటానికి వారి హక్కుల పరిరక్షణకు పోరాటం చేసుంటే కొంత మంది మైతీలు దీన్ని మతపరమైన అంశంగా పరిగణిస్తున్నాయని ఇది చాలా విచారించదగ్గ విషయమన్నారు. రాజ్యసభ సభ్యురాలు బాక్సర్ మేరీకోమ్, అంగ్సాన్ సూకీ వంటి వీరవనితలున్న మణిపూర్‌లోనే మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం చాలా జుగుప్సాకరమైన విషయమన్నారు. భారతదేశంలో మహిళా రాష్ట్రపతిగా ఉన్నా, మహిళలపైదాడులు అనుచితమని దీనిపై ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర పోషించడం తగదని తక్షనమే ప్రభుత్వాలు విధానమపరమైన నిర్ణయం తీసకుని నాగాలోనిలో ప్రాంతప్రజలు అయిన మైతీలు, కుకీలు, నాగాలకు మధ్య సయోధ్య కుదిర్చి శాంతిని సమాధానాన్ని అందించాలని డా.బొల్లవరపు జాన్‌వెస్లీ విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో ప్రీచర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు చుక్క మాణిక్యం డేవిడ్, సెక్రటరీ శంకర్‌డానియల్, పాస్టర్‌లు రామరాజు, నవీన్, విక్టర్‌రాజు, నూకరాజు, అనకాపల్లి దేవిడ్‌శిరీష, విజయ, అంజలి, అధిక సంఖ్యలో క్రైస్తవ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం బ్లడ్ క్యాంపు



ఎస్.రాయవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

గత సంవత్సరం మరణించిన తమ మిత్రుడు కర్రి రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం గాంధీ మిత్రులు అంతా కలిసి ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన రాయవరంలో విశాఖకు చెందిన అమ్మ బ్లడ్ బ్యాంకు వారి నేతృత్వంలో సుమారు 80 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. వీరందరికీ కూడా బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్ మదర్ బ్లడ్ బ్యాంక్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొలిశెట్టి గోవింద్, మండల వైఎస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు కొణతాల శ్రీనివాసరావు, గాంధీ మిత్ర బృందం కర్రి శేఖర్, పితాన సతీష్, ప్రసాదు, సునీల్, మధు, పులి సత్తిబాబు యువకులు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

హుకుంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త



తల్లి మందలించిందని మనస్థాపానికి గురైన యువకుడు ఇంటిలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనిని సంబంధించిన వివరాలు స్థానిక ఎస్ఐ సతీష్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలో కోడ కనకాలమ్మకు పాడేరు మండలం వనుగుపల్లి గ్రామంలో వివాహం జరిగింది. కుమారుడు పుట్టిన కొన్ని రోజులకు భర్త మోహన్ రావు మృతి చెందటంతో కనకలమ్మ తన కుమారుడితో హుకుంపేట మండలం శోభ కోట పంచాయితీ సుండ్రిపుట్టు గ్రామంలో కోడ జీవన్ రాజుకు మరల పెళ్లి చేసుకుని తన వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాయి. వీరవెంకట వరప్రసాద్ మోదపుట్టు ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి వరకు చదివి మానేశాడు. పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటూ జులాయిగా తిరగడంతో తల్లి కనకాలమ్మ చదువుకోకుండా, పొలం పనులకు సహాయం చెయ్య కుండా పశువుల కాపుకు కూడా వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నావని మందలించిందని దీంతో మనస్థాపానికి గురై ఇంటిలో దూలానికి ఉరి వేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన యువకుడు కొన్ని రోజులు పనుగుపల్లిలో కొన్ని రోజులు సుండ్రిపుట్టులో గడిపేవాడని అయితే సుండ్రుపుట్టు వచ్చి వారం రోజులు అవుతుందని వారు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ సతీష్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చెరుకొని కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పోలీసుల అదుపులో తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



యలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను ముందస్తుగా అదుపులోకి తీసుకొని యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పాయకరావుపేట పట్టణంలో శనివారం రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిని పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ డబల్ రోడ్డు చేయాలంటూ శంకుస్థాపన కార్యక్రమం అడ్డుకుంటారనే ఉద్దేశంతో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితనం వెంపాడు టోల్గేట్ దగ్గర అదుపులోకి తీసుకొని ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యలమంచిలి నియోజక వర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు రూరల్ పోలీస్ స్టేషన్కు చేరుకుని అనితకు సంఘీభావంగా నిలిచారు. యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు తెలుగుదేశం పార్టీకి చెందిన యలమంచిలి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో చేరుకుని కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యలమంచిలి సీఐ గఫూర్ నక్కపల్లి సిఐ అప్పన్న యలమంచిలి రూరల్ ఎస్సై పాపి నాయుడు సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేశారు. పాయక రావుపేట ఎమ్మెల్యే కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రివెంటూ యాక్ట్ కింద అదుపులోకి తీసుకున్నామని పాయకరావుపేట సిఐ అప్పన్న తెలిపారు. యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ తరలించి సుమారు 20 మందిపై కేసుల నమోదు చేసి సొంత పూచి కత్తులపై విడుదల చేసినట్లు నక్కపల్లి సిఐ అప్పన్న తెలియజేశారు.

## నెహ్రూనగర్ సచివాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

యలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి శనివారం యలమంచిలి నెహ్రూనగర్ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బిఎల్ఓతో ఓటర్ నమోదు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు దగ్గర నుంచి సరియైన సమాధానం రాకపోవడంతో అధికారులను మీరు ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎల్వోలు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం లేదనేది దీని ద్వారా అర్థం అవుతుందని వారి పనితీరు అసలు బాగోలేదని అధికారులను హెచ్చరించారు. ఇప్పటికైనా బిఎల్ఓలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి తొందరగా నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. బిఎల్ఓలను కలెక్టర్ మీరు విధులను నిర్వర్తించే తీరు ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహశీల్దారును బిఎల్వోలు పర్యవేక్షణ చేస్తున్నారా లేదా అంటూ ప్రశ్నించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ నియోజక వర్గం రిటర్నింగ్ ఆఫీసర్ జ్ఞానవేణిని బిఎల్వోలకు సమావేశాలు ఏర్పాటు చేసి వారికి పూర్తి అవగాహన చేస్తున్నారా లేదా అంటూ అడిగారు. తాను మరొకసారి పర్యవేక్షణకు వస్తానని ఇదే తీరు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో, తహశీల్దార్ రాణి అమ్మాజీ కమిషనర్ వీరయ్య బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర రహదారిపై గిడ్డి ఈశ్వరి వ్యాఖ్యలు సరికావు

### టిడిపి ప్రభుత్వ హయాంలో రహదారి నిర్మాణానికి చర్యలేవి?

### -అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలా?- ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 12, ప్రభాతవార్త



జీకేవీధి మండలానికి ఆనుకొని ఉన్న ఆర్వి నగర్ నుండి పాలగడ్డ అంతరాష్ట్ర రహదారి నిర్మాణంపై ఎంపీ ఎమ్మెల్యేలపై తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శలు చేయడం సరికాదని మండల వైసీపీ నాయకులు మండిపడ్డారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన సమయంలో రహదారి నిర్మాణానికి చర్యలేవంటూ ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదని ఎద్దేవా చేశారు. సీలేరులో జరుగుతున్న ఉప ఎన్నికకు తమ పార్టీ అభ్యర్థికి నామినేషన్ వేయించడానికి వెళ్లిన గిడ్డి ఈశ్వరి రహదారి పరిశీలనకు వెళ్లినట్లు ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందో లేదో గత ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పారని రాబోయే ఎన్నికలలో కూడా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చొరవతో రహదారి నిర్మాణానికి 4.30 కోట్ల ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేసి నిర్మాణానికి చర్యలు చేపట్టారని అది త్వరలో కార్యరూపం దాలుస్తుందని విమర్శలు చేసే ముందే వాస్తవాలు తెలుసుకోవాలని గిడ్డి ఈశ్వరి పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, నూత దేముడు, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 18న పివిటిజిల సంక్షేమ పథకాల రద్దుపై చలో కలెక్టరేట్

### ఆదివాసి దర్బార్‌ను విజయవంతం చేయండి

### -ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్

చింతపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త



పివిటిజి తెగల సంక్షేమ పథకాల రద్దుపై, ప్రత్యేక నిధుల సాధనకై 18న ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరులో జరిగే చలో కలెక్టరేట్ ఆదివాసి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా పివిటిజిలంతా హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ ఆ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు పిలుపునిచ్చారు. దానిలో భాగంగా శనివారం మండలంలోని తాజంగి పంచా యితీకి చెందిన కోరుకొండ పివిటిజి గ్రామంలోని యువత, గ్రామస్తులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రత్యేకంగా వెనకబడిన పివిటిజి తెగలకు సంబంధించిన సంక్షేమ పథకాలను వైసిపి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగ లో తొక్కిందన్నారు. పివిటిజిలకు సంబంధించిన అంత్యోదయ కార్డులు సిసిడిపి నిధులతో జరిగేటటు వంటి సంక్షేమ కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి సంబంధించి అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని పివిటిజిలకు వచ్చే ప్రత్యేక నిధులు ఏమైపోతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ నిధులతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు పేరుతో పథకాలకు పక్కదారి పట్టించి అర్హులైన ఆదివాసి పివిటిజిలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. పివిటిజిల్లో అర్హులైన పేదలకు రుణాలు, వాహనాల మంజూరు గాని, పశువులు, మేకల కొనుగోలుకు ఇవ్వాల్సినటువంటి సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం మైదాన ప్రాంతాల్లోని ఇతర కార్యక్రమాలకు, ఉచిత పథకాలకు, రాజకీయ ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అందుకోసం ఇది పివిటిజిలకు తీరని అన్యాయం జరుగుతుందని, వాటి సాధన కోసం ఈనెల 18న ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరులో తలపెట్టిన చలో కలెక్టరేట్ ఆది వాసీ ప్రజా దర్బార్ కార్యక్రమానికి సమస్యలు పరిష్కారం చేసుకోవటానికి అల్లూరి సీతారామరాజు జిల్లా పివిటిజి సోదరులంతా అత్యధిక మంది హాజరవ్వాలని ఆ విధంగా పివిటిజిలను ఆదివాసి గిరిజన సంఘం సన్నద్ధం చేస్తుందన్నారు. పివిటిజి ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు సత్యనారాయణ, సతీష్, వంతల రాధాకృష్ణ, వంతల ఏసుబాబు, లక్ష్మి పాల్గొన్నారు.

## జీకేవీధిలో పర్యటించిన అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్

### బిఎల్ఓలతో సమావేశమై ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని ఆదేశాలు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 12, ప్రభాతవార్త

బిఎల్ఓలు ఇంటింటా తిరిగి ఓటర్ల జాబితా పరిశీలన చేసి ఓటర్ల వివరాలు నమోదు చేసి బిఎల్ఓ యాప్ అప్లోడ్ చేయాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ బిఎల్ఓలను ఆదేశించారు. శనివారం జీకేవీధిలో పర్యటించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలో గల 56 మంది బిఎల్ఓలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటా తిరిగి ఓటర్ వివరాలు డోర్ నెంబర్ ఫోటో అడ్రస్ ఓటర్ పేరు ఓటరు జాబితా ద్వారా పరిశీలన చేసి సరైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. అర్హత ఉండి ఓటు లేని వారి వద్ద నుండి ఫారం 6 తీసుకొని ఓటరును చేర్పించాలన్నారు. బూత్ పరిధిలో దివ్యాంగులు (పిడబ్ల్యుడి) ఓటర్లు ఎవరైనా ఉంటే వారి సదరం సర్టిఫికెట్ల నకలు బిఎల్ఓ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. కుటుంబంలో ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అందరికీ ఒకే ఇంటి నెంబర్ వేయాలని సూచించారు. డూప్లికేట్ ఓటర్లు మరణించిన వారు బదిలీ అయిన వారి ఓట్ల వివరాలు పరిశీలన చేసి బిఎల్ఓ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఇలా నిర్దిష్ట సమయంలో ఇంటింటా ఓటర్ సర్వే పూర్తి చేస్తే ఓటరు జాబితా ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావుండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి, బూత్ స్థాయి సూపర్‌వైజర్లు మహదేవ్, కామేశ్వరరావు, చిన్నారావు, చిన్నయ్య పడాల్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## భీమిలి కేజీబివిలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శనివారం విశాఖపట్నంలో ఉన్న ఈకో క్లబ్ వారు భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఈకో క్లబ్ సంస్థ ప్రతినిధి డా.శశి ప్రభ వారి సిబ్బంది పాల్గొని విద్యార్థులతో మమేకమై యువజన దినోత్సవం ఆవశ్యకతను వివరించారు. డా.శశిప్రభ మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రతీ సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారని అన్నారు. యువత సామర్థ్యాన్ని పెంపొందించుటకు, అందరికీ మంచి భవిష్యత్తును సృష్టించేందుకు కట్టుబడి ఉండే రోజునే అంతర్జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. యువత కోసం గ్రీన్ స్కిల్స్.. సుస్థిర ప్రపంచం వైపు యువత అనే నినాదంతో యువజన దినోత్సవం జరుపుకోవడం అనేది వాస్తవమని అన్నారు. యువత ప్రపంచ పర్యావరణంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. మొక్కలు నాటడం, చెట్లను సంరక్షించడం వైపు యువత ఆలోచన చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతీ ఒక్కరూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడుగులు వేయాలని అన్నారు. యువత నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవాలని ప్రపంచ దేశాలలో టెక్నాలజీని అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్ ప్రతినిధులు రత్నం, ప్రసాద్, భాస్కర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

పాఠశాలలకు దిశానిర్దేశం చేసి ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అవసరమని అందుకే సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ వారు సత్య కైవల్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి విద్యార్థులకు ఉత్తమ విద్యాభ్యాసం అందించడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందిందేందుకు ఆరు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం అందజేస్తోందని సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ వారి నేతృత్వంలో ఈ ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా తొలి విడతగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు జూలై 18 నుండి ప్రారంభించడం జరిగిందని ది కేడర్ స్కూల్, ఎఎంజి, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా సందర్శించిన బి.శ్రీనివాసరావు, రాష్ట్ర పథక, సంచాలకులు, సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ వారు ఈ శిక్షణ కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేసియున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఆరు శిక్షణా కేంద్రాలలో సుమారుగా 6500 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి కార్యదరణ రూపొందించగా, ఇప్పటి వరకు సుమారుగా 90% మంది ప్రధానోపాధ్యాయులకు విడతల వారీగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇకపై ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విడతల వారీగా శికణ ఇచ్చుటకు దశల వారీగా కార్యచరణ ప్రణాళిక అమలు చేయుట జరుగును అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని బి.శ్రీనివాసరావు, రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర ఆంధ్రప్రదేశ్, ప్రాంతీయ సంయుక్త సందాలకులు పాఠశాల విద్యాశాఖ, విశాఖపట్నం, ఎం.జ్యోతి కుమారి, జిల్లా విద్యాశాఖాధికారి, ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్షా జిల్లా అదనపు పథక సమన్వయ కర్త, బి.శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశీలకులు, ఎస్ఐఈఎంఎటి ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర కో–ఆర్డినేటర్, ఎస్.కల్పన, బాబురావు సత్తారు (ప్రోగ్రామ్ మేనేజర్ పాఠశాల నాయకత్వ శిక్షణ కార్యక్రమం), డి.రామారావు, విశాఖపట్నం అర్బన్, మండల విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ అకడమిక్, మోనిటరింగ్ ఆఫీసర్ జి.లక్ష్మీతో పాటు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ

భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలలో (2022–23) 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం జ్ఞాపికలు అందజేసినట్లు సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపిల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయన భీమిలి నియోజకవర్గపరిధిలో మూడు మండలాలైన భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలలో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిది పాఠశాలల నుంచి పదవతరగతి పరీక్షా ఫలితాలు సాధించిన 14 మంది విద్యార్థులకు తాను నగదు పురస్కారాన్ని, జ్ఞాపికలను భీమిలి ఎంఈఓ శివరాణి చేతుల మీదుగా అందజేసినట్లు చెప్పారు. వీరిలో ఇద్దరు విద్యార్థులకు రూ.5వేలు చొప్పున, మిగతా 12 మంది విద్యార్థులకు రూ.3 వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కైతపిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో కష్టపడి చదివి అత్యధిక మార్కులు సంపాదించడం పట్ల చాలా ఆనందంగా ఉందనీ తెలిపారు. ఇకపై కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అరుణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్‌ను బైక్ ఢీ కొని వ్యక్తి మృతి

భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి తగరపువలస, చిట్టివలసకు చెందిన డింగి పైడిరాజు(33) భీమిలి నోవాటెల్ హోటల్‌లో పెయింటర్‌గా పనిచేస్తున్నారు. అయితే శుక్రవారం ఉదయం 11గం.కు జిల్లా పరిషత్ దగ్గర ఫంక్షన్‌కు బైక్‌పై వెళ్ళారు. అయితే రాత్రి 8.30 అయిన ఇంటికి రాకపోవడంతో పైడిరాజు భార్య కనక రత్నం ఫోన్ చేసిన కూడా లిఫ్ట్ చేయలేదు. మరల శనివారం ఉదయం 8గం.కు ఫోన్ చేసినప్పుడు నూకరాజు అనే వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేసి ఫోన్ గల వ్యక్తి భీమిలి జిల్లా పరిషత్, పోలమాంబ గుడి దగ్గర కల్వర్టులో పడిపోయినట్లు తెలిపారు. దాంతో కనక రత్నం తన కుటుంబసభ్యులుతో కలిపి సంఘటనస్థలానికి చేరుకుంది. మృతదేహంను భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డింగి పైడిరాజు భార్య డింగి కనక రత్నం ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్.ఐ భరత్ కుమార్ రాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు వెల్లివిరుస్తు న్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం సలుగు సచివాలయం పరిధిలో డల్లాపల్లి, భూరుగు చట్టు, కప్పరమజ్జి, పొడుగుపుట్టు, చిలకల గొంది, కప్పల గొంది, బడ్డి గుమ్మి, అర్లాడ, గొందూరు గ్రామా లలో శనివారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 357 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. స్థానికులు శాసనసభ్యులకు ఘనస్వాగతం పలి కారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్లుగా ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. ఏవైనా సమస్యలున్నా అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియ జేయాలని కోరారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని భాగ్యలక్ష్మి తెలిపారు. ఓవైపు అభివృద్ధి జోరుగా చేపడుతూనే మరోవైపు నిర్విరామంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా పథకాలు అందుతున్నాయని దీంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెమ్మిలి అప్పలకొండ, స్థానిక ఎంపిటిసి సిప్పాడ మీనా, అయినాడ సర్పంచ్ జే భీమలమ్మ, దేవపురం సర్పంచ్ కె.పరమేశ్వరి, వంటల మామిడి సర్పంచ్ పి.రాంబాబు, గ్రామ పెద్ద వంతల కనుబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, గుత్తలపుట్టి ఎంపీటీసీ డి.సన్యాసిరావు, ఎంపీటీసీ కే.నరసింహమూర్తి, అయినాడ ఎంపిటిసి టి.ఎర్రయ్యమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవాపురం మాజీ సర్పంచ్ కోరాబు కృష్ణం నాయుడు, పాస్టర్ బాబురావు, డి.గంగరాజు, టి.గంగరాజు, వి.గోపి రవికుమార్, కృష్ణ సీదరి చిట్టిబాబు, మామిడి రాజారావు, ఆర్.రాంనాయుడు, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పావురాల కొండను సందర్శించిన బుద్ధిస్ట్ మోనుమెంట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు



భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

భీమిలిలో ఉన్న పావురాల కొండ సందర్శనార్థం బుద్ధిస్ట్ మోనుమెంట్స్ ప్రొటెక్షన్ కమిటీ కన్వీనర్ ఉపా సక కొత్తపల్లి వెంకట రమణ, ఉపాసక ప్రొ.సత్యపాల్, ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కమిటీ సభ్యులు ఎం.మల్లయ్య రాజు, కర్రి సత్యనారాయణ, పెయ్యిల సిద్ధార్థ, గౌతంబాబు, రమణ, సింహాద్రి, ఉమా మహేశ్వరి, వివి దుర్గారావు, అన్నవరం, వేణు గోపాల్ గౌతం, తిరుమలరావు, కోలా హరిబాబు వెళ్ళడం జరిగినది. క్రీ.పూ. 2వ శతాబ్దం నాటి తేరవాద బౌద్ధ స్థూపాలు, మంచి నీటి బావులు, సమావేశ మందిరం, భిక్షువుల ధ్యాన మందిరాలు, బౌద్ధ కట్టడాల అవశేషాలు కొండపై ఉన్న విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే అక్కడ రహదారి మార్గం గుంతుల గుంతులుగా ఉండడం వలన ఇబ్బందికరంగా ఉందని త్రాగు నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని కావున ప్రభుత్వం వారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని కొండపైకి చేరిన సభ్యులు అందరం అక్కడ బుద్ధ వందన, పంచశీల పఠించిన తరువాత, పావురాల కొండ విశిష్టతను ప్రొ.సత్యపాల్ వివరించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని శనివారం కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టిఅబ్బాయి మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చేలా చేసిన పుస్తకం అనుభవం జ్ఞానం ఓ తరం నుంచి మరో తరానికి అందించే ఏకైక సాధనం పుస్తకం అని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ శాఖ ఇన్‌చార్జ్ కుమారి సిహెచ్ అనిత మాట్లాడుతూ ఎందరో జీవితాల్లో వెలుగు నింపిన పుస్తక బండాగారం గ్రంథాలయమని, నేటి సమాజానికి గ్రంథాలయ ప్రాధాన్యతను గూర్చి వివరిస్తూ గ్రంథాలయ హాలులో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.టీ.నరసూల్ మాట్లాడుతూ ప్రతి పుస్తకం ఒక పాటకుడని ప్రతి పుస్తకం ఒక మిత్రుడని ప్రతి ప్రాంతంలో గ్రంథాలయం ఉండాలని విద్యార్థులు గ్రంథాలయమును ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రాల్లో జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలి





పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్టిఎఫ్ఐ పిలుపు మేరకు భారతదేశంలో 19 రాష్ట్రాల్లో జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలని అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు పెను శాపంగా ఉన్నటువంటి సిపిఎస్ విధా నాన్ని రద్దు చేయాలని చెప్పి అల్లూరి సీతా రామరాజు జిల్లాలో యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘం భవనం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి నూతన విద్యా విధానం పేరుతో 117 తీసుకొచ్చి ఈరోజు విద్యా విధానాన్ని ప్రైవేటుపరం చేయడా నికి పునాదులు వేసినట్టుగా ఉంది దానికి సంబంధించినటువంటి పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను వేధించడమే కాకుండా సరిగ్గా పనిచేయట్లేదని చెప్పి సమాజం దృష్టిలో ఉపాధ్యాయులని తక్కువగా చేసి చూపించడం ఇది దారుణమని ఇటువంటి వాతావరణం వల్ల సమాజంలోని పేద గిరిజన దళిత విద్యార్థులు, ఎక్కువ నష్టపోయే ప్రమాదం ఉందని వీటన్నిటికీ, పరిష్కారం కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పి యుటిఎఫ్‌గా డిమాండ్ చేస్తుందని అదే విధంగా మరి సిపిఎస్ విధానం వల్ల అనేకమంది ఉద్యోగ ఉపాధ్యాయులు చాలా మానసిక ఆందోళనలో ఉన్నారు 30సం.లు సర్వీస్ చేసి ఆ తర్వాత వృద్ధాప్యంలో తనకు భద్రత లేని విధంగా జీవించడం అంటే ఇది సామాజిక భద్రతకు మరి నష్టదాయకమని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నూతన విద్యా విధానం, సిపిఎస్ విధానాలను రద్దు చేయాలని చెప్పి యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.విల్సన్ బాబు, వి.మహేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఉదయ్ కుమార్ కార్యదర్శులు కే.రఘునాథ్ పి.దేవుడు ఎం.ధర్మ, కె.ఆదిరెడ్డి, సిహెచ్ నాగేశ్వరరావు కర్రి బాబు పైడి మల్లీ రమణ శ్రీను రమేష్ రాంబాబు సత్యనారాయణ విజయ్ కుమార్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, ఆగస్టు 12, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 13న ఆదివారం సాయంత్రం 6గం.కు సిరిడాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని శిల్పారామం, పరిపాలన అధకారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.



## నాగబాబుని కలిసిన రాయిపురెడ్డి

మాడుగుల, ఆగస్టు 12, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొణిదల నాగబాబుని శనివారం విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గంలో గల సమస్యలను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేస్తున్న వ్యవహారాలు, శారదా నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల గురించి నియోజకవర్గంలో గల రహదారుల సమస్యలు, రిజర్వాయర్‌లో గల నీటి నిల్వల సమస్య గురించి నాగబాబుకి వివరించినట్టు చెప్పారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని నాగబాబు హామీ ఇచ్చారు. మాడుగుల నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క జనసేన నాయకులు జనసైనికులు అందరూ కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగరవేయాలని పార్టీలోకి కొత్తవారిని ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేయాలని తెలియజేశారు.

## వరి నారుమడులు... ట్యాంకర్లతో తడుపున్న రైతన్న

గొలుగొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త



వర్షాల కొరకు పోవడంతో రైతన్నల కష్టాలు వర్ణాతీతంగా మారి వరి నాట్లు కోసం ఇప్పటికే సిద్ధం చేసుకుని ఉన్న నారుమళ్లు ఎండిపోతున్నాయి. దీంతో నారుమడులను బ్రతికించు కొనేందుకు ట్యాంకర్లతో నీటిని తెచ్చి తడుపుతున్నారు. మండలంలో పది పంచాయతీల్లో ఇదే తీరులో రైతన్న వరి నాట్లు కోసం ఎదురు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కొంతమేర నాట్లు వేసిన అది కూడా మీరు లేక ఎండిపోయే స్థాయికి చేరుకున్నాయి. వరి నార్మల్ అయితే దాదాపుగా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. వర్షాలు వెనకడుగు వేయడంతో ఈ ఏడాది వరి నాట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వర్షాలు కురుస్తాయని ఆశాభావంతో వరినారు మళ్లను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అందుబాటులో ఉన్న ట్యాంకర్లను అద్దెకి తీసుకొచ్చి వాటి ద్వారా ఆకుమల్లకు నీరు అందిస్తున్నారు.

## ఫ్రీడం ర్యాలీని విజయవంతం చేయండి

### వివిధ వర్గాలను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు



చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

భారత స్వతంత్ర దినోత్సవాలు పురస్కరించుకొని ఈనెల 15 చోడవరంలో చోడవరం కమ్యూనిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఫ్రీడం ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. చోడవరంలో గల అన్ని వర్గాలను కలుపుకొని ఈ కార్యక్రమం రూపొందిం చారు. చోడవరం కమ్యూనిటీ ఆర్గనైజర్ కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం ఉదయం 10గం.కు చోడవరం కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమై పాత బస్టాండు ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా కొత్తూరు చేరుకుని అక్కడ మానవహారం నిర్వహించి అనంతరం శివాలయం ప్రాంగణంలో స్వతంత్ర దినోత్సవ సభ నిర్వహించనున్నారు. ఇందు కు సంబంధించి ఇప్పటికే చోడవరం పట్టణంలో గల వివిధ వర్గాలను సంఘాలను స్వయంగా ఆహ్వాని స్తున్నారు. అలాగే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతోపాటు అన్ని రాజ కీయ పక్షాలు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దేశ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ రకాల వేషధారణలు దేశ నాయకులు చిత్రాలు భక్తి గీతాలు విన్యాసాలు వంటి వాటితో ర్యాలీ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుబాటులో ఉండే స్వతంత్ర సమరయోధులను గాని వారి వారసులను గాని ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని భావిస్తున్నారు. ఇందుకు కావాల్సిన సహాయ సహకారాలను అందిం చేందుకు పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. ఎంత స్ఫూర్తితో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలని రాజేష్ కోరుతున్నారు.

## 14న ఉచిత వైద్య శిబిరం

మాధవధార, ఆగస్టు 12, ప్రభాతవార్త

హార్బర్ అండ్ కోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14న ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమం అసోసి యేషన్ కార్యాలయంలో గల కళింగనగర్‌లో ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అపోలో ఆసుపత్రి వైద్యులు పాల్గొంటారని తెలియ జేశారు. రాండమ్ బ్లడ్ షుగర్, బిఎస్ఐ పరీక్ష, టుడిఏ కో పరీక్ష, గుండె పరీక్ష, ఎముకల వ్యాధి పరీక్ష ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పింఛన్దారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## టిడిపిది వికృత రాజకీయం

7వ పేజీ తరువాయి

అనుమతులతో మరికొంత వైఎస్సార్ సిపి ప్రభుత్వం అభివృద్ధి చేస్తే ఏదో పర్యావరణానికి నష్టం జరిగినట్టు టిడిపిఅసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. 'మేము అధికారంలోకి వస్తే వారి అంతుచూస్తాము. అది చేయనివ్వను, ఇది చేయనివ్వను అంటూ టిడిపి విపక్ష నేతలు రోడ్లపై, మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు...ఇందుకోసమా ప్రజలు టిడిపికి వచ్చే ఎన్నికల్లో ఓట్లెయ్యాలి? అని ఆయన ప్రశ్నించారు.

### 'డిజి యాత్ర' సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం హర్షణీయం

ఈనెల నుంచి ముంబై, అహ్మదాబాద్, కొచ్చి, లక్నో, జైపూర్, గౌహతి విమానాశ్రయాల్లో కూడా 'డిజి యాత్ర' సౌకర్యాన్ని ప్రవేశపెట్టడాన్ని ఆయన స్వాగతించారు. దీంతో దేశంలో డిజి ట్రావెల్-ఎనేబుల్డ్ విమానాశ్రయాల సంఖ్య పదమూడుకి పెరుగుతుందని చెప్పారు. 2023 ఆగస్టు 10 వరకు, 3.46 మిలియన్ల మంది ప్రయాణికులు డిజి యాత్ర సౌకర్యాన్ని ఉపయోగించారన్న ఆయన రానున్న రోజుల్లో మరింత మంది ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## డిప్యూటీ సీఎం సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎఫ్‌టిఈ సిబ్బంది

7వ పేజీ తరువాయి

పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు అభినందించి సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన సమక్షంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి కన్వీనర్ ఎస్ శ్రీనివాసరావు డిపియం ఎస్ ఎస్ రత్నప్రభ, ఎపిఎంలు బి చంద్రకళ, బిడి తిలక్, ఎస్ ప్రభాకర్, సిసిలు డి నాని, పి సత్యనారాయణ, టి రమేష్ ఎమ్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర నుంచి ఐపీఎల్‌కు క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

మన ఆంధ్ర మన ఏపీఎల్ పేరిట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి శనివారం విజయవాడ బందర్ రోడ్డులో టార్చ్‌ను వెలిగించి అనంతరం జాతీయ జెండాను ఊపి 3కే రన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. తర్వాత గోపీనాథ్ రెడ్డి భారత క్రికెట్ బోర్డ్ ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజుతో కలిసి టార్చ్ ను తీసుకొని రన్ చేసి యువ క్రికెటర్లలో స్ఫూర్తిని నింపారు అనంతరం రాష్ట్రం నుంచి అండర్ 19దేశ జట్టుకు ఆడిన మహిళా క్రికెటర్ ఎండీ షబనం, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ ఎన్ గీతకు టార్చ్‌కు అందజేశారు. విజయవాడ బందర్ రోడ్డులోని ఇందిరా గాంధీ స్టేడియం నుంచి ప్రారంభమైన 3కే రన్ బెక్కల్ రోడ్డు మీదుగా సిద్దార్థ కాలేజీ సర్కిల్ నుంచి తిరిగి ఇందిరా గాంధీ స్టేడియంకు చేరుకుంది తర్వాత వారు టార్చ్‌ను ఏసీఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఏపీఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర నుంచి ఐపీఎల్ కు క్రీడకారులను తయారు చేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఏపీఎల్ సీజన్-2రన్‌ను విజయవాడలో ప్రారంభించడం చాలా సంతోషంగా వుందన్నారు. గత ఏడాది నిర్వహించిన ఏపీఎల్ సీజన్ -1కు బాగా ఆదరణ పెరిగింది. ఈ ఏడాది ఏపీఎల్ సీజన్-2ను పెద్దఎత్తున నిర్వహించాలన్న లక్ష్యంతో మన ఆంధ్ర మన ఏపీఎల్ రన్‌ను ప్రారంభించాం క్రికెట్ అభిమానులు బాగా అదరించాలి. ఈనెల 16వ తేదీ నుంచి 27వ తేదీ వరకు వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 16వ తేదీ నుంచి 27వరకు ఏపీఎల్ 2 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ టీవీలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని తెలిపారు. ఏపీఎల్‌లో 120 మంది ఆంధ్ర యువ క్రికెటర్లు పాల్గొంటున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోనే ఇది అతిపెద్ద ఈవెంట్ అన్నారు అన్నారు రాష్ట్రంలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఏసీఏ అధ్యక్షులు పి శరత్‌చంద్రారెడ్డి, నిర్ణయం తీసుకున్నారు. ఆయన నాయకత్వంలో మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఐపీఎల్ వేలం పాట నిర్వహించే చారుశర్మను తీసుకొచ్చి మన క్రికెటర్లకు కూడా వేలం పాట నిర్వహించామని తెలిపారు. యువ క్రికెటర్లలో ఉన్న ప్రతిభను గుర్తించడంతో ఆర్థికంగా ఐపీఎల్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్ర క్రికెటర్లు ఐపీఎల్‌లో ఆడే అవకాశం రావాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రికెట్ అభివృద్ధికి సీఎం ఎంతో కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం పనులు పూర్తి చేసేందుకు ఆదేశాలు ఇచ్చారని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత్ క్రికెట్ బోర్డు ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్ర క్రికెట్ బెస్ట్ అసోసియేషన్ అని పేర్కొన్నారు. ఏసీఏలో ఉన్నన్ని వసతులు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు. మెన్ క్రికెట్‌తో సమానంగా ఉమెన్ క్రికెట్‌ను కూడా బిసిసిఐ చూడటం సంతోషకరం అని వెల్లడించారు. దేశంలో ఆంధ్ర క్రికెట్ సంఘానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ ఏ రాకేశ్, ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్ గీత కెవి పురుషత్తం రావు, జితేంద్ర నాథ్‌శర్మ, కెడిసిఏ అడహక్ కమిటీ చైర్మన్ టి త్రినాధ్‌రాజు మాజీ రాష్ట్ర కార్యదర్శులు అరుణ్‌కుమార్ దుర్గా ప్రసాద్, జిల్లా మాజీ కార్యదర్శి ఎల్లారావు, కన్వీనర్ ఎం రవిశంకర్‌తో పాటు పలువురు క్రికెటర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

కేజీహెచ్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం ఉదయం పరిశీలించారు. కేజీహెచ్‌లో అత్యవసర చికిత్స విభాగంలో ఆధునీకరణ పనులను, క్లినికల్ ల్యాబ్‌ను, ప్రధాన ద్వారం వద్ద నిర్మిస్తున్న ఆర్చ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ అత్యవసర చికిత్స విభాగం విస్తరణ పనులను రూ. 30 లక్షలతో చేపడుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా అత్యవసర క్లినికల్ ల్యాబ్ రూ. 15 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ పి.శివానంద, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే ప్రక్రియ త్వరతగతిన పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులకు సిబ్బందికి సూచించారు. శనివారం ఉదయం భీమిలి, విశాఖ తూర్పు శాసన సభా నియోజకవర్గాల పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటికి సర్వే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భార్యభర్తలు వివిధ పోలింగ్ స్టేషన్లలో ఓటరుగా నమోదై ఉన్నా లేదా ఓటర్ల జాబితాలో చేర్చకపోయినా 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కాకపోయిన బిఎల్ఓ వారి ఇంటిని సందర్శించినప్పుడు క్షుణంగా తనిఖీ చేసుకొని ఏమైన నమోదు కాకపోయిన బిఎల్ఓ వారి ఇంటిని సందర్శించినప్పుడు క్షుణంగా తనిఖీ చేసుకొని ఏమైన సవరణ ఉన్నటో అటువంటి వారికి బిఎల్ఓ తగు ఫారం ఇచ్చి ఓటరు జాబితాను సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్‌రెడ్డి, ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భీమిలి, విశాఖ రూరల్ తహశీల్దార్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

### జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల జనాల్లో సంతృప్తి

### : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

సుస్థిర పాలన అందించేది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన పాలనలో ప్రజలు అన్ని రకాలుగా సంతృప్తి చెందుతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం మెట్టపాలెం గ్రామంలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. గ్రామస్తులు మంత్రి అమర్నాథ్ బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ గ్రామస్తులు చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ దీపాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలన్ని సంక్షేమాన్ని అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేశారని అన్నారు. దేశంలోని మరే ఇతర రాష్ట్రంలోనే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని దానిపై కూడా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని జనం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ఇది గిట్టని ప్రతిపక్షాలు నిరంతరం తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి అన్నారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని గత ప్రభుత్వాలు ఎప్పుడైనా ఇటువంటి ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. తను అనకాపల్లి నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లినప్పుడు పథకాలు అందుతున్న తీరుతెన్నులను తెలుసుకుంటున్నామని జనమంతా పథకాల ప్రభుత్వ పరిపాలనపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అంతేకాదు జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జనం అంతా కోరుకుంటున్నారని ఆయన చెప్పారు.

## వాలంటీర్ చేతిలో హతమైన వరలక్ష్మీ కుటుంబానికి ఓదార్పు

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

మీ వాలంటీర్లు తప్పులు చేస్తే అధికార పార్టీ నాయకులు పరామర్శకు కూడా రారా. తప్పు ఎవరు చేసినా తప్పే.., బాధ్యతగా వచ్చి పరామర్శించి భరోసా ఇవ్వకపోతే ఎలా? అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. పోలీసు వెరిఫికేషన్ లేదు సర్టిఫికేట్లు తీసుకున్నారో లేదో తెలియదు, వాలంటీర్లు పేరిత సమాంతర వ్యవస్థ తీసుకువచ్చి ఈ ప్రభుత్వం నేరుగా ఇళ్లలోకి పంపివేసిందన్నారు. ఇంట్లో ఏ సమయంలో ఎవరెవరు ఉంటారు? ఎవరు ఎక్కడ ఉద్యోగం చేస్తారు? అన్న సమాచారం మొత్తం వారికి తెలిసిపోవడమే ఇలాంటి సంఘటనలకు కారణం అన్నారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ దండుపాళ్యం బ్యాచ్‌కి వీళ్లకి తేడా ఏముందని ప్రశ్నించారు. శనివారం ఇటీవల విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలు కోటగిరి వరలక్ష్మి భర్త గోపాలకృష్ణ, కుమారుడులతో పాటు కుమార్తెను పరామర్శించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ వాలంటీర్ల వద్ద ప్రతి ఇంటి సమాచారం ఉంటుంది ప్రతి ఒక్కరి వివరాలు వారికి తెలుస్తున్నాయన్నారు. వాలంటీర్లకు ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఇచ్చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి సర్టిఫికేట్లు కావాలి వాలంటీర్ వ్యవస్థకు ఎలాంటి క్వాలిఫికేషన్ ఉందో తెలియదు చిన్న పరీక్ష రాయించి ఉద్యోగాలు ఇచ్చేశారు చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగం ఇవ్వాలన్నా అన్ని వివరాలు తెలుసుకుని గాని ఇవ్వం కానీ వాలంటీర్లు నేరుగా ఇళ్లలోకి పంపిచేశారు. కనీసం ఎంక్వయరీ లేకుండా ఉద్యోగాలు ఇచ్చేస్తారా? అని అన్నారు. చట్టం బలంగా పని చేస్తుందన్నారు. భయం ఉంటే ఇలాంటి తప్పులు జరగవు అని అన్నారు. వరలక్ష్మి కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండగా నిలుస్తాం ఘటన గురించి తెలుసుకుని చాలా బాధ కలిగింది. న్యాయపరంగా పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తాను ఇలాంటి దుస్థితి ఎవరకి రాకూడదని అన్నారు.

### కక్ష సాధింపు చర్యలు

# తీర్చుకోవడానికేనా అధికారం ఇవ్వాలి

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

75 ఏళ్ళ ముసలాయన చంద్రబాబునాయుడు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, సొంత పుత్రుడు నారా లోకేష్‌లు మాట్లాడుతున్న మాటలేంటంటే తనకు అధికారం ఇస్తే 'ఎవరినీ వదలడంట, తనకు గిట్టని వారి అంతు చూస్తాడట, నరకం చూపిస్తాడంట, ఇందుకోసమేనా అధికారం ఇవ్వాలంట, ఇదీ వీళ్ళ నైజం, ఇదేం రాజకీయం? అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# అడవి పందిని కాల్చబోయి గురితప్పి తోటివేటగాడికి తగిలిన తూటా

పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

అడవి పంది వేటకు అడవుల్లోకి వెళ్లిన వేటగాళ్లకు అడవిపందిని కాల్చబోగా నాటుతుపాకీ గురితప్పి తోటి వేటగాడికి తూటా తగలడంతో అక్కడిక్కడే గిరిజనులు దుర్మరణంచెందిన సంఘటన అల్లూరి జిల్లా పెదబయిలు మండలం లింగేటి పంచాయితీ రాచకొండమ్మ అడవీ ప్రాంతంలో జరిగింది. ఈ సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదబయిలు మండలం లింగేటి పంచాయితీ పరిదిలో పనుకుంతూరు పరిధిలోగల రాచకొండమ్మ అడవి ప్రాంతానికి శుక్రవారం ఉదయం జి.మాడుగుల మండలం కిల్లంకోట పంచాయితీ కప్పలం గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు అడవిపంది వేటకు నాటుతుపాకీతో వెళ్లారు. ఆ అడవిలో పంది నడిచిన జాడను వెతుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అడవిపంది పరుగులు పెడుతూ వెళుతుండగా ఎంద్రం సూరిబాబు పట్టుకుని ఉన్న నాటు తుపాకీతో పరుగులు తీస్తున్న అడవిపందిని కాల్చడానికి సూరిబాబు ప్రయత్నించగా నాటుతుపాకీ గురితప్పి తోటి వేటగాడు బుటారి బొంజుబాబుకు అనుకోకుండా తుటా తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో నాటు తుపాకీ గురితప్పి బుటారి బొంజుబాబు మృతి చెందటంతో వేటకు వెళ్లిన వారంతా బొంజుబాబు మృతదేహాన్ని కప్పల గ్రామానికి తీసుకువెళ్లి ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణ, ఎస్ఐ శ్రీనివాసరావు కప్పల గ్రామానికి చేరుకుని సంఘటనా వివరాలను అడిగితెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాటుతుపాకీ తగిలి మృతి చెందిన బొంజుబాబు మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ కార్యక్రమంలో పెదబయిలు ఎస్ఐ పి.మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అడవిపంది వేటకు వెళ్లి శవమై తిరిగిరావడంతో గ్రామస్తులు, కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# విమానాశ్రయం రన్‌వే మూసివేత సమయాన్ని మార్చాలి

### నౌకాదళ అధికారులకు అభ్యర్ధన

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో నైట్ ఫ్లయింగ్ ఆపరేషన్ల కోసం రన్‌వే మూసివేతకు సంబంధించి విశాఖపట్నంలో ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ శనివారం జాయింట్ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఒక ముఖ్యమైన అంశాన్ని చేపట్టేందుకు తొలిసారిగా ఉమ్మడి సమావేశం నిర్వహించడం జరిగింది. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు సుధీర్ ములగాడ, డా.కె. ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమార్‌రాజా, ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డీఎస్ వర్మ, విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సెక్రటరీ రోలాండ్ విలియమ్స్ మాట్లాడుతూ మూసివేత సమయాన్ని 23.00 గంటల నుంచి 06.30 గంటలకు మార్చాలని నౌకాదళ అధికారులను అభ్యర్థించారు. 2100 గంటల నుంచి 08.00 వరకు, ప్రయాణీకుల కదలికలపై ప్రభావాన్ని తగ్గించడానికి, విశాఖపట్నం విమానాశ్రయంలో అన్ని విమానాల నిర్వహణను సులభతరం చేయడానికి నాన్ పీక్ అవర్స్‌లో రీసర్‌ఫేసింగ్ పనులను చేపట్టండి. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో పౌర విమానాలు కూడా వినియోగించే ప్రధాన రన్‌వేని ప్రతీ రోజు రాత్రి 9 నుంచి ఉదయం 8గం. ల వరకు 15 నవంబర్ 23 నుంచి మార్చి 24 వరకు పునరుద్ధరణ పనుల కోసం మూసివేయాలని నావికాదళ అధికారులు ప్రతిపాదించారు. విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక రాజధానిగా గుర్తించబడంది. రాబోయే శీతాకాలం పర్యాటకులకు గరిష్ట కాలం, వివాహాలు, పండుగలకు కూడా సమయం, ఈ కాలంలో విమాన ప్రయాణానికి డిమాండ్ ఉంటుంది. పైన పేర్కొన్న వాటితో పాటు చాలామంది పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు విశాఖపట్నం సందర్శించడానికి ఇష్టపడతాయి. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు దసరా తర్వాత ఓడరేవు నగరం, సమీప పర్యాటక ప్రాంతాలైన అరకు, లంబసింగిని సందర్శిస్తారు. జనవరి చివరి వరకు విశాఖపట్నంకు అన్యదేశ గమ్యస్థానాలకు పాదచారులను ప్రభావితం చేస్తారు. పునరుద్ధరణ పనులను చేపట్టాలన్న నేవీ నిర్ణయాన్ని ఏపీ చాంబర్స్ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ స్వాగతించారు. భద్రత చాలా ముఖ్యం. విమానాశ్రయాన్ని రోజుకు 11.గం. మూసవేయాలనే నిర్ణయం నేరుగా ఢిలీ, హైదరాబాద్, కోల్‌కత్తాకు వెళ్లే 12 విమానాల కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. దేశీయ సెక్టార్‌లో పూణే, బెంగళూరు, స్కూట్ ఎయిర్‌లైన్స్ ద్వారా సింగపూర్‌కు ఏకైక అంతర్జాతీయ విమానం. ఏపి ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.కె.కుమార్‌రాజా మాట్లాడుతూ పరిశ్రమ కోవిడ్‌కు ముందు స్థాయికి చేరుకుంటోందని, ప్రపంచ వ్యాప్తంగా 10వేల మంది సర్జన్లు వచ్చేఅవకాశం ఉన్నందున డిసెంబర్ 2023లో ముఖ్యమైన అంతర్జాతీయ సెమినార్‌లు జరగనున్నాయని ఇది పర్యాటకాన్ని పీక్ టైమ్ అన్నారు. ఈ మూసివేత గం.లు పర్యాటకంపై ప్రభావం చూపుతాయి. ఏపీ ఛాంబర్స్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ ములగాడ మాట్లాడుతూ విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగైన ప్రణాళికతో విమానాశ్రయంలో మెరుగుపరచాలని అన్నారు.

## శ్రావ్యంగా గీత్-సంగీత్ సినీ మధుర గీతాలు

జగదాంబ, ఆగస్టు12, ప్రభాతవార్త



మాజీ పోలీస్ విశ్రాంతి అధికారి గీత్-సంగీత్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'ఓసి మనసా నీకు తెలుసా'...శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. గాయకులు బంగార్రాజు, మహమ్మద్‌ఖాన్, నీలిమారాణి, స్టీఫెన్, కళ్యాణి, శివకుమార్, సావిత్రి, జోషప్, భాస్కర్‌ఆంజనేయులు, అంజలి, నీహారిక, పద్మజ పలు సినీ గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. కీబోర్డ్‌తో సోమేష్, ఈశ్వరరావు, తబలాతో చక్రపాణి, అప్పలరాజు, పాడ్స్‌తో బాబ్జి, బాబూరావు, జాజ్‌పైడిరాజు, ఫ్లూట్‌తో మల్లేష్ చక్కనిసంగీతాన్ని అందించగా జోషిత వ్యాఖ్యానం ఆకట్టుకుంది. ముందుగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సకల కళాకారుల సంఘం ప్రధానకార్యదర్శి చెన్నాతిరుమలరావు, ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్‌కలిసిజ్యోత్ప్రజ్వలన చేసి సినీ సంగీత విభావరిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాక్ సాండ్స్ దినేత రాక్ అప్పారావు, ఛాయాగ్రహకుడు బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, మీడియా ఇన్‌చార్జిగా జెఎస్ ప్రసాద్ వ్యవహరించారు.

# మణిపూర్ ఘటనపై శాంతి ర్యాలీ

### - ర్యాలీలో జ్ఞానాపురం చర్చి ఫాదర్ జొన్నాడ ప్రకాష్, జీవిఎంసి క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు ఫాతిమారాణి

జ్ఞానాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను తక్షణం నిలుపు చేయడంతో పాటు శాంతి వాతావరణం నెలకొల్పేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ విశాఖ రోమన్ కేథలిక్ మిషనరీ ఆధ్వర్యంలో శాంతి సామరస్య ర్యాలీ నిర్వహించారు. శనివారం ఆర్చి బిషప్ డాక్టర్ మల్లవరపు ప్రకాష్ పిలుపు మేరకు 23 చర్చిలకు చెందిన చర్చి నిర్వాహకులు, క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మహారాణిపేట సెయింట్ ఆంథోని చర్చి నుంచి జీవిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ పూర్తియిన తర్వాత లైటీ కమీషన్ డైరక్టర్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆర్‌డిఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జొన్నాడ జాన్ ప్రకాశ్ మాట్లాడుతూ మణిపూర్‌లో గిరిజనులపై అక్కడి జాతులు నిరంకుశంగా వ్యవహరించి మాన, ప్రాణాలను హరిస్తున్నట్టు పేర్కొన్నారు. దేవుడు సృష్టిలో ఆనందంగా బతకమని జీవితాన్ని ప్రసాదిస్తే ఇలా జాతుల వైరంతో మహిళలను వేదించడం అన్యాయమన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేసినట్టు తామంతా బావిస్తున్నామని, ఇప్పటికైనా మోదిజీ ప్రభుత్వం తక్షణం స్పందించి మణిపూర్‌లో బాధితులకు రక్షణగా నిలిచి వారికి సహాయ, సహాకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు యాండ్రపు ఫాతిమా రాణి, ఆల్ ఇండియా కాథలిక్ యూనియన్ సభ్యుడైన బూర శేషుబాబు, వైసిపి సీనియర్ నాయకులు నికిలేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్స్ పాఠశాల రహదారిపై కార్లు తొలగించండి


### మేరీమాత ఉత్సవంలో అనేకమంది బిషప్స్, పాదర్లు . క్రైస్తవలకు పార్కింగ్‌తో ఇబ్బందులు

జ్ఞానాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో సెయింట్ పీటర్స్ రహదారిలో వాహనాల పార్కింగ్ చేయవద్దంటూ అధికారులు హెచ్చరిస్తున్నా కారుల యజమానులు పెడచెవిని పెడుతున్నారు. సెయింట్ పీటర్స్ చర్చి ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తేదీన మేరీ మాత ఉత్సవాన్ని జ్ఞానాపురంలో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్చిల బిషప్‌లు, వేలాది మంది ఫాదర్సు, సిస్టర్లు ఇలా వేలాది మంది జ్ఞానాపురం రానున్నారు. వీరంతా సెయింట్ పీటర్స్ పాఠశాల రహదారిలోనే ప్రయాణిస్తుంటారు. ఆగస్టు 15వ తేదీన జరిగే ఉత్సవానికి ఈ నెల 13వ తేదీ నుంచి రాష్ట్ర నలుమూలల నుంచి బారీ స్థాయిలో క్రైస్తవులు కూడా రానున్నారు. వీరంతా కూడా చర్చికి చేరువగా రావాలంటే సెయింట్ పీటర్స్ ప్రదాన రహదారినే వినియెగించాలి. దీనిని ముందుగానే గుర్తించిన చర్చి ఫాధర్ జ్ఞానాపురం చర్చికి, కొండమీదకు వెళ్లి ప్రార్థనలు చేయలంటే వచ్చిన వేలాది మంది వాహనాలన్నీ సెయింట్ పీటర్స్ రోడ్డునే ఆశ్రయిస్తారని, అందుకే ఈ రహదారిపై ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయరాదని గత పది రోజులుగా చర్చిలో ప్రకటిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ చర్చికి పెద్దలుగా వ్యవహరిస్తున్న వారే రహదారికి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంతో వాటన్నింటిని తొలగించాలంటూ అనేకమంది జీవిఎంసికి ఫిర్యాదులు చేస్తున్నారు. సెయింట్ పీటర్స్ చర్చికి తామే పెద్దలమంతూ చెబుతునే వారి సొంత వాహనాలు రహదారిపై పార్కింగ్ చేయడంపై చర్చి ఫాదర్లు కూడా ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తుంది. జ్ఞానాపురం అంతా పార్కింగ్ సమస్య ఉన్నప్పటికీ ఇక్కడ జరిగే ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానికులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అవసరమైన మార్పులను చర్చి పెద్ద ఫాదర్ సూచనలు కూడా పాటిస్తున్నట్టు తెలుస్తుంది. పెద్దలుగా చెలమాణి అవుతున్న కొంతమంది ఉత్సవాలు సక్రమంగా జరగకుండా విచ్చిన్నం చేసేందుకు తప్పుడు పిర్యాదులు కూడా చేస్తున్నట్టు తెలుస్తుంది. దీనిపై స్థానికంగా కొంత విమర్శలు వినిపిస్తున్నా మేరీమాత ఉత్సవం గణంగా జరగాలన్న కారణంతో ప్రముఖులంతా గుమ్మనంగా ఉంటున్నారు. సెయింట్ పీటర్స్ చర్చికి వెళ్ళే ప్రధాన రహదారిపై ఉన్న పార్కింగ్ వాహనాలన్నీ కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రహదారిలో జ్ఞానాపురం కాని క్రైస్తవులు మరణిస్తే ఆయా శవాలను ఈ రహదారి మీదుగానే క్రైస్తవ స్మశానానికి తీసుకెళుతుంటారు. ఈ ప్రదాన రహదారిపై పార్కింగ్ చేయడంతో ఇటు క్రైస్తవ బిషప్‌లు, పాదర్లు, సిస్టర్లతో పాటు మృతదేహాల తరలింపు కష్టతరమవుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు, జీవిఎంసి అధికారులు స్పందించి ఈ రహదారిపై ఉన్న కారుల పార్కింగ్‌ను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# 110 ఏళ్ళు దాటినా..

### ఆగని మలేరియా మరణ మృదంగం.. దోమల పట్ల అప్రమత్తతే రక్ష



విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చక్రవర్తి చివరకు దోమకాటుకు గురై మరణించాడని చరిత్ర చెబుతున్న సత్యం. రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా దోమలద్వారా ప్రబలుతున్నట్లు తొలిసారిగా మన హైదరాబాద్‌లోనే గుర్తించి ప్రపంచానికి చాటిచెప్పి దాదాపుగా 112ఏళ్ళు దాటినా నేటికీ మలేరియాకు మాత్రం నూరేళ్ళు నిండలేదు. తరచూ మలేరియా జ్వరంతో ప్రాణాలు విడవడం దేశంతోపాటు చాలా జిల్లాల్లోను పెరుగుతున్న మలేరియా ఉధృతిని సూచిస్తోంది. ఒకవైపు గోరువెచ్చని వాతావరణం, చీకటి పడుతున్న కొలది కొద్దికిద్దిగా చల్లదనం పెరుగుతూ, రాత్రి 10 గంటలయ్యేసరికి పూర్తి చలిపరిస్థితి కలగడంతో ఫ్యానులు లేకుండా నిద్రిస్తుండడం వలన దోమలు విజృంభించే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివలన మలేరియా తదితర జ్వరగ్రస్తులు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకై ఈ ప్రత్యేక కథనాన్ని ప్రభాతవార్త మీముందుంచుతుంది.

**మలేరియా వ్యాప్తి :** మలేరియా దోమలద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ అహారంకోసం తాము నిశిస్తున్న ఇళ్ళలోని మనుషులుపైనే అధారపడతాయి. ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోవాలు ఏకకణజీవులు. కాని వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేస్తున్నాయి.

**మలేరియాలలో ముఖ్యమైనవి:** మలేరియాలో ముఖ్యమైనవి అరు రకాలుగా చెప్పవచ్చు. అవి. 1. ప్లాస్మోడియం పాల్సిఫారం 2. ప్లాస్మోడియం వైవాక్స్ 3. ప్లాస్మోడియం మలేరియై 4. ప్లాస్మోడియం ఒవేల్ 5. ప్లాస్మోడియం సెమీఒవేల్ 6. ప్లాస్మోడియం నోవెస్లీ. వీటిలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం పాల్సిఫారం ఎక్కువమంది ప్రజలకు సోకుతాయి. వీటిలో ప్లాస్మోడియం పాల్సిఫారం అన్నిటికంటే ప్రాణాంతకమైనదిగా వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు.

**మలేరియా చరిత్ర ఏమిటి :** 50వేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టిపీడిస్తోన్నట్లుగా చరిత్రలు చెబుతున్నాయి. క్రీ.పూ 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియాలింటి జ్వరాలు వచ్చినట్లుగా అధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు మల అరియ అనే ఇటాలియన్ పదాలనుండి పుట్టినట్లుగా తెలుస్తుంది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్ధం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండడంవల్ల ఈజ్వరాన్ని మార్స్‌ఫీవర్(చిత్తడి జ్వరం) అనికూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ అల్ఫోన్స్ లావెరన్ అల్జీరియాలో పనిచేస్తున్నపుడు ఎర్రరక్త కణాలలో పరాన్నజీవులను కనుగొన్నాడు. ఈపరాన్నజీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. ఈపరాన్నజీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్చేయఫవా మరియు ఎంజల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తర్వాత సంవత్సరానికి కార్లోసి ఫిన్లే అనే క్యూబా డాక్టరు ఈపరాన్నజీవులు దోమలద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు. 1898లో సర్‌రోనాల్డ్‌రోస్ భారతదేశంలో పరిశోధన చేస్తున్నపుడు దానిని నిరూపించాడు. అందుకుగాను అతనికి 1902లో నోబెల్‌బహుమతి లభించింది.

**మలేరియా ఎలాసోకుతుంది:** మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటువలన జరుగుతుంది. తన జీవిత చక్రాన్ని పూర్తిచేసుకోవడం కోసం మలేరియా పరాన్నజీవికి మనుషులు అవసరం మనిషికి కుట్టినపుడు లాలాజలాన్ని వదులుతుంది. అలాలాజలంలో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. అక్కడనుండి అవి మీరోజాయిట్స్‌గా కాలేయం, ఎర్రరక్త కణాలలో పరిణితి చెందుతాయి. ఇలా పరిణితి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలో అడదోమలువల్ల మాత్రమే మనుషులకు వ్యాధిసోకుతుంది. ఇతరమార్గాలవల్ల ద్వారాకూడా ఈవ్యాధి సోకవచ్చు.

**ఈ పరాన్నజీవులు మనుషులలో ఎలా బ్రతుకుతాయి:** మనుషులలోకి వచ్చిన ప్లాస్మోడియాన్ని స్పోరోజోయైట్స్ అని పిలుస్తారు. మనుషులలోకి ప్రవేశించిన వెంటనే ఇవి కాలేయంలోకి వెళ్ళి అక్కడ తమ సంతతిని వృద్ధిపరుచుకుంటాయి. అప్పుడే అవి మెరోజోయైట్ దశకు చేరుకుంటాయి. మెరోజోయైట్స్ దశలో ఉన్న ప్లాస్మోడియం ఎర్ర రక్తకణాలలో చేరుతాయి. అక్కడ మరలా మరిన్ని మెరోజోయైట్స్‌ని సృష్టిస్తాయి. వాటి సంతతి అలా పెరిగిపోయి ఎర్రరక్తకణాలలో ఏమాత్రం ఇమడలేక వాటిని బద్దలు చేసుకుని బయటకు వచ్చేస్తాయి. సరిగ్గా ఈదశలోనే వ్యాధిసోకిన మనిషి బాగా నీరసంగా కనిపిస్తాడు. జ్వరంకూడా వస్తుంది. ఇలా కొన్నిరోజులు పాటు జరుగుతూఉంటుంది. దీనిని పరోక్షిసం అని అంటారు అనగా హఠాత్తుగా జరిగే దాడి. అయితే పైన చెప్పిన ప్లాస్మోడియంలలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం ఒవేల్ కాలేయంలో ఎక్కువసేపు ఉంటాయి. అవి కాలేయంలో ఉన్నంతసేపు మనిషి బాగానే కనిపిస్తాడు. కానీ లోపల అవి వాటి సంతతిని వృద్ధి చేసుకుంటాయి. దీనిని నిద్రాణదశ అని అనుకోవచ్చు. కొన్ని వారాలు లేదా నెలల తర్వాత ప్లాస్మోడియం కాలేయం నుండి మెల్లగా రక్తంలోనికి ప్రవేశిస్తుంది. అసమయంలోనే మనిషికి జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. ప్లాస్మోడియం పాల్సిపారం అన్నింటికన్నా భయంకరమైన మలేరియా. ఇది రక్తంలో వ్యాప్తి చెందటంవలన మనిషి అరోగ్యము మరింత క్షీణిస్తోంది. అంతేకాదు దీనివలన ఎర్రరక్త కణాలు బంకగా తయారయ్యి రక్తకణాలకు అడ్డుపడతాయి. దీనివలన ఇరతఅంగాలు దెబ్బతినే అవకాశం ఉంది.

**మలేరియాను ఏవిధంగా గుర్తించవచ్చు:** మలేరియా సోకిన 10 నుండి 30 రోజులలో జ్వరం రావచ్చు. అతరువాత ఇంకో వారం రోజులకిగాని వ్యాధి లక్షణాలు కనిపించవు. ఎక్కువమందికి 10 నుండి 30 రోజులలో జ్వరం ఒస్తుంది. మలేరియా సోకినప్పుడు జ్వరం హఠాత్తుగా వస్తుంది. జలుబు చేసిందేమోనన్న అపోహాను కలుగజేస్తుంది. కీళ్ళ నొప్పులు, తలనొప్పి, వాంతులు, ఓపిక లేకపోవడం లేక మగతగా అనిపించడం, రక్తహీనత, చర్మం పచ్చగా మారడం, దగ్గు, కాలేయం పెరగడం, అతిగా చెమట పట్టడం, అతిగా చలి అనిపించడం, కోమాలోకి వెళ్ళిపోవడం పేర్కొనవచ్చు.

**వ్యాధి నివారణకు మనం ఏమిచేయాలి:** మలేరియా సోకినట్లుగా అనుమానం వస్తే ముందుగా దగ్గరలో ఉన్న వైద్యసిబ్బందిని సంప్రదించి రక్తపూత పరీక్షలు చేయించాలి. అప్పటివరకు సాధ్యమైనంతవరకు మందులు వాడకుండా జాగ్రత్త పడాలి. మందులు వాడినట్లయితే మలేరియా వ్యాప్తికి కారకమైన క్రిమి మందుల ప్రభావం వలన ముక్కలు అయిపోవడంతో, రక్తపూత పరీక్షలో అది ఏక్రిమో పొల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. దోమలు మనల్ని కాటువేయకుండా దోమతెరలు వాడడం, ఇంటిలోను, ఇంటిముందు మురుగునీరు ఉండకుండా చూసుకోవడం, వైద్యసిబ్బంది ఐఆర్ఎస్ స్రేయింగ్‌కు వచ్చినపుడు మన ఇంటిలోను, ఇంటి పరిసరాలలోను తప్పనిసరిగా స్ప్రేయింగ్ చేయించుకోవడం చేయాలి.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎఫ్‌టిఈ సిబ్బంది



మాడుగుల, ఆగస్టు 12, ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం శుభవార్త తెలపడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. వారి మూల వేతనానికి 23 శాతం పెంచుతూ పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఉత్తర్వులు శనివారం వెలువడ్డాయి. దీంతో జీతాల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,569 మంది సిబ్బందికి లబ్ధి చేకూరడం పట్ల తారువలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి, శాఖ పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడుని అభినందించి సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా నుండి కన్వీనర్ ఎస్.శ్రీనివాసరావు, డిపిఎం ఎస్.ఎస్.రత్నప్రభ, ఎపిఎంలు బి.చంద్రకళ, బిడి.తిలక్, ఎస్.ప్రభాకర్, సినిలు డి.నాని, పి.సత్యనారాయణ, టి.రమేష్, ఎమ్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయడం మహాభాగ్యం



మాధవధార, ఆగస్టు 12, ప్రభాతవార్త

సమాజంలో సామాన్య జనానీకానికి నిస్వార్థంగా సేవలనందించడమే నేటి మహాభాగ్యంగా భావించి తమవంతు సహాయ సహకారాలతో చేయూత నివ్వాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ జన్ శిక్షణ్ సంస్థాన్ చైర్మన్ సి.అచ్యుత రామరాజు పిలుపునిచ్చారు. తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె సంస్మృతి సదన్‌లో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ నిర్వహించిన మాస్టర్ ఇ.కె 98వ జయంతి ఉత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మిక, సేవా మార్గాన్ని, మానవతా విలువలను తానాచరించి నేడు భౌగోళికంగా వేలాది మందికి మార్గదర్శకులయ్యారని ఆయన ప్రస్తుతించారు. సభకు అధ్యక్షత వహించిన జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ ఇంతవరకు సంస్మృతి సదన్‌లో 1620 మంది మహిళలకు వృత్తివిద్యలో ఉచితంగా శిక్షణ మివ్వడం జరిగిందన్నారు. సామాన్య జనుల సేవ, ఆధ్యాత్మిక జీవన విధానానికి తమ సంస్థ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో చార్టర్డ్ అకౌంటెంట్, లెబన్ షిప్స్ నిర్వాహకులు పి.రామకృష్ణ, బాలభాను విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.శుభశ్రీ కూడా ప్రసంగించారు. టైలరింగ్ కోర్సులో 22 మంది మహిళలకు ధృవపత్రాలను, కొందరికి కుట్టు మిషన్లను అతిథులు అందించారు. ప్రముఖ హోమియో వైద్యులు డా.అజ్జరపు సుబ్బలక్ష్మి, డా.వి.కృష్ణ ప్రసన్న, దాట్ల రాధ, సిహెచ్. శ్రీనివాసరాజు తదితరులు ఈ ఉత్సవ సభలో పాల్గొన్నారు. సంస్థ డైరెక్టర్ బి.ఉషారాణి వందన సమర్పణ చేశారు.

## సీతంలో ఘనంగా జరిగిన జాతీయ లైబ్రేరియన్స్ దినోత్సవం



మధురవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ లైబ్రేరియన్స్ దినోత్సవం, అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరిగాయి. లైబ్రరీ, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, హెచ్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పలువురు లైబ్రేరియన్స్, సీతమ్‌లోని విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రరీ సైన్స్ పితామహుడు పద్మశ్రీ డా.ఎస్.ఆర్. రంగనాథన్ లైబ్రరీ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మ దినమును ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జాతీయ లైబ్రేరియన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.జి.ప్రభాకర్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ యువత ఎలా ఉండాలి, వారి ఆలోచనా తీరు ఎలా మెరుగు పరుచుకోవాలని, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని, వారు భవిష్యత్తులో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలని, గ్రంథాలయ గొప్పతనాన్ని, పుస్తకం గొప్పతనాన్ని, వివరిస్తూ ఉపన్యాసం ఇచ్చారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సామాజిక బాధ్యత, వారికి సంబంధించిన సాంస్కృతిక, చట్టపరమైన సమస్యలపై యువకుల అవగాహన కల్పించడమే ఈ జాతీయ యువజన దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఒక లైబ్రరీ విజ్ఞానానికి ఆలయమని, జ్ఞానం సంరక్షించ బడుతున్న ప్రదేశమని, కొత్త ఆలోచనలతో జ్ఞానం విస్తరిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ యువజన, గ్రంథాలయ దినోత్సవంలో భాగంగా కళాశాల విద్యార్థులకు జామ్ సెషన్, టగ్ ఆఫ్ వార్, చెస్, వృక్షా సనం మొదలైన పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందుకేశారు. ఇటువంటి ఆసక్తి కరమైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందుకుగాను సత్య విద్యా సంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి అభినందనలు సందేశాలు తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలను సాధించిన ఎస్.పల్లవి, బి.హారిక

## విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అభినందనలు



మధురవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని ఎస్.పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్, కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలను, వెండి పతకాలను సాధించినందుకు గాను, కొండ వెలగాడకు చెందిన బి.హారిక కామన్ వెల్త్‌లో బంగారు పతకం, ఏషియన్స్‌లో కాంస్య పతకం సాధించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోచ్ చల్లా రాముడు, పల్లవిని, హారికను అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలను సాధించినందుకు గాను అభినందించారు. మంత్రి పల్లవి, హారిక ఈ పతకాలను సాధించడానికి ఎంతో అంకిత భావంతో సాధన చేసి తమ లక్ష్యం పైనే దృష్టి పెట్టడం వల్లనే ఇంతటి విజయాన్ని సాధించ గలిగారని అన్నారు. విద్యార్థులు ఇటువంటి వారిని చూసి స్ఫూర్తిని పొందాలని కోరారు. విద్యార్థులు ఈ దశలోనే ఏదైనా సాధించగలరని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించినందుకు అభినందనలు తెలియ చేస్తూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో పతకాలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకు రావాలని కోరారు.

## రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ప్రతీఒక్కరికి కల్పించాలి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ప్రతీ ఒక్కరికి కల్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు కోరారు. శనివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. రాష్ట్రంలో ఓట్ల సర్వే వేగవంతంగా సాగడం లేదన్నారు. బతికి ఉన్న వారి ఓట్లను సైతం తొలగిస్తున్నారన్నారు. ఓటర్ల సర్వేకు కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు సమీపిస్తుందన్నారు. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 2లక్షల 11వేల ఓట్లు ఉంటే ఇప్పటి వరకు 57336 ఓట్లు మాత్రమే సర్వే చేశారని, కేవలం 27 శాతం మాత్రమే పూర్తయిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని గొలుగొండ మండలంలో 41552 ఓట్ల వుండగా ఇప్పటి వరకు 8500 ఓట్లను సర్వే చేశారన్నారు. నాతవరం మండలంలో 51648 ఓట్లు వుండగా 23236 ఓట్లను సర్వే చేశారని, అలాగే మాకవరపాలెం మండలంలో 46488 ఓట్లు ఉండగా 9600 ఓట్లను సర్వే చేశారని, నర్సీపట్నం మండలం 23565 ఓట్లు ఉండగా కేవలం 3900 ఓట్లను మాత్రమే సర్వే చేశారన్నారు. అలాగే నర్సీపట్నం టౌన్ 47958 ఓట్లు ఉండగా 12600 ఓట్లు మాత్రమే సర్వే చేశారన్నారు. అలాగే బ్లీ వారీగా చూస్తే మల్లంపేట గ్రామం బూత్ నెంబరు 21లో 771 ఓట్లకు 10 ఓట్లు మాత్రమే సర్వే చేశారని. ఇక్కడ బూత్ లెవల్ ఆఫీసర్ రాజు అనే వ్యక్తి 21 రోజులకు కేవలం 10 ఓట్లు మాత్రమే సర్వే చేశారని, ఆతనిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. చీడిగుమ్మల బూజ్ నెంబరు 42లో 804 ఓట్లకు గాను బూత్ లెవల్ ఆఫీసర్ రామకృష్ణ ఇప్పటికి 14 ఓట్లు మాత్రమే సర్వే చేశారన్నారని, చోద్యం బూత్ నెంబరు 48లో 745 ఓట్లు ఉంటే బూత్ లెవల్ ఆఫీసర్ చిరంజీవి కేవలం 25 ఓట్లు మాత్రమే సర్వే చేశారన్నారు. అమలాపురం బూత్ నెంబరు 121లో 966 ఓట్లు ఉంటే బూత్ లెవల్ ఆఫీసర్ దేవి 64 ఓట్లు మాత్రమే సర్వే చేశారన్నారు. మెట్టపాలెం బూత్ నెంబరు. 14లో 950 ఓట్లకు గాను బూత్ లెవల్ ఆఫీసర్ సందీప్ కేవలం 68 ఓట్లు మాత్రమే సర్వే చేశారన్నారు. వేములపూడి బూత్ నెంబరు 130లో 907 ఓట్లకు గాను బూత్ లెవల్ ఆఫీసర్ సోములమ్మ కేవలం 38 ఓట్లను మాత్రమే సర్వే చేశారని చెప్పారు. వేములపూడి బూత్ నెంబరు 181లో 1155 ఓట్లు గాను బూత్ లెవల్ ఆఫీసర్ దుర్గ కేవలం 47 ఓట్లను సర్వే చేయడం జరిగిందన్నారు. గంగవరం బూత్ నెంబరు 207లో622 ఓట్ల గాను బూత్ లెవల్ ఆఫీసర్ వెంకటసత్యమూర్తి 48 ఓట్లను మాత్రమే సర్వే చేశారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బూత్ లెవెల్ ఆఫీసర్లపై చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన కోరారు.

## గంజాయి, మద్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన



నర్సీపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆదిత్య జూనియర్ కళాశాల వద్ద అంతర్జాతీయ యూత్ డే సందర్భంగా శనివారం నర్సీపట్నం సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువతకు, కళాశాల విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో యువత గంజాయి, మద్యం, హెచ్ఐవి వంటి వాటిపై కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఐసిఆర్ఏ కౌన్సిలర్ గణపతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత గంజాయి, మద్యంకు దూరంగా ఉండాలన్నారు. అటువంటి వాటి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామకోగారావుతో పాటు సమిధ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేదంపై వాకర్స్ క్లబ్ సభ్యులు ర్యాలీ



నర్సీపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిషేధించండి... పర్యావరణాన్ని కాపాడండి... అంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ నిషేదించడానికి సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ నిషేదాన్ని కొనసాగేలా చూడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అత్యవసరంగా బిఎల్వోలతో తహశీల్దార్ సమావేశం



యలమంచిలి, ఆగస్టు 12, ప్రభాతవార్త

యలమంచిలి తహశీల్దార్ కార్యాలయంలో అత్యవసరంగా బిఎల్వోలతో తహశీల్దార్ రాణి అమ్మాజీ డిప్యూటీ తహశీల్దార్ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం యలమంచిలి పట్టణంలో నెహ్రూ నగర్ సచివాలయంలో కలెక్టర్ పర్యటించినప్పుడు ఓటర్ నమోదు ప్రక్రియపై బిఎల్ఓలను కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎల్ఓలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం లేదనేది అర్థమవుతుందని ఇదేనా పనితీరంటూ రెవెన్యూ అధికారులను, ఎలక్ట్రోల అధికారులను నిలదీశారు. దీనిపై పూర్తిస్థాయిలో బిఎల్వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. వెంటనే తహశీల్దార్ రాణి అమ్మాజీ కార్యాలయంలో బిఎల్ఓలకు ఓటర్ నమోదు ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీకి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనలను నిరసిస్తూ శనివారం అరకులోయలో క్రైస్తవ ఐక్యవేదిక, పాస్టర్ ఫెలోషిప్ నేతృత్వంలో క్రైస్తవ సంఘాలు నిర్వహించిన శాంతి ర్యాలీకి స్థానిక శాసనసభ్యులు తన సంఘీభావం తెలియజేసి, శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలు తనకు చాలా బాధ కలిగించాయన్నారు. ఒక గిరిజనుడుగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నానని, ప్రతి భారతీయుడు ఈ సంఘటనలను ఖండించాలన్నారు. దేశ ప్రధాని స్పందించి మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెల కొల్పేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. కాగా శాంతి ర్యాలీలో స్టాప్ వైలెన్స్, సేవ్ మణిపూర్, మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెల కొల్పాలని, అక్కడి ప్రజలకు పునరావాసాలు కల్పించాలని, హక్కులు గౌరవిద్దాం, భారతీయ క్రైస్తవ్యం వర్ధిల్లాలి, మణిపూర్ స్త్రీలపై అఘాయిలను ఆపండి తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ ఐక్యవేదిక, పాస్టర్ ఫెలోషిప్, ఇతర క్రైస్తవ సంఘాల నాయకులు బురిడీ ఆనంద్ రావు, రావుపల్లి రవి, సిహెచ్ డేవిడ్, ఓ.బాబూరావు, వి.ప్రభుదాసు, సంజీవ్ కుమార్, కెవిస్ బాబురావు, విజయ్‌కుమార్ డానియల్, ఎం.జేసుదాసు, బురిడీ ప్రకాష్, జేసుదాసు, సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపల్ కే.రాజేశ్వరి, వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిహెచ్ఆర్‌సి జిల్లా అధ్యక్షులు, హెచ్ఆర్‌ఏసిపి నాయకులు, ఆదివాసి పరిరక్షణ సమితి, డిఎల్ఓ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో గడపగడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు ఘన స్వాగతం



అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోరుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అరకులోయలో విజయవంతంగా కొనసాగుతుంది. దీనిలో భాగంగా గడపగడపకు కార్యక్రమంలో దృఢ సంకల్పంతో గిరిజన సంక్షేమ ధ్యేయంగా పాల్గొని మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి అక్కడి ప్రతి గడపను సందర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకుని, సమస్యలు పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం పొందిన స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు నియోజకవర్గంలో అడుగడుగునా ఘన స్వాగతం లభిస్తోంది. శనివారం అరకులోయ మండల కేంద్రంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు స్థానిక కొండవీధి ప్రజలు పూలదండలవేసి ఘన స్వాగతం పలికారు. వైసిపి హయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు నేరుగా తమకు అందుతున్నాయని తామంతా ఎంతో ఆనందంగా ఉన్నామని, రాబోయే ఎన్నికలలో తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, అరకులోయ ఎమ్మెల్యేగా చెట్టి పాల్గుణ విజయం సాధించాలని ఈ సందర్భంగా కొండవీధి ప్రజలు ఆనందంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి అరకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కిలో రాజా రమేష్ బోస్, జెసిఎస్ మండల ఇన్చార్జి పట్టాసి సంపత్ కుమార్, ఉప ఎంపీపీ కిల్లో రామన్న, వైసీపీ నాయకులు ముఖి సాంబయ్య, శెట్టి వెంకటరావు, వార్డు సభ్యులు ఎల్‌బి కిరణ్ కుమార్, శివ పాల్గొన్నారు.

## చిన్న తీనార్లలో టిడిపి మహాశక్తి కార్యక్రమం



నక్కపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

భవిష్యత్‌కు గ్యారంటీ పేరిట తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మ్యానిఫెస్టోలోని భాగంగా మహాశక్తి పథకాలు ప్రచార కార్యక్రమంను నక్కపల్లి మండలం చిన్న తీనార్లగ్రామంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత పాల్గొని టిడిపి మేనిఫెస్టోను వివరించారు. ఈకార్యక్రమానికి తరలివచ్చిన మహిళలు మండల నాయకులతో కలిసి గ్రామంలో టిడిపి మేనిఫెస్టో పథకాలు ప్రచారం చేశారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ మహిళలతో కలిసి పథకాలు వివరించారు. గ్రామ మహిళలు హారతులు ఇస్తూ అనితకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు లాలం కాశీనాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు, గోశల చిన్న తాతరావు, రామకుమారి, గరిగిన నూకరాజు, నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు

భీమునిపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం సింహాచలం సచివాలయం కోడ్ 21086529 012-08-2023 శనివారం పోస్ట్ ఆఫీస్, మధ్య వీధి, రాజవీధి పర్యటనలో భాగంగా 600 ఇళ్ళు గడప గడపకు తిరిగి నాలుగేళ్ళు నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు కోసం మహిళలకు వివరించడం జరిగింది. ముందుగా పోస్ట్ ఆఫీస్, మజ్జి వీధి, కాపు వీధులలో కాలువలు, సి.సి.రోడ్లు కొరకు రూ.75.25 లక్షలతో అభివృద్ధి పనులుకు శంకుస్థాపన చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా అవంతి దృష్టిలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచాలని, ఓపెన్ డ్రైనేజీ వలన ప్రమాదలు జరుగుతున్నాయని వాటిపై పలకలు వెయ్యవలసిందిగా, పలు చోట్ల స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చెయ్యమని, ఇళ్ళ పట్టాల సమస్యలు, రోడ్డు ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడం వాటిని తొలగించాలని, అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 98వార్డు ప్రభుత్వ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వీరబాబుకే ఉపమాక సర్పంచ్ బాధ్యతలు : డీపీఓ ఆదేశాలు



నక్కపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక సర్పంచ్ గొనగాలి అప్పలనర్స రాజీనామా చేయడంతో ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబుకు పంచాయితీ బాధ్యతలు అప్పగిస్తూ డీపీఓ శిరీషా రాణి ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పంచాయితీ సర్పంచ్‌గా వీరబాబు వ్యవహరిస్తారని డీపీవో ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయితీల ఉప ఎన్నికల్లో ఉపమాక పేరు లేకపోవడంతో వీరబాబుకే సర్పంచ్ అధికారులు లభించినట్లయ్యింది. ఈ పంచాయితీకి సంబంధించి చెక్ పవర్ ఈవో పిఆర్‌డికి సర్పంచ్‌కి కలిపి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.





**మండలంలోని పలు గ్రామాల్లో పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మీ ఆధ్వర్యంలో తహశీల్దార్ అంబేద్కర్ పర్యవేక్షణలో ఓటర్ నమోదు జాబితాల పరిశీలన, ఇంటింటి సర్వే కార్యక్రమాల్లో నిమగ్నమైన మండల స్థాయి అధికారులు, ఉప తహశీల్దార్ నీరజ, ఎండిఓ శ్రీనివాసరావు, పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## టిడిపి రాష్ట్ర మహిళా నేతను అడ్డుకున్న పోలీసులు....

### టోల్ ప్లాజా వద్ద టీడీపీ ఆందోళన... అనిత అరెస్టు





నక్కపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద టి.డి.పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ శాసనసభ్యులు వంగలపూడి అనిత కారును శనివారం మధ్యాహ్నం పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో ఇది అన్యాయం అంటూ టిడిపి కార్యకర్తలు అనితకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. వంగలపూడి అనిత పాయకరావుపేట వస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ఎక్కడ పాయకరావుపేట శాసనసభ్యులు చేపట్టే పాయకరావుపేట రహదారి శంకుస్థాపన కార్యక్రమం అడ్డుకుంటారు. అనే నేపథ్యంలో మార్గమధ్యంలో ఆమె నివారించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో పోలీసులకు కార్యకర్తలకు కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. పాయకరావుపేట పార్టీ ఆఫీస్ మీటింగ్‌కు వెళ్తున్నానని ఇంతలో ఎందుకు భయం అని అనిత పోలీసులను నిలదీశారు. నా మీటింగ్‌కి వెళ్ళడానికి కూడా నాకు అవకాశం లేదా అని పోలీసులను ప్రశ్నించారు. అయినప్పటికీ మాట వినని పోలీసులు వెళ్లకుండా అనితను చుట్టుముట్టారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ తెదేపా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అంటూ టోల్ ప్లాజా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనిత పాత్రికేయులతో మాట్లాడారు. పాయకరావుపేటలో మా పార్టీ ఆఫీస్‌లో తెదేపా నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి వెళ్తుంటే సుమారు 2గం.ల పాటు పోలీస్ యంత్రాంగం మొత్తం నా కారుని అడ్డగించడం ఏంటని ఆవేదన వ్యక్తంచేశారు. పాయకరావుపేటలో ఎమ్మెల్యే బాబురావు శంకుస్థాపన చేస్తున్నారని దాని కారణంగా వెళ్లకూడదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పాయకరావుపేట ప్రధాన రహదారిని రూ.6 కోట్లతో విస్తరణ పనులు చేయాల్సి 36 మీటర్ల రోడ్డు వేయాల్సి ఉండగా దానిని కుదించి ఒక కోటి రూపాయలతో 7 మీటర్ల రోడ్డు వేసేందుకు స్థానిక ఎమ్మెల్యే చూస్తున్నారని కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా పరిస్థితిని వివరించామని అనిత చెప్పారు. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు ఎందుకు భయమని ప్రశ్నించారు. పోలీసుల జులుంను నా అరెస్ట్‌ను తెదేపా పార్టీ తరపున ఖండిస్తున్నామని అనిత అన్నారు. రేపటి నుండి పాయకరావుపేటలో ఎమ్మెల్యే బాబురావు ఎక్కడ మీటింగ్ పెడితే ప్రతిపక్ష నాయకులుగా మేము కూడా అక్కడే మీటింగ్ పెడతామని ఏ పోలీసులు వచ్చి అడ్డుకుంటారో చూస్తానని సవాల్ విసిరారు. అనంతరం నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పన్న ఆధ్వర్యంలో అనితను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి యలమంచిలి తరలించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో టిడిపి నాయకులు నియోజవర్గం నలుమూలల నుంచి చేరుకొని ఆందోళన చేపట్టారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు...

### 49వ వార్డులో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె.కె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీ-2 1086285 ఎన్‌జీజీవోస్ కాలనీ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 49వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావుతో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, స్కూల్‌కి వెళ్లి పిల్లలు దగ్గర నుండి 60సం.లు దాటిన వృద్ధులు వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నవరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ, నిబద్ధత, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో అందరం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు ఎన్.రవి కుమార్, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 49వ వార్డు నాయకులు ఆదిరెడ్డి శ్రీను, చంద్రశేఖర్, ఢిల్లీ రావు, ఆర్.చిన్నారావు, శకుంతల, సబ్బవరపు శ్రీను, కె.మంగ, ఎస్.కనక, భవాని శంకర్, పల్లా చైతన్య, పావని, ఈశ్వర రావు, సి.హెచ్.శ్రీను, మున్నా, బాబు, వినయ్, సీనియర్ నాయకులు కృష్ణారావు మాస్టర్, బోగవల్లి గోవింద్, షేఖ్ బాబ్జి, వసంతల అప్పారావు, వెంకటేష్, అశోక్, ఎన్‌జీజీవోస్ కోలని వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ పార్వతివైస్ ప్రెసిడెంట్ పి.బలరాం స్వామి, సెక్రెటరీ కె.రామచంద్ర రాజు, డైరెక్టర్లు ఎన్.సాంబశివరావు, రాజారావు, గుప్తా, స్వరూప్ జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, ఆర్పీ తదితరులు పాల్గొన్నారు.

## కాన్వెంట్ జంక్షన్‌లో బస్‌స్టాపు నిర్మించండి

### - ఎండకు... వానకు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

### - రోడ్లను ఆశ్రయించాల్సిన దుస్థితి



జ్ఞానాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

అధునాతన హంగులతో నగరంలో నిర్మితమవు తున్న నూతన బస్‌స్టాప్‌ను కాన్వెంట్ జంక్షన్‌లో నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. విశాఖ మహానగరంలో కాన్వెంట్ జంక్షన్ ప్రధాన కూడలిగా నిలుస్తుంది. నగరం నుంచి గాజువాక, పారిశ్రామిక ప్రాంతాలకు వెళ్ళాలంటే కాన్వెంట్ జంక్షన్ మీదుగా ప్రయాణాలు సాగించాలి. అలాగే కంచరపాలెం, ఐటిఐ జంక్షన్, మర్రిపాలెం, ఎన్ఎడి, గోపాలపట్నం, సింహాచలం, పెందుర్తి, కొత్తవలస ఇలా అనేక ప్రాంతాలకు వెళ్లాలంటే కాన్వెంట్ జంక్షన్ మీదుగా ప్రయాణించాల్సి ఉంది. రోజూ వందలాది ఆర్టీసి బస్సులు ఈ జంక్షన్ మీదుగా ప్రయాణాలు సాగిస్తున్నాయి. నేవల్‌డాక్‌యార్డు, సింధియా, హెచ్‌పిసిఎల్, కోరమండల్, పోర్టు ఇలా అనేక పారిశ్రామిక రంగాలకు రోజూ వేలాది మంది ఉద్యోగులు ఈ జంక్షన్‌ను అసరాగా చేసుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ జంక్షన్ మీదుగా వేలాది ఆటోలు, మిని ట్రాన్స్‌పోర్టు సర్వీసులు కూడా ప్రయాణాలు సాగిస్తున్నాయి. ఇంత పెద్ద కాన్వెంట్ జంక్షన్‌లో బస్‌స్టాపు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సింహాచలం, పెందుర్తి తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు బిఆర్టీస్ రహదారిపై వేసిన బస్టాపులలో నిలుస్తున్నాయి. గాజువాక, సింధియా తదితర ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణికులు రహదారినే ఆశ్రయిస్తున్నారు. జీవిఎంసి ప్రయాణికుల అవస్థలను గుర్తించాల్సి ఉంది. కాన్వెంట్ జంక్షన్ వద్ద చినుకు పడితే తడిసి ముద్దకావాల్సిందే, అలాగే ఎండకు మాడాల్సిందే. ఇటీవల నిర్మించిన భారీ వంతెన కొంత ఆశ్రయం కల్పిస్తున్నా ప్రయాణికులకు ఆసరా లేకుండా పోయింది. బస్సులు కూడా డ్రైవర్ల ఇష్టానుసారం నిలిపే పరిస్తితి నెలకొంది. ప్రయాణికులు పడుతున్న అవస్థలపై జీవిఎంసి అధికారులు తొందరగా కాన్వెంట్ జంక్షన్ వద్ద ఆధునీకరణ బస్‌స్టాపు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు

## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిలపరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు.

## ఏజెన్సీలో టోల్‌గేటు ఏర్పాటు ఇక వాహనాలు తోలు తీస్తారు

శృంగవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు (పాడేరు) ఏజెన్సీ జిల్లాలో టోల్‌గేటును ఏర్పాటు చేశారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో అనంతగిరి మండలం కాశీకపట్నం ప్రాంతంలో ఈ టోల్‌గేటును ఏర్పాటు చేశారు.ఇక ఇటు మైదాన ప్రాంతం నుంచి అటు ఏజెన్సీ ప్రాంతంలోకి వెళ్ళే మినీ భారీ వాహనాలకు టోల్ రుసుమును వసూలు చేస్తున్నారు. కారుకు 40 రూపాయలు, మినీ బస్సుకు 60 రూపాయలు, పెద్ద బస్సులు, లారీలకు వంద రూపాయలు చొప్పున నామమాత్రపు రుసుమును (టోల్) వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇక టోల్‌గేటు ఏర్పాటుకు కారణం విషయానికొస్తే టోల్‌గేటు ద్వారా వచ్చిన ఆదాయంను ఏజెన్సీలో కొంతమంది గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం అలాగే ఏజెన్సీలో కొని న్న పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే ఇటు అరుకు ఏజెన్సీ ప్రాంతం ఒకపక్క పర్యాటక కేంద్రం కావడంతో అరుకు ఏజెన్సీ ప్రాంతానికి విజయనగరం, విశాఖ తదితర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో నుంచి రోజూ పెద్ద ఎత్తున కార్లు, మినీ బస్సులు తదితర వాహనాలు రాకపోకలు సాగించడం అలాగే అటు ఏజెన్సీ ప్రాంతంలోని పలు ప్రదేశాలలో వారపు సంతలు జరగడం అటవీ ఉత్పత్తులను కొనుగోలు కోసం మైదాన ప్రాంతాల్లో నుంచి పెద్ద ఎత్తున వ్యాపారస్తులు పలు వాహనాపై అరుకు ఏజెన్సీ ప్రాంతంలోకి నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి. ఈ విధంగా టోల్‌గేటుకు భారీ స్థాయిలో ఆదాయం వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఏదిఏమైనా మైదాన ప్రాంతం నుంచి అరుకు ఏజెన్సీ ప్రాంతంలోకి వెళ్ళే పలు రకాల వాహనాల యజమానులకు టోల్‌గేటు వారు ఇక తోలు తీస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. టోల్ రుసుమును కట్టాల్సిందే మరి.

## గిరిజన శాలల్లోనే చదువులు... నిర్మాణానికి నోచుకోని బడి



మక్కువ, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఏడేళ్ళుగా స్థానిక గిరిజనులు ఏర్పాటు చేసుకున్న శాలలోనే చదువులు కొనసాగడం నిర్మించ తలపెట్టిన పాఠశాల భవనం గోతులకే పరిమితమైంది. ఇది మక్కువ మండలం మార్కొండపుట్టి పంచాయతీ కె.పెద్దవలస గ్రామం పరిస్థితి. కొన్ని సంవత్సరాలుగా పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లేకపోవడంతో అక్కడ నివసిస్తున్న వారి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన మండల నాయకులు గేదెల రిషివర్ధన్ ఇటీవల ఆ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమాలతో పాఠశాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటూ తిరుగుతున్నారు. కానీ ఈ గ్రామంలో కనీసం పాఠశాల లేక చెట్ల కింద పాఠాలు చెబుతున్నారు. అంటే మన రాష్ట్రం ఎంత దౌర్భాగ్యకర పరిస్థితుల్లో ఉందో ఇట్టే అవగతమవుతోందన్నారు. పాఠశాల నిర్మాణానికి పునాదులు తీసినప్పటికీ పనులు ఏ మాత్రం జరగడం లేదని అక్కడ పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు, అక్కడ నివసిస్తున్న ప్రజలు వాపోతున్నారు. అయినా మీ కంటికి కనబడటం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఒక డిప్యూటీ, గిరిజన శాఖ మంత్రి అయినటువంటి పీడిక రాజన్నదొర పంచాయతీ యి ఉండి కూడా ఈ గ్రామంలో కనీసం పాఠశాల లేకపోవడం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు. నాయకులు తక్షణమే స్పందించి ఈ గ్రామానిక పాఠశాల, అంగన్వాడీ నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించకపోతే త్వరలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామనని హెచ్చరించారు.

## అన్నపూర్ణదేవికి వందనాలు

శృంగవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త



అన్నపూర్ణదేవికి వందనాలు ఈ రోజు ఈ మాటలు అంటున్నది ఎవరో తెలుసా స్వయంగా నిరుపేదలు, శ్రామికులు, మరి ఇంతకీ అన్నపూర్ణదేవి ఎవరంటే ఇంకెవరూ ఆమె ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఎన్టీఆర్ అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేసి ఉచితంగా నిరుపేదలు, శ్రామికుల ఆకలి దప్పికను తీరుస్తున్నారు కోళ్ల లలితకుమారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ళ అప్పలనాయుడు జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలబాలాజీ రాంప్రసాద్ (దంపతులు) ఆధ్వర్యంలో ఎస .కోటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ప్రతీరోజూ సుమారు 300 మదికి పైగా నిరుపేదలు, శ్రామికులకు ఉచితంగా బోజనాలను అందిస్తున్నారు. ఈరోజు వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం మొత్తం మీద పేదలు ఆకలి కేకలతో అలమటించుకు పోతున్నారని అదే గత టీడీపీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్‌ల ద్వారా పేదలకు న్యాయం జరిగిందని ఈ సందర్భంగా కోళ్ల గుర్తుచేశారు.టీడీపీ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.మొత్తం మీద కోళ్ల అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేసి నిరుపేదలు, శ్రామికుల ఆకలి దప్పికను తీరుస్తూ ఈ రోజు ఆమె వందనాలు అందుకోవడం విశేషం.

## నూతన దర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణస్వీకారం



గరుగుబిల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలంలో తోటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం కలియుగ ప్రత్యక్ష దైవం ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానాలకు నూతన దర్మకర్తల మండలి సభ్యులు శనివారం అధిక శ్రావణ ఏకాదశి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, శత్రుచర్ల పరీక్షిత్ రాజు సమక్షంలో తోటపల్లి దేవస్థానం ఆలయ ప్రాంగణం నందు నూతన దర్మకర్తల మండలి చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దర్మకర్తలుగా బోను వాగ్దేవి, మర్రోంది నారాయణమ్మ, నందివాడ కనకమహాలక్ష్మి, కుసుమూరు సాగర్, బుడ్డేపు ఇందుమతి, గంట్యాడ సింహాచలం, పల్ల పాపమ్మ, గౌరీశంకర్‌పాత్రో, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా వి.వి. అప్పలచార్యులను ఆలయ కార్యనిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్, దర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు మరిశర్ల బాపూజీ నాయుడు, వివిధ మండల పరిధిలోగల అధ్యక్షుడు ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన దర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు స్వీకారం చేస్తూ కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పరీక్షిత్‌రాజు, దాతలు భక్తులు సహకారంతో ఆలయ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తామని ప్రమాణం చేశారు. కురుపాం జడ్పీటీసీ శెట్టి పద్మావతి, కురుపాం ఎంపిపి దనయ్య, పార్వతీపురం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ, తోటపల్లి గ్రామ పెద్దలు ఆలూ కన్నయ్య, డొల్లు పారినాయుడు, మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజయరావు, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కురుపాం జి.ఎల్.పురం మండలంలో గల ఎంపిపిలు, జడ్పీటీసీలు ఎంపిటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ద్విగ్విజయంగా పూర్తి చేసుకున్న గడపగడపకు : డిప్యూటీ సీఎం

సాలూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల వద్దకు నాయకులు అధికారులు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని వారికి మరింత మెరుగైన పాలన ఇవ్వడం కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదలు పెట్టారని పట్టణంలో ఉన్న 29 వార్డులు విజయవంతంగా ఈ కార్యక్రమం నిర్వహించామని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. శనివారం ఉదయం 29వ వార్డులో పాల్గొనడంతో మన ప్రభుత్వ కార్యక్రమం వైఎస్సార్‌పార్టీ శ్రేణులు నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆ వార్డు ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పూలదండలు బోకేలు అందించారు.అనంతరం రాజన్నదొర ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయా లేదో అని అలా ఈరి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ప్రజలకు ఇస్తున్న వివిధ పథకాలు వారికి వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ చైర్పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ,వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, పిట్టా వాసు, సచివాలయ సి డి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ఎదురుచూస్తున్న మొక్కజొన్న రైతన్నలు



పాచిపెంట, ఆగస్టు 12 ప్రభాతవార్త

వాణిజ్య పంటలైన మొక్కజొన్న నాటిన రైతన్నలకు, ఏదాది ప్రకృతి వైపరీత్యాల వల్ల సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు, ఆందోళన చెందుతున్నారు. మండలంలో అధికశాతం రైతన్నలు మొక్క జొన్నను సాగుపై ఆసక్తి కనబరిచి వేలాది రూపాయలు ఎకరానికి పెట్టుబడులు పెట్టి సాగు చేసినప్పటికీ ఏదాది మొక్కజొన్న రైతులకు ఆదా మొత్తంలో నష్టాలు చవిచూడాల్సి వస్తోందని రైతులు తెలిపారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం వల్ల నిరాశ నిస్పృహలు మిగిల్చింది. మండలంలో పాచిపెంట, కేసలి కొట్టుకిపెంట, మాతుమూరు, గురునాయుడుపేట, పాంచాలి, మోసూరు, విశ్వనాథపురం, కర్రివలస తదితర గ్రామాల్లో మొక్కజొన్న సాగు అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రకృతి కన్నెర్ర మిగిల్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## పాన్‌షాప్‌లో నిత్యం మద్యం...!

### చోద్యం చూస్తున్న ఎస్సీబీ అధికారులు



రాజాం, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాజాం పరిధిలో బొబ్బిలి రోడ్డులో ఉన్న ఈ దుకాణంలో నిత్యం మద్యం అమ్మకాలు జరుగు సాగుతున్నాయి. ఎక్సైజ్ సిబ్బంది మామూ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఈ దుకాణం పక్కనే గ్రంథాలయం ఉండటంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. తక్షణమే అలాంటి దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కురుపాం, ఆగస్టు 12 ప్రభాతవార్త



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉన్ననాడే అభివృద్ధి చెందుతారని ట్రైల్‌రైట్స్ పోరం (టిఆర్ఎఫ్) ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షులు ఐ.రామకృష్ణ అన్నారు. శనివారం కురుపాం మండలం నీలకంఠరాజపురం గ్రామంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ట్రైబల్ రైట్స్ ఫోరం ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఈ భారతదేశంలో ఆర్థిక అభివృద్ధిగాని విద్యాభివృద్ధిగాని ప్రపంచంలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలంటే అది యువకుల చేతిలో ఉందని అన్నారు,. ఈ సమాజంలో ఉన్నటువంటి యువతీ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకూడదని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ కూడా ఉన్నతమైన స్థానాలకు ఎదగాని మంచి చదువు చదువుతూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో యువకులు విద్యక్తి దూరమైన చెడు అలవాట్లలోను అయ్యి, తప్పుడు పనులు కచేస్తూ జైలు పాలు అవ్వడానికి ప్రదాన కారణం అవుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న యువకులు కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి స్కిల్ డెవలప్‌మెంటు పొగ్రామ్స్ ద్వారా వాళ్లని ఆర్థిక అభివృద్ధి చెందేటట్లు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మినక వసంత, ప్రవీణ్, బన్నీ పాల్గొన్నారు.

## గ్రామంలో శాంతికరమైన వాతావరణం నెలకొనాలి!



రామభద్రపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలంలోని రొంపిల్లి గ్రామంలో వార్డ్‌మెంబర్ ఎన్నిక భూత్‌ను పరిశీలించుటకు బొబ్బిలి రూరల్ సి.ఐ తిరుమలరావు సందర్శించారు. ఈయనతోపాటు సబ్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాయుడు పల్గొన్నారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ బవిరెడ్డి శంకరరావుతో వార్డు ఓటర్లతో సమావేశం ఏర్పాటు చేసి శాంతియుతమైన ఎన్నిక జరిపించాలని గ్రామానిఇక మంచిపేరు తేవాలని సూచించారు.


## డీవీఎల్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త



భవానినగర్‌లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర వీరుల వివిధ నమూనా వస్త్రధారణ పోటీలు జరిగాయి. కిండర్ గార్డెన్ విద్యార్థులు వివిధ రకాల స్వాతంత్ర్య సమర వీరుల వేషధారణలతో అందరినీ అలరించారు. నేటి తరానికి స్వాతంత్ర్య అమరవీరుల గొప్పతనాన్ని తెలియజేశారు. డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్ ప్రిన్సిపల్ ఖండిపల్లి రమేష్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఖండిపల్లి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాన్ని గుర్తిస్తూ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విద్యార్థినీ విద్యార్థులకు ఆయన సూచించారు. కిండర్ గార్డెన్ విద్యార్థులు జాతీయ చిహ్నాలు, స్వాతంత్ర్య వీరుల వేషధారణలు, దేశభక్తి గీతాలతో నృత్య ప్రదర్శన చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో ఏనుగులు



కురుపాం, ఆగస్టు 12 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో రోజుకొక గ్రామానకి గజరాజులు చేరి పంటలు ధ్వంసం చేస్తున్నాయి. దీంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం కురుపాం మండలం, కురుపాం మేజర్ గ్రామ పంచాయతీలలో గల పూతికవలస, సీతంపేట గ్రామాల మధ్య ఏనుగులు గుంపు రావటంతో భయాందోళనలు చెందుతున్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరం రాజుల రామచంద్రపురం

దత్తిరాజేరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ప్రజాప్రతినిధులు మారిన మా గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రదానంగా మెయిన్ రోడ్డు పాడై ఏన్నో సంవత్సరాలు కావస్తున్నా రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కనీసం కాలువలు లేక రోడ్డు పాడై గోతులతో ఉండటంతో రోడ్డు మీద నడాలంటేనే భయంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. గోతులలో నీరు చేరడంతో ఆ నీటలో దుమ్ము ధూళి దోమలు, ఇంటిలోకి చేరి దోమలు కరవడంతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు సోకుతున్నాయని వీటికి తోడు సీజనల్ వ్యాధులు అధికంగా ఉండటంతో ప్రజలు మంచాన బారిన పడక తప్పలేదన్నారు. ఆర్.అండ్.బి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని సర్పంచ్ బేత శ్రీదేవి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల దాటుతున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామం ఉందవని గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని కనీసం సిమ్మెంటు కాలువలు సిమ్మెంటు రోడ్లయిన ఎక్కడ వేయలేదని ప్రజలు మమ్మల్ని ఎలా నమ్ముతారని వైసిపి నాయకులు బేత రవి అంటున్నాడు. మా గ్రామ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య గడపగడపకి వచ్చేటప్పుడు ఆయన దృష్టికి సమస్యలు తీసుకెళ్ళామని మెయిన్ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి




పార్వతీపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త

ముందు మీ ఇంటిని చక్కదిద్దుకుని పక్కింటి పురాణాలు చూసుకోవాలని అలా కాకుండా జగన్ ప్రాపకం కోసం అడ్డదారి ఆరోపణలు చేయవద్దని అధికారం కట్టబెట్టిన ప్రజలు బాగోగులు, అభివృద్ధి కోసం దృష్టిసారిస్తే మంచిదని రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా వెలగబెట్టిన పుష్పశ్రీవాణి గురుపౌర్ణమి నియోజకవర్గం చేసింది ఏమీ లేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని తెదేపా పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి ఆక్షేపించారు. శనివారం తెదేపా పార్టీ కార్యాలయంలో మరో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్‌తో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీలోని గాని, అధినేత వద్ద గాని మహిళలకు ఏం అన్యాయం జరగలేదని అగౌరరం అంతకన్నా లేదని గురువిందగింజ తన కింద ఉన్న నలుపును చూడలేదన్న చందాన ముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు మహిళలకు ఇస్తున్న గౌరవ స్థాన ఏంతో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మొన్నటి చినమేరంగి సభలో జిల్లాకు చెందిన గిరిజన మంత్రి పీడికరాజన్న దొరకు కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని, మొన్న సమావేశంలో మరో మంత్రి విశ్వరూప్ స్థానం ఇవ్వకపోవడంతో కిందనే కూర్చొన్న విషయాన్ని చూడలేదని ప్రశ్నించారు. మారు మూల ప్రాంతానికి చెందిన నిజమైన నికార్సైన గిరిజన మహిళను గుర్తించి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించడంతో చంద్రబాబునాయుడుకి గిరిజనుల పట్ల ఉన్న విశ్వాసం నమ్మకం ఇచ్చే తెలుస్తుందని అదికాదని రాజకీయ పదం కోసం పుష్పశ్రీవాణి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి కుటుంబీకులకు మంత్రి బొత్స పరామర్శ


గజపతినగరం, ఆగస్టు 12 ప్రభాతవార్త



గజపతినగరంలో ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు స్వర్గీయ డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి కుటుంబీకులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం పరామర్శించారు.డాక్టర్ మూర్తి గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మంత్రి బొత్స శనివారం గజపతినగరం చేరుకుని డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి కుమార్తె డాక్టర్ వంశీపావని, అల్లుడు డాక్టర్ వెంకట్,కోడలు లక్ష్మి తదితరులతో మాట్లాడారు. వారిని ఓదార్చారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. డాక్టర్ బిఎస్ఆర్ మూర్తితో తనకు ఉన్న సాన్నిహిత్యం గురించి ఈ సందర్భంగా మంత్రి బొత్స గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య, జెపిటిసి గార తవుడు, ప్రభూజీ, నారాయణమూర్తి,బూడి వెంకటరావు,తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

### సతివాడలో విషాదం



నెల్లిమర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలంలోని సతివాడలో విషాద సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన పెందుర్తి సూర్యనారాయణ(55) తన పొలంలోని శనివారం ఉదయం వెళ్లి పత్తి పంటకు నీరు పెట్టేందుకు మోటారు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.వెంటనే కుటుంబీకులు నెల్లిమర్లలోని మిమ్స్ జనరల్ ఆసుపత్రికి తరలించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. కొద్ది సేపటికే ఆయన మృతి చెందాడు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సూర్యనారాయణ మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇంటి పెద్ద అకాల మరణం చెందడంతో కుటుంబీకులు, బంధువులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారయణ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కుటుంబీకులను ఓదార్చారు. కుటుంబీకుల ఫిర్యాదుతో నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## టీడీపీలో ధిక్కార స్వరం



పార్వతీపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త

నియోజకవర్గంలో టీడీపీ ఉనికిని చాటుతూ, పార్టీ బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పార్టీ బలోపేతానికి కష్టపడుతున్న తన కష్టాన్ని పార్టీ దినాయకుడు చంద్రబాబునాయుడు గుర్తించుకోవడంపై గర్బపు ఉదయభాను ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడుతున్న మా భవిష్యత్‌కి గ్యారంటీ ఇవ్వలేని చంద్రబాబునాయుడు ప్రజల భవిష్యత్‌కు ఏం గ్యారంటీ ఇస్తారని టీడీపీ అసంతృప్తి నేత ఉదయభాను అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పార్టీ టిక్కెట్టుని ఆశిస్తున్న ఆశావాహుల్లో తాను ఒకడినని అన్నారు. తాను గత కొన్నాళ్లుగా ప్రజలతో మమేకమై మండలాల్లో తిరుగుతూ పార్టీని బలపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృసి చేస్తున్న నాలాంటి చాలా మంది నాయకులు ఆర్థికంగా కూడా నష్టపోయారన్నారు. అటువంటిది నియోజకవర్గానికి కొత్త ఇన్‌చార్జిని నియమించేటప్పుడు కనీసం తనను కూడా సంప్రదించాలని సాంప్రదాయాన్ని చంద్రబాబు పాటించడం లేదని చాలాశ్చర్యం, బాధకరమన్నారు. కొత్త ఇన్‌చార్జిని తపాలా పోస్టులో తపాలా పంపించినట్లు పంపించడం ఎంతవరకు సబబు అని అన్నారు. ఇటువంటి సంఘటనలు ఎస్.సి, ఎస్.టి నియోజకవర్గాల వరకే జరగడం చాలా బాధకరమన్నారు. ఇదే చర్యలు బీసీ నియోజక వర్గంలో చేపట్టగలరా అన్నారు. డబ్బులు పెట్టేవ వ్యక్తికే పార్టీ టిక్కెట్టు అన్న సిద్ధాంతం ఉన్నప్పుడు ఈ నాలుగు ఐదు సంవత్సరాలు పార్టీకోసం కష్టపడేవారిని గుర్తించి ఉద్దేశంలేనప్పుడు పార్టీ ఆఫీసు మూసుకుని మాలాంటి వాళ్లు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేటట్లుచర్యలు తీసుకోవాలని అన్నారు. చంద్రబాబు నాయుడు విజనన్న వ్యక్తిని అలాగే ఏ పని చేయాలన్నా సర్వే నిర్వహించి ఆ తరువాత పనిని ఆచరణలో పెడతారని అటువంటిది ఏ సర్వే ఆదారంగా ప్రస్తుతం పార్వతీపురానికి ఇన్‌చార్జి నియమించారో చెప్పాలన్నారు. ఈ నిర్ణయం వల్ల పార్టీలో చాలా మంది నేతలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. పార్టీ ఇన్‌చార్జి తాను వ్యతిరేకించడం లేదని కానీ గత ఐదు సంవత్సరాల నుంచి స్థానికంగా ఉంటు ప్రజల్లో ఉన్న నాయకులపై సర్వే నిర్వహించి సర్వే ప్రకారం న్యాయం చేయాలన్నది తన అభ్యర్థన అన్నారు. అలాగే పాదయాత్ర చేస్తున్న ప్రతి నాయకుడు గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి,చంద్రబాబునాయుడు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారాన్ని చేపట్టారని, అలాగే ఇప్పుడు లోకేష్ కూడా పాదయాత్ర చేస్తూ ప్రజల అదరాబిమానాలు చోరగుంటున్నారని, కానీ పార్టీ ఇటువంటి తప్పులు చేసి అప్రతిష్టపాలు కాకూడదని తన ప్రయత్నమన్నారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు బాగా తెలిసిన వ్యక్తిగా తాను, ఏ పార్టీలోకి వెళ్ళబోవునని తాను ఈ పార్టీలో ఉంటూ తన కార్యక్రమాలను యధావిధిగా నిర్వహిస్తానని అన్నారు. చివరిగా చంద్రబాబునాయుడు తననిర్ణయంపై పునరాలోచన చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.

## రైతులకు చిరుధాన్యాల విస్తీర్ణం పెంచాలి : ఎంపిపి సూచన



లక్కవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త

అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం పురస్కరించుకుని మండలంలో చిరుధాన్యాల సాటు పెంచాలని ఎల్.మండల రైతులకు ఎంపిపి గేదెల శ్రీనివాసరావు సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో సలహమంలి అధ్యక్షుడు మధవరావు అధ్యక్షతన జరిగిన మండల వ్యవసాయ సలహ మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపిపి పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాల సాగుతో రైతులకు మంచి లాభం రావడంతో పాటు భూమికి పోషకాలు లభించి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ మండలంలో రేగ గ్రామంలో మిల్లెట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల చిరుధాన్యాల సాగు పెంచేందుకు రైతులు నడుం బిగించాలని ఈ ఏడాది 20 ఎకరాలలో రాగి పంట వేయాలని వ్యవసాయ అధికారులకు లక్ష్యంగా పెట్టుకున్నారని దీనికి రైతులు అందరూ సహకరించాలని రైతులు ఏ పంట వేసినా ఆర్‌బికె ద్వారా పంట నమోదు చేసుకోవాలని అప్పుడే ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు.వ్యవసాయశ్శాఖ ఏడిఏ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి 320 ఎకరాలలో పంట నమోదు చేయడం జరిగిందని 23 ఆర్‌బికె కేంద్రంలో 276 టన్నుల యూరియా 204టన్నుల డిఎపి సిద్దంగా ఉందని 567 కౌలు కార్డులు రెవెన్యూశాఖ ద్వారా అందించడం జరిగిందని మనమండలానికి ఒక పొలంబడి టార్గెట్‌గా ఇవ్వడం జరిగిందని ఎల్.కె.ఎస్‌పురంలో పొలంబడి నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ గాయత్రి, హర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రసందర్శన

గరుగుబిల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామంలోని ప్రకృతి అదిదేవ ప్రాంగణంలో శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన గొరడ, పెంగవ, రాయగడజమ్ము, వల్లాడ గ్రామాలకు చెందిన మా తోట జీవ రైతులకు క్షేత్రసందర్శన జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రెండవ రోజు ముగింపు సందర్భంగా మాట్లాడుతూ నాబార్డ్ ఆర్థిక సహకారంతో జట్టు సంస్థ పర్యవేక్షణలో 40 మంది రైతులచే పైలెట్ ప్రాజెక్టు నిర్వహించడం, భూ విస్తీర్ణాల్లో పండ్లతోటలలో పలు పంటలు, అంతర పంటలు, వేసేవిధానం, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, భూమిని సారవంతం చేసుకోవడానికి అవసరమైన సేంద్రీయ ఎరువులు ఆయన జీవామృతాలు, పంచగవ్య, వర్మీకంపోస్టు, కషాయాలు, ద్రావణాలు తదితర తయారు చేసే విధానం, ఉపయోగించే విధానం, రైతులచే ప్రాక్టికల్‌గా చేయిపించారు. జరిగినది, పని అనుభవం ద్వారా ఫలితాలు సాధించవచ్చనని వాతావరణ పరిస్థితులను ఉపయోగించుకుని తక్కువ పెట్టుబడతో ఎక్కువ దిగుబడులు సాధించేటట్లు ప్రతీ ఒక్కరూ ఆలోచింపజేసి విధంగా ముందుకు నడవాలని, మన కుటుంబాలు బాగపడమే కాకుండా ఇతరుల ఆరోగ్యాలు కూడా బాగుపరిచేవారు అవుతామని అందుకు తప్పనిసరిగా మొత్తం విస్తీర్ణంలో ఏడాది పొడవునా అనేక రకమై పంటలను అన్ని రోజులు ఉపయోగించుకోవడానికి ప్రణాళికలు తయారు చేసుకుని ఆచరించాలని, అనుభవించాలన్నారు. కార్యకర్తలు కూడా రైతులకు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది. జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ, జీవ కోఆర్డినేటర్ జి.ప్రబోద్, రైతులు, పి.నాగభూషణ్, జి.బంగారాజు, టి.బోజ్జయ్య,జి.మురళిమోహన్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తపాలా కార్యాలయంలో జాతీయ జెండాలు

మెంటాడ, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్రపోస్టు మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో జగన్నాథపురం పంచాయతీలో సర్పంచ్ అయిన బంకపల్లి ప్రసాద్ ఒక జాతీయ జెండా తీసుకుని 25 రూపాయలు కట్టడం జరిగింది. ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలని సదుద్దేశ్యంతో అన్ని తపాలా కార్యాలయంలో జాతీయ జెండా అందుబాటులో ఉందని గజపతినగరం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.సాయి కిశోర్ తెలియజేశారని పోస్టు శ్రీను చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా కావాల్సిన ప్రతి ఒక్కరూ ఆంధ్ర పోస్టల్ కార్యాలయంనకు వెళ్ళి 25 రూపాయలు రుసుము చెల్లించి జెండాను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## వెండి ఆభరణాల ప్రదర్శన

విజయనగరం టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త

మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో ఆగస్టు 12 నుంచి 20 వరకు వెండి ఆభరణాల ప్రదర్శన ప్రారంభమవుతుందని మేనేజ్‌మెంటు రెహమాన్, సురేష్‌కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రతి రూ.ఐదువేల వెండి అభరణాల కొనుగోలుపై 500రూపాయలు ప్రత్యేక తగ్గింపు, వెండి వస్తువులపై ప్రత్యేకమైన ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

మెంటాడ, ఆగస్టు 12 ప్రభాతవార్త

మంలంలోని పిట్టాడ గ్రామంలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి పిట్టాడ గ్రామానికి సుమారు ఒక వారం రోజుల క్రితం వచ్చి ఒక చెట్టు కింద పడుకుని, గ్రామస్తులు ఇస్తున్న బోజనం తినడానికి పెట్టినప్పటికీ, బహుశా అతని అనారోగ్యం కారణంగా తినలేక ఉన్నట్టు శుక్రవారం మాదృష్టికి రాగా, వెంటనే 108 అంబులెన్స్ విజయనగరం ఆసుపత్రికితరలించగా, ఆసుపత్రి నుంచి డాక్టర్ చనిపోయినట్లు ధృవీకరించారు. కాబట్టి సదరు వ్యక్తి ఎవరికైనా తెలిసిన 9121109460 నెంబర్‌కి తెలియజేయాలని కోరుతున్నారు.

## ఎస్టీకమీషన్ చైర్మన్ పదవీ స్వీకారం

### సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకు వెళతాను -ఎస్టీకమీషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు

విజయనగరం, ఆగస్టు12ప్రభాతవార్త

నేడు ఎస్టీకమీషన్ చైర్మన్‌గా పదవీ భాధ్యతలు డాక్టర్ డివిజి శంకరరావు స్వీరించారు. అనంతరం ఎస్టీ సంఘాల నాయకులు, అబిమానులు గిరిజనులు సమస్యలుపై వినతి పత్రాలు అందజేసారు. ఈసమస్యలుపై కమీషన్ వెంటనే స్పందిస్తుందనిఅన్నారు.ప్రతీ గిరిజన గ్రామాలను సందిర్శించి వవారియొక్క యోగక్షేమాలుపై దృష్టిపెడతానని అన్నారు.ఏసమస్యనైనా నేరుగా వచ్చికాని ఫోన్‌లో నన్ను సంప్రదించవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘాలు నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ బెల్టు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు

బొబ్బిలి, ఆగస్టు 12ప్రభాతవార్త

బొబ్బిలి గ్రీన్ బెల్టు స్వచ్ఛంద సంస్థ ఆథర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేసారు. శనివారం స్థానిక స్వామివారి వీధిలో 100మొక్కలు గ్రీన్‌బెల్టు అద్యక్షుడు ఎస్వి రమణమూర్తి ఆద్వర్యంలో మొక్కలు నాటారు.దీనికి తోడు సత్యనాయి బృందం కన్వీనర్‌లక్ష్మణరావు, ఈ సందర్బంగా మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రఘతికి మొట్లుఅన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు.

13-8 Pg 9cheli:Layout 1 1/1/02 6:43 AM Page 1



# వీటికి దూరంగా ఉంటే మంచిది !



మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే వీటిలో కొన్నిటిలో ఆస్పర్టేమ్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఇది క్యాన్సర్ కారకమని ప్రకటించనున్నట్లుగా కూడా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపు ఉబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.

**క్యాలరీల విషయంలో....** కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూదంటున్నారు నిపుణులు.

**సహజ సిద్ధమైనవే....** కృత్రిమ తీపి పదార్థాలు సహజ సిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి తక్కువ క్యాలరీలు ఉన్న తీపి పదార్థాల కోసం సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల కేవలం రుచి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉంటుంది. 3 నిపుణులకు సంప్రదించాలి..

అలాగే మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

**నీటి మోతాదు తగ్గకుండా...** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినన్ని నీళ్లు తీసుకోవడం తప్పనిసరి. అయితే కొంతమంది కృత్రిమ తీపి పదార్థాలు ఉన్న



పానీయాలు తీసుకున్నప్పుడు నీళ్లు తాగరు. కానీ, ఇలాంటప్పుడు కూడా నీళ్లు తాగాలంటున్నారు నిపుణులు. నీళ్లు శరీరంలోని మలినాలను తొలగించి డీహైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడతాయి. అయితే ఇంతకుముందు చెప్పుకున్నట్లు కృత్రిమ తీపి పదార్థాలు ఉండే పానీయాలు, పదార్థాలకు సాధ్యమైనంతవరకు దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు. ❑

# పేదలకు డబ్బు పాఠాలు చెబుతూ..

**నిరుపేదలు, వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. మరి, వాటిని ఎంతమంది ఉపయోగించుకుంటున్నారు? అసలు వాటివల్ల తమకు ప్రయోజనాలేంటి? వాటికెల దరఖాస్తు చేసుకోవాలి? ఈ విషయాల గురించి అందరికీ అవగాహన ఉందా అంటే.. నిస్సందేహంగా లేదనే చెప్పాలి. ఈ అవగాహన లోపంతోనే చాలామంది వీటి ప్రయోజనాల్ని అందుకోలేకపోతున్నారని అనుభవ పూర్వకంగా తెలుసుకుంది 17 ఏళ్ల కశ్వీ జిందాల్. ఎలాగైనా సమాజంలో ఉన్న ఈ పరిస్థితిని మార్చాలనుకుంది. ఈ ఆలోచనలే ఇంత చిన్న వయసులోనే ఆమెతో ఓ సామాజిక సంస్థను నెలకొల్పేలా చేశాయి. పేదలకు డబ్బు పాఠాలు చెబుతూనే.. ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్న కశ్వి కథ నేటి యువతకు స్ఫూర్తిదాయకం !**

గురుగ్రామ్‌కు చెందిన కశ్విది వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి గౌరవ్ జిందాల్ సొంతంగా ఓ పెట్టుబడి సంస్థను నడుపుతున్నారు. దీంతో చిన్నతనం నుంచి ఆమె కూడా ఆర్థికాంశాలపై మక్కువ చూపేది. ఖాళీగా అలా నాన్నతో ఎప్పుడూ మార్కెట్ ట్రెండ్స్, స్టాక్స్, ఎకానమీ.. వంటి విషయాల గురించే చర్చించేదాన్ని. స్కూల్లో నాకిష్టమైన సబ్జెక్ట్ కూడా అర్థశాస్త్రమే. దీనికి సంబంధించిన అంశాల్ని ఇట్టే గ్రహించి అర్థం చేసుకునేదాన్ని. నాలో ఉన్న ఈ ఆసక్తిని నాన్న గుర్తించి.. ఇటువైపుగా నన్ను ప్రోత్సహించారు. అంటూ చెప్పుకొచ్చింది కశ్వి.

**అనుభవాల్లోంచి పుట్టిన ఆలోచన....** అయితే తనలో ఉన్న ఈ ఆర్థిక నైపుణ్యాలు, నాలెడ్జ్‌ని సామాజిక సంక్షేమం కోసం వినియోగించుకోవాలనుకునేది కశ్వి. అదెలా సాధ్యమవుతుందన్న కోణంలో తనకొచ్చిన ఆలోచనల్ని తన తండ్రితో పంచుకునేది. ఇలాంటి తరుణంలో తన జీవితంలో జరిగిన రెండు సంఘటనలే తనకు మార్గనిర్దేశనం చేశాయంటోందామె.

లాక్‌డౌన్ సమయంలో క్రిప్టోకరెన్సీలపై పరిశోధన చేసి ఓ పరిశోధన పత్రం రాశా. ఈ క్రమంలోనే మన దేశంలో పేద ప్రజల కోసం అందుబాటులో ఉన్న ఎన్నో ప్రభుత్వ పథకాలు/ఆర్థిక వనరుల గురించి తెలుసుకున్నా. అంతేకాదు. చాలామందికి వీటిపై కనీస అవగాహన కూడా లేదన్న విషయం నాకు అర్థమైంది. మా ఇంటి పనిమనిషికి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన లేక..ఆ సమయంలో ఎన్నో ఆర్థిక కష్టాల్ని ఎదుర్కొంది. మరో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి అప్పుల్లో కూరుకుపోవడం దగ్గర్నుంచి గమనించా. అప్పుడనిపించింది. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే బీమా పథకాల గురించి వారికి ముందే అవగాహన ఉంటే ఈ తరహా దీన స్థితి ఎదురయ్యేది కాదని! అందుకే పేద ప్రజలకు డబ్బు పాఠాలు చెప్పాలని నిర్ణయించుకున్నా.. అంటోందీ యువ ఆర్థిక నిపుణురాలు.

**వేలాది మందిలో అవగాహన:....** ఇలా తన ఆలోచనకు తన తండ్రి సహకారం తోడవడంతో గతేడాది 'ఇన్వెస్ట్ ది ఛేంజ్' పేరుతో ఓ సామాజిక






సంస్థను నెలకొల్పింది కశ్వి. ప్రభుత్వం అందించే బీమా, ఆరోగ్య పథకాలు, పెన్షన్ స్కీమ్స్, వంటి వాటి గురించి పేదలకు వివరిస్తూనే.. దగ్గరుండి వారితో దరఖాస్తు కూడా చేయిస్తోందామె.

ప్రస్తుతం మా సంస్థలో 15 మంది వలంటీర్లున్నారు. రోజువారీ కూలీలు, బస్ డ్రైవర్లు ఇళ్లలో పనిచేసే మహిళలు.. ఇలా ఇప్పటివరకు సుమారు 3 వేల మందికి ఆర్థిక అంశాల్లో అవగాహన కల్పించగలిగాం.. డబ్బు పొదుపు-మదుపుల గురించి వారిలో కనీస పరిజ్ఞానం నింపగలిగాం. అలాగే వారి అర్హతల్ని బట్టి.. కేంద్ర ప్రభుత్వం అందించే పలు పథకాల గురించీ వివరిస్తున్నాం. వారితో దరఖాస్తు చేయిస్తున్నాం. బ్యాంకు ఖాతాలు లేని వారితో ఖాతాలు తెరిపిస్తున్నాం. ఇందుకోసం ప్రచార కార్యక్రమాలు, ప్రత్యేక సెషన్స్, వర్క్‌షాప్స్, ప్రజెంటేషన్స్, వంటివి నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వేలాది మందిని చేరుకోగలిగాం.. అంటోంది కశ్వి. ❑

# నడకకు షూ కొంటున్నారా ..



**వ్యాయామంలో భాగంగా పరుగు లేదా వాకింగ్ చేయాలనుకుంటున్నారా? అయితే సరైన షూ ఎంచుకోవడమూ తప్పనిసరే! లేదంటే ఆరోగ్యం సంగతేమో కానీ కొత్త అనారోగ్యాలు దరిచేరగలవు కాబట్టి..**

**వాకింగ్ కోసం..** నడవడానికి షూ తీసుకోవాల్సినప్పుడు భారీ, తేలికగా అనిపించే డైన్నానా తీసుకోవచ్చు. పాదాన్ని స్థిరంగా అడుగేసేలా చేయగలగాలి. మడమ కాలర్, ఇన్‌సోల్, మిడ్‌సోల్ తగినంత మెత్తగా అనిపించాలి. వీటిని ధరించేటప్పుడు మడమను నేలపై ఉంచి పాదం వేళ్లను కొంచెం పైకెత్తి చూడాలి. షూ బాగా వంగుతుందా లేదా గుర్తించాలి. ఈ ఫ్లెక్సిబిలిటీ ఉండే వాటినే ఎంచుకోవాలి. అప్పుడే పాదం వెనుకవైపు సౌకర్యంగా ఉండి, నొప్పి, వాపు వంటివి రావు. కండరాలపై ఒత్తిడి ఉండదు. ఎక్కువ దూరం నడిచేటప్పుడు నడుం నొప్పి, పాదాల అలసట, వాపు వంటివి రావు. అనుకున్న ఫిట్‌నెస్, సాధ్యపడుతుంది. అలాగే పరుగుకు తేలికైన బూట్లను ఎంచుకోవాలి.

**ట్రెక్కింగ్ ...** ఎత్తైన ప్రాంతాలు, అసమానంగా ఉండే ఎత్తుపల్లాల మార్గాలు, రాళ్ల రహదారిలో ట్రెక్కింగ్ చేసేటప్పుడు లైట్‌వెయిట్ షూ తీసుకోవాలి. అప్పుడే పాదం తేలికగా, వేగంగా కదులుతుంది. అయితే ఇందులో యాంకిల్ సపోర్ట్ తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్తపడాలి. వాటర్‌ప్రూఫింగ్ ఉన్నదాన్ని ఎంచుకోవడం మంచిది. లేదంటే షూలోపల తడి చేరి పాదం జారుతూ, నడవడానికి అసౌకర్యం ఏర్పడుతుంది. అలాగే లోపలి చెమట ఎప్పటికప్పుడు ఆరిపోయేలా ఉండే మెటీరియల్‌తో తయారయ్యే బూట్లు ట్రెక్కింగ్‌కు సరైన ఎంపిక.

**పరిశీలించి...** వ్యాయామాల షూలను సాయంకాలం వేళల్లోనే కొనుగోలు చేయాలి. రోజంతా నడిచిన తర్వాత మాత్రమే పాదాలకు సరైన సైజు ఎంపిక చేయడం తేలికవుతుంది. కొనే ముందు వాటిని ధరించి నాలుగడుగులు వేసి పరిశీలించాలి. సౌకర్యంగా అనిపిస్తేనే ఎంచుకోవాలి. కొనే ముందే అవి మన పాదాలకు సరిపోతాయో లేదో గుర్తించకపోతే ఆ తర్వాత పాదాలపై ఒత్తిడి పడి నలువైపులా గాయాలవ్వొచ్చు. నాలుగురోజులు నడిస్తే అవే సరిపడతాయని భావించి కొనసాగిస్తే మాత్రం ఆ ప్రభావం నడుం వద్ద కండరాలపై పడే ప్రమాదం కూడా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

వర్ష కాలంలో బ్యాక్టీరియా పెచ్చరిల్లే వకాశముంది. వైరల్ ఫీవర్లు దాడి చేయకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే వెల్లుల్లి తినాలి. ❑

# చింతాకు రుచులు



**మాంసం, చేపలు, రొయ్యలు.. ఇలా ఏవైనా సరే చింత చిగురు రుచి ముందు దిగదుడుపే. అందుకే ఏ కూరతో అయినా సరే ఇది జట్టు కట్టేస్తుంది. చిరు పులుపుతో నోరూరిస్తుంది. మరి మీరేం వండాలని ఆలోచిస్తున్నారా? మీ కోసమే ఇవి.**

## పులి హోర..

**కావలసినవి :** చింతచిగురు-కప్పు, పొడి అన్నం-రెండు కప్పులు, వేరుసెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీస్పూను, మినపప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు



రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ - చిటికెడు.

**తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పుకలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీస్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి, వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొక్కటిగా వేగనిచ్చి తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.

## కొబ్బరి పచ్చడి...

**కావలసినవి :** చింతచిగురు-కప్పు, తాజా కొబ్బరి ముక్కలు-కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి-అయిదు, ఎండు



మిర్చి- ఏడు, ఆవాలు- అరచెంచా, మినపప్పు- చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె-మూడు చెంచాలు. తాలింపు కోసం: ఆవాలు, జీలకర్ర, మినపప్పు-చెంచా, కరివేపాకు రెండు రెమ్మలు, ఎండు మిర్చి-ఒకటి.

**తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఓసిర తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.

## చిన్న చేపలతో చింతాకు కూర..



**కావలసినవి :** చిన్న చేపలు- అరకిలో, చింతచిగురు-పావుకప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాపొడి-చెంచా, పసుపు-కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో-చిన్నది, ఉల్లిపాయలు-మూడు, పచ్చిమిర్చి-నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు.

**తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కల్ని, ధనియాలపొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సగం చొప్పున అందులో వేసి కలిపి మైత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు పిచ్చిమిర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టుకున్న చేపల్ని కూడా ఏసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎత్తి కదపాలి. ఇలా చిన్న మటమీద కాసేపు మగ్గనిచ్చాక నీళ్లు పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూడ దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుఉంటే సరి.



## మటన్..

**కావలిసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమిర్చి-ఐదు, ఉప్పు, కారం- రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు-చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా-రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె-కొద్దిగా, జలకర్ర-చెంచా, బిర్యానీ ఆకులు-మూడు.

**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసుకోవాలి. ఇప్పుడు, ఉల్లి, పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనె పోసి కాగాక.. జీలకర్ర బిర్యానీ ఆకులు, ఉల్లి పచ్చిమిర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగ్గనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్టుని చేర్చి పచ్చివాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి. ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కత్తిమీర తరుగు కూడా చల్లి తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్లు పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసి చింతచిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది.


## చికెన్ ఫ్రై ..

**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్-అరకేజీ, చింతచిగురు-ఒకటింపావు కప్పు, కొబ్బరి తురుము-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-మూడు, పసుపు-పావుచెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు-దాల్చినచెక్క-రెండు ముక్కలు, లవంగాలు-మూడు.



**తయారీ :** చింత చిగురును శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె పోయాలి. అది కాగాక దాల్చినచెక్క, లవంగాలు వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేయాలి. అవి బాగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద, చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టేయాలి. అయిదు నిమిషాలయ్యాక పసుపు, కారం, తగినంత ఉప్పు, ధనియాలపొడి, కొబ్బరి తురుము, గరంమసాలా వేసి బాగా కలిపి మూత పెట్టాలి. చికెన్ పూర్తిగా ఉడికాక చింతచిగురు

# యేసుక్రీస్తు గొప్ప కాపరి



'యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు. శాంతికరమైన జలములయొద్ద నన్ను నడిపించుచున్నాడు' (కీర్తన 23:1,2). ఇది దావీదు అనుభవం. అవును దేవుడు మనకు మంచి కాపరి. 'నేను గొర్రెలకు మంచి కాపరిని, మంచి కాపరి గొర్రెలకొరకు తన ప్రాణము పెట్టును' (యోహాను 10:11), 'నా గొర్రెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును' (యోహాను 10:27) అని యేసుప్రభువే స్వయంగా చెప్పిన మాటలు ఇవి. మనకోసం ప్రాణం పెట్టిన యేసుక్రీస్తును గురించి ఎంత చెప్పినా తక్కువే. మనమందరం గొర్రెల్లా దారితప్పిపోయిన వారమే. మనలో ఏదీ మంచిది లేదు. మన హృదయంలో ఎప్పుడూ చెడు ఆలోచనలే ఉంటాయి. ఇతరులను విమర్శించేందుకు ముందుంటాం. మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకునేందుకు ఇష్టపడం. ఎదుటివారిని త్వరపడి తీర్పులు తీరుస్తుంటాం. కానీ మనల్ని మనమే విమర్శించుకోలేం. ఒక్కమాటలో చెప్పాలంటే మన మనసు తెరచిన సమాధివంటిది. పైకి మంచివారంగా, మృదువైన వారంగా చూపించుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. కానీ అంతరంగంలో చెడుతనంతో నిండివుంటుంది. ఇలాంటి మానవుల కోసం దేవుడు తన ప్రాణాల్ని ఇచ్చాడు. సరే నిజంగా మనం దేవుడి గొర్రెల్లా జీవిస్తున్నామా? ఆయనను వెంబడిస్తున్నామా? దేవుడు మనకు మంచి కాపరి. ఈ సత్యాన్ని అనుభవిస్తున్నవారు దేవుడిపై విశ్వాసాన్ని ఉంచుతారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చింత వుండదు. మనకు ఏది అవసరమో ప్రభువుకు తెలుసు. మన అవసరాల్ని తీర్చడమే కాదు. మనల్ని దుష్టుల నుంచి, శోధనల నుంచి కాపాడుతుంటాడు. అయితే ఒక షరతు. ప్రభువును కాపరిగా భావించి, నిత్యం ఆయననే వెంబడించాలి. గొర్రెలు ఎప్పుడూ కాపరివైపే చూస్తుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్తుంటే అవి ఆయనతోపాటు వెళ్తుంటాయి. ఆ గొర్రెలకు తెలుసు, తమ కాపరి నక్కల నుంచి, పులులు, ఇతర జంతువుల నుంచి కాపాడుతాడని, పచ్చికగల చోట్లకు నడిపిస్తాడని, నీళ్లు ఉన్న చోటకు చేర్చి దాహం తీరుస్తాడని. అందుకే అవి ఎప్పుడూ కాపరివైపు ఓ కన్నేసి ఉంచుతాయి. గడ్డి,నీళ్లు లేవని చింతించవు. తమ కాపరే వాటన్నింటిని చూసుకుంటాడని ఆ గొర్రెల విశ్వాసం. ఇలాంటి విశ్వాసం మనకు కూడా ఉండాలి. అందుకే దావీదు యెహోవా నా కాపరి, నాకు లేమి లేదు అన్నాడు. మనకు దేవుడు తోడుగా ఉంటే మనకు ఏమీ కొరత అనేది ఉండదు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కళ తెచ్చే కాఫీ !

చర్మం నిగారింపుతో మెరిసిపోవాలంటే.. ఈ కాఫీ ప్యాక్‌లు వేసి చూడండి.

- చెంచా కాఫీపొడిలో, అరచెంచా పాలపొడి, కాస్త నిమ్మరసం, కొద్దిగా ఆలివ్‌నూనె కలిపి చిక్కటి పేస్ట్‌లా చేయండి. దీన్ని ఒంటికి రాసి నలుగులా పెట్టండి. మృతకణాలు తొలగిపోతాయి. చర్మం వన్నెలీనుతుంది.
- ముఖం మీద మచ్చలు ఇబ్బంది పెడుతున్నప్పుడు పాలల్లో కాస్త గులాబీనీరు, చెంచా కాఫీపొడి వేసి ప్యాక్ వేయండి, ఇలా తరచూ చేస్తే ఫలితం ఉంటుంది. ❑

## నందిగాంలో నా భూమి-నాదేశం

నందిగాం, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలం నందిగాం గ్రామంలో శనివారం జరిగిన నా భూమి నా దేశం నేల తల్లికి వందనం వీరులకు నమస్కారం అనే కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పిపిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు పాల్గొన్నారు. సర్పంచ్ జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేరాడ తిలక్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు, జాతీయ నాయకులను స్మరిస్తూ నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరవీరుల గొప్పతనం వివరించి కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం ఆర్మీలో పని చేసిన జవాన్లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, ఎపిఓ నాగరాజు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది, గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## భావనపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం తీరప్రాంతమైన భావన పాడులో జెమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం శనివారం జరిగింది. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ సమీర్, స్వరూప్, శ్రీనివాస్ సమక్షంలో పలువురికి ఉచితంగా బీపీ, షుగర్, గుండె, కిడ్నీ, కీళ్లు, క్యాన్సర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు జెమ్స్ ఆసుపత్రి రాగోలుకు సిఫార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ వైద్య బృందం, సిబ్బందితో పాటు స్థానిక ఎఎన్ఎం నారాయణమ్మ, గ్రామ పెద్దలు గొరకల ఆదినారాయణ, ధర్మారావు, అడ్ల యర్రయ్య, బత్తిని ఫకీరు, కారాడ కోదండరావు, ఆశా వర్కర్లు యూత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాలువలు ఇలా ఉంటే సాగునీరు ఎలా వస్తుంది?

### వంశధార అధికారులను నిలదీసిన జెడ్పీటీసీ

సంతబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మీకు రైతుల ఇబ్బందులు పట్టవా, కాలువలు గుర్రపు డెక్క, పొదలతో నిండిపోయి ఉంటే సాగునీరు ఎలా వస్తుందని వంశధార అధికారులను జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి నిలదీశారు. రైతుల సాగునీటి ఇబ్బందులు స్వయంగా చూసేందుకు శనివారం వంశధార అధికారులతో కలిసి బోరుభద్ర వచ్చారు. వంశధార జిజి కాలువలో బోరుభద్ర నుంచి పాలతలగం, నూకల కనత వరకు సుమారు ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లి పరిశీలించారు. ఎక్కడ చూసినా గుర్రపు డెక్క తప్ప నీరు కనబడటం లేదు. దీంతో పై విధంగా అధికారులను నిలదీశారు. ఆ పక్కనే నీరు లేక ఎండిపోతున్న వరి చేలను చూసి చలించిపోయారు. మీ డ్యూటీ సక్రమంగా నిర్వహిస్తే రైతులకు ఈ కష్టాలు వచ్చేవా అని వంశధార డీఈ సత్యన్నారాయణ, జెఈ అప్పలరెడ్డిలను ప్రశ్నించారు. త్వరితగతిన ఈ జంగిల్ క్లియరెన్స్ చేసి రైతులకు సాగునీరు అందేలా చూడాలన్నారు. వీటికి అవసరమైన నిధులు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఎమర్జెన్సీ ఫండ్ తెప్పిస్తానని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, సర్పంచ్ ప్రతినిధులు పరపటి శ్రీనివాస్,సవరయ్య, లక్ష్మయ్య, చలపతి, రైతులు జోగారావు, వసంతరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు ముద్దపు ఆనందరావు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ఆమదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్ ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగపతి,సాయి, ఓంకార్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ (చిన్నూ) రామారావు నిర్వహించారు.

## పట్టపగలు వసంతం వీధిలో చోరీ

ఇచ్ఛాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త



పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి వసంతవీధిలో పట్టపగలు చోరీ జరిగింది. ప్రముఖ వెటరన్ క్రీడాకారుడు పిలక శివప్రసాద్ ఇంటిలో చోరీ జరిగింది. ఇంటికి గడియ పెట్టి టిఫిన్ కోసం బయటకు వెళ్లగా అదే సమయంలో వెరటి వైపు నుంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రూ.2.40లక్షలు చోరీ చేశారు. ఈ మేరకు టౌన్ ఎస్సై చిన్నం నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ఒకరు పట్టుబడగా మైనర్ కావడంతో విచారణ చేస్తున్నట్లు చెప్పారు. ఇంటి వెనుక కిటికీ మెస్‌లు విరగ్గొట్టి ఇంటిలోకి చొరబడినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలాన్ని సిఐ ఈశ్వర్‌ప్రసాద్ పరిశీలించారు. క్లూస్ టీంకి సమాచారం ఇచ్చారు.

## మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ

ఆమదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడు సంవత్సరాల వడ్డీ రాయితీ గతంలో అందించడం జరిగింది. నాల్గవ విడత ముఖ్యమంత్రి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర మహిళలందరికీ బటన్ నొక్కి నాలుగో విడత వడ్డీ రాయితీని నేరుగా ఖాతాలకు పంపించినందున ఈ రోజు ఆమదాలవలసలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మండల సమాఖ్య ప్రతినిధులు అందుకున్నారు. ఆమదాలవలస రూరల్, మండలంలో 117 సంఘాలకు గాను 12296 మంది సభ్యులకు 79లక్షల 26వేల 132 రూపాయల చెక్కు నమూనాను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎపిఎం పైడి కూర్మారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, అకౌంటెంట్ కళ్యాణి ఇన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులతో దూసుకుపోతున్న మందస ఉద్దానం

మందస, ఆగస్టు 12 ప్రభాతవార్త



దున్నూరు పంచాయతీ మర్రిపాడు గ్రామంలో కమ్యూనిటీ భవనం, లోహరిబంద పంచాయతీలో పవర్‌బోర్ మరియు రక్షిత మంచినీటి సరఫరాకి ఎంపీపీ దానయ్య, పిఏసిఎస్ చైర్మన్ సొర్ర ఢిల్లేశ్వరరావు నేతృత్వంలో చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దున్న హరికృష్ణ కలిసి వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు. మంత్రి డాక్టర్ అప్పలరాజు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం నిధులను సద్వినియోగం చేసుకుని తమ గ్రామాల్ని అభివృద్ధి చేస్తున్న స్థానిక సర్పంచ్‌లు తిమ్మల కృష్ణ, రాపాక శేషగిరి, స్థానిక ఎంపీటీసీలు తెప్పల ఉమాపతి, వల్లభరావు, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మర్రిపాడు గ్రామాన్ని మంత్రి అప్పలరాజు సారధ్యంలో మరింత అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్న మాజీ సర్పంచ్ బొంగు పురుషోత్తం, కోదండ, దున్న ఢిల్లీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, మహిళా నాయకురాలు లబ్బ కమలక్క కూర్మారావు, రాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కరుగుతున్న కంకర

వీరఘట్టం, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలం పరిధిలోని కిమ్మి గ్రామ వంతెన రహదారికి ఇరువైపులా వేసిన కంకర వర్షాలకు కరిగిపోతుంది. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కిమ్మి-విజయనగరం జిల్లా వంగర మండలం ఋషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై రూ.20కోట్ల అంచనా వ్యయంతో వంతెన నిర్మాణంతో పాటు వంతెనకు ఇరువైపులా రహదారులకు కూడా నిర్మించారు. మండలంలో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు కారణంగా రహదారికి ఇరువైపులా ఉన్న కంకర కరిగిపోవడంతో స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. వంతెన నిర్మాణ పనులు చేపట్టి దాదాపుగా 14 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వంతెనపై ఎప్పుడు రాకపోకలు సాగిస్తామని నది తీర ప్రాంతాల ప్రజలు ఆశతో ఎదురు చూశారు. వంతెన పనులు పూర్తయ్యాయని అనేసరికి రహదారికి ఇరువైపులా కంకర ఏర్పాటు చేయడంలో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. వంతెనకు ఇరువైపులా 100 మీటర్ల దూరంలో రక్షణ గోడ నిర్మిస్తే బావుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నిరంతర సేవలు ఆ నలుగురు ట్రస్ట్

మందస, ఆగస్టు 12 ప్రభాతవార్త




వేలాది మందికి రక్తదానంతో ప్రాణాలు కాపాడిన ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా అంబులెన్స్ సర్వీస్ ప్రజలు ఉపయోగించుకోవాలని ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ పిచ్చికి పాపారావు తెలిపారు. పాపారావు మాట్లాడుతూ ఇప్పటి వరకు గత ఐదు సంవత్సరాలుగా రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ నలుగురు ట్రస్ట్ ప్రజా అంబులెన్స్ సర్వీస్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సాన ఈశ్వరరావు మరియు తేజేశ్వరరావు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కొరకు 9494874383, 9678803047 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## ఈ పాన్‌షాప్‌లో నిత్యం మద్యం

### చోద్యం చూస్తున్న ఎస్ఈబీ అధికారులు

రాజాం, ఆగస్టు 12 ప్రభాతవార్త



రాజాం పరిధిలో బొబ్బిలి రోడ్డులో ఉన్న ఈ దుఖాణంలో నిత్యం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్సైజ్ సిబ్బంది చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ దుఖాణం పక్కనే గ్రంథాలయం ఉండడంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. తక్షణమే అలాంటి దుఖాణాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సమగ్ర ఓటరు సర్వే

కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలం కొత్తపేట గ్రామంలో సమగ్ర ఓటరు సర్వే కొనసాగుతుంది. సుమారు 475 గృహాల్లో బూత్ నెంబరు 278లో 320 ఓటర్ల జాబితాను బూత్ నెంబరు 279లో 280 ఓటర్ల జాబితాను బిఎల్ఓలు రాము, స్వాతిలు సమగ్ర పరిశీలన నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మృతి చెందిన వారిని రెండు చోట్ల పేరు నమోదైన వారిని, నకిలీ ఓటర్లను తదితర విషయాలతో కూడిన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. వీరితో పాటు తెలుగుదేశం ప్రతినిధి బిఎల్ఎ ఆర్.జగదీష్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గాయత్రి మహాయజ్ఞం

కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలోని శ్రీరామక్షేత్రంలో శనివారం ఏకాదశి పురస్కరించుకుని గాయత్రి మహాయజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు సనపల కరుణ్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని భక్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ యజ్ఞంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## ఓటరు సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మార్వో సత్యం

జలుమూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలోని రాణా పంచాయతీ పోలింగ్ స్టేషన్ 36, 41, 67, 68లలో శనివారం స్థానిక ఎమ్మార్వో బి.సత్యం డోర్‌టు డోర్ వెళ్లి ఓటరు సర్వేను పరిశీలిస్తున్నారు. తొలగింపులు, చేర్పులపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటించాలని అన్నారు. అదే విధంగా చిన్నదూగాం, పాగోడు, లింగాలవలస, వెలిసోద, టెక్కలిపాడు, బసివాడలో గల పిఎస్‌లో గల ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా శనివారం ఎమ్మార్వో బి.సత్యం దృష్టి పెట్టడంతో 70శాతం పైగా పూర్తి అవుతుంది అని శనివారం ఎతలిపారు. ఎటువంటి సమస్యలకు తావు లేకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంద్రుజోలలో జగనన్న భూశాశ్వతహక్కు పాస్‌పుస్తకాలు పంపిణీ

కొత్తూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామ పంచాయతీ గులివిందలపేటలో లబ్బ రెవెన్యూ వైఎస్సార్ జగనన్న భూశాశ్వత హక్కు మరియు భూరక్ష పథకం పట్టాదారు పాస్‌పుస్తకాలను కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు సర్పంచ్ ప్రతినిధి ఉపసర్పంచ్ చింతాడ సూర్యనారాయణ గంధవరపు నాగేంద్ర, చింతాడ వెంకటసత్యంలు పలువురు రైతులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందరి హృదయాలలో దశాబ్దాలుగా నిలిచిపోయే రోజులు చారిత్రాత్మకమైన అరుదైన ఘనత ఒక జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణరావు, ఒంద్రుజోల ఉపసర్పంచ్ సిహెచ్ వెంకటసత్యం, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైఎస్సార్ కార్యదర్శి ఎస్.వరహాలింగం, నేరడి సర్పంచ్ ప్రతినిధి నక్క వెంకటరావు, వీఆర్వో హరిహరరావు, నూక రామారావు, పేడాడ వెంకటరావు, గ్రామ వాలంటీర్‌లు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలంలో నా భూమి-నాదేశం నేల తల్లికి నమస్కారం

కొత్తూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండలంలోని ఒంద్రుజోల, మెట్టూరు బిట్ 1 పంచాయతీల్లో వనివారం నాభూమి నా దేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు బూర్లె శ్రీనివాసరావులు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ భారతదేశం గొప్పతనం గురించి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన స్వాతంత్ర సమరయోధులు మరియు వీరజవాన్లు గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేస్తూ నేలతల్లికి వందనాలు చేశారు. అనంతరం వారి వారి పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణరావు, బూర్లె శ్రీనివాసరావు, ఒంద్రు సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైఎస్సార్ మండల కార్యదర్శి ఎస్.వరహలింగం, వార్డు మెంబర్లు కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, పంచాయతీ సెక్రటరీ గవర ఢిల్లీశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ కామేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్‌బాబు, ఉమెన్ ప్రొటెక్షన్ రోజా, అగ్రికల్చర్ సౌజన్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా రూమియన్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

అరసవిల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

టయోటా కిరోస్కర్ మోటార్ (టికెఎం) సరికొత్త టొయోటా రూమియన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటి లేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎంపీవీగా నిలుస్తుందని టికెఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎంపివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ ఆవిష్కరణ మార్కెట్‌లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నారు. బిఎంపివి విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ, సౌలభ్యం, సౌకర్యం సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన మరియు అనుకూలమైన ఎంపికను అందజేస్తుందన్నారు. ఇది అత్యుత్తమ పనితీరు, అద్భుతమైన ఇంధన సామర్ధంతో కూడిన కాంపాక్ట్ ఎంపివి విభాగంలో వినియోగదారుల అభివృద్ధి చెందుతున అవసరాలను సముచితంగా తీరుస్తుందన్నారు.

## నాదేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు జోహార్లు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, ఆగస్టు 12 ప్రభాతవార్త



నా భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు జోహార్లు అని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి నివాళులు అర్పించారు. శనివారం మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ మోనింగివారి చెరువుగట్టుపై నామట్టి నా దేశం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించిన కార్యక్రమంనకు ఎమ్మెల్యే శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు మనస్ఫూర్తిగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీకి చెందిన అమరవీరుల వారసులను సన్మానించారు. ప్రజలు, నాయకులు, ఉపాధి సిబ్బందిచే నా దేశం నా తోటి వారి కోసం ప్రాణాలు అర్పిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డుమ్మా పీడీ జి.చిట్టిరాజు, ఎపిడి అనురాధ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపిడిఓ బి.శైలజ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం సురేష్, ఎపిఓ ఎ.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు వై.ప్రసాదరావు, పుల్లా రమణ, గొర్లె సురేష్, నక్క ఆనంద్, పొట్నూరు సింహచలం, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## శ్రీకాకుళం జిల్లాకు మీరేం చేశారు చెప్పండి?

### జగన్మోహన్‌రెడ్డికి విమర్శించే హక్కు మీకు లేదు -తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్




పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందిందంటే దివంగత రాజశేఖర్‌రెడ్డి మరియు జననేత జగన్మోహన్‌రెడ్డి కాలంలోనే జరిగిందని తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. పాతపట్నం వైసీపీ కార్యాలయంలో మామిడి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మొట్టమొదటిసారిగా వంశధార ప్రాజెక్ట్ మహానేత రాజశేఖర్‌రెడ్డి కాలంలో అప్పటి ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ఎడమ కాలువ తీసుకు వచ్చారని, అనంతరం ఈ వంశధార ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీకాంత్ తెలిపారు. కొత్తూరులో మీరు నిర్వహించిన సభలో మీ ప్రసంగాన్ని ఎవరు విశ్వసించలేదని మిమ్మల్ని ఏ మాత్రం ప్రజలు నమ్మలేదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విమర్శించారు. ఉద్దాన ప్రజల విషయంలో మీరు చేసింది శూన్యమని అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలు ఆయనపై నమ్మకంతో గెలిపించుకుంటారని పత్రిక సమావేశం ద్వారా ఆయన తెలిపారు. హిరమండలం వంశధార రిజర్వాయర్ సందర్శనానికి వచ్చి సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధబేరి అంటూ కొత్తూరులో నిర్వహించిన సభలో మీరు పలికిన ప్రతి ఒక్క మాట ప్రజలు విన్నారని మిమ్మల్ని ఏమాత్రం కూడా ప్రజలు నమ్మరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్‌పేట జెడ్పీటీసీ కె.త్రినాధరావు, మెళియాపుట్టి మండల వైసీపీ నాయకులు అనుపమ రాజశేఖర్‌రెడ్డి, జానపదరెడ్డి, కన్నబాబు, పాతపట్నం నుంచి రెడ్డి రాజు, ఆర్.పుష్పరాజు, తిరుపతిరావు, దుర్గారావు, ఆర్.కన్నారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త

మండలం చిన్నమల్లెపురం, కొయ్యకొండ, జీడిపేట గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, వైసీపీ విభాగం జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు గురాడి అప్పన్న, సర్పంచ్‌లు ఏనుగుతల సూర్యం, గాంధీ, స్థానిక నాయకులు చలపతి, ఎంపీటీసీ దువ్వాడ జోగారావు, కర్రి లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, మజ్జి వరదరాజు, పెద్దింటి తిరుపతిరావు, సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, అందవరపు రాజు, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్ : రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు

కొత్తూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త



కొత్తూరు మండలానికి చెందిన భగత్‌సింగ్ చారిట బుల్ ట్రస్ట్ సేవలు బేషుగ్గా ఉన్నాయని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జగన్మోహన్‌రావు కితాబిచ్చారు. శనివారం మండల కేంద్రమైన కొత్తూరు గోగుల కాంప్లెక్స్‌లో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి చేస్తున్న సేవలకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ద్వితీయ వార్షికోతసవాన్ని నిర్వహించి రెడ్‌క్రాస్ టీం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ రక్తదాతలే ప్రాణదాతలని ప్రముఖ వైద్యులు అగతముడి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ రక్తదానంతో అత్యవసర పరిస్థితిలోని రోగికి, ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా వారిని బతికించవచ్చని అన్నారు. రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడు తూ భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున తరలి వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. తలసేమియా, కేన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లు, బ్లడ్ క్యాన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమా దాల్లో గాయపడిన వారికి, జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుం దని, రక్తదానం చేయడమనేది ఒక సామాజిక సేవా కార్యక్రమని, రక్తదానంపై అపోహలు వద్దని పిలుపునిచ్చారు. కొత్తూరుకు చెందిన సింహాద్రి ఆకాంక్షకు రెండు కిడ్నీలు పాడైపోవడంతో దయాలసిస్ నిమిత్తం ఆ కుటుంబానికి రూ.35వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. గూనభద్ర ఆర్‌అండ్ఆర్ కాలనీకి చెందిన పోర్ణ శ్రావణి పాప తలసేమియా వ్యాధితో పోరాడుతుండడంతో ఇందుకు గాను 26లక్షలు ఖర్చు అవుతుంది. ఈ మేరకు భగత్‌సింగ్ ట్రస్ట్‌కి సహాయం అడగగా 35వేలు ఆర్థిక సమాయం చేయడం జరిగింది.కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన పట్టా జగ్గారావుకు రెండు కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో ఆ కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య, డాక్టర్ అగతముడి అప్పలనాయుడు, సామాజికవేత్త పోతురాజు శ్రీధర్, నడిమింటి జగదీష్, లోకేష్, గోగుల బుజ్జిబాబు, పొగిరి వినోద్, దశరింకి రాజేష్, సాయి, సత్యన్నారాయణ, సారిపల్లి వెంకటేష్, మెగా ఈవెంట్స్ బాలకృష్ణ, పొగిరి రవి, గెల్లంకి శివ, గెల్లంకి రవీంద్ర, ఇసై శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజల ప్రభుత్వం వైసిపిని ఆదరించండి : శాసన సభాపతి తమ్మినేని సీతారాం



పొందూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

ప్రజలకోసం ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వాన్ని మరల రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే గెలుపి ంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు,పొందూరు మండలంలోని పుల్లాజీపేట గ్రామంలో వైసిపి మండలాధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్,ఆగ్రామ సర్పంచ్ కంబాపు సూర్యారావు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో త్రాగునీటి సమస్యలు తీర్చేందుకు వాటర్ ట్యాంక్ మరియు ఇంటింటికీ కొలాయిలు వేసేందుకు శంకుస్థాపన చేసారు,అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ వివరించి తెలియజేశారు.ఈసందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడుతూ ఉన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ పేద ప్రజలను ఆదుకొని అక్కున చేర్చుకున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కా ంగ్రేస్ పార్టీ అని ఆయన తెలిపారు.ప్రజలకోసం నిరంతరం పరితపించే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు.అటువంటి వ్యక్తిని ఆదరించాల్సిన అవసరం అందరిపైనా ఉందని ఆయన వివరించారు.ఈకార్యక్రమానికి జడ్‌పిటిసి సభ్యుడు లోలుగు కాంతారావు,ఎంపిపి కిల్లి ఉషారాణి,ఎంపిపి ప్రతినిది కిల్లి నాగేశ్వరరావు,పిఎసియస్ అద్యక్షుడు కొంచాడ రమణమూర్తి,ఏఎంసి చైర్మన్ బాడాన సునీల్,గాడు నాగరాజు,క్రిష్ణాపురం మాజీ సర్పంచ్ గార వెంకటరమణ,బాణాం సర్పంచ్ పెద్దింటి రవిబాబు,నిద్రబింగి తవిటిరెడ్డి,లోలుగు ఎంపిటిసి లోలుగు లక్ష్నన్నాయుడు,బొత్స రమణ,మరియు ఇతర నాయకులు కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు క్రిష్ణన్నాయుడు,భాస్కరరావు,మరియు ఇతరులు పాల్గొన్నారు.

13-08Pg10exHMNWJQEG:Layout 1 1/1/02 6:46 AM Page 1






# మెగా మ్యాచ్‌లో మనకు సపోర్టు తక్కువే!

### భారత్, పాక్ మ్యాచ్‌పై షాదాబ్‌ఖాన్

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదులమధ్య అక్టోబరు 14వ తేదీ జరిగే మ్యాచ్‌పై రెండు జట్లు బలాబలాలతో పోటీపడుతున్నాయి. సొంతగడ్డపై మ్యాచ్ జరుగుతుండటం టీమిండియాకు అదనపు బలంగా మారగా పాకిస్థాన్ ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్ ఈ విషయం గురించి ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఇండియాలోప్రేక్షకులనుంచి మనకు ఎలాంటి మద్దతు లభించదు. కాబట్టి పాకిస్థాన్ ఆటగాళ్లంతా మానసికంగా మరింత బలవంతులుగా మారాలి.మనం మెంటల్‌గా ఎంత స్ట్రాంగ్‌గా ఉంటే అంత తేలికగా ఫలితాలు సాధించగలమని 24 ఏళ్ల షాదాబ్‌ఖాన్ పాక్ ఆటగాళ్లనుద్దేవించి కీలకవ్యాఖ్యలుచేసారు. టీమిండియాపై విజయం సాధించడంతోపాటు ఇండియాలో ప్రపంచకప్ గెలిస్తే అంతకంటే గొప్ప విషయం ఏదీ ఉండదనినిజానికి ప్రతిజట్టు టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుందని అన్నాడుఏ. అయితేమనకు ఎలాంటి ఆరంభం లభించింది, ఎలా ముందుకు సాగుతున్నామన్న విషయంపైనే ఆధారపడి ఉంటుందన్నాడు. ప్రతిజట్టుతోప్రతిమ్యాచ్‌కూడా కీలకమేనని షాదాబ్‌ఖాన్ వ్యాఖ్యానించాడు. కాగా రెండేళ్లక్రితం టి20 ప్రపంచకప్‌లోభాగంగా దుబాయ్‌లో టీమిండియాను పది వికెట్ల తేడాతో ఓడించిన జట్టులో షాదాబ్‌సభ్యుడు. ఇలా ఉంటే ప్రపంచకప్‌కంటేముందు చిరకాలప్రత్యర్థులు టీమిండియా, పాకిస్థాన్‌పెప్టెంబరురెండున శ్రీలంక వేదికగా ఆసియా వన్డేకప్‌టోర్నీల్లో తలపడుతున్నాయి. ఇందుకు సంబంధించి పాక్ ఇప్పటికే జట్టునుప్రకటించింది.

# అందుకే మేం టి20లు ఆడడంలేదు!

### -కెప్టెన్ రోహిత్‌శర్మ




**న్యూఢిల్లీ:** టీమిండియాలో సీనియర్లు పొట్టిక్రికెట్‌కు దూరంగా ఉంటున్నారు. కొందరు గాయాలతో జట్టుకు దూరం అవుతున్నారు. యువకకులు అరంగేట్రం ఆటగాళ్లతో భారత్ టి20ల్లో ఆడుతోంది. ప్రస్తుతం జరుగుతున్న వెస్టిండీస్ సిరీస్ తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలుకావడంతో అసలు టీమిండియాకు ఏమయిందన్న అనుమానాలు పెరిగాయి. సీనియర్లు రోహిత్, కోహ్లీ, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్, షమీ, జడేజా, బుమ్రా పొట్టిక్రికెట్‌కు రాకపోవడం తీవ్ర విమర్శలకు కూడా తావిచ్చింది. అనుమానాలను పటాపంచలుచేస్తూ వన్డే వరల్డ్‌కప్ కోసమే తాను, కోహ్లీలు టి20లు ఆడటంలేదని వెల్లడించాడు. వన్డేప్రపంచకప్‌ముందు తగిన విశ్రాంతి, గాయాలుకాకుండా కాపాడుకునేందుకే ప్రస్తుతం టి20లు ఆడటంలేదని అన్నాడు.

2022 టి20 ప్రపంచకప్‌కుముందు తాము వన్డేలు కూడా ఎక్కవ ఆడలేదని ఇపుడు వన్డేప్రపంచకప్ 2023 ఉన్న కారణంగా చాలామంది టి20లనుంచి విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపాడు. ప్రపంచకప్‌కు ముందుప్రతిమ్యాచ్ ఆడకూడదని, సరిపడే విశ్రాంతి ఉండాలన్నాడు. రెండేళ్లనుంచే తాము ప్రణాళికలు వేసుకున్నట్లుత ఎలిపాడు. విరాట్‌కోహ్లీ, రవీంద్రజడేజాలు కూడా టి20లు ఆడట్లేదని గుర్తుచేసాడు. ఇప్పటికే చాలామంది ఆటగాళ్లను గాయాలు ఇబ్బందులుపెడుతున్నాయని, మిగిలిన వారికి కూడా గాయాలయితే జట్టుకు ప్రమాదమని హిట్‌మాన్ అన్నాడు.

అన్నింటికంటే వరల్డ్‌కప్ ముఖ్యం అయినందున గాయాల పాలుకాకుండా జాగ్రత్తలుతీసుకుంటున్నామని, పూర్తిఫిట్‌నెస్ సాధించడమే ముఖ్యమని అన్నాడు. ప్రపంచకప్ సాధించాలనేది తమ కలఅని రోహిత్ అన్నాడు. కప్పుకోసం పోరాటం ఎంతో ఆనందం ఇస్తుందని, ఆసమయంలోప్రపంచకప్‌ను తీసుకువచ్చి ఎవరూ ఇవ్వరని, చాలాకష్టపడాలని తెలిపాడు. 2011లోభారత్‌వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఇప్పటికీ టోర్నీ గెలవలేదన్నాడు. ప్రస్తుతం టీమిండియాకు మంచి ప్లేయర్లు ఉన్నందున కప్‌పై రోహిత్‌ధీమా ప్రకటించాడు.

# సొంతూరికి దారిమరిచిన ఎంఎస్ ధోనీ!



**రాంచి:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్న టీమిండియా మాజీకెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ తన రెస్ట్‌డేస్‌ను సొంత ఊరు రాంచీలో గడుపుతున్నాడు. చిన్ననాటిమిత్రులందరితోను సరదాగా తిరుగుతున్నాడు. ఈసందర్భంగా ధోనీ ఫన్నీ చేష్టల్లోఒకటి విడియోగా వైరల్ అవుతోంది. ధోని తన స్నేహితుడి తోకలిసి కారులో వెళుతున్నాడు. ఆయన మిత్రుడు కారునడుపు తుండగాధోనీ పక్కనే ఉన్నాడు. మార్గమధ్యంలో దారితెలీకపోవడంతో ఆదారిలో వెళుతున్న ఓబైకర్‌ను రాంచీకి ఎటువెళ్లాలి అంటూ అడిగాడు. ఒక్కసారిగాధోనీ అలా రోడ్డుపై కారులోప్రత్యక్షం కావడం, తనని అడ్రస్ అడగడంతో ఆ అభిమాని సంబరపడిపోయాడు. అలా ముందుకెఉవెళితే నాలుగురోడ్ల సర్కిల్ వస్తుంది. దాన్ని దాటిముందుకెళితే రాంచీ వస్తుందని అభిమాని చెప్పాడు. అది విగ్రహం ఉన్న సర్కిలేనా అంటూ ధోనీ మరోసారి ధృవీకరించుకున్నాడు. తర్వాత తన ఫ్యాన్స్‌తో ధోనీ సెల్ఫీ దిగి ముందుకుపోయాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ధోనీ సింప్లిసిటీకి ఆ అభిమాని ఫిదా అయిపోయాడు. కారులో కూర్చుని ఉన్న ధోనీతో అదే స్టైల్‌లో సెల్ఫీదిగి షేక్‌హ్యాండ్ ఇచ్చాడు.

# రాహుల్ వస్తే సంజూపై వేటు తప్పదు!

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఏడాదిచివరిలో జరిగే వన్డేప్రపంచకప్‌కోసం పటిష్టమైన జట్టే లక్ష్యంగా టీమిండియా కసరత్తులుచేస్తోంది. అవకాశాలు అందిపుచ్చుకుంటున్న యువ ఆటగాళ్ల ముందుకువెళ్లాలంటే మెరుగైన ప్రదర్శన కావాలి. గాయాలబారినపడిజట్టుకు దూరమైన ఆటగాళ్ల తిరిగివస్తే ఏమిటన్న అంశంపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్‌చోప్రా స్పందించాడు. కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు గాయాలకారణంగా గతకొంతకాలంగా ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే కెఎల్‌రాహుల్ ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి వస్తే సంజూశాంసన్‌పై వేటు పడుతుందని చోప్రా అన్నాడు. ఈ ఐపిఎల్‌సీజన్‌లో లఖ్‌నవూ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన కెఎల్‌రాహుల్ ఓమ్యాచ్‌లో గాయపడి ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. కెఎల్‌రాహుల్ అందుబాటులోకి వస్తే సంజూశాంసన్‌ను ప్రపంచజట్టులో చూడలేమని, అలాగే ఆసియాకప్‌లోనూ ఆతడు కనిపిస్తాడని అనుకోనని చోప్రా తన యూట్యూబ్‌ఛానెల్‌లో పేర్కొన్నాడు. అయితే జట్టులో చోటు సుస్థిరం చేసుకునేందుకు సంజూకు చాలా సమయంఉందనిఅన్నాడు. 28 ఏళ్ల వయసని వచ్చే ఏడాదిజరిగే వెస్టిండీస్ వేదికగాజరిగే టి20 ప్రపంచకప్‌లో చోటు దక్కేఛాన్స్ ఉందన్నాడు.





# బ్యాటింగ్ కోచ్‌కు బర్త్‌డే వేడుక చేసిన రిషబ్‌పంత్!

**బెంగళూరు:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో తీవ్రంగా ఆయపడిన పంత్ ఇపుడిపుడే కోలుకుంటున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిసారించి జిమ్‌లో కసరత్తులుచేస్తున్నాడు. నెట్స్ లో బ్యాటింగ్‌చేయడంప్రారంభించాడు. ఈక్రమంలో రిషబ్‌పంత్ తన ఇన్‌స్టాలో షేర్‌చేసిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది,ఎన్సీఎ బ్యాటింగ్‌కోచ్ సితాంశు కోటక్‌పుట్టినరోజును పురసప్కరించుకుని ఆతడితో కేక్ కట్‌చేయించాడు. ఎన్సీఏ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్ సమక్షంలో సితాంశు బర్త్‌డే సెలబ్రేట్‌చేసాడు. కొంచెం బ్లర్‌గా ఉంది కానీ పుట్టినరోజు శుభాకాంక్షలు మచ్చా. గత కొన్నినెలలుగా నన్ను జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు అని ఉద్వేగంగా పోస్టుపెట్టాడు. ప్రమాదంలోప్రాణాలతో బయటపడిన పంత్ సుదీర్ఘకాలంగా ఎన్సీయేలో శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే ఐపిఎల్‌తోపాటు డబ్ల్యుటిసి ఫైనల్ 2023 వంటి మెగా మ్యాచ్‌మిస్ అయిన రిషబ్‌పంత్ వన్డే వరల్డ్‌కప్‌నాటికి అయినా అందుబాటులోకి వస్తే బాగుంటుందని అభిమానులు చెపుతున్నారు.

# ఆసియా టోర్నీ కామెంటేటర్ల ప్యానెల్‌లో గౌతమ్ గంభీర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం వ్యాఖ్యాతల ప్యానల్‌ను బిసిసిఐ ప్రకటించింది. టోర్నీ కామెంటరీ ప్యానెల్‌లో ఢిల్లీఎంపి గౌతమ్ గంభీర్‌పేరుకూడా ఉంది. కామెంటరీ ప్యానెల్‌లో ఐదుగురు భారతీయులు, నలుగురు పాకిస్థాన్ మాజీలున్నారు. ఈనెల 31వ తేదీనుంచి ఆసియాకప్ మొదలవుతున్న సంగతి తెలిసిందే. ఈటోర్నీలో నాలుగు మ్యాచ్‌లో పాకిస్థాన్‌లోను, మిగిలిన మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా జరుగుతున్నాయి. భారత్‌నుంచి రవిశాస్త్రి, గౌతమ్ గంభీర్, సంజయ్‌మంజ్రేకర్, ఇర్ఫాన్‌పఠాన్, దీప్‌దాస్‌గుప్తాలున్నారు. పాకిస్థాన్‌నుంచి వసీం అక్రమ్, వకార్ యూనిస్, రమీజ్‌రజా, బాజిద్‌ఖాన్‌లున్నారు. బంగ్లాదేశ్‌నుంచి అథర్ ఆలీఖాన్, శ్రీలంకనుంచి రస్సెల్ ఆర్నాల్డ్ కామెంటరీ ప్యానెల్‌లోకి ఎంటర్ అయ్యారు. ఆఫ్ఘనిస్తాన్, నేపాల్‌లనుంచి ఎవరూ ఈ ప్యానెల్‌లో చోటు సంపాదించలేదు. న్యూజిలాండ్ మాజీ దిగ్గజం స్కాట్ స్టైరిస్‌కు ఈప్యానెల్‌లోచోటు దక్కింది. ఆతడొక్కడే ఈప్యానెల్‌లో న్యూట్రల్ వాయిస్ అని చెప్పాలి. ఈ కామెంటరీ ప్యానెల్ అంతా గత ఏడాది ఆసియాకప్ కామెంటరీ ప్యానెల్‌లో ఉన్న సభ్యులే. పాక్‌నుంచి రమీజ్‌రజానే కొత్తగా వచ్చాడు. ఇప్పటివరకూ ఆతడు పిసిబి ఛైర్మన్‌గా ఉన్నారు. వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ కూడా కామెంటేటర్‌గా కొనసాగాడు. సీనియర్ కామెంటేటర్ ఆకాష్ చోప్రాకు కూడా ఆసియాకప్ ప్యానెల్‌లో చోటు దక్కలేదు.

# వాణిజ్యం

# ఐటి రంగంలో ఎల్‌ఐసి పెట్టుబడులు


**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారుగా ఉన్న ఎల్‌ఐసి జూన్ త్రైమాసికంలో వేల కోట్ల రూపాయలను ఐటి రంగంలో పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. విశ్లేషకులు జాగ్రత్తగా మారినప్పటికీ, తన దూకుడును ఏమాత్రం తగ్గించకుండా పెట్టుబడులు కొనసాగించింది. చాలా మంది కొనేందుకు డేర్ చేయని రంగాల షేర్లలో కొత్త పెట్టుబడులను పెట్టింది. ఈ క్రమంలో దేశంలోని కొన్ని అతిపెద్ద టెక్ కంపెనీల్లోకి రూ.8వేల కోట్లను పెట్టుబడులు పంజ్ చేసి ఐటి రంగంపై విశ్వాసాన్ని ప్రదర్శించింది. ప్రైమ్ డేటాబేస్ నివేదిక ప్రకారం ఇన్ఫోసిస్‌లో రూ.3,636 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో రూ.1,973 కోట్లు, టెక్ మహీంద్రాలో రూ.1,468 కోట్లు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో రూ.979 కోట్ల విలువైన షేర్లను ఎల్‌ఐసి కొనుగోలు చేసింది. వడ్డీరేట్ల పెరుగుదలతో పాటు ఇతర ఆర్థిక అస్థిరతలు అమెరికా, యూరప్ మార్కెట్లను ముట్టడించగా భారత ఐటి పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకున్న విషయం విదితమే.




అలా ఆదాయాలు, లాభాలు తగ్గుతున్న రంగంపై ఇన్సూరెన్స్ దిగ్గజం బెట్‌చేసింది. ఎల్‌ఐసి సాహసోపేతమైన పెట్టుబడినిర్ణయాలపై వెల్త్ మిల్స్ సెక్యూరిటీస్ నుంచి క్రాంతి బథిని వ్యాఖ్యానిస్తూ, ఎల్‌ఐసి తన దీర్ఘకాలిక పెట్టుబడి మంత్రంతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు ఉన్నప్పటికీ ఆకర్షనీయమైన విలువల వద్ద పెట్టుబడి అవకాశాలను చూస్తోందని తెలిపారు. తాజా జూన్ త్రైమాసికంలో పెట్టుబడి ఆదాయం భారీగా ఉండడం కూడా దీనినే సూచిస్తోంది. జూన్ త్రైమాసికంలో తన పోర్ట్‌ఫోలియోలో అత్యధిక భాగాన్ని ఏర్పాటు చేసిన ఆర్థిక సేవల సంస్థల్లో ఎల్‌ఐసి రూ.2.88 లక్షల కోట్ల విలువైన షేర్లను కలిగి ఉంది. రూ.1.29లక్షలకోట్ల పెట్టుబడులతో ఎఫ్‌ఎంసిజి కంపెనీలు ఆతర్వాత స్థానాల్లోఉన్నాయి. ఐటికంపెనీల్లో రూ.14,671 కోట్ల పెట్టుబడులు పెట్టాయి.

# వచ్చే యేడాది చివరికి చాట్‌జిపిటి దివాలా: సర్వే నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు ఏఐ సాంకేతికతపై దృష్టి పెడుతున్నాయి. భవిష్యత్తు మొత్తం కూడా కృత్రిమ మేధస్సు ఆధారంగా నడిచే అవకాశాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే తాజాగా ఏఐ ఆధారంగా పనిచేసే ఓపెన్‌ఏఐ చాట్‌జిపిటి యాప్ గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం ఈ యాప్ పట్ల ప్రజలు ఎక్కువగా ఆసక్తిచూపించడం లేదని ఒక నివేదిక పేర్కొంది. ఒక నివేదిక ప్రకారం చాట్‌జిపిటి ప్రారంభమైన మొదట్లో భారీగా ఆదరణ లభించగా, ఇటీవల కాలంలో భారీ క్షీణతను ఎదుర్కొంటుంది. ఈ నివేదిక ప్రకారం, చాట్‌జిపిటిని నవంబరు 2022లో ప్రారంభించినప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా అవతరించింది. కానీ ప్రస్తుతం భారీగా క్షీణిస్తుంది. మేనెలతో పోలిస్తే జూన్,జులై నెలల్లో చాట్‌జిపిటి వెబ్‌సైట్ యూజర్ క్షీణతను చూపిందని నివేదిక పేర్కొంది. జులైనెలలో 9.6శాతం క్షీణత, జూన్‌లో 9.7శాతం క్షీణత నమోదైంది. జూన్‌లోని 1.7 బిలియన్ వినియోగదారులతో పోలిస్తే జులైలో 1.5 బిలియన్ వినియోగదారులతో క్షీణతను ఎదుర్కొంది. 2024 చివరి నాటికి కంపెనీ దివాలా తీయవచ్చని పేర్కొంది.




# రూ.13వేల కోట్లు దాటుతున్న పిఎల్‌ఐ పథకం




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఉత్పత్తి అనుసంధానం ప్రోత్సాహక (పిఎల్‌ఐ) పథకం కింద ప్రయోజనాలు పొందేందుకు అర్హులైన సంస్థలకు ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.13వేల కోట్లను ప్రభుత్వం అందచేయవచ్చని అంచనా. అంతే కాకుండా ఇంకా పుంజుకోవాల్సిన రంగాల కోసం ఈ పథకాన్ని సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ అన్నారు. ఈ యేడాది నుంచి పిఎల్‌ఐ పథకం ద్వారా ప్రయోజనాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2021లో టెలీకమ్యూనికేషన్స్, వైట్‌గూడ్స్, టెక్స్‌టైల్స్, మెడికల్ డివైజ్ తయారీ, ఆటో, స్పెషాలిటీ స్టీల్, ఫుడ్ ప్రొడక్ట్స్, హై-ఎఫిషియెన్సీ సోలార్ పివి మాడ్యూల్స్, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ బ్యాటరీ, డ్రోన్లు, ఫార్మా వంటి 14 రంగాలకు పిఎల్‌ఐ పథకాన్ని ప్రకటించారు. ఈ రంగాలకు ప్రాథమికంగా రూ.1.97 లక్షల కోట్లు కేటాయించగా, వాటిలో 733 దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. ఇప్పటికే రూ.78 వేల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని రాజేష్ కుమాఇర్ తెలిపారు. దాదాపు 4 లక్షల మందికి ఉపాధి లభించింది. ముఖ్యంగా మొబైల్ రంగం కారణంగా ఎగుమతులు ఊపందుకున్నాయి. 2022-23 నాటికి ఎగుమతులు రూ.2.65 లక్షల కోట్లకు పెరిగేందుకు ఈ రంగం కారణమైందని కూడా ఆయన పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల్లో జాప్యం, చైనా నుంచి నిపుణుల సాయం పొందేందుకు వీసా మంజూరులో సమస్యలను భాగస్వాములు ప్రస్తావించారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆటబొమ్మలు, ఇతర రంగాలకు పిఎల్‌ఐ అభ్యర్థనలు అంతర్గత మంత్రిత్వ శాఖల పరిశీలనలో ఉన్నట్లు సింగ్ పేర్కొన్నారు. ఇటీవలే ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు అమలుచేయగా, తర్వాత అక్టోబర్ 31 వరకు వాయిదా వేయడం విదితమే. దీనిపై సింగ్ మాట్లాడుతూ, ఇది స్వేచ్ఛాయుత లైసెన్సింగ్ విధానమని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. దీని పట్ల పెద్దగా ఆందోళన అవసరం లేదన్నారు.

# ఉల్లి ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఇటీవల దేశవ్యాప్తంగా టమాటా ధరలు భగ్గుమన్న విషయం విదితమే. ఈ వారంలోనే కొంత తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో దేశీయ వంటగదిలో విరివిగా వాడే మరో ఆహార పదార్థం ఉల్లి ధరలు పెరగకుండా కేంద్రం చ్యలు తీసుకుంటోంది. ఉల్లిధరల నియంత్రణలో భాగంగా బఫర్ స్టాక్‌ను మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్‌గా భద్రపరిచింది. గత ఆర్థిక సంవత్సరం 2.51 లక్షల టన్నుల ఉల్లి కంటే ఇది ఎక్కువ. సాధారణంగా ప్రతి యేడాది సరఫరా తగ్గి, ధరలు పెరిగినప్పుడు బఫర్ స్టాక్‌ను విడుదల చేయడం సహజం. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాలకు ఉల్లి నిల్వలను పంపిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత నెల కంటే ధరలు పెరిగిన ప్రాంతాలకు సరఫరా చేయడమే కాకుండా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఉల్లి అమ్మకాలకు సరఫరా జరుగుతుందని ఆహార మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

అలాగే రాష్ట్రాలు ప్రజా పంపిణీ చేయాలనుకుంటే తక్కువ ధరకు సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. వినియోగదారులకు అనువైన ధరలకు ఉల్లిపాయలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యానికి అనుగుణంగా క్రమంగా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలో ఉన్న రాష్ట్రాలు ప్రజా పంపిణీ కోసం అడిగితే, తగ్గింపు ధరతో ఉల్లిపాయలను సరఫరా చేస్తామని కూడా స్పష్టంచేసింది. గతంలో ఉల్లి ధరలు అనూహ్యంగా పెరిగిన నేపథ్యంలో కేంద్రం బఫర్ యేటా స్టాక్ సేకరణను పెంచుకుంటోంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో లక్ష మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ మాత్రమే ఉండగా, ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉల్లిపాయల బఫర్ స్టాక్ మూడు లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని పేర్కొంది. ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో పండించిన రబీ ఉల్లి ఉత్పత్తి మార్కెట్లో 65శాతం వాటా ఉంటుందని స్పష్టం చేసింది. దాంతో మళ్లీ ఖరీఫ్ సీజన్‌లో పండించే ఉల్లి అందుబాటులోకి వచ్చే వరకు వినియోగదారుల వీటి అవసరాలు తీరుతాయని పేర్కొంది.



# విన్సిస్ ఐటి సర్వీసెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, ఆగస్టు 12:** చిన్న కంపెనీల ఐపిఒలు స్టాక్ మార్కెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్నాయి. భారీ లాభాలతో వీటి షేర్లు లిస్టింగ్ అవుతున్నాయి. అలాంటి కంపెనీయే విన్సిస్ ఐటి సర్వీసెస్ కూడా అని నిరూపించుకుంది. మార్కెట్లో లిస్ట్ అయిన విన్సిస్ ఇష్యూ ధర కంటే 62 శాతం ప్రీమియం ధరను పొందింది. లిస్టింగ్ తర్వాత ఐటి కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. ఐపిఒ కోసం స్టాక్ ప్రైస్ బ్యాండ్ రూ.121-128గా కంపెనీ నిర్ణయించింది. అయితే కంపెనీ షేర్లను సబ్‌స్క్రైబర్లకు రూ.128 రేటును ఎలాట్ చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ సూపర్ ప్రీమియం ధర రూ.207.25 వద్ద మార్కెట్లో లిస్ట్ అయ్యాయి విన్సిస్ ఐటి సర్వీసెస్ షేర్లు. అంటే ఐపిఒ పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.79.2 ఆదాయం వచ్చింది. అంటే పెట్టుబడిపై 62శాతం రాబడి. అయితే ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.217.60 వద్ద 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ షేర్లు 89 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఆగస్టు 1న ప్రారంభమైన ఐపిఒ ఆగస్టు 4న ముగిసింది. ఇదే సమయంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 111.56 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 36.95 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 105.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఒక్కో లాట్ కింద 1000 షేర్లను విక్రయించింది.




# ఖాతాదారులకు బ్యాంకు ఛార్జీల మోత..




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుతం భారత బ్యాంకింగ్ రంగం మంచి జోరు మీద ఉంది. జూన్‌తో ముగిసిన త్రైమాసికానికిగాను దాదాపు బ్యాంకులన్నీ పాజిటివ్ రిజల్ట్స్ పోస్ట్ చేశాయి. అయితే ఇందులో కొంత భాగం ఖాతాదారుల ముక్కుపిండి వసూలు చేసింది కావడం విశేషం. వివిధ రకాల ఛార్జీలు వినియోగ దారులపై బాది భారీ మొత్తాన్ని బ్యాంకులు వెనకేసుకున్నట్లు తెలుస్తోంది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులతోపాటు ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐడిబిఐలు ఈ ఛార్జీల ద్వారా పెద్ద మొత్తంలో లబ్ధి పొందినట్లు సాక్షాత్తు కేంద్ర ఆర్థికశాఖే ప్రకటించింది. 2018 నుంచి 35వేల కోట్లకుపైగా వినియోగదారుల నుంచి ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఖాతాలో మినిమం బ్యాలన్స్ మెయింటెన్ చేయనందుకు, పరిమితికి మించి ఎటిఎం ద్వారా లావాదేవీలు జరిపినందుకు, ఎస్ఎంఎస్ సేవలు అందించినందుకుగాను ఈ మొత్తాన్ని వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్ కరద్ వివరించారు. కనీసనిల్వ కేటగిరీ నుంచి 21వేల కోట్లు, ఎటిఎం ఛార్జీల కింద 8వేల కోట్లు, ఎస్ఎంఎస్ సేవల ద్వారా 6వేల కోట్లకుపైగా సేకరించినట్లు రాతపూర్వకంగా తెలియచేశారు. ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాలు మినహా అన్ని రకాల సేవింగ్స్ అకౌంట్స్‌లో మినిమం బ్యాలన్స్ ఉంచాల్సి ఉంటుంది. నెలకు 5 ఎటిఎం లావాదేవీలను ఆయా బ్యాంకులు ఉచితంగా అందిస్తున్నాయి. పరిమితికి మించి డ్రా చేస్తే ట్రాన్సాక్షన్‌కు రూ.21 చొప్పున సమర్పించుకోవాల్సి వస్తుంది. ఇక బ్యాంకు ఖాతా ద్వారా జరిగే ప్రతి లావాదేవీలను ఎప్పటికప్పుడు కస్టమర్స్ మెసేజ్ రూపంలో పొందడం కోసం బ్యాంకులు ఎస్ఎంఎస్ ఛార్జీలను విధిస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.